ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

14-10-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 253 పేజీలు: 16 వెల: 6.50



జోయల్ మోకిర్ ఫిలిప్ అఘియాన్ పీటర్ హోవిట్

## ముగ్గురు ఆర్థికవేత్తలకు నోబెల్ 2లో

# దేశ ప్రగతిలో ఎపి కీలకం



సోమవారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న సిఎం చంద్రబాబు

### అంతర్జాతీయ పెట్టుబడులకోసం నిర్వహిస్తున్న విశాఖ సమ్మిట్‌కు రండి: ప్రధాని మోడీని ఆహ్వానించిన సిఎం చంద్రబాబు

### సదస్సుకు రానున్న 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది గ్లోబల్ సిఇఒలు, 40 దేశాల ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు

**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీని సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం సాయంత్రం ఢిల్లీలో కలిసారు. విశాఖపట్నంలో నవంబరు 14, 15 తేదీల్లో జరగనున్న కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్‌కు ప్రధానిని ఆహ్వానిస్తూ అధికారికంగా ఆహ్వానం అందజే శారు. దేశ ప్రగతిలో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించేందుకు సన్నద్ధమవుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. దేశ ఆర్థిక, సాంకేతిక అభివృద్ధిలో ఎపి అగ్రగామిగా నిలవాలని, దానికోసం అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ క్రమంలో పిఎం నరేంద్ర మోడీని కలుసుకుని విశాఖపట్నంలో జరగనున్న సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌కు ముఖ్య >>2

### సిఆర్‌డిఎ భవనం ప్రారంభం 2లో

# కల్తీ మద్యంలో జోగి రమేష్ పాత్ర!

### ములకలచెరువు కేసులోని నిందితుడు జనార్దన్ రావు ఆరోపణ



జోగి రమేష్

### ఆరోపణ పూర్తి నిరాధారం: రమేష్

**విజయవాడ, అక్టోబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో ములకల చెరువులో బయటపడిన నకిలీ మద్యం కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఏ1 నిందితుడుగా ఉన్న అద్దెపల్లి జనార్దన్ రావు తాజాగా సంచలనం సృష్టించారు. వైఎస్సార్సీ నేత జోగి రమేష్ చేసిన కుట్ర వల్లనే ఇదంతా జరిగిందని ఆయన ఓ వీడియోలో ఆరోపించారు. జోగి రమేష్ ఇచ్చిన రూ.3కోట్లుఆఫర్‌కు ఆశ >>2



జనార్దన్ రావు

### కల్తీ మద్యం కేసులో మరొకరి అరెస్టు 2లో

# ఇక తుపాకులు పేలవు..



### గాజాలో యుద్ధం ముగిసింది 2లో

### పాక్, అఫ్గాన్ ఉద్రిక్తతలూ తగ్గిస్తా

### యుద్ధాలు ఆపడంలో నిపుణుడిని..

### ఇజ్రాయెల్ పార్లమెంటులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ

### అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు: హోంమంత్రి అనిత

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ సిటీని నిర్మిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. పోలీస్ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ లాంటి క్రీడా కార్యక్రమాలు పోలీస్ శాఖలోని క్రీడా సామర్థ్యాన్ని, శిక్షణను, పరస్పర సహకారాన్ని ప్రతిబింబించేందుకు గొప్ప వేదికగా నిలుస్తాయన్నారు. రెండవ ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ 2025-26 పోటీలు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం 6వ బెటాలియన్, ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ క్రీడా ప్రాంగణం. మంగళగిరిలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణశాఖ మంత్రి వంగలపూడి అనిత, విశిష్ట అతిథిగా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పాల్గొన్నారు. ఆల్ ఇండియా పోలీస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డు ఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, సీపీవోల నుంచి వచ్చిన 32 టీమ్ లు మార్చ్ ఫాస్ట్ చేసి ముఖ్య అతిథులకు గౌరవ వందనం సమర్పించాయి. అనంతరం హోం మంత్రి అనిత, డిజిపి హరీష్ కుమార్ గుప్తా పోటీలను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ జాతీయస్థాయి క్రీడా సమ్మేళనంలో వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, యోగా అంశాల్లో పురు >>2

# కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

### హోంశాఖ ముఖ్యకార్యదర్శికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక ట్రాన్స్‌జెండర్‌కు ఎస్ఐ ఉద్యోగ కల్పన విషయంలో పోలీసు ఉన్నత ఉద్యోగుల తీరును ఎపి హైకోర్టు తప్పుపట్టింది. గతంలోఒక ట్రాన్స్ జెండర్‌కు ఎస్ఐ ఉద్యోగ కల్పన విషయంలో జారీ చేసిన ఆదేశాల అమలు గురించి వివరణ ఇచ్చేందుకు ఈ నెల 27న జరిగే విచారణకు వ్యక్తిగతంగా హాజరుకావాలని హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్‌కు హైకోర్టు ఆదేశించింది. ఈమేరకు జస్టిస్‌బట్టు దేవానంద్, >>2





కర్నూలులో ప్రధాని పర్యటన ఏర్పాట్లు సోమవారం పరిశీలిస్తున్న రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, బిసి జనార్దన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కిలారు రాజేష్, సత్యనారాయణరాజు, దామర్ల సత్య, బివి వెంకట రాముడు తదితరులు

# ప్రధాని పర్యటనకు పకడ్బందీ భద్రత

## డ్రోన్ల ఎగురవేతపై నిషేధం: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** ఈ నెల 16వ తేదీన కర్నూలులో జరిగే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను దృష్టిలో ఉంచుకుని 7,500 మంది పోలీసులతో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. సోమవారం కర్నూలు పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని యూబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో బందోబస్తు విధుల్లో పాల్గొననున్న అడిషనల్ ఎస్పీ నుండి ఎస్సై స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ప్రధాని పర్యటన ప్రాంతాల్లో 200 సిసి కెమెరాలతో నిఘా, డిజిపి కంట్రోల్ రూమ్ నుండి మానిటరింగ్, మరియు ఎయిర్‌పోర్టు, సభా ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని చెప్పారు. బహిరంగ సభ ప్రాంతానికి ఏడు మంది ఎస్పీ స్థాయి అధికారులను కేటాయించామని, అధికారులు సెక్టార్ ఇంచార్జ్‌ల సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. ఫోటోలు, వీడియోలు తీయరాదని బందోబస్తు సిబ్బందికి హెచ్చరిక జారీచేశారు. డ్రోన్ల వినియోగం పూర్తిగా నిషేధించబడిందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి సుమారు 7,000 బస్సుల్లో ప్రజలు బహిరంగ సభకు రానున్నారు. ఇందులో 3,000 ఆర్టీసీ బస్సులు, 4,000ప్రైవేట్ బస్సులు ఉన్నాయనితెలిపారు. భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని, ప్రజలు, అధికారులు అందరూ సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కోరారు.

# కల్తీ మద్యంలో జోగి రమేష్ పాత్ర!

>> పడే ఇదంతా చేశానని జనార్దన్‌రావు చెబుతున్నాడు. వైఎస్సార్సీ హయాం లోనే పెద్ద ఎత్తున నకిలీ మద్యం వ్యాపారం చేశామని జనార్దన్ రావు తెలిపారు. పోలీసులు పట్టుకుంటే బెయిల్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారన్నారు. అయితే వైఎస్సార్సీ ఓడిపోయిన తర్వాత నిఘా ఎక్కువకావడంతో నకిలీ మద్యం తయారీ ఆపేశామ న్నారు. ఏప్రిల్‌లో జోగి రమేష్ మద్యం తయారీ ప్రారంభించా లని సూచించారని పోలీసులకు చెప్పారు. ఒక వేళ దొరికితే.. ప్రభుత్వంపై బురదచల్లవచ్చని.. తంబళ్లపల్లెనుంచే ప్రారంభిం చాలని సూచించారన్నారు. దొరికితే అన్ని విధాలుగా అండగా ఉంటాననిచెప్పి ఇప్పుడు పట్టించుకోవడం లేదని ఆయన చెప్పారు. అద్దేపల్లి నర్సింగరావు స్టేట్‌మెంట్ సంచలనం సృష్టి స్తోంది. ఈ క్రమంలో ఎన్టీఆర్‌జిల్లా ఇబ్రహింపట్టణం సమీ పంలో జనార్దన్‌రావు కాల్‌లిస్టు ఆధారంగా పలువురిని విచారి స్తున్నట్లు సమాచారం!

**పక్కా వ్యూహంతో బాబు కుట్ర: జోగి రమేష్**

మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా తనను ఇరికించాలని సిఎం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. అద్దేపల్లి జనార్దన్‌తో ఆ కుట్రలో భాగంగానే అభియోగాలు చేయిస్తున్నారన్నారు. ఈ మేరకు రమేష్ ఒక ప్రకటన విడుదల చేసారు. నకిలీ మద్యం కేసులో పీకలలోతుకు ఇరుక్కుపోయారన్నారు. ఈ విషయం నుంచి ప్రజల దృష్టి మరలించడానికి నానా పాట్లు పడుతున్నారన్నారు. నకిలీ మద్యం విషయంలో ప్రజలు ఇప్పటికే ఒక అవగాహనతో ఉన్నారన్నారు, లిక్కరు మంచిదా, నారావారి మార్కు మద్యమా అని ప్రశ్నిస్తున్నారన్నారు.

# కల్తీ మద్యం కేసులో మరొకరి అరెస్టు

**విజయవాడ, అక్టోబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ మద్యం కేసులో దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో మరో అరెస్టు చోటుచేసుకుంది. పోలీసులు చైతన్యబాబు (ఎ22) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. చైతన్యబాబు పెద్దతిప్ప సముద్రం మండలంలోని ఆంధ్రా వైన్స్‌లో పని చేస్తున్నట్టు పోలీసులు వెల్లడించారు. తంబళ్లపల్లె కోర్టులో చైతన్యను ఎక్సైజ్ పోలీసులు హాజరుపరిచారు. ఇప్పటికే ఈ కేసులో ప్రధాన నిందితుడు అద్దేపల్లి జనార్దన్‌రావు సహా 13 మందిని పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ తాజా అరెస్టుతో కేసులో మొత్తం 14 మంది నిందితులు అయ్యారు.

**ప్రభుత్వం లక్ష్యం అసలైన నెట్ వర్క్‌ను బట్టబయలు చేయడం:**

నకిలీ మద్యం కేసు రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడేలా అక్రమంగా మద్యం తయారీ, సరఫరా జరిగిందనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారి తీశాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎవరినీ వదలకుండా, వాస్తవాలు వెలికి తీయాలని స్పష్టం చేసింది. మద్యం తయారీలో పాల్గొన్న సరఫరాదారులు, ఆర్థిక మద్దతుదారులు వంటి వారందరినీ గుర్తించాలన్నది సిట్ ప్రధాన లక్ష్యంగా ఉంది.

# ముగ్గురు ఆర్థికవేత్తలకు నోబెల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఆర్థిక శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురికి నోబెల్ పురస్కారం లభించింది. జోయల్ మోకిర్, ఫిలిప్ అఘియాన్, పీటర్ హోవిట్‌లను 2025 సంవత్సరానికి గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సోమవారం ప్రకటించింది. కొత్త ఆవిష్కరణలు ఆర్థిక వృద్ధిని ఎలా నడిపిస్తాయో వివరించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. నిరంతర వృద్ధికి కొత్త సాంకేతికత ఎలా దోహదం చేయగలదో వారు వివరించారని పేర్కొంది. గత రెండు శతాబ్దాల్లో చరిత్రలో మొదటిసారి ప్రపంచవ్యాప్తంగా నిరంతర వృద్ధి నమోదైనట్లు స్వీడిష్ అకాడమీ తెలిపింది. పెద్దసంఖ్యలో ప్రజలు పేదరికం నుంచి బయటపడమే కాకుండా ప్రపంచ శ్రేయస్సుకు పునాది వేసినట్లు పేర్కొంది.

నూతన ఆవిష్కరణలు ప్రపంచ పురోగతికి ఎలా దోహదం చేస్తాయో జోయల్ మోకిర్, ఫిలిప్, పీటర్ వివరించినట్లు స్వీడిష్ అకాడమీ తెలిపింది. మోకిర్, హోవిట్‌లు అమెరికాకు, అఘియన్ బ్రిటన్‌కు చెందిన ఆర్థిక నిపుణులు. గత రెండు శతాబ్దాలుగా ప్రపంచం చూస్తున్న నిరంతర ఆర్థిక ప్రగతి వెనుక ఉన్న కీలక సూత్రాలను ఈ ముగ్గురు తమ పరిశోధనల ద్వారా వెలుగులోకి తెచ్చారు. మానవ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కొనసాగుతున్న ఈ వృద్ధి, కోట్లమందిని పేదరికం నుంచి బయటపడేసి నేటి మన సంపదకు పునాది వేసింది. ఈ ప్రగతికి వెనుక ఆవిష్కరణల పాత్రను అర్థమయ్యేలా చెప్పడమే వీరి పరిశోధనల సారాంశం. ఫిలిప్ అగియాన్, పీటర్ హోవిట్ కలిసి 'సృజనాత్మక విధ్వంసం' అనే సిద్ధాంతాన్ని రూపొందించారు. మార్కెట్‌లోకి ఒక కొత్త, మెరుగైన టెక్నాలజీ లేదా ఉత్పత్తి వచ్చినప్పుడు, పాత టెక్నాలజీపై ఆధారపడిన కంపెనీలు దెబ్బతింటాయని వీరు వివరించారు. ఈ ప్రక్రియ ఒకేసారి సృజనాత్మకంగా, అదే సమయంలో విధ్వంసకరంగా ఉంటుందని తెలిపారు. కొత్త ఆవిష్కరణ సమాజాన్ని ముందుకు తీసుకెళితే, పాత పద్ధతులు కనుమరుగవడం వల్ల జరిగే నష్టాన్ని 'విధ్వంసం'గా పేర్కొన్నారు. "ఆర్థిక వృద్ధిని తేలికగా తీసుకోలేమని ఈ విజేతల పరిశోధన స్పష్టం చేస్తోంది. మనం తిరిగి స్తబ్దతలోకి జారిపోకుండా ఉండాలంటే, సృజనాత్మక విధ్వంసానికి ఆధారమైన వ్యవస్థలను కాపాడుకోవాలి" అని ఎకనామిక్ సైన్సెస్ ప్రైజ్ కమిటీ ఛైర్మన్ జాన్ హాస్లర్ తెలిపారు.

# దేశ ప్రగతిలో ఎపి కీలకం

>> అతిథిగా ఆహ్వానించారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో సిఎం చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్‌శేఖర్, అలాగే టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. మోడీతో భేటీకి ముందు ముఖ్యమంత్రి సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ, వాణిజ్య శాఖ, సిఐఐ ప్రతినిధులు పాల్గొన్నారు. చంద్రబాబు మాట్లాడుతూ సిఐఐ సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులను తీసుకురావడమే కాకుండా, ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పెంచుకోవాలి. ఈ వేదిక సరికొత్త ఆలోచనలకు, ఇన్నోవేషన్ భాగస్వామ్యానికి దారితీయాలి" అని అన్నారు. ఈ సదస్సు టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్ నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్ అనే థీమ్‌తో జరగనుంది. మొత్తం 13 సెషన్లు జరుగుతాయి. ఇందులో 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది గ్లోబల్ సిఇఒలు, 40 దేశాల ప్రతినిధులు, 13 మంది కేంద్ర మంత్రులు పాల్గొనే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అమెరికా, యూరప్, మధ్యప్రాచ్యం, ఆసియా, పశ్చిమాసియా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని అంచనా వేస్తున్నారు. ఈ సమ్మిట్ నవ్యాంధ్రప్రదేశ్‌లో నాలుగోసారి జరుగుతోంది. గతంలో 2016, 2017, 2018 సంవత్సరాల్లో విశాఖపట్నం ఈ సదస్సుకు ఆతిథ్యం ఇచ్చింది. ఇప్పుడు నాలుగోసారి అదే నగరంలో జరిగే ఈ సదస్సు దేశవ్యాప్తంగా పెద్ద చర్చకు దారి తీస్తోంది. చంద్రబాబు అధికారులకు సూచిస్తూ, విశాఖను సుందరంగా తీర్చిదిద్దాలి, విదేశీ అతిథులకు అత్యుత్తమ ఆతిథ్యం ఇవ్వాలి. ఈ సదస్సు ద్వారా ఎపి పెట్టుబడుల గమ్యస్థానంగా నిలవాలి" అని ఆదేశించారు. గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధస్సు, డిజిటల్ ఇన్నోవేషన్ రంగాల్లో ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆదర్శంగా మారుతోందని చంద్రబాబు పేర్కొన్నారు. "గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, వంటి గ్లోబల్ టెక్ దిగ్గజ సంస్థలు రాష్ట్రంపై దృష్టి సారిస్తున్నాయి. త్వరలోనే ఎపి కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారుతుంది" అని అన్నారు. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువగా ఉండటంతో అధికారులు వేగంగా సన్నాహాలు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ, సిఐఐ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఎపిని గ్లోబల్ ఎకానమిక్ మ్యాప్‌లో ముందుండే రాష్ట్రంగా మార్చాలన్నదే మా లక్ష్యం. టెక్నాలజీ, విశ్వాసం, వాణిజ్య భాగస్వామ్యం ఈ సదస్సు ప్రధాన సూత్రాలు అవుతాయి" అని చంద్రబాబు స్పష్టం చేశారు. విశాఖ సదస్సు రాష్ట్ర భవిష్యత్తుకు మార్గదర్శిగా, పెట్టుబడుల ప్రవాహానికి వేదికగా నిలుస్తుందని ఆయన నమ్మకంగా చెప్పారు. ఈ బేటీలో భాగంగా ప్రధాని మోడీని సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరపున దుశ్శాలువాతో సత్కరించి., వెంకటేశ్వరస్వామి ప్రతిమను జ్ఞాపికగా అందజేసారు.

# కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

>> జస్టిస్ ఎ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం సోమవారం ఆదేశించింది. 2018 నవంబర్‌లో జారీ చేసిన ఎస్ఐ పోస్టుల భర్తీ నోటిఫికేషన్‌లో ట్రాన్స్ జెండర్లకు రిజర్వేషన్ కల్పన కాలమ్ లేదు. దీనిపై ట్రాన్స్ జెండర్ గంగాభవానీ 2019లో పిటిషన్ వేశారు. అప్లికేషన్‌లో స్త్రీ, పురుష కాలమ్స్ మాత్రమే ఉంటే, స్త్రీగా ఐచ్ఛికం తీసుకుని అప్లికేషన్ పెడితే రాతపరీక్షలో 35 శాతం మార్కులు సాధించినప్పటికీ తనను అనర్హురాలిగా ప్రకటించారనితెలిపారు. గంగా భవానీ పిటిషన్‌ను సింగిల్ జడ్జి కొట్టేయడంతో డివిజన్ బెంచ్ వద్ద 2022లో అప్పీల్ దాఖలు చేశారు. దీనిపై గతేడాది బెంచ్ విచారించి, గంగాభవానీకి ఉద్యోగ కల్పనపైచర్యలు తీసుకోవాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాల మేరకు గంగా భవానీకి ఉద్యోగ వ్యవహారంపై హోంశాఖ ముఖ్య కార్యదర్శి నివేదిక ఇవ్వకపోవడంతో హైకోర్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. అదనపు ఎజి సాంబశివ ప్రతాప్ వాదిస్తూ, కుమార్ విశ్వజిత్ సెలవులో ఉన్నారని చెప్పారు. ఇన్‌ఛార్జి ముఖ్య కార్యదర్శిగా హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కుమార్ కోర్టుకు హాజరయ్యారని చెప్పారు. తదుపరి విచారణకు హాజరుకావాలని విశ్వజిత్‌ను ఆదేశించిన హైకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.

# ఏడు రోజులుగా మార్చురీలోనే పూరన్ కుమార్ మృతదేహం

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** హరియాణాలో ఆత్మహత్యకు పాల్పడిన జైళ్ల శాఖ ఐజి ఎపికి చెందిన పూరన్ కుమార్ మృతదేహం ఏడు రోజులుగా ఛండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లోనే వుంది. తన భర్త ఆత్మహత్యకు కారణమైన మాజీ డిజిపి శతృజిత్ సింగ్ కపూర్, రోహ్‌తక్ ఎస్పి నరేంద్ర బిజ్రానియా సహా ఇతరులపై చర్యలు తీసుకునే వరకు ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం చేసేందుకు అంగీకరించబోయని పూరన్ కుమార్ సతీమణి, సీనియర్ ఐఎఎస్ అధికారిణి అమ్నీత్ కుమార్ స్పష్టం చేయడంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో ఛండీఘడ్ పోలీసులు దీనిపై ఎటూ తేల్చుకోలేక పూరన్ కుమార్ మృతదేహాన్ని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లోనే భద్రపరిచారు. ఈ విషయంలో సర్కారు తదుపరి ఆదేశాల కోసం ఛండీఘడ్ పోలీసులు ఎదురు చూస్తున్నారు. ఈ నెల ఏడవ తేదీన తన సర్వీస్ రివాల్వర్‌తో ఛండీఘడ్‌లోని తన బావమరిది ఇంట్లో పూరన్ కుమార్ ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. పూరన్ కుమార్ ఆత్మహత్యపై స్పందించిన హరియాణా సర్కారు దీనిపై విచారణకు సిట్‌ను ఏర్పాటు చేసింది. అప్పట్లో డిజిపిగా వున్న శతృ జిత్ సింగ్ కపూర్‌ను, రోహ్‌తక్ ఎస్పి నరేంద్ర బిజ్రానియాలను తప్పించి ఇద్దరిని దీర్ఘకాలిక సెలవుపై పంపింది. పూరన్ కుమార్ సతీమణి చెబుతున్నట్లుగా ఆయన ఆత్మహత్యకు కారకులైన అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం తప్పించి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అయితే సర్కారు చర్యలపై పూరన్ కుమార్ సతీమణి అమ్నీత్ కుమార్ సంతోషంగా లేరు. వీరిని సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు తెలంగాణ డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క సోమవారం నాడు ఛండీఘడ్ వెళ్లి పూరన్ కుమార్ సతీమణి అమ్నీత్ కుమార్‌ను పరామర్శించారు. అనంతరం ఆయన ఛండీఘడ్‌లోని పోస్టు గ్రాడ్యుయేట్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసర్చ్ హాస్పిటల్‌లో భద్రపరిచిన పూరన్ కుమార్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

# సిఆర్‌డిఎ భవనం ప్రారంభం

**విజయవాడ, అక్టోబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణానికి భూ సమీకరణ అనే కొత్త విధానాన్ని తెచ్చామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సమీకరణ విధానాన్ని సక్సెస్ చేసిన చరిత్ర అమరావతి రైతులదేనన్నారు. ప్రపంచంలో ఎక్కడా ల్యాండ్ పూలింగ్ విధానం లేదు.. మనమే ఈ విధానాన్ని తెచ్చాంసక్సెస్ చేశామన్నారు. రాజధాని అమరావతిలో సిఆర్‌డిఎ ప్రధాన కార్యాలయ భవనాన్ని సిఎం చంద్రబాబు సోమవారం ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన శిలా ఫలకాలను ఆవిష్కరించారు. మొదట పూర్ణకుంభం, వేదాశీర్వచనాలతో ఆయనకు వేద పండితులు స్వాగతం పలికారు. భూములిచ్చిన రైతులను సిఎం ఆత్మీయంగా పలకరించారు. భవనాన్ని ప్రారంభించినసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని అన్నారు. రైతుల అవస్థలు చూశానని, రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సిఆర్‌డిఎ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడారు. అమరావతి పనుల రీస్టార్ట్‌తర్వాత మొదటిగా సిఆర్‌డిఎ బిల్డింగ్ ప్రారంభమైందన్నారు. ఇది నాకు సంతోషంగా ఉందన్నారు. అమరావతి మహిళా రైతులు రోడ్డెక్కి పోరాడారు. అనేక ఉద్యమాలు చేశారన్నారు. రైతుల ఉద్యమానికి మద్ధతుగా నేను కూడా జోలె పట్టాను... ఉద్యమానికి అండగా నిలిచానన్నారు. వారు పడిన కష్టాలు మరిచిపోవద్దు. మీరు చేసిన త్యాగాల ఫలితాలను మీరే అనుభవించాలన్నారు. నేను దానికి పూర్తిగా కట్టుబడి ఉన్నాను. ఫేజ్1లో ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చారు. భూములిచ్చినందుకు గత పాలకులు మిమ్మల్ని నానా హింసలు పెట్టారు. రాజధాని ఎడారి అన్నారు వేశ్యల రాజధాని అన్నారుఎంతో అపహాస్యం చేశారు. మీకు రెట్టింపు గౌరవం దక్కేలా... రెట్టింపు ఫలాలు అనుభవించేలా మేము చేస్తాం. హైటెక్ సిటీ నిర్మాణం మొదలు పెట్టే నాటికి అక్కడ ఎకరం రూ. లక్ష ఉండేది ఇప్పుడు రూ.177 కోట్లకు చేరింది. అమరావతి ప్రాజెక్టు సెల్ఫ్ ఫైనాన్స్ విధానంలో నిర్మిస్తున్నాం... విమర్శలు చేసే వారంతా ఈ విషయాన్ని గమనించాలన్నారు. అమరావతి ఓ మునిసిపాలిటీగా మిగిలిపోకూడ దంటే అందుకు తగ్గ మౌలిక సదుపాయాలు అవసరమన్నారు. అమరావతి పరిపాలనకు కేంద్ర బిందువుగా ఉంటుంది. రైతులు వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకుంటే అనుకున్న లక్ష్యాలుసాధిస్తారు. అమరావతి అభివృద్ధికి ఆటంకాలు లేవన్నారు. అమరావతిని క్వాంటంవ్యాలీ చేస్తున్నాం. అమరావతి రైతుల అభివృద్ధికి అండగా ఉంటాం. ఒకసారి జరిగిన తప్పుకు రైతులు, నేను, రాష్ట్రం ఎంత నష్టపోయిందో అందరికీ తెలుసు. మళ్లీ అలాంటి తప్పులు జరగకూడదు. కూటమి ప్రభుత్వం శాశ్వతంగా ఉండాలి. పవన్ కల్యాణ్, బిజెపిలతో కలిసి ముందుకెళ్తున్నాం మీరంతా సహకరించాలి అన్నారు.



సోమవారం సిఆర్‌డిఎ భవనాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు

## వారం - వర్జ్యం

14-10-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
అష్టమి ఉ.11.13
పునర్వసు ఉ.11.58
వర్జ్యం : రా.7.59-9.36
దు.ఉ.8.22-9.09,
2) రా.10.31-11.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** అనుకూల ఫలితాలు అధికంగా ఉండటం వలన చెప్పుకోదగిన ఇబ్బందులు ఉండవు.

**వృషభం:** నూతన ప్రయత్నాలు ఫలిస్తాయి. సంబంధబాంధవ్యాలు మెరుగ్గా ఉంటాయి.

**మిథునం:** మిత్రులతో ఏర్పడిన వివాదాలు తొలుగుతాయి. ప్రయాణాలు.

**కర్కాటకం :** అనుకోని అవకాశులు లాభిస్తాయి. వాహనాలు, స్థలాలు కొనుగోలు.

**సింహం:** దూరపు బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు.

**కన్య :** సమస్యల నుండి బయటపడతారు. ఉద్యోగలకు బదిలీలు వుంటాయి.

**తుల :** కాలానుగుణంగా పరిస్థితులను మార్చుకోగలుగుతారు.

**వృశ్చికం:** కుటుంబ పురోభివృద్ధి, సంఘంలో గౌరవమర్యాదలు పెంపొందుతాయి.

**ధనుస్సు:** స్పెక్యులేషన్ లాభించదు. వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సానుకూలంగా ఉంటాయి.

**మకరం:** కార్యాలయంలో సెలవు కోసం మీరు చేసే యత్నాలు ఫలవంతం కాకపోవచ్చు.

**కుంభం:** మధ్యవర్తిత్వాలు చేయకండి. నూతన వస్తు, వస్త్రాలు కొనుగోలుచేస్తారు.

**మీనం :** ఇతరుల సలహాలు అతిగా స్వీకరిస్తారు. కానీ మీ మనస్సుకు తోచిన పనులనే చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం ఇజ్రాయెల్ పార్లమెంటులో ట్రంప్‌కు జయజయధ్వానాలు చేస్తున్న ఎంపీలు

# ఇక తుపాకులు పేలవు..

## మారణహోమం అంటూ పలువురు ఎంపీల నిరసన

## ట్రంప్‌కు అత్యున్నత పురస్కారాలు అందించిన ఇజ్రాయెల్, ఈజిప్టు

## 20 మంది బందీలను విడుదల చేసిన హమాస్

## ఇజ్రాయెల్ జైళ్లనుంచి 2 వేల మంది ఖైదీల విడుదల

**టెల్‌అవీవ్, అక్టోబర్ 13:** ఇజ్రాయెల్ - హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో తాము విజయం సాధించామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్న ఆయన ఆ దేశ చట్టసభలో మాట్లాడుతూ, "థ్యాంక్యూ వెరీమచ్ బేబీ, గొప్ప పని చేశావ్" అంటూ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహును ప్రశంసించారు. మధ్యప్రాచ్యంలో సరికొత్త చరిత్ర ఆరంభమవుతోందని, ఈ పవిత్ర భూమిలో శాంతి నెలకొనడంతో ఆకాశం నిర్మలంగా మారిందని అన్నారు. ఈ ప్రాంతంలో తుపాకులు మూగబోయాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న స్వర్ణయుగం ఇజ్రాయెల్‌లో ప్రారంభమైందని, బందీలు తిరిగి రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందం విషయంలో తాము సమయం వృథా చేస్తున్నామని చాలామంది అభిప్రాయపడ్డారని, కానీ చివరకు విజయం సాధించామని ట్రంప్ అన్నారు. అమెరికా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బాధిత కుటుంబాలకు ఆయన భరోసా ఇచ్చారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంలో మధ్యప్రాచ్యంలో అమెరికా ప్రత్యేక రాయబారిగా ఉన్న స్టీవ్ విట్కాఫ్, ఆయన సలహాదారు జేర్డ్ కుష్నర్ కీలక పాత్ర పోషించారని ట్రంప్ కొనియాడారు. ట్రంప్ ప్రసంగిస్తున్న సమయంలో కొందరు ఎంపీలు నిరసన వ్యక్తం చేశారు. "మారణహోమం" అంటూ నినాదాలు చేయడంతో వారిని సభ నుంచి బయటకు పంపించేశారు. ఈ నిరసనలపై సభాపతి ట్రంప్‌కు క్షమాపణ చెప్పారు.

**ఈ ప్రపంచానికి మరింత మంది ట్రంప్‌లు కావాలి**

ఇజ్రాయెల్ చట్టసభ సభ్యులు లేచి నిలబడి, చప్పట్లు కొడుతూ, ట్రంప్‌నకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ట్రంప్ లాంటి నేతలు ఈ ప్రపంచానికి మరింత మంది కావాలని కొనియాడారు. ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో స్పీకర్ అమీర్ ఒహానా డొనాల్డ్ ట్రంప్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. "జెరూసలేంకు వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు స్వాగతం. తాము ఈ రోజు కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. ట్రంప్ కేవలం మరొక అమెరికా అధ్యక్షుడు కాదు. ఆయన యూదుల చరిత్రలోనే ఒక గొప్ప దిగ్గజం. ఆయన సైరస్ ది గ్రేట్‌తో సమానం. నేటి ప్రపంచానికి కావాల్సింది ధైర్యవంతులు, బలవంతులు, దృఢ నిశ్చయం ఉన్న నాయకులు. అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తే ట్రంప్. ఆయన లాంటి నేతలు మరింత మంది ఈ ప్రపంచానికి అవసరం" అని ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమీర్ ఒహానా అన్నారు. దీనిపై ట్రంప్ తనదైన రీతిలో స్పందించారు. "ఇది నాకు దక్కిన గౌరవం" అని అన్నారు.

**డెడ్లీ వార్నింగ్‌తో...**

సుదీర్ఘకాలంగా ఇజ్రాయెల్-హమాస్ మధ్య గాజా స్ట్రిప్‌లో యుద్ధంజరుగుతోంది. దీనిని ఆపేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 21 సూత్రాలతో ఒక శాంతి సూత్రాన్ని రూపొందించారు. దీనిని భారత్, చైనా, రష్యాల సహా పలు ముస్లిం దేశాలు సమర్థించాయి. శాంతి ఒప్పందంలో భాగంగా హమాస్, తన చెరలోని బందీలు విడుదలచేయాలని, ఇజ్రాయెల్‌లో ఉన్న 2వేలకుపైగా పాలస్తీనా ఖైదీలను విడుదల చేయా లని ట్రంప్ సూచించారు. అంతేకాదు నెతన్యాహూను ఈశాంతి ఒప్పందానికి అంగీకరించేలా చేశారు. మరో వైపు, హమాస్‌కుకూడా డెడ్లీవార్నింగ్ఇచ్చారు. ఒకవేళ ఈ ఒప్పందాన్నిఅంగీకరించకపోతే, హమాస్‌కు నరకం చూపిస్తానని దిమ్మదిరిగేలా బెదిరించారు. దీనితో హమాస్‌దిగివచ్చి, ఒప్పందానికి అంగీకారం తెలిపింది.

**ట్రంప్‌కు ఇజ్రాయెల్, ఈజిప్టు అత్యున్నత పౌర పురస్కారాలు**

గాజా శాంతి ఒప్పందం కుదిర్చి, బందీల విడుదలకు కృషి చేసినందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఇజ్రాయెల్, ఈజిప్టు దేశాలు అరుదైన గౌరవాన్ని అందించనున్నట్లు ప్రకటించాయి. ఇజ్రాయెల్ దేశ అత్యున్నత పౌర పురస్కారమైన "ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఆనర్"ను అమెరికా అధ్యక్షుడికి ప్రదానం చేయనున్నట్లు మాస్కో అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ వెల్లడించారు. ఈజిప్టు 'ది ఆర్డర్ ఆఫ్ ది నైల్' అవార్డును ఇవ్వనున్నట్లు అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. బందీల విడుదల, చరిత్రాత్మక శాంతి ఒప్పందాన్ని సాధించడంలో చేసిన కృషికి గాను ఈ గౌరవాన్ని అందుకోవడానికి ట్రంప్ అర్హుడని ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్ తెలిపారు. రానున్న నెలల్లో సమయం, వేదిక నిర్ణయించి ఇస్తామని పేర్కొన్నారు.

**బందీలను విడుదల చేసిన హమాస్**

మరోవైపు 20 మంది ఇజ్రాయెల్ బందీలను హమాస్ విడుదల చేసింది. తొలి విడతగా ఏడుగురిని విడుదల చేసిన కొద్దిసేపటికే మరో 13మంది విడుదల చేసింది. హమాస్ విముక్తి కల్పించిన వారిని రెడ్‌క్రాస్‌కు చెందిన బస్సుల్లో ఇజ్రాయెల్ సరిహద్దుల వరకు తీసుకెళ్తుండగా అక్కడి నుంచి హెలికాప్టర్లలో ఇజ్రాయెల్ సైన్యం తమ దేశానికి తీసుకెళ్లి చికిత్స అందిస్తోంది. రెండేళ్లుగా నరకయాతన అనుభవించిన తమ వారు విడుదల వడంతో కుటుంబసభ్యులు, శ్రేయాభిలాషుల్లో సంతోషం నెలకొంది. ఇందుకు ప్రతిగా ఇజ్రాయెల్ కూడా పాలస్తీనా ఖైదీలను మొత్తం 2వేల మంది బందీలను ఇజ్రాయెల్ విడుదల చేసింది.

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ

>> షుల మరియు మహిళల విభాగాల్లో పోటీలు జరుగుతాయి. వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీలు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ఏఎన్ యూ) గుంటూరులోను, యోగా పోటీలు వెల్లూరు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (విట్) అమరావతిలో జరుగుతాయి. 32 జట్లకు చెందిన 1010 మంది క్రీడాకారులు ఈ వెయిట్ లిఫ్టింగ్ క్లస్టర్ లో పాల్గొంటున్నారు. ఈ పోటీలు సందర్భంగా హోం మంత్రి శ్రీమతి అనిత మాట్లాడుతూ. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం క్రీడలకు పెద్దపేట వేస్తుందన్నారు. అమరావతి కేంద్రంగా నిర్మిస్తున్న " స్పోర్ట్స్ సిటీ"కి ఈ పోటీలు స్ఫూర్తిగా నిలిచి, భవిష్యత్తుల్లో నిర్వహించబోయే జాతీయ, అంతర్జాతీయ క్రీడలకు వేదికగా నిలుస్తాయన్నారు. పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ లతో పాటు యోగాకు కూడా ఈ పోటీల్లో ప్రాధాన్యత ఇవ్వడం ఎంతో సంతోషకరమన్నారు. ఇటీవల విశాఖలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 3,20,000 మందితో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పిందన్నారు. యోగ మన సంస్కృతిలో, దైనందిన జీవితంలో భాగమైందన్నారు. శారీరక దృఢత్వానికి మరియు మానసిక స్థైర్యానికి ప్రతీకలుగా నిలిచే వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ మరియు యోగా వంటి క్రీడలు పోలీసు శాఖలో స్ఫూర్తిని నింపే అంశాలన్నారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రమోషన్లు!

**విజయవాడ, అక్టోబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఉద్యోగోన్నతులు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ అడుగులు వేస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం జిఓ ఆర్‌టి నెంబరు 1859ని విడుదల చేసింది. ఉద్యోగుల ప్రమోషన్లు, వారి సమస్యలపై అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘాన్ని ఆదేశించింది. మంత్రివర్గ ఉపసంఘంలో సభ్యులుగా డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, పయ్యావుల కేశవ్, పి నారాయణ, సత్యకుమార్ యాదవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, సంధ్యారాణి, గొట్టిపాటి రవికుమార్ ఉన్నారు. మంత్రుల కమిటీ తన బాధ్యతలను నిర్వహించేందుకు అవసరమైతే ఏ ఇతర శాఖనుంచైనా నిపుణుడి సహకారం తీసుకోవచ్చని జిఓలో పేర్కొంది. మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఛైర్మన్ ఎమ్‌డి జానిపాషా, సెక్రటరీ జనరల్ విప్పర్తి నిఖిల్‌కృష్ణ, కన్వీనరు షేక్ అబ్దుల్ రజాక్ హర్షం వ్యక్తం చేశారు.

# వైద్య కళాశాలల్లో 300 ఎంబిబిఎస్ సీట్ల పెంపునకు కేంద్రం అనుమతి

**విజయవాడ, అక్టోబరు 13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అదనంగా వైద్య కళాశాల్లో 300ల ఎంబీబీఎస్ సీట్లు పెంపుకు కేంద్ర ప్రభుత్వం(జాతీయ మెడికల్ కౌన్సిల్) అనుమతినిచ్చింది. దేశంలో ఈ ఏడాది కొత్తగా 9,075 ఎంబీబీఎస్‌సీట్లుకు కేంద్రం అనుమతినిచ్చింది. ఈ క్రమంలో ఏపీ 300 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించింది. ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాలకు ఇప్పటికే 50 అదనపు సీట్లు. నంద్యాలలోని శాంతి రామ్ వైద్య కళాశాలకు అదనంగా 100 సీట్లు. తిరుపతిలో అన్నా గౌరీ కళాశాలకు 150 సీట్లు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ అనుమతులిచ్చింది.

14-10Pg3fVS.qxdO/P[:14-10Pg3fVS.qxd 1/1/02 7:20 AM Page 1





రైతులు,ఇతరులతో చంద్రబాబు సమూహ ఛాయా చిత్రం

# అమరావతి రైతుల త్యాగాలు మరువను :సిఎం చంద్రబాబు

## - రైతులను సత్కరించిన ముఖ్యమంత్రి

**విజయవాడ,అక్టోబరు 13,పభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంత రైతుల త్యాగాలను ఎప్పటికీ మరువనని సీఎం చంద్రబాబు అన్నారు. రైతుల అవస ్థలు చూశానని...రోడ్డెక్కి ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. రాజధాని ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అమరావతిలో సీఆర్డీఏ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం సిఎం మాట్లాడారు. 'ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సీఆర్డీఏ భవనం ప్రారభమైంది.'ఇవాళ చాలా ఆనందంగా ఉంది. మొదటిగా సిఆర్డీఏ భవనం ప్రారంభమైంది. తొలిసారి ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన చరిత్ర అమరావతి రైతులది. రాబోయే రోజుల్లో ప్రభుత్వ,ప్రైవేటు భవనాలు వస్తాయి.భూములిచ్చిన రైతులను ఆయన వేదికపై సత్కరించారు.వారితో సమూహ ఛాయా చిత్రం దిగారు.ఇదొక అనుభూతే కాదు,మీ త్యాగాలను భవిష్యత్తు తరలాలకు తెలిపే మహోన్నత చరిత్ర పుటల్లో నిలిచే సాక్ష్యమని చంద్రబాబు వ్యాఖ్యానించారు.రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని కూడా లేని పరిస్థితి రాజధాని ఎక ్కడో చెప్పకుండా అప్పటి కేంద్ర ప్రభుత ్వం రాష్ట్ర విభజన చేసింది. రాష్ట్ర భవిష్యత్తుకు ఉపయోగపడేలా...ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా నిర్మించాలని ఆనాడు నిర్ణయం తీసుకున్నాం. విజయవాడ-గుంటూరు మధ్యలో రాజధాని ఉంటే బాగుంటుందని నిర్ణయించాం.అప్పటికే ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ తయారు చేశాం.రాజధాని నిర్మాణానికి భూములు ఇచే ్చందుకు రైతులు స్వచ్ఛంధంగా ముందుకొచ్చారు. ప్రపంచ చరిత్రలో ఇంత పెద్ద మొత్తంలో భూసమీకరణ జరిగింది. ఒక్క అమరావతిలోనే గతంలో హైటెక్ సిటీ నిర్మించినప్పుడు నా విజన్ చెబితే అవహేళన చేశారు. హైదరాబాద్‌లో 5వేల ఎకరాల్లో ఎయిర్‌పోర్టు నిర్మించాం. ఎయిర్‌పోర్టుకు భూమి ఇవ్వాలని ఆనాడు కోరితే రైతులు వెంటనే ఇచ్చారు. అక్కడ భూములు కొన్నవారు బ్రహ్మాండంగా బాగుపడ్డారు' అని చంద్రబాబు అన్నారు. రాజధాని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ముగ్గురికి చంద్రబాబు భాధ్యతలు అప్పగించారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్,మంత్రి నారాయణ, ఎంఎల్‌ఏ శ్రావణ్‌కుమార్‌కు అప్పగిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఏ సమస్య ఉన్నా ఈ ముగ్గురు నేతలతో చెప్పి పరిష్కరించుకోవాలని సూచించారు. నేతలు సైతం తరచూ రైతులతో సమావేశాలు నిర్వహించాలని సిఎం ఆదేశించారు. అమరావతిలోని సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయ భవనం ప్రతిష్టాత్మకమైన నెట్ జీరో ఎనర్జీ(డిజైన్) ధృవపత్రం సాధించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీ ఎ స ి ) ప్రతినిధులు ఈ అవార్డును ఆదివారం ఏపీ సీఆర్‌డీఏ కమీషనర్ కన్నబాబుకు ప్రదానం చేశారు. అమరావతిలో ఈ తరహా గుర్తింపు పొందిన తొలి భవనంగా సీఆర్డీఏ ప్రాజెక్ట్ కార్యాలయం నిలవడం విశేషం. వార్షిక విద్యుత్ అవసరాలన్నింటినీ పునరుత్పాదక శక్తి వనరుల ద్వారా సమకూర్చుకునేలా ఈ భవనాన్ని రూ పొం దిం చా రు. దీని కోసం 540 కిలోవాట్ల రూఫ్‌టాప్ సోలార్ సిస్టంను అమర్చారు. మిగిలిన అవసరాల కోసం పునరుత్పాదక శక్తి వనరుల సమర్థ వినియోగం ద్వారా పూర్తి స్థాయిలో నెట్ జీరో ఎనర్జీ' సాధించింది. ఈ సందర్భంగా కమీషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ...ఈ గుర్తింపు పర్యావరణ పరిరక్షణను ప్రతిబింబిస్తుందన్నారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ట్రస్ట్‌లకు రూ.1.05కోట్ల విరాళం



**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు ట్రస్ట్‌లు, పథకాలకు భక్తులైన దాతలు తమవంతుగా విరాళా లందించి అవసరమైన వారికి సేవలందిం చేందుకు ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా తిరుమలకు వచ్చిన భక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా శుచిగా అందిస్తున్న ఉచిత అన్నప్రసాదం ట్రస్ట్‌కు గుంటూరుకు చెందిన అభయహస్త ఫైనాన్స్ సర్వీసెస్ సిఎఫ్ఓ సింహాద్రి వెంకట శివప్రసాద్ 10,00,116 రూపాయలు విరాళాల డిడిని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. సోమవారం సాయంత్రం ఈ విరాళాలను టిటిడి బోర్డుసభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, జంగా కృష్ణమూర్తితో కలసి దాత అందించారు. అలాగే టిటిడి ఎస్వీప్రాణదానం ట్రస్ట్‌కు హైదరాబాద్‌కు చెందిన ఏడిఓ ఫౌండేషన్ ఎన్జీఒ సంస్థ 75లక్షల రూపాయలు డిడిని ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన ఎం. రాకేశ్‌రెడ్డి టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరిని కలసి 10లక్షలు రూపాయలు డిడి అందజేశారు. తిరుపతికి చెందిన బాలాజీ రైల్వేడివిజన్ సాధనసమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ ఎస్వీ విద్యాదానం ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా దాతల ఉదారతను టిటిడి అభినందించింది.

## 15 నుంచి హుబ్లీ - గుంతకల్లు మెమో పాసింజర్



**గుంతకల్లు రైల్వే , అక్టోబర్ 13, ప్రభాత వార్త:** ప్రస్తుతం హుబ్లీ గుంతకల్లు హుబ్లీ మధ్య తిరిగే పాసింజర్ రైలుకు ఈనెల 15 అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెమో బోగీలతో నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. ప్రతి రోజూ నైరుతి రైల్వే హుబ్లీదక్షణ మధ్య రైల్వే గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 56911/12 పాసింజర్ రైలుకు ఈనెల 15 నుంచి అత్యాధునిక యాంత్రిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెయిన్ లైన్ ఎలెక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్ (మెమో) బోగీలతో నడుపుతున్నట్లు తెలిపారు.

## గిరిజన విద్యార్థినిల మృతిపై ఎన్ హెచ్ ఆర్ సి కి ఫిర్యాదు

### అరకు ఎంపి ఆధ్వర్యంలో గిరిజన మాజీ ఎమ్మెల్యేలు

**కురుపాం (పార్వతీపురం మన్యం జిల్లా), అక్టోబర్ 13 ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం కురుపాం కేంద్రంగా ఉన్న రెండు గిరిజన పాఠశాలల్లో పచ్చకామెర్ల వ్యాధితో ఇద్దరు మృతి చెంది వందల సంఖ్యలో వ్యాధితో గిరిజన విద్యార్థినిలు ఆసుపత్రిలో చికిత్స పొందినప్పటికీ మెరుగైన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని కనుక వెంటనే చర్యలు తీసుకోవాలని ఢిల్లీలో ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్‌కి ఫిర్యాదు చేశారు. సోమవారం ఢిల్లీలో గల నేషనల్ హ్యూమన్ రైట్స్ చైర్మన్‌కు అరకు ఎంపీ తనుజారాణి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ గిరిజన మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఉప ముఖ్యమంత్రిలు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్యం జిల్లా కురుపాం మండలంలో గల గురుకుల పాఠశాలలో కల్పన, అంజలి అనే గిరిజన విద్యార్థినిలు మృతి చెందారని, ఇప్పటికీ విశాఖ కేజిహెచ్, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్ర ఆస్పత్రిలోనూ, కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ చికిత్స పొందుతున్నారని అన్నారు. అంతేకాకుండా గురుకుల సమీపంలో గల ఏకలవ్య పాఠశాలలో కూడా సుమారు 30 మంది వరకు వ్యాధి సోకి ఆసుపత్రి పాలయ్యారని అన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యం చేయించటంలో చర్యలు చేపట్టలేదని వారు ఫిర్యాదుల పేర్కొన్నారు. ముఖ్యంగా నీటి కాలుష్యం అవ్వడం, మలం నీరు కలవడం వలన వ్యాధి విద్యార్థులందరికీ వ్యాపిస్తుందని వారు పేర్కొన్నారు. చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు నష్టపరిహారమైనా చెల్లించలేదని వారు అన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలని చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. విద్యార్థినిలకు ఇలా జరగడం దురదృష్టకరమని విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఎన్ హెచ్ ఆర్ డి చైర్మన్ స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ తనుజా రాణి, పుష్ప శ్రీవాణి, రాజన్నదొర, పార్వతీపురం మన్యం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షుడు పరీక్ష రాజ్, అరకు పార్లమెంట్ పరిధిలో గల ఎమ్మెల్యేలు, మాజీ గిరిజన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## 'తుంబురుతీర్థం'లో నిరంతర పుణ్యస్నానాలెప్పుడో?

### - సకల పాపాలు తొలగిపోతాయని విశ్వాసం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** శేషాచలంకొండల్లో వెలసిన కలియుగవైకుంఠం తిరుమల పవిత్ర పుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్యతీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడంలేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్దంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారిపుష్కరిణి, రామకృష్ణ తీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం,పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి ,భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి రెండునెలల ముందు తుంబురుతీర్థం పర్యటించారు. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు. ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వుఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్నప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్యశిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు. తీర్థానికి చేరుకునేందుకు సులభంగా అవసరమైన నిచ్చెనలు,తాగునీటి కొళాయిలు ఏర్పాటుచేస్తారు. దీర్ఘకాలిక వ్యాధులైన ఆస్తమా, స్థూలకాయం, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారిని తీర్థానికి అనుమతించరు. ఈ నేపథ్యంలో తిరుమలలో పాపవినాశనం జలాశయాంలో ప్రతిరోజూ భక్తులు స్నానమాచరించినట్లే తుంబురుతీర్థంకు అనుమతించే విషయంపై స్వయంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో టిటిడి అధికారులు, అటవీశాఖ నుండి ఎలాంటి సహకారం, అనుమతులు లభిస్తాయనేది కూడా చూడాల్సి ఉంది. తిరుమల శ్రీవారి ఆలయానికి ఉత్తరదిక్కున ఉన్న తుంబురుతీర్థంలో స్నానం చేయడం వల్ల పుణ్యం కలుగుతుందని విశ్వాసానికి టిటిడి సహకారం అందిస్తుందనే భక్తులు ఆశిస్తున్నారు.

## సమాచార పౌర సంబంధాల సంచాలకుడుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతల స్వీకారం



**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా కె.ఎస్. విశ్వనాథన్ బాధ్యతలు స్వీకరించారు.సోమవారం ఉదయం ఎన్టీఆర్ అడ్మినిస్ట్రేషన్ బ్లాక్ లో గల సమాచార పౌర సంబంధాల శాఖ రాష్ట్ర కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. సమాచార శాఖ సంచాలకులుగా ఉన్న హిమాన్షు శుక్లా శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా నెల్లూరు కలెక్టర్ గా ప్రభుత్వం బదిలీ చేసిన అనంతరం ప్రఖర్ జైన్ కు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు బాధ్యతలు అప్పగించారు. విశాఖ మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ గా ఉన్న కె.ఎస్. విశ్వనాథన్ ను సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులుగా నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. గతం లో ఆయన అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ గా, నరసాపురం సబ్ కలెక్టర్ గా, ప్రకాశం, విశాఖపట్టణం జిల్లాల జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథన్ కు సమాచార శాఖ ఉన్నతాధికారులు, అధికారులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాఖ కార్యకలాపాలు, నిర్వర్తిస్తున్న విధులపై అధికారులతో నూతన సంచాలకులు సమీక్షి ంచారు.

## అమరావతి షాపింగ్ ఫెస్టివల్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ



**విజయవాడ,అక్టోబరు13,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ 2025 నేటి నుంచి 19వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీ ్మశ కలెక్టర్ కార్యాలయంలో వివిధ మోటారు వాహనాల షోరూముల యజమానులు, ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. జీఎస్టీ సంస్కరణల ఫలాలు ఇటు వినియోగదారులకు అటు వ్యాపార, వాణిజ్య సంస్థలకు అందేలా ప్రత్యేక ప్రచారంతో అవగాహన కార్యక్రమాలతో పాటు వివిధ వినూత్న కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ లో స్టాళ్లు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. మోటార్ వాహనాలకు సంబంధించి తగ్గిన జీఎస్టీ వివరాలను స్టాళ్లలో ప్రదర్శించడంతోపాటు బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు.సమావేశంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అలీ, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీ ్మశ.. కార్లు, బైకులు, ఆటోలు తదితర వాహనాల షోరూంల యజమానులు, ప్రతినిధులతో కలిసి గ్రేట్ అమరావతి షాపింగ్ ఫెస్టివల్ కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. సమష్టి భాగస్వామ్యంతో ఫెస్ట్ ను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీ ్మశ మాట్లాడుతూ వాణిజ్యం, వినోదానికి వేదికగా నిలిచే షాపింగ్ ఫెస్టివల్‌లో వ్యాపారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, హస్తకళాకారులు.. ఇలా వివిధ వర్గాలవారు తమ స్టాళ్లను ఏర్పాటుచేసుకొని బ్రాండ్ ప్రమోటింగ్ చేసుకోవచ్చన్నారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు జీఎస్టీ ప్రయోజనాలు కల్పించడంతో పాటు దీపావళి పండగ సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు, రాయితీలు ప్రకటిస్తాయన్నారు. మెగా లక్కీ డ్రాలతో పాటు ఉత్తమ స్టాళ్లకు అవార్డులు కూడా అందించనున్నట్లు వెల్లడించారు. దాదాపు 100 స్టాళ్లతో ఏర్పాటుచేసే ఈ ఫెస్ట్‌లో జీఎస్టీ సంస్కరణల ఫలాలపై మేధోమథన చర్చలు, సమావేశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ భాగస్వాములై ఈ ఫెస్ట్‌ను విజయవంతం చేయాలని, స్థానిక వ్యాపారులు, ప్రజలు ఫెస్ట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీ ్మశ కోరారు...సూపర్ జీఎస్టీతో ప్రతి కుటుంబానికి రూ. 12 వేల వరకు ఆదా.. సూపర్ జీఎస్టీతో రాష్ట్ర ప్రజలకు దాదాపు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు రూ. 250 కోట్లు రూ. 300 కోట్లు ఆదా అవుతుండగా ప్రతికుటుంబానికి నెలకు రూ. 6 వేలు నుంచి రూ. 12 వేల వరకు ఆదా అవుతుందని కలెక్టర్ లక్ష్మీ ్మశ వివరించారు. ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలపై గతంలో 28 శాతం జీఎస్టీ ఉండగా జీఎస్టీ 2.0 సంస్కరణలతో అది 18 శాతానికి తగ్గిందన్నారు. సోలార్ వాటర్ హీటర్లు, కుట్టు మిషన్లు, వాకీటాకీలపై గతంలో 12 శాతం ఉన్న జీఎస్టీ నేడు 5 శాతానికి తగ్గిందని.. అదేవిధంగా సబ్బులు, టూత్‌పేస్టులు, వంటనూనెలు, డిటర్జెంటులు వంటి నిత్యావసర ఎఫ్ఎంసీజీ వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది 5 శాతానికి తగ్గిందని వివరించారు. బీమా, ఆరోగ్య పాలసీలపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉండగా అది నేడు సున్నా శాతం అయిందన్నారు. హస్తకళల ఉత్పత్తులు, టెక్స్‌టైల్స్‌పై 12 శాతం ఉన్న జీఎస్టీ అయిదు శాతానికి తగ్గిందని.. మిక్సీలు, కుక్కర్లు, గ్రైండర్లు, ఫ్యాన్లు వంటి వస్తువులపై గతంలో 18 శాతం జీఎస్టీ ఉంటే అది అయిదు శాతానికి తగ్గిందని కలెక్టర్ లక్ష్మీ ్మశ వివరించారు.

## ఖరీఫ్‌లో 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు లక్ష్యం

### : ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు

**సచివాలయం,అక్టోబర్ 13,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఈఏడాది ఖరీఫ్‌సీజన్‌లో భారత ప్రభుత్వం ద్వారా 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్,పార్లమెంట్ సభ్యులు,లావు శ్రీకృష్ణ దేవరాయలు తెలిపారు.నగరంలోని పటమట యనమలకుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో భారత ఆహార సంస్థ రాష్ట్రస్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీకృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతిగింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత ఏడాది ఖరీఫ్‌లో 15.92లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సంస్థ ద్వారా కొనుగోలు చేశామన్నారు.ఈ ఏడాది ఖరీఫ్‌లో 30లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు.ఎఫ్‌సీఐ నుంచి పంజాబ్ రాష ్ట్రం తర్వాత 14లక్షల టన్నుల బియ్యాన్ని 10శాతం బ్రోకెన్‌తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు.రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిశాయని దాంతో పంట దిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని,దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## అందుబాటులోకి టిటిడి క్యాలెండర్లు, డైరీలు



**తిరుమల,అక్టోబర్ 13ప్రభాతవార్త ప్రతి నిధి:** కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి సంబంధించి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముద్రించిన 2026 నూతన సంవత్సరం క్యాలం డర్లు, డైరీలు భక్తులకు అందు బాటు లోకి వచ్చాయి. వీటిని గతనెల 24వతేదీ సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్క రించిన విషయం విదితమే. ప్రస్తుతం తిరుమల,తిరుపతితోబాటు హైదరాబాద్, విజయవాడ,విశాఖపట్నం, హిమాయత్ నగర్, న్యూఢిల్లీ,ముంబై, బెంగుళూరు, వేలూరు,చెన్నైలతోబాటు ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, రాజమండ్రి, కాకినాడ, నెల్లూరు లోని టిటిడి కల్యాణమండపాల్లో టిటిడి నూతన సంవత్సరం క్యాలండర్లు, డైరీలు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. 12పేజీలు క్యాలండర్, ఆరపేజీల క్యాలండర్, టేబుల్ టాప్ క్యాలండర్, డీలక్స్‌డైరీలు, పెద్దడైరీలు ఇలా స్వామివారి ప్రతిమల క్యాలండర్లు కొనుగోలుచేసుకునే అవకాశం కలిగింది. టిటిడి వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా భక్తులు బుక్‌చేసుకునే సదుపాయం టిటిడి కల్పించింది. ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకున్న వారికి తపాలశాఖ ద్వారా ఇంటివద్దే టిటిడి డైరీలు, క్యాలండర్లు అందజేయబడుతాయి. "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి,టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్‌లో పొందవచ్చు.

## చిరుతలొస్తున్నా పట్టించుకోవడం లేదు

### - బోనులు ఏర్పాటుచేయాలని విద్యార్థుల ఆందోళన

**తిరుపతి,అక్టోబర్13ప్రభాత వార్తప్రతినిధి:** అలిపిరి అటవీప్రాంతానికి ఆనుకుని ఉన్న తిరుపతిలోని శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయం, వేదవిశ్వవిద్యాలయం, స్విమ్స్ ఆస్పత్రి ప్రాంగణాల్లో తరచూ చిరుతపులుల సంచారం ఎక్కువైంది. చీకటిపడితే చిరుతపులులు రెండు మూడు సంచరిస్తున్నట్లు విశ్వవిద్యాలయాల విద్యార్థులు చెబుతూన్నారు. సిసికెమెరాల పుటేజీల్లో స్పష్టంగా చిరుతల జాడ కనిపిస్తున్నా అటవీశాఖ అధికారులుగానీ, విశ్వవిద్యాలయం భద్రత సిబ్బంది తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు బలంగా ఉన్నాయి.

## రాష్ట్రంలో ట్రాన్స్‌కోను మరింత బలోపేతం చేయడమే లక్ష్యం

### నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రాధాన్యం - జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్



**విజయవాడ, అక్టోబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం నాణ్యమైన, నమ్మకమైన, నిరంతర విద్యుత్ సరఫరాను సమర్థవంతంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపిట్రాన్స్‌కో) నిరంతర అభివృద్ధికి, సంస్థను మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఏపిట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి. సూర్య సాయి ప్రవీణ్ చంద్ తెలిపారు. ఏపిట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌గా సోమవారం స్థానిక విద్యుత్ సౌధలో బాధ్యతలు స్వీకరించారు. విద్యుత్ ప్రసార నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచడం, నాణ్యతా ప్రమాణాలను పాటించడం కోసం ఏపిట్రాన్స్‌కో అనేక ఉత్తమ పద్ధతులను అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది అందరి సమిష్టి కృషితో ఏపిట్రాన్స్‌కో దేశంలోనే అగ్రభాగాన నిలుస్తుందని, ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. విజయానందలు తనపై విశ్వాసం ఉంచి ఈ బృహత్తర బాధ్యతలు తనకు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇంధన రంగ లక్ష్యాలను సాధించేందుకు పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఏపిట్రాన్స్‌కో అభివృద్ధికి ఉద్యోగులందరి సహకారం, టీమ్ వర్క్ ప్రధాన బలంగా ఉంటాయని ఆయన పేర్కొంటూ అధికారులు, ఇంజినీర్లు, సిబ్బంది అందరూ సమిష్టిగా, కొత్త ఉత్సాహంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. విద్యుత్ రంగంలో సేవ చేయడం ఒక గొప్ప అవకాశం గా భావిస్తున్నానని, రాష్ట్ర అభివృద్ధి కి అనుగుణంగా విద్యుత్ ప్రసార, మౌలిక సదుపాయాల పురోగతికి కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఏపిట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏ కె వీ భాస్కర్ , జె వీ రావు , ఎన్ వీ రమణ మూర్తి , ఏ పీ ట్రాన్స్కో అడిషనల్ సెక్రటరీ పెద్ది రోజా, విద్యుత్ సంస్థల సీనియర్ అధికారులు, సిబ్బంది ప్రవీణ్ చంద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఇక ప్రవీణ్ చంద్ 2019 బ్యాచ్ ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఏఎస్) అధికారి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆయన ఐఐటీ పాట్నా నుండి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో బాచిలర్ డిగ్రీ పొందారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష 2018లో ఆల్ ఇండియా 64వ ర్యాంక్ సాధించి 27 ఏళ్ల వయసులో ఐఏఎస్‌గా చేరారు. తన సర్వీస్ లో అనేక కీలక పదవులను నిర్వర్తించారు అనంతపురం అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనింగ్ లో), మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలో అండర్ సెక్రటరీ, విజయవాడ సబ్ కలెక్టర్, కడప మునిసిపల్ కమిషనర్, ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (ఏపీసీఆర్‌డీఏ) అదనపు కమిషనర్‌గా పనిచేస్తూ ఏపీ ట్రాన్స్కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గా నియమితులయ్యారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నెం. 59/DB/EE/R&B/SKL/2025-26, తేది: 08.10.2025
ర & భ శాఖ సబ్ డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం పరిధిలో 7th ADJ స్పెషల్ కోర్ట్ జిల్లా కోర్ట్ కాంప్లెక్స్, శ్రీకాకుళం మరమ్మతుల నిమిత్తం సుమారు రూ.6.90 లక్షల విలువ గల 01 పనికి సివిల్ కాంట్రాక్టర్ల నుండి tender.apeprocurement.gov.in ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరడమైనది. ఫోన్: 9440818048.
సం/- కార్యనిర్వాహక ఇంజనీర్, డివిజన్ కార్యాలయం, శ్రీకాకుళం
DIPR.No.17760/CL/Advt/1/1/2022-23, తేది: 13.10.2025

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
"e" Procurement Tender Notice
No. 1/2025-26/SE(P)/EE-(PD-I)/DB/GVMC.10.10.2025
Number of works 02, Value of works Rs. 4.00 Crores
Tender Opening Dt. 13.10.2025, Closing Date. 28.10.2025
Note: Further details at http://www.tender.apeprocurement.gov.in
O/o the EE(PD-I) Cell No. 9848308824 For Commissioner,GVMC

VIZIANAGARAM MUNICIPAL CORPORATION
e-Proc.short NIT No.1269/34/E/TO/2025-26, Dt.10-10-2025
Engaging of Electrician, Helpers, Manning Operation and Maintanance of Mushidipalli Head Water works, Engaging of Van, CC Road, Engaging of Un-Skilled Labour, Security guards, Precast Prestressed Concrete Compound Walls under General funds Est Cost Rs. 248.54 Lakhs

| | |
|---|---|
| Download start date & time | Dt.14-10-2025 from 3.30 P.M. |
| Download end date & time | Dt.29-10-2025 upto 3.30 P.M. |
| Bid Submission Closing Date&Time | Dt.29-10-2025 upto 4.00 P.M. |
| Bid opening date & time | Dt.29-10-2025 upto 4.30 P.M. |

Contact Nos. 9849908295, 9849907020.
Further details can be seen at www.apeprocurement.gov.in
For COMMISSIONER

వార్త

నిరంతరం జీవిత క్రమంలో పాత విషయాలు మరిచి కొత్త విషయాలు గ్రహిస్తూ జీవించేవారికి మృత్యుభయం ఉండదు.

-రోజర్

# ఆరోగ్యశ్రీ సేవలకు అనారోగ్యం!

తెలుగు రాష్ట్రాల్లో ఆరోగ్యశ్రీ లేదా ఆరోగ్యశ్రీ రోగుల సేవలకు ఆయా ఆరోగ్య సంస్థలు మొండికేస్తున్నాయి. ప్రభుత్వ ప్యాకేజీలకులోబడి తమకు గిట్టుబాటు కాకున్నా అన్ని ఆరోగ్యసేవలను సజావుగా చేస్తూ 'మేముసైతం' అనుకుంటున్న కార్పొరేట్ ఆస్పత్రులకు ప్రభుత్వం నుంచి బకాయిలు అందడం లేదు. తమవద్దకు నేరుగా వచ్చే రోగులకు తాము నిర్దేశించుకున్న మేరకు ఫీజులు, వైద్యసేవలు వగైరా ఎంతైనా తీసుకోవచ్చు. దాని మీద ఎలాంటి అదుపు లేదు. కానీ ప్రభుత్వం కేటాయించిన ఉద్యోగులకు, జర్నలిస్టులకు దారిద్ర్య రేఖకుదిగువనున్న కుటుంబాల కోసం ప్రత్యేకించి ప్రభుత్వం అందచేస్తున్న ఏరకమైన కార్డులైనా ప్రభుత్వ నిర్దేశిత ప్యాకేజీ మాత్రమే బిల్లింగ్ చేయాలి. అంతకన్నా పైసా ఎక్కువ వసూలు చేయరాదు. ఆ బిల్లులు అందచేసిన తర్వాత ఎప్పటికో కానీ ప్రభుత్వం నిధులు విడుదల చేయదు. దాంతో కార్పొరేట్ ఆస్పత్రులు నడిపేందుకు నిధుల్లేవని డీలా పడిపోతున్నాయి. చివరాఖరుకు తాము పేదల వైద్యానికి దూరమని తేల్చి చెప్పేస్తున్నాయి. వైద్య సేవలకు ఆరోగ్య శ్రీ ఎన్టీఆర్ వైద్యసేవ అని ఏ పేరిట అందిస్తున్నా చికిత్సల బిల్లుల విషయంలో 800 కార్పొరేట్ ఆస్పత్రులు ఇప్పుడు సత్వర వైద్యానికి 'నో' చెబుతున్నాయి. ఒకసారి బకాయిపడితే అధికార వర్గం కొంత కాలం వ్యవహారాన్ని సాగతీయడం, ఆపైన ఎంతో కొంత చెల్లింపుల కోసం నిధులు విడుదల చేస్తుంటాయి. ఈ విధమైన తాత్సారంతో కార్పొరేట్ ఆస్పత్రులు అడకత్తెరలో పోకచెక్క చందాన ఆర్థిక వెసులుబాటు లేక నలిగిపోతున్నాయి. ఆయా కార్డుల మీద రోగులకందించే వైద్యసహాయానికి ఆస్పత్రుల వారుబిల్లు అందించిన 45 రోజుల్లోగా ప్రభుత్వం బిల్లు పేమెంట్ చేయాలన్న ఒప్పందం ఉన్నా దాని ప్రకారం నిధులు అందించడంలో వెనుకడుగు వేస్తున్నందున ఇలాంటి సమస్య పుడుతోంది. ప్రభుత్వనిర్దేశిత ధరలకే వైద్య చికిత్సలు అందివ్వడంలో కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు వచ్చే ఆర్థిక లబ్ధి ఏమీ ఉండదు. అయినా కారుణ్య భావంతోనూ, ప్రభుత్వ పథకాలకు చేయూతనందించడం ద్వారా తమ ఆస్పత్రుల ప్రాభవాన్ని పెంచుకోవాలని కొన్ని ఆస్పత్రులు ముందుకొస్తున్నాయి. కాగా ప్రభుత్వం కోరినప్పుడు మిగిలిన ఆసుపత్రులు కూడా ప్రజాసేవలో భాగంగా ప్రభుత్వానికి కలిసిరావాల్సిందే. స్టాఫ్ జీతాలు, మందులు, చికిత్సా పరికరాల ధరలు బాగా పెరిగినందున వాటిని భరించడం కష్టంగా ఉందని కార్పొరేట్ ఆస్పత్రులు ఆవేదనవ్యక్తం చేస్తున్నాయి. ఆరోగ్య శ్రీ ఆసుపత్రులు మొండికేసి సేవలు నిలిపివేస్తున్నప్పుడల్లా కొన్ని నిధులు ప్రభుత్వం నుండి వస్తుంటాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదేపద్ధతి అమలవుతోంది. కనీసం ఆపరేషన్ ఖర్చులు కూడా రావడం లేదని ఆస్పత్రి యాజమాన్యాలు ఆందోళనపడ్తున్నాయి. ప్రభుత్వ ఉచిత వైద్య సేవలుఆపి ప్రైవేట్ ఆస్పత్రులుగా నడుపుకుంటే ప్రభుత్వపర వైద్యసేవల అందుబాటుకు మరింత కష్టతరమవుతోంది. అయినా కార్పొరేట్ ఆస్పత్రులన్నీ తెగించి ప్రస్తుతం వైద్యసేవలను నిలిపివేశారు. తెలంగాణలో 477 ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ వైద్యం లభిస్తుంది. ఈమధ్యనే తెలంగాణలో 62ఆసుపత్రులు తాము తక్కువ ప్యాకేజీకికాదు. సకాలంలో బకాయిల్లేకుండా పూర్తిస్థాయిలో బిల్లులు సొమ్ము విడుదల చేయగలిగితేనే తాము వైద్యసేవల్ని కొనసాగిస్తామని అల్టిమేటం జారీ చేశాయి. దాంతో కొన్ని నిధులను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయడంతో కాస్త ఉపశమనం కలిగింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని కార్పొరేట్ ఆస్పత్రులలో అనేక ప్రైవేట్, నెట్‌వర్క్ ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ ఔట్‌పేషంట్ సేవలను తాత్కాలికంగా నిలిపివేశాయి. కొన్ని ఆసుపత్రులు అత్యవసర కేసులను మాత్రమే చూస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాదాపు రూ.1500 కోట్లకుపైగా బకాయిలుంటాయని లెక్క చెబుతున్నారు. ఒకవేళ ప్రభుత్వానికి పెట్టిన బిల్లుల మంజూరులో కూడా వ్యత్యాసాలున్నట్లు కొన్నిఆస్పత్రులు ఆరోపిస్తుంటాయి. రాష్ట్రమేదైనా ఆర్థిక సంబంధిత అంశాల్లోనే'ఆరోగ్యశ్రీ' చికిత్సలు ఆగిపోతున్నాయి. ప్రభుత్వం తక్షణం నిధుల బకాయిలు విడుదల చేయలేకపోతోంది. ప్రయివేటు ఆస్పత్రులు వైద్యసేవలకు ముందుకురాలేకపోతున్నాయి. ఈ సమస్యలు ఎప్పటికప్పుడు తాత్కాలిక పరిష్కారానికే పరిమితమవడంతో తరచు ఇలాంటి విరామం వస్తోంది. రోగులు ఇక్కట్లకు గురవుతున్నారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిల మొత్తంపై రెండు రకాల వాదనలు వినిపిస్తున్నాయి. సెంట్రలైజెడ్ ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో రూ.674 కోట్ల మేరకు బకాయిలున్నట్లు చూపెడుతోంది. ఇవిగాక తాజాగా పేరుకున్న బకాయిలు 3వేల కోట్లకుపైగానే ఉన్నాయని తేల్చారు. ఒక నిర్దిష్టమైన పరిష్కారం లేకుంటే ఆరోగ్యశ్రీని నమ్ముకున్న రోగులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిందే. ఆయా ప్రభుత్వాలు తమకు ఉన్న ఆర్థిక లోటుతోనో, బడ్జెట్‌లోటుతోనో ముడిపెట్టకుండా ఏటా బడ్జెట్‌లలో ఆరోగ్యశ్రీ,తదితర వైద్యసేవలకు ప్రత్యేక కేటాయింపు చేసి ఆదుకోవాల్సిన అవసరముంది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్ట్ పథకం కింద పేద రోగులకు అందించే ఉచిత చికిత్ససేవలను గత 3 రోజులుగా ఆరోగ్యశ్రీ ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులన్నిటా ఓపిడి సేవలు నిలిపివేయడం వల్ల గ్రామీణ రోగులు బాగా ఇబ్బంది పడ్డారు. ప్రభుత్వ పరిశీలనలో ఆసుపత్రులకు కేవలం రూ.2700కోట్ల బకాయిలే ఉన్నాయి. పెండింగ్ బకాయిలు కూడా ఇవ్వాల్సి ఉన్నందున ప్రభుత్వ ఆర్థిక భారాన్ని అత్యవసరంగా మోయగల పరిస్థితి లేదని ప్రభుత్వవర్గాల వివరణ. ప్రత్యామ్నాయం ఏర్పాట్లు లేకపోవడం అర్థాంతరంగా ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయడం పేద రోగులకు అసౌకర్యం కలిగింది.

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.



స్వామి వివేకానంద

సంతోషాన్ని ఇచ్చేది సంపద, లేదా వైభవం కాదు. ప్రశాంతమైన మనసు, వృత్తి మాత్రమే.



థామస్ జెఫర్సన్

# బిసిలకు ఇంకా అరకొర 'సంక్షేమ'మేనా?

*తెలంగాణాలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో బిసిని ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా అగ్రవర్ణాల వ్యక్తిని నియమించారు. బిసిల పట్ల కాంగ్రెస్‌ను మించి చులకనభావం బిజెపి పెద్దలకు ఉన్నట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయి. యస్.సి,యస్.టి, అగ్రవర్ణాల పేదలు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు మాత్రం ఇంకా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. రాజ్యాంగ పరంగా ఫలాలు అందించినప్పుడే బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారు*



కెలసాని శివప్రసాద్

బిసి కులాల వారందరికీ చేతి వృత్తులే జీవనాధారం. కొద్ది కాలంగా చేతి వృత్తులు అంతరించి పోతూ ఉండడం, చేతివృత్తులలోకి వివిధ కార్పొరేట్ సంస్థలు ప్రవేశించడంతో బిసిల బ్రతుకులు అగమ్యగోచరంగా మారాయి. నానాటికీ దిగజారి పోతున్న బిసిల బ్రతుకులు గాడిన పెట్టవలసిన బాధ్యత రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటూ అన్ని రాజకీయ పార్టీలపై ఉందని కచ్చితంగా చెప్పవచ్చు. కానీ అందుకు విరుద్ధంగా ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు బిసిలను ఓటర్లుగానే చూస్తున్నాయనేది నిర్వివాద అంశం. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలు బిసిలను స్మరిస్తూ వారి ఓట్ల కొరకూ అనేక అసాధారణ హామీలు రాజకీయ పార్టీలు ఇస్తూ ఉన్నాయి. ఎన్నికలు ముగిసిన వెంటనే అధికారంలోకి వచ్చిన రాజకీయపార్టీలు ఎన్నికల సమయంలో బిసిలకు తాము ఇచ్చిన హామీలు అటకెక్కించడం, వాటి సాధన కొరకు బిసిలు రోడ్డెక్కడం పరిపాటిగా మారింది. ఆకోవలోకి చెందిందే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో చెలరేగిన బిసి రిజర్వేషన్ల దుమారం. 2023లో జరిగిన సాధారణ ఎన్నికల సమయంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం స్పష్టమైన హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటివరకు బిసి రిజర్వేషన్ల పెంపు విషయంలో జరిగిన తంతు అంతాచాలా హాస్యాస్పదంగా, ఆశ్చర్యకరంగా కనిపిస్తూ ఉంది. వాస్తవంగా రాజ్యాంగ పరంగా షెడ్యూల్డ్ 9లో పొందుపరచినప్పుడే కుల రిజర్వేషన్లకు అధికారికంగా గుర్తింపు, రక్షణ, జీవం ఉంటాయనేది నిర్వివాద అంశం. అత్యున్నత న్యాయ స్థానాలలో ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల కులరిజర్వేషన్లపై వెలువడిన తీర్పులు అందుకు ఉదాహరణలుగా అనేకం కనిపిస్తూ ఉన్నాయి. యం.ఆర్. బాలాజీ, మైసూర్ స్టేట్ మధ్య 1962లో జరిగిన కేసులో మొట్టమొదటిగా రిజర్వేషన్లు 50 శాతం మించకుండా ఉండాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తరువాత ఇంద్ర సాహ్ని, యూనియన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మధ్య జరిగిన కేసులో కూడా 1992లో 9మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల బృందం అదే విధమైన తీర్పును వెలువరించింది. అదే తీర్పులో 50శాతం పరిమితి సంపూర్ణమైనది కాదని, అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చని కూడా పొందుపరిచారు. అసాధారణ పరిస్థితులలో రిజర్వేషన్లు పెంచుకోవచ్చు అనే వ్యాఖ్యలు ప్రామాణికంగా తీసుకుని అనేకరాష్ట్రాలు తమ రాష్ట్రాలలో 50శాతం మించి రిజర్వేషన్లను పెంచుకున్నాయి. కానీ వాటికి న్యాయ స్థానాలలో చుక్కెదురు కావడం గమనార్హం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ 2005లో ముస్లింలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ అయిదు శాతం రిజర్వేషన్ల వలన రాష్ట్రంలో రిజర్వేషన్లు 50శాతం మించుతున్నాయని హైకోర్ట్ దానిని తిరస్కరించింది. అప్పటికే 46శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో మనుగడలో ఉన్నాయి. దాంతో 50శాతానికి కేవలం ఒకశాతం అధికంగా ఉన్నందువలన ఆ ఒక్క శాతం తగ్గించి4శాతం ముస్లీం రిజర్వేషన్లను అప్పటి ప్రభుత్వం అమలు చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం 2018లో మారాఠాలకు 16 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఆ రిజర్వేషన్లను మహారాష్ట్ర హై కోర్ట్ కొట్టివేసింది. సుప్రీం కోర్ట్ కూడా ఆ రిజర్వేషన్లను 2021లో తిరస్కరించింది. కానీ 1994లో పి.వి.నరసింహారావు ప్రభుత్వం భారత రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ 9లో పొందుపరచడం వలన తమిళనాడు రాష్ట్రంలో కొనసాగిస్తున్న 69 శాతం రిజర్వేషన్లకు ఎటువంటి ఇబ్బందిలేకుండా పోయింది. అదేవిధంగా అధికరణ 15(5),16(5)ప్రకారం 103 రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు (ఇ.డబ్ల్యూ.యస్) 10శాతం రిజర్వేషన్లను 2022లో కేంద్ర




ప్రభుత్వం కల్పించింది. దాంతో ఈ రిజర్వేషన్ల మనుగడకు కూడా ఎటువంటి అడ్డంకులు కలగడం లేదు. తెలంగాణా రాష్ట్రప్రభుత్వంలోని అపార అనుభవం కలిగిన న్యాయవాదులకు, సుదీర్ఘపాలనా అనుభవంతోపాటూ విషయ పరిజ్ఞానం అన్నిరంగాలపై అత్యధికంగా ఉన్న బ్యూరోకాట్లకు, దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పాలకులకు ఈ విషయాలన్నీ తెలియవు అంటే ఎవరైనా నమ్మగలరా? ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటూ యావత్తు భారతదేశంలో 55 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతి జాతులు (బిసి) స్వతంత్ర భారత్ ఆవిర్భవించి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా ఇంకా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడి ఉండి పోవడంలో దోషులు ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలే అయినా! ప్రధాన దోషులు మాత్రం ప్రధాన పార్టీలే అని కచ్చితంగా చెప్పవచ్చు. స్వాతంత్ర్యం లభించిన నాటి నుండి దాదాపు కాంగ్రెస్, బిజెపిలే కేంద్రంలో అధికారాన్ని అనుభవించాయి. ముఖ్యంగా స్వతంత్ర భారత్‌లో అత్యధిక కాలం కేంద్రాన్ని ఏలింది కాంగ్రెస్ పార్టీనే. కానీ కాంగ్రెస్ పార్టీ బిసిలకు చేసింది శూన్యమనే చెప్పాలి. జనతా పార్టీకి చెందిన మురార్జీ దేశాయ్ ప్రధానిగా ఉన్న సమయంలో దేశ వ్యాప్తంగా ఉన్న వెనుకబడిన తరగతి జాతుల(ఓబిసి)కు రాజ్యాంగం ద్వారా సామాజికంగా, ఆర్థికంగా న్యాయం చేయాలనే సదుద్దేశ్యంతో 1979 జనవరి 1న మండల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ మండల్ కమీషన్ తమ రిపోర్టును 1980 డిసెంబర్ 31న కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఆ సమయంలో జనతా పార్టీ సెక్యులర్‌కు చెందిన చరణ్ సింగ్ దేశ ప్రధానిగా ఉన్నా మండల్ కమీషన్ రిపోర్ట్ పైఏమీ చర్యలు తీసుకోలేకపోయారు. సుమారు దశాబ్దం పాటూ ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల నాయకత్వాలలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారం అనుభవించింది. ఆ సమయంలో వారిరువురూ మండల కమీషన్ రిపోర్ట్‌ను అటకెక్కించారనే చెప్పాలి. తరువాత నేషనల్ ఫ్రంట్‌కు చెందిన వి.పి.సింగ్‌ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే1990 ఆగస్టులో మండల్ కమీషన్‌ను ఆమోదించి దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఓబీసీలకు 27శాతం రిజర్వేషన్లు కల్పించారు. సుప్రీం కోర్టు కూడా ఓబిసి రిజర్వేషన్లు సమర్థించి వాటిని అమలు చేయమని 1992 నవంబర్ 16న అప్పటి కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. 1993 నుంచి ఓబిసి రిజర్వేషన్లు అమలులోకి వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ తారువాత దేశాన్ని ఎక్కువ కాలం పరిపాలించిన పార్టీ భారతీయ జనతా పార్టీ. దేశాన్ని ఎన్నో దశాబ్ధాలు, శతాబ్ధాల నుంచి పట్టి పీడిస్తున్న అనేక జటిల సమస్యలకు బిజెపి ప్రభుత్వం పరిష్కారం చూపింది. దేశంలో 15 శాతం ఉన్న అగ్రవర్ణాల వారికి 10 శాతం ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లు కల్పించింది. 15శాతం ఉన్న అగ్రవర్ణాల వారిలో ఇడబ్ల్యూయస్ రిజర్వేషన్లకు అర్హులైన పేదలు 8శాతం మించి ఉండరని అనేక గణాంకాలు తెలియచేస్తున్నాయి. అయినా బిజెపి ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు ఎందుకు కేటాయించిందో పాలకులకే తెలియాలి. దశాబ్ధాల తరబడి పెండింగ్‌లో ఉన్న చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించే మహిళా బిల్లును 2023లో బిజెపి ప్రభుత్వం సునాయాసంగా గట్టెక్కించింది. 50 శాతంఉన్న మహిళలకు చట్టసభల్లో 33.3శాతం రిజర్వేషన్లు కల్పించబడింది. ఈ మహిళా బిల్లులో యస్.సి, యస్.టిలకు రిజర్వేషన్లు కేటాయించి బిసిలను విస్మరించారు. అదేవిధంగా 55శాతం పైగాఉన్న బిసిలు తమకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించమని, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ కేటాయించమని, ప్రత్యేక బడ్జెట్ కేటాయించమని, ప్రభుత్వ ఉద్యోగాల ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించమని దశాబ్ధాల నుంచి ప్రభుత్వాలను కోరుతున్నారు. వీటిపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నామమాత్రంగా నైనా స్పందించిన దాఖలాలు లేవు. తెలంగాణాలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నికల సమయంలో బిసిని ప్రకటించారు. ఎన్నికలు ముగిసిన వెంటనే రాష్ట్ర పార్టీ అధ్యక్షునిగా అగ్రవర్ణాల వ్యక్తిని నియమించారు. బిసిల పట్ల కాంగ్రెస్‌ను మించి చులకనభా వం బిజెపి పెద్దలకు ఉన్నట్లు ఈ పరిణామాలన్నీ స్పష్టంగా తేటతెల్లం చేస్తున్నాయి. యస్.సి,యస్.టి, అగ్రవర్ణాల పేదలు వారి జనాభా దామాషా ప్రకారం రాజ్యాంగ ఫలాలు అనుభవిస్తూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారు. కానీ జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలు మాత్రం ఇంకా కటిక పేదరికాన్ని అనుభవిస్తున్నారు. రాజ్యాంగ పరంగా ఫలాలు అందించినప్పుడే బిసిలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందుతారు. ●

# ప్రమాణాల ఆచరణపై ప్రభుత్వాలు దృష్టి సారించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

వస్తువులన్నింటికీ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా ఉండాలని నిబంధనలు ఉన్నా, సర్వం నాసిరకం అవుతున్న నేటి పరిస్థితులలో ప్రభుత్వాలు ప్రతి వస్తువు నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది. ప్రపంచ లేదా అంతర్జాతీయ ప్రమాణాల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 14న నిర్వహించబడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు తమతమ దేశాలలో ప్రమాణాలను నిర్ణయించిన సందర్భంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ (ఏఎస్ఎంఈ), ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ (ఐఈసీ), ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐఎస్ఓ), ఇంటర్నేషనల్ టెలి కమ్యూనికేషన్ యూనియన్ (ఐటీయు), ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్స్ (ఐఈఈఈ), ఇంటర్నెట్ ఇంజనీరింగ్ టాస్క్‌ఫోర్స్ (ఐఈటీఎఫ్)వంటి ప్రమాణాల అభివృద్ధి సంస్థలలో వినియోగదారులు, నియంత్రకాలు పరిశ్రమలలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రామాణీకరణప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడం ఈ రోజు ఉద్దేశ్యం. వేలాది మంది నిపుణుల కృషిని గుర్తు చేస్తూ జరుపుకుంటారు. 1946, అక్టోబరు 14న లండన్‌లో జరిగిన సమావేశంలో 25 దేశాల ప్రతినిధులు పాల్గొని వినియోగదారులకు ప్రామాణికమైన, నాణ్యమైన వస్తు ఉత్పత్తులను అందించేందుకు అంతర్జాతీయ ప్రమాణిక సంస్థను ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. దానికి గుర్తుగా అక్టోబరు 14న ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపబడుతుంది. ఒక సంవత్సరం తరువాత అంతర్జాతీయ ప్రమాణిక సంస్థ ఏర్పడినప్పటికీ, 1970 వరకు మొదటి ప్రపంచ ప్రమాణాల దినోత్సవం జరుపు కోలేదు. ప్రస్తుతం ఈసంస్థలో 125 సభ్యదేశాలున్నాయి. ప్రామాణీకరణ ప్రాముఖ్యత గురించి పరిశ్రమలు, వినియోగదారుల లో అవగాహన పెంచుతారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలోని జాతీయ సంస్థలు వేరువేరు రోజుల్లో ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. 2014లో యునైటెడ్ స్టేట్స్ అక్టోబరు 23న ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని నిర్వహించింది. కెనడా దేశపు జాతీయ అక్రెడిటేషన్ బాడీ అయిన స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా (ఎస్.సి.సి) అంతర్జాతీయ సంస్థలతో కలిసి ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంటుంది. 2012లో స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అక్టోబరు 12 శుక్రవారం రోజున ప్రపంచ ప్రమాణాల దినోత్సవాన్ని జరుపుకుంది. 1947లో భారతదేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ చట్టాన్ని ఆమోదించి బ్యూరోను ఒక శాసన బద్ధమైనా సంస్థగా మార్చారు. అప్పటి నుంచే ఐ.ఎస్.ఐ ముద్ర ప్రకటితమైంది. ఈ ముద్ర గల వస్తువులు నాణ్యత కలిగినది. 1947లో భారతీయ ప్రమాణాల సంస్థ మొదటి రెండు విభాగాలను ఏర్పాటు చేసింది. ఒకటి బట్టలకు, రెండవది ఇంజనీరింగ్‌కు సబంధించినది. ఈ సంస్థ నిర్ణయించిన తొలి ప్రమాణం ఏమిటో తెలుసా, మన జాతీయ పతాకం ఎంత పొడవు, వెడల్పు ఉండాలన్నది ఈ సంస్థ నిర్ణయించింది. కాలక్రమంలో టెలి కమ్యూనికేషన్స్, టీకాలు, నూనె గింజలు, త్రాగునీరు, పాడి పరిశ్రమ వంటివి కూడా ఈ సంస్థ పరిధిలోకి చేర్చారు. ఐఎస్ఐ మార్కు సంస్థ అనుమతి లేనిదే ఎవరూ వాడ కూడదు. అన్ని సాంకేతిక పరీక్షలు, తనిఖీలు నిర్వహించిన దరిమిలా ఒక సంవత్సరానికి ఐఎస్ఐ లైసెన్స్ ఇస్తుంది. ప్రతీ సంవత్సరం రెన్యువల్ చేసుకోవాలి. ప్రమాణాలు నిర్ణయించడానికి ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ ప్రమాణ సంస్థలు ఈ రోజునే ప్రారంభించాయి. కనుక ఈ రోజున వరల్డ్ స్టాండర్స్‌డే గా జరుపుకుంటారు. ●

# ప్రజావాక్కు



## పెరుగుతున్న వైద్యం ఖర్చులు

రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి కుటుంబం ఏటా వేల కోట్ల రూపాయలు వైద్య చికిత్సలకే ఖర్చు చేస్తున్నాయనే గణాంకాలు తీవ్రఆందోళన కలిగిస్తున్నాయి. ఈఖర్చు ఎక్కువ శాతం నేరుగా ప్రజల జేబు నుండి వెళ్లిపోతుండడం, ప్రభుత్వ ఆరోగ్య సేవల లోపాన్ని స్పష్టంగా చూపిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సదుపాయాల లేమి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిపుణుల కొరత, మందుల లభ్యత లోపం వంటి అంశాలు ప్రజలను ఖరీదైన ప్రైవేట్ ఆసుపత్రుల వైపుమళ్లిస్తున్నాయి. ఈఆర్థికభారంతో అనేక కుటుంబాలు అప్పుల ఊబిలో పడుతూ, జీవన ప్రమాణం దిగజారుతున్నది. ప్రైవేట్ వైద్య రంగంపై అధిక ఆధారపడడం, ఆరోగ్యరంగంలో అసమానతలను మరింతగా పెంచుతోంది. ప్రజారోగ్యంపై సరైన పెట్టుబడులు లేకపోవడం, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకపోవడం పరిస్థితిని మరింత విషమం చేస్తోంది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## పిల్లలపై ఒత్తిడి పెంచొద్దు

పిల్లల జీవితంలో ప్రేమ, ప్రోత్సాహం, అర్థం చేసుకోవడం చాలా అవసరం. అయితే నేడు చాలా మంది తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మంచి మార్కులు, ర్యాంకులు లేదా విజయాల కోసం పిల్లలపై అత్యధిక ఒత్తిడి తెస్తున్నారు. అది వారిలో భయం, ఆందోళన, నమ్మకం కోల్పోవడం వంటి ప్రతికూల భావాలను పెంచుతుంది. ప్రతి పిల్లవాడు తనదైనవేగం, తనదైన ప్రతిభతో ఎదుగుతాడు. అందుకే, వారిని ఇతరులతో పోల్చకూడదు తప్పులు చేసినా నేర్చుకునే అవకాశం ఇవ్వాలి. పిల్లల మనసులు సున్నితమైనవి.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి. ఆధునిక పద్ధతిలో విద్యా బోధన జరపాలి. అలాగే స్మార్ట్ బోర్డులు, ప్రొజెక్టర్లు ఉపయోగించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ముఖ్యంగా టాయిలెట్‌లు, బెంచీలు, ఉపాధ్యాయులకు కుర్చీలు, లైట్లు, మంచి నీరు, ధృడమైన పాఠశాల బిల్డింగ్, తదితర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## ఔషధ పరిశ్రమలో భద్రత ముఖ్యం

రసాయన ఔషధ పరిశ్రమలు, కర్మాగారాలలో పకడ్బందీగా భద్రత ప్రమాణాలు పాటించాలి. రసాయన ఔషధ పరిశ్రమలలో ఇటీవల తరచూ ప్రమాదాలు సంభవిస్తుండటంతో ప్రాణ నష్టం జరిగింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికులకు నిరంతరం భద్రతాపరమైన అంశాలపై శిక్షణకార్యక్రమాలు, మాక్‌డ్రిల్స్ నిర్వహించాలి. కార్మికుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రతి పరిశ్రమలో భద్రత పట్ల యాజమాన్యం శిక్షణ తరగతులు నిర్వహించాలి. దాంతో చాలా వరకు ప్రమాదాలను నివారించొచ్చు. ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చే నివేదికలు ముఖ్యం కాదని, జీరో ప్రమాదాల స్థాయికి చేరినప్పుడే పరిశ్రమ 100 శాతం అభివృద్ధి సాధించినట్టు లెక్క. నిబంధనలు ఉల్లంఘించినా, భద్రత ప్రమాణాలు పాటించని పరిశ్రమలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## తెలంగాణ విద్యకు కొత్త దిశ

తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ 160 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులను విదేశీపర్యటనకు పంపించాలనేనిర్ణయం తీసుకోవడం విశేషంగా చెప్పుకోవాలి. ఈనిర్ణయం ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే కాకుండా, బోధనా పద్ధతుల్లో నూతన ఆవిష్కరణలకు మార్గం సుగమం చేస్తుంది. విదేశీ పర్యటనలద్వారా ఉపాధ్యాయులు ప్రపంచంలోని అత్యుత్తమ విద్యా విధానాలను, ఆధునిక బోధనా సాంకేతికతలను సమీక్షించి నేర్చుకునే అవకాశం పొందుతారు. ఆ అనుభవాలను తమ పాఠశాలల్లో అమలు చేస్తే విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నేర్చుకునే తపన పెరుగుతుంది. ఇది విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## పి.ఇ.టిలకు ఎన్‌సీసీ డ్యూటీ!

తెలంగాణ రాష్ట్రంలోని వివిధవిద్యాసంస్థలలో, జూనియర్ కళాశాలలో, యూనివర్సిటీలలో, ఎన్.సి.సి. జాబ్‌చార్ట్, ఆటలు, పాటలు, క్రమశిక్షణ వంటి డ్యూటీలను, సంస్కృతిక కార్యక్రమాలు ఇకమీదట నిర్వహించడానికి గాను ఆ విధులను పని విధానం టీచింగ్ చేసేటీచర్స్, లెక్చరర్స్ నుండి బాధ్యతలు తీసివేసి పీఈటీలకు, ఫిజికల్ డైరెక్టర్లకు అప్పగించాలి. అందుకోసం ప్రభుత్వం ఒక ప్రత్యేక జీవో విడుదల చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్ సరికొత్త అడుగు

డి జె మోహన రావు

ప్రపంచంలో అగ్ర ఆర్థికశక్తిగా ఎదగాలనే మనదేశ లక్ష్యంలో ఇప్పుడు ఒక కీలకమైన అడుగు పడింది. అదే విదేశీ ద్రవ్య పరిష్కార విధానం (ఫారిన్ కరెన్సీ సెటిల్‌మెంట్ సిస్టమ్- ఎఫ్‌సీఎస్ఎస్). దీనిని గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ అంటే గుజరాత్ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ టెక్ సిటీలో ప్రారంభించడం ఈ లక్ష్యసాధనలో భాగం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అక్టోబర్ 7, 2025 నాడు ఎఫ్‌సీఎస్ఎస్‌ను ప్రారంభించారు. ఇది కేవలం సాంప్రదాయ పద్ధతి స్థానంలో కొత్త టెక్నాలజీ తీసుకురావడం మాత్రమే కాదు, ప్రపంచ దేశాల మధ్య కరెన్సీ మార్చుకునే పద్ధతిలో మనదేశం తెచ్చిన ఒక వ్యవస్థాగత మార్పు. ఈ విధాన ముఖ్యలక్ష్యం విదేశీ లావాదేవీల్లోని అనవసరమైన ఆలస్యాన్ని, అధిక ఖర్చును, ఆ ప్రక్రియలో ఉన్న ప్రమాదాన్ని పూర్తిగా తొలగించడమే. ఎఫ్‌సీఎస్ఎస్ విజయవంతమైతే మన గిఫ్ట్ సిటీ అంతర్జాతీయంగా పేరుగాంచిన లండన్, న్యూయార్క్, సింగపూర్ వంటి అగ్ర ఆర్థిక కేంద్రాలకు సమానంగా ఎదగగలుగుతుంది. ముఖ్యంగా మన దేశీయ బ్యాంకులు ఇకపై విదేశీ కరెన్సీ చెల్లింపుల కోసం ఇతర దేశాల కరస్పాండెంట్ బ్యాంకుల సేవలకు, వాటి పని వేళలకు ఎక్కువగా ఎదురుచూడాల్సిన అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఎఫ్‌సీఎస్ఎస్ ఆవశ్యకతను పూర్తిగా అర్థం చేసుకోవాలంటే, దాని రాకముందు విదేశీ లావాదేవీలు ఎలా జరిగేవో పరిశీలించాలి. సాంప్రదాయ పద్ధతిని ఒక చిన్న ఉదాహరణతో అర్థం చేసుకుందాం. గిఫ్ట్ సిటీలోని ఒక బ్యాంకు (దీనిని ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ యూనిట్ ఐబియు అంటారు) అమెరికన్ డాలర్లలో ఒక లావాదేవీ చేస్తే, ఆ డబ్బు నేరుగా చేరేది కాదు. ఆ లావాదేవీ పూర్తి కావడానికి డబ్బు అమెరికా, యూరప్‌లోని కరస్పాండెంట్ బ్యాంకులు సహా అనేక మధ్యవర్తి బ్యాంకుల సంక్లిష్టమైన గొలుసు గుండా ప్రయాణించాల్సి వచ్చేది. ఈ మొత్తం ప్రక్రియ పూర్తి కావడానికి సుమారు 36 నుండి 48 గంటల సుదీర్ఘ సమయం పట్టేది. ఈ సుదీర్ఘ నిరీక్షణ కాలం అనేక తీవ్రమైన సమస్యలకు దారితీసేది. ఏదైనా ఒక బ్యాంకు దివాలా తీసినా లేదా డబ్బు చెల్లించడంలో

రెండోది నిధులు వృథా అవడం. బ్యాంకులు ఎప్పుడూ విదేశీ ఖాతాలలో పెద్దమొత్తంలో డబ్బును నిల్వ చేసి ఉంచాలి. సిద్ధంగా ఉంచిన ఈ డబ్బు, తమ దేశీయ అవసరాలకోలేదా ఇతర పెట్టుబడులకో ఉపయోగపడేదికాదు. మూడవ సమస్య ఖర్చు పెరగడం. ప్రతి మధ్యవర్తి బ్యాంకు తమ సేవలకు తప్పకుండా ఫీజులు వసూలు చేయడంతో, చివరకు లావాదేవీ చేసే వారికి అయ్యేఖర్చు బాగా పెరిగిపోయేది. ఎఫ్‌సీ



ఎస్ఎస్ ఈ సమస్యలన్నింటికీ మూడు కీలకమైన పరిష్కారాలను చూపించింది. ఎఫ్‌సీఎస్ఎస్ ద్వారా విదేశీ కరెన్సీ లావాదేవీలు 'రియల్ టైమ్'లో అంటే తక్షణమే పరిష్కారం అవుతాయి. దీన్ని సాకారం చేయడానికి అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ (ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్స్ అథారిటీ- ఐఎఫ్ఎస్సిఎ) ఒక ప్రత్యేకమైన 'స్థానిక సెటిల్‌మెంట్ బ్యాంకు'ని ఏర్పాటు చేసింది. గిఫ్ట్ సిటీలోని అన్ని బ్యాంకులు ఈ స్థానిక బ్యాంకులో విదేశీ కరెన్సీకి సంబంధించిన ఖాతాలను తెరుస్తాయి. దీనివల్ల ఒక బ్యాంకునుంచి మరొక బ్యాంకుకు డాలర్లు పంపాల్సివస్తే, ఆ డబ్బు అంతర్జాతీయ మార్గాల గుండా ప్రయాణించకుండా, కేవలం ఈ స్థానిక ఖాతాల మధ్యే క్షణాల్లో మార్పిడి జరుగుతుంది. దీనివల్ల బ్యాంకులు తమ నిధులు ఎప్పుడు, ఎంత అందుబాటులో ఉంటాయో అనే దానిపై ఖచ్చితమైన అంచనా వేయగలుగుతాయి. ప్రస్తుతం అమెరికన్ డాలర్స్ మాత్రమే ఈ పద్ధతిలో మార్పిడి చేస్తున్నారు. త్వరలోనే ఇతర ప్రముఖ అంతర్జాతీయ కరెన్సీలను కూడా ఈ విధానంలోచేరుస్తారు. అలాగే ఈ నూతన పద్ధతిలో సెటిల్‌మెంట్ ప్రమాదం పూర్తిగా తొలగిపోతుంది. ఎందుకంటే డబ్బు పంపడం, స్వీకరించడం అనే లావాదేవీలోని రెండు భాగాలు ఒకేచోట ఒకే సమయంలో పూర్తి అవుతాయి. దీనివల్ల మధ్యలో ఆగిపోయే అవకాశమే ఉండదు. అంతేకాకుండా, బ్యాంకులు తమ లావాదేవీల కోసం విదేశీ బ్యాంకుల్లో పెద్దమొత్తంలో నిధులు వృథాగా నిల్వచేయాల్సిన అవసరం ఉండదు. విముక్తి పొందిన ఈ నిధులు దేశీయ, అంతర్జాతీయ ఆర్థిక కార్యకలాపాలలో పెట్టుబడిగా మారడానికి అవకాశం కల్పిస్తాయి. ఇది బ్యాంకుల వద్ద డబ్బు అందుబాటును అంటే ద్రవ్య లభ్యతను బలోపేతం చేస్తుంది. అంతర్జాతీయ ఆర్థిక సేవల కేంద్రాలప్రాధికార సంస్థ పర్యవేక్షణలో, భారతదేశంలోని చెల్లింపుల పరిష్కార వ్యవస్థల చట్టం 2007కింద పనిచేస్తుంది. ఈ చట్టబద్ధమైన, కట్టుదిట్టమైన వ్యవస్థ విదేశీ సంస్థలకు ఒక పెద్ద భద్రత ఇస్తుంది. ఇది చట్టపరమైన స్పష్టతను, ప్రమాద నివారణను, పూర్తి పారదర్శకతను అందిస్తుంది. దీనివల్ల విదేశీ పెట్టుబడిదారులు, పెద్ద అంతర్జాతీయ బ్యాంకులుఎటువంటి సందేహం లేకుండా మన దేశంలో పెట్టుబడులు పెట్టడానికి, గిఫ్ట్ సిటీలో తమ కార్యకలాపాలను విస్తరించడానికి మరింత ఎక్కువగా ముందుకు వస్తారు. భారతదేశం తీసుకున్న చారిత్రాత్మక, వ్యూహాత్మక అడుగు. వేగవంతమైన, తక్కువఖర్చుతో కూడిన, నమ్మక మైన లావాదేవీల పరిష్కార వేదికగా గిఫ్ట్ సిటీని చూసి అంతర్జాతీయ పెట్టుబడిదారులు, ఆర్థిక సంస్థలు తమగ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటారు. దీని ద్వారా మన దేశం ప్రపంచ నిధుల కేంద్రంగా మారుతుంది. అలాగే అంతర్జాతీయవాణిజ్య లావాదేవీలలో ఆలస్యం, ఖర్చులు తగ్గడం వలన భారతీయ వ్యాపారాలు ప్రపంచవ్యాప్తంగా మరింత పోటీ పడగలుగుతా యి. ఇది దేశీయ ఎగుమతులు, దిగుమతులను పెంచిమొత్తం మీద దేశ ఆర్థికవృద్ధికి బాగా సహాయపడుతుంది. ఎఫ్‌సీఎస్ఎస్ అనేది కేవలం టెక్నాలజీ వ్యవస్థ మాత్రమే కాదు. ఇది ప్రపంచ ఆర్థికరంగాన్ని నడిపించే దేశాల సరసన మన దేశం మరింత స్థిరంగా, విశ్వాసంతో నిలబడగలుగుతుందని చాటే ఒక గట్టి ప్రకటన. ●

14-10Pg5.qxd:14-10Pg5.qxd 1/1/02 5:43 AM Page 1



# భారత్‌లో తిష్టకు ఆఫ్రికన్ల కొత్త ఎత్తుగడలు

- నేరాలకు పాల్పడి, కాంట్రాక్టు పెళ్లిళ్లు చేసుకుని జైళ్లకు వెళుతున్న వైనం
- కేసులను కొలిక్కితెచ్చి బలవంతంగా వెనక్కి పంపేందుకు పోలీసుల ప్రయత్నాలు




**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాతవార్త:** భారత్‌లో తిష్టవేసేందుకు ఆఫ్రికాదేశాలకు చెందినకొందరునేరగాళ్ల కొత్తఎత్తుగడలు వేస్తున్న తీరు పోలీసులను సైతం షాక్‌కు గురిచేస్తోంది. ఇక్కడ అక్రమంగా ఏళ్లతరబడి వుంటున్న అనేక మంది ఆఫ్రికన్ నేరగాళ్ల ఇందుకోసం చిన్నా చితక నేరాలతో పాటు, ఇతరులతో అనవసరంగా గొడవలు పడి పోలీసు కేసుల్లో అరెస్టయి జైళ్లకు వెళుతుండడంతో పాటు కాంట్రాక్ట్ వివాహాలు చేసుకుని అమ్మాయిలను మోసం చేస్తున్నారు. ఈ కారణాలవల్ల వీసా గడువుముగిసినా కోర్టులో కేసులుండడంవల్ల వీరిని పోలీసులు వెనక్కు పంపలేక పోతున్నారు. ఆఫ్రికా దేశాలలో బతుకు పోరాటం నరకంగా వుండడం వివిధ కారణాల చేత భారత్‌కు వస్తున్న ఆఫ్రికన్లలో అనేక మంది తిరిగి వెళ్లేందుకు మనస్సు అంగీకరించక ఇక్కడే తిష్ట వేస్తున్నట్లు పోలీసులుచెబుతున్నారు.

ఆఫ్రికా దేశాలకు చెందిన వందలాది మంది భారత్‌లో అక్రమంగా వుండడం, వీరిలో 90 శాతంమంది నేరచరిత్ర కలిగి వుండడం పోలీసులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. ఒకప్పుడు నైజీరియాకు చెందిన కొందరు నేరగాళ్ల మాత్రమే భారత్‌లో అక్రమంగా వుండగా ఇప్పుడు ఈ జాబితాలో ఉగాండ, జాంబియా, కెన్యా సహా మరికొన్ని దేశాలకు చెందిన వారు కూడా చేరారు. ఆఫ్రికా దేశాలలో అంతర్గత సంక్షోభ సమస్య అధికంగా వుండగా, తీవ్రమైన కరువు కాటకాలు మరింత కుంగదీస్తోంది. దీంతో పాటు ఉగ్రవాద సమస్య అక్కడి ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దీనికి తోడు జాతుల సమస్యలతో సాగుతున్న మారణకాండ అక్కడి ప్రజల బతుకులను మరింత దుర్భరంగా మారుస్తోంది. ఈ క్రమంలో భారత్ సహా అనేక దేశాలకు వలస వెళుతున్న ఆఫ్రికన్లు ఆతరువాత అక్కడే వుండేందుకు మక్కువ చూపుతున్నారు. ఇందులో భారత్ వుండేందుకు మరింత ఎక్కువ మంది ఇష్టపడుతున్నారని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. ఇదంతా ఇలావుంటే ఆఫ్రికన్ల వల్ల భారత్‌లోని అనేక నగరాలలో డ్రగ్స్ కల్చర్ బాగా పెరిగిందని నిఘా వర్గాల పరిశీలనలో తేలింది. ఆఫ్రికా దేశాల నుంచి తక్కువ ధరకు నాణ్యమైన కొకైన్ సహా హెరాయిన్, ఎల్ఎస్‌టి వంటి డ్రగ్స్‌ను భారత్‌కు తెస్తూ ఇక్కడ అధిక ధరలకు అమ్ముతూ అనేక మంది ఆఫ్రికన్లు జల్సా జీవితం గడుపుతు న్నారు. వీరంతా దక్షిణాదినగరాలైన హైదరా బాద్, బెంగళూరు, చెన్నైతో పాటు పశ్చిమాది నగరాలు ముంబాయి. గోవాలలో ఎక్కువగా తిష్ట వేస్తున్నారు. ఇటీవల హైదరాబాద్, బెంగళూరు, గోవా పోలీసులకు పట్టుబడ్డ డ్రగ్స్ స్మగ్లర్ల వద్ద కోట్లాది రూపాయల ఆస్తులు వున్నట్లు తేలింది. ఇదంతా డ్రగ్స్ స్మగ్లింగ్ వల్లే వీరు సంపాదించి నట్లు వెల్లడయ్యింది. డ్రగ్స్ కేసుల్లో అరెస్టయిన వారిలో 90శాతం నేరగాళ్ల వీసా గడువు ముగి సినా ఇక్కడే వుండడంతో పాటు మరికొందరు తప్పుడు పత్రాలతో వుంటున్నట్లు తేలింది.

**కేసులను కొలిక్కితెచ్చి బలవంతంగా వెనక్కు పంపేందుకు పోలీసుల ప్రయత్నాలు**

ఇదిలావుండగా నిందితులుగావుంటూ ఏళ్లతరబడి భారత్‌లో అక్రమంగా వుంటున్న ఆఫ్రికన్లను బలవంతంగా వారిదేశాలకు పంపేందుకు కేంద్రం నిర్ణయించినట్లు సమాచారం. వీరిపై వున్న కేసులను వీలైనంత త్వరగా కొలిక్కి తెచ్చేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లుగా తెలిసింది. చిన్నాచితక కేసులను కోర్టులో వీలైనంత త్వరగా పరిష్కరించి ఇందులో నేరగాళ్లుగా వున్న ఆఫ్రికన్లను వారి దేశాలకు బలవంతంగా పంపేందుకు కేంద్రం చేబట్టిన చర్యలు కొంతమేర ఫలితాలు ఇస్తున్నాయి. హైదరాబాద్ సహా పలునగరాలలో అక్రమంగా వుంటున్న వంద మంది వరకు ఆఫ్రికన్ల కేసులను మూడు నెలల క్రితం ఆయా రాష్ట్రాల పోలీసులు ఓ కొలిక్కితెచ్చి వారిని వారి దేశాలకు పంపడం కొసమెరుపు.




# గూగుల్‌కు పోటీగా మ్యాపుల్స్

## యాప్ అద్భుతంగా ఉందన్న కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ప్రపంచవ్యాప్తంగా నావిగేషన్ కోసం విరివిగా ఉపయోగించే గూగుల్ మ్యాప్స్‌కు గట్టి పోటీనిచ్చేలా ఓ స్వదేశీ యాప్‌కు కేంద్ర ప్రభుత్వం మద్దతుగా నిలిచింది. గూగుల్ కన్నా మెరుగైన ఫీచర్లతో భారతదేశంలో తయారైన మ్యాపుల్స్ నావిగేషన్ యాప్ అద్భుతంగా పనిచేస్తోందని కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కొనియాడారు. ఈ యాప్‌ను ప్రతి ఒక్కరూ తప్పకుండా వాడాలని ఆయన దేశ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ చేశారు. తాను స్వయంగా మ్యాపుల్స్ యాప్‌ను ఉపయోగిస్తున్న వీడియోను పంచుకున్నారు. ఈ యాప్‌లో ఫ్లైఓవర్లు, ఓవర్‌బ్రిడ్జిలను సులభంగా గుర్తించవచ్చని, అపార్ట్‌మెంట్‌లలో ఉండే దుకాణాల వివరాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయని ఆయన వివరించారు. ఇందులో 13 రకాల ప్రత్యేక ఫీచర్లు ఉన్నాయని, ఇవి ప్రయాణాన్ని మరింత సులభతరం చేస్తాయని తెలిపారు. మంత్రి చేసిన ఈ ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గామారింది. స్వదేశీ యాప్‌కు కేంద్రమంత్రి ప్రచారం కల్పించడంపై నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మ్యాపుల్స్ యాప్‌ను మ్యాప్‌మైఇండియా సంస్థ అభివృద్ధి చేసింది. ఈ యాప్‌లో 3డి జంక్షన్ వ్యూ, లైవ్ ట్రాఫిక్ సిగ్నల్ టైమర్లు, భద్రతా హెచ్చరికలు, ప్రాంతీయ భాషల సపోర్ట్‌వంటి అనేక ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. ముఖ్యంగా భారతీయ రోడ్లు, జంక్షన్ల పరిస్థితులకు అనుగుణంగా దీన్ని తీర్చిదిద్దినట్లు సంస్థతెలిపింది. మంత్రి ట్వీట్‌కు స్పందించిన మ్యాప్ మై ఇండయా సంస్థ ఆయనకు కృతజ్ఞత తెలిపింది. భారత్‌లో డ్రైవింగ్‌ను మరింత సురక్షితంగా, సులభంగా మార్చడమే తమ లక్ష్యమనిపేర్కొంది. దేశ ప్రజలందరూ స్వదేశీ సాంకేతిక విప్లవంలో భాగస్వాములు కావాలని కోరింది. ఇప్పటి వరకు ఈ యాప్‌ను 3.5 కోట్ల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నట్లు సంస్థ వెల్లడించింది.

# శ్రేసన్ ఫార్మాకు లైసెన్స్ రద్దు

### కోల్డ్‌రిఫ్ దగ్గుమందుతో పలు మరణాలు

### కంపెనీ మూసివేతకు తమిళనాడు సర్కారు ఆదేశాలు

**చెన్నై, అక్టోబరు 13:** 'కోల్డ్‌రిఫ్' దగ్గు మందు వల్ల మధ్యప్రదేశ్‌లో 20 మందికిపైగా చిన్నారులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. కోల్డ్ రిఫ్ దగ్గు మందు తయారీ సంస్థ శ్రేసన్ ఫార్మా అనుమతులు రద్దు చేసినట్లు సోమవారం తమిళ నాడు ప్రభుత్వం వెల్లడించింది. అలాగే కంపెనీ మూసివేతకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపింది. రాష్ట్రంలోని ఇతర ఔషధ తయారీ సంస్థల్లో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించినట్లు పేర్కొంది. ఈ దగ్గు మందును తమిళనాడులోని కాంచీపురానికి చెందిన శ్రేసన్ ఫార్మా యూనిట్ తయారుచేసింది. మరణాల నేపథ్యంలో ఈ కంపెనీలో తనిఖీ చేయగా.. సిరప్‌లో 48.6 శాతం అత్యంత విషపూరితమైన డైఇథైలిన్ గ్లైకాల్ ఉందని తేలినట్లు అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. సరైన తయారీ పద్ధతులు అవలంబించడంలేదని, 300కు పైగా ఉల్లంఘనలను రికార్డు చేసినట్లు చెప్పారు. ప్రత్యేక దర్యాప్తు బృందం ఇప్పటికే కంపెనీ యజమాని జి.రంగనాథన్‌ను అరెస్టు చేసింది. అలాగే సోమవారం ఉదయం ఫార్మా సంస్థకు చెందిన పలు ప్రాంగణాల్లో ఇడి తనిఖీలు నిర్వహించింది. దగ్గు మందు మరణాలకు తమిళనాడు అధికారుల నిర్లక్ష్యమే కారణమని దర్యాప్తులో భాగంగా కేంద్ర ఔషధ నియంత్రణ సంస్థ (సిడిఎస్‌సిఒ) గుర్తించినట్లు జాతీయమీడియా కథనాలు పేర్కొన్న సంగతితెలిసిందే. రాష్ట్ర ఔషధ నియంత్రణ సంస్థ నిబంధనలను విస్మరించిందని, కేంద్రం చేసిన సిఫార్సులకు అనుగుణంగా చర్యలు తీసుకోవడంలో విఫలమైందని పేర్కొన్నాయి. దగ్గుమందు తయారీ విషయంలో సరైన పర్యవేక్షణ లేదని, సకాలంలో చర్యలు తీసుకోకపోవడంతో విషపూరితమైన సిరప్ మార్కెట్‌లోకి ప్రవేశించిందని, ఆ నిర్లక్ష్యం పిల్లల మరణాలకు దారితీసిందని తెలిపాయి.

# ట్రేడ్ డీల్‌పై మలివిడత చర్చలు

## నేడో రేపో అమెరికాకు భారత్ బృందం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి సంబంధించి మలివిడత చర్చల కోసం భారత్ బృందం త్వరలో వాషింగ్టన్ వెళ్లనుంది. అధికార వర్గాల కథనం ప్రకారం పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించడం, ఒప్పందం తొలి దశను ఖరారు చేయడం లక్ష్యంగా మలి విడత చర్చల కోసం భారత ఉన్నతస్థాయి వాణిజ్య ప్రతినిధి బృందం అమెరికా వెళ్లనుంది. అమెరికాతో చర్చలు సానుకూల మార్గంలో సాగుతున్నాయి. ద్వైపాక్షిక ఒప్పందం మొదటి దశ ఈ నెలాఖరు లోపు ముగుస్తుందని రెండు పక్షాలు ఆశాభావం వ్యక్తంచేస్తున్నాయి. ట్రంప్ సుంకాల విధింపుతో వాణిజ్య ఒప్పందానికి బ్రేకులుపడ్డాయి. అయితే, పరస్పర సుంకాల వల్ల ఇరుదేశాలకు నష్టం వాటిల్లుతున్నందున సాధ్యమైనంత త్వరగా ట్రేడ్ డీల్‌కు రావాలని నిర్ణయించాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉభయదేశాలు ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు ప్రారంభించాయి. దీనికి సంబంధించి తొలి దశ చర్చలను అక్టోబర్, నవంబర్‌లో పూర్తి చేయాలని షెడ్యూల్ కూడా చేశారు. ఇప్పటి వరకు ఐదు దశల్లో వాణిజ్య చర్చలు సాగాయి. ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయెల్ వాణిజ్య చర్చల కోసం అధికార ప్రతినిధి బృందంతోకలిసి న్యూయార్క్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈసందర్భంగా ఇరుదేశాలమధ్య వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన వివిధ అంశాలపై నిర్మాణాత్మక చర్చలు జరిపారు. గోయెల్ అమెరికా పర్యటన అంతా సానుకూలంగాసాగింది. ఈ పర్యటనలో పీయూష్ గోయెల్ అమెరికా వాణిజ్య ప్రతినిధి జెమిసన్ గ్రీర్, భారత్‌లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్జియో గోర్‌తోనూ సమావేశమై సమాలోచనలు జరిపిన విషయం తెలిసిందే.

# రాజకీయ అంశాలు కోర్టులకెందుకు?

## రాహుల్ వ్యాఖ్యలపై దాఖలైన పిల్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'అనే నినాదంతో 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఇటీవల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, బిజెపి, ఎన్నికల సంఘంపైన 'ఓటు చోరీ' వ్యాఖ్యలు చేశారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సిట్ విచారణ కోరుతూ దాఖలైన పిల్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చిలతో కూడిన ధర్మాసనం పిల్‌ను విచారించేందుకు నిరాకరించింది. ఈ అంశంపై ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. తాను ఫిర్యాదు చేసినప్పటికీ ఎన్నికల సంఘం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పిటిషనర్ అత్యున్నత న్యాయస్థానానికి తెలియజేశారు. దీనిపై కోర్టు స్పందిస్తూ రాజకీయ అంశాలకు కోర్టులోను వేదిక చేసుకోవద్దు. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలని తేల్చి చెప్పింది. బిజెపి, ఎన్నికల సంఘం కలిసి దేశంలో ఓట్ల చోరీకి పాల్పడుతున్నాయని కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ ఆరోపిస్తున్నారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దొంగిలించిన ఓట్లతో ఏర్పడిందంటూ రాహుల్ విమర్శించారు. ప్రధాన మంత్రి కూడా ఓట్ల తస్కరణకు పాల్పడ్డారని ఆరోపించారు. కొందరు పారిశ్రామికవేత్తలకు ప్రయోజనం కలిగించేందుకు ప్రజల ఓటు హక్కును దొంగిలించేందుకు బిజెపి ప్రయత్నిస్తోందని ఘాటు విమర్శలు చేశారు. త్వరలో బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదేవిధంగా ఓట్లు దొంగలించడానికి కుట్ర పన్నుతున్నారన్నారు. మహారాష్ట్ర సహా ఇతర రాష్ట్రాలలో ఓట్లు చోరీ చేయడంలో ఎన్డీయే ప్రభుత్వం విజయవంతమైందని, బీహార్‌లో మాత్రం బిజెపి, ఇసిని ఒక్క ఓటు కూడా చోరీ చేయనివ్వబోమని వ్యాఖ్యానించారు. కాగా రాహుల్ చేసిన ఆరోపణలు బిజెపి నేతలు, ఎన్నికల కమిషన్ అధికారులు ఖండించారు.

## బీహార్ ఎన్నికలు సమీపిస్తున్నవేళ..

# లాలూ కుటుంబంపై ఢిల్లీ కోర్టు అభియోగాలు



**పాట్నా, అక్టోబర్ 13:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీ సమీపిస్తోన్న తరుణంలో మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ కుటుంబానికి షాక్ తగిలింది. అవినీతి కేసులో లాలూతో పాటు ఆయన సతీమణి రబ్రీదేవి, కుమారుతు తేజస్వీ యాదవ్‌పై సోమవారం ఢిల్లీ కోర్టు అభియోగాలు మోపింది. ఈ కేసులో వారు విచారణను ఎదుర్కోనున్నారు. లాలూ ప్రసాద్ రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో ఐఆర్‌సిటిసి హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టులు కేటాయించడంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. మోసం, కుట్ర, అవినీతి నిరోధక చట్టం కింద రౌజ్ అవెన్యూ కోర్టు లాలూ కుటుంబంపై అభియోగాలు నమోదుచేసింది. రైల్వే మంత్రిగా తన పదవిని దుర్వినియోగం చేశారని ఈ సందర్భంగా న్యాయస్థానం వ్యాఖ్యానించింది. తాము ఏ తప్పూ చేయలేదని లాలూ, తేజస్వి కోర్టుకు వెల్లడించగా అసలు ఇది తప్పుడు కేసు అని రబ్రీదేవి పేర్కొన్నారు. 2004-2009లో లాలూ రైల్వే మంత్రిగా పనిచేశారు. ఆ సమయంలో ఐఆర్‌సిటిసి హోటళ్ల నిర్వహణ కాంట్రాక్టుల కేటాయింపులో అవినీతి జరిగిందనేది ఆరోపణ. ఆ కాంట్రాక్టులను సుజాత హోటల్‌కు అప్పగించారు. ఆ ఒప్పందానికి బదులుగా లాలూయాదవ్ ఒక బినామీ కంపెనీ ద్వారా ఖరీదైన ప్రాంతంలో మూడు ఎకరాల భూమిని పొందారని సిబిఐ పేర్కొంది. ఈ వ్యవహారంలో 2017లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

నిందితులపై అభియోగాలు మోపేందుకు తగిన సమాచారం ఉందని కోర్టులకు వెల్లడించింది. ఆ వాదనను లాలూ న్యాయవాది తోసిపుచ్చారు. ఇదిలా ఉంటే వచ్చే నెల బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఎన్డీయే, లాలూ పార్టీ ఆర్జేడి నేతృత్వంలోని మహాగఠ్‌బంధన్‌అధికారం కోసం హారాహోరీగా ప్రచారం చేస్తున్నాయి. ప్రత్యర్థులు తమ ప్రచారంలో ఈ కేసును ఎత్తి చూపే అవకాశం ఏర్పడింది. బీహార్‌లో అసెంబ్లీ స్థానాలకు నవంబరు 6,11 తేదీల్లో ఎన్నికలు జరగనున్నాయి.

# సంక్షిప్తంగా..

## కరూర్ తొక్కిసలాటపై సిబిఐ దర్యాప్తు: సుప్రీం

**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** కరూర్ తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించింది. సిబిఐ దర్యాప్తు పర్యవేక్షణకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ అజయ్ రస్తోగి ఆధ్వర్యంలో ముగ్గురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసింది. గత నెల 27న టివికె పార్టీ అధ్యక్షుడు విజయ్ కరూర్‌లో నిర్వహించిన ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 60 మంది గాయపడ్డారు. ఈ ఘటనపై సిట్ దర్యాప్తునకు మద్రాసు హైకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టివికె పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సిట్ దర్యాప్తును దేశ అత్యున్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. తమ పార్టీ పట్ల సిట్ పక్షపాతంతో వ్యవహరిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు తొక్కిసలాట ఘటనపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. 41 మంది మృతి చెందిన తొక్కిసలాట ఘటన దేశాన్ని కదిలించిందని పేర్కొంది. ఈ మేరకు సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. నిస్సందేహంగా.. న్యాయసమ్మతమైన, పక్షపాతరహిత విచారణ అనేది పౌరుల హక్కు అని వ్యాఖ్యానించింది.

## పదవి నుంచి తప్పకుంటా: కేంద్రమంత్రి సురేష్ గోపి



**తిరువనంతపురం, అక్టోబరు 13:** మళ్లీ యాక్టింగ్ వైపు మళ్లే యోచనలో ఉన్నట్లు కేంద్రమంత్రి, బిజెపి ఎంపి సురేశ్ గోపి తెలిపారు. కేరళలోని కన్నూర్‌లో రాజ్యసభ ఎంపి సదానందన్ మాస్టర్ అధికారిక కార్యాలయం ప్రారంభోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తన ఆదాయం బాగా తగ్గిపోయిందని అన్నారు. దాదాపుగా నిలిచి పోయిందని అన్నారు. ఆదాయంకోసం మళ్లీ నటనపై దృష్టి పెట్టాలని అనుకుంటున్నట్లు తెలిపారు. తన స్థానంలో రాజ్యసభ ఎంపి సదానందన్‌ను నియమించాలని కూడా ప్రతిపాదించానని ఆయన అన్నారు. పార్టీలోతానే అత్యంత పిన్నవయస్కుడినని తెలిపారు. 2008లో పార్టీ సభ్యత్వం తీసుకున్నట్లు చెప్పారు. ప్రజలు ఎన్నుకున్నతనను కేంద్రమంత్రిని చేయాలని పార్టీ భావించినట్లు తెలిపారు. మలయాళం సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడైన సురేశ్ గోపి త్రిసూర్ నియోజకవర్గం నుంచి బిజెపితరఫున పోటీచేసి ఎంపిగాఎన్నికయ్యారు. రాష్ట్రంలో తొలి బిజెపిఎంపిగా రికార్డు సృష్టించారు.

## పుణేలో చిరుత దాడి: చిన్నారి మృతి

**ముంబయి, అక్టోబరు13:** పొలంలో పనిచేస్తున్న అయిదేళ్ల చిన్నారిపై చిరుత పులి దాడి చేసిన ఘటన మహారాష్ట్రలోని పుణెలో చోటుచేసుకుంది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం పింపార్ఖేడ్ గ్రామంలో తమ ఇంటి సమీంపలోని పొలంలో పనిచేస్తున్న తాతకు మంచినీళ్లు ఇవ్వడానికి శివన్యశైలేష్ బొంబే అనే అయిదేళ్ల చిన్నారి వెళ్లింది. ఆ సమయంలో అక్కడే నక్కి ఉన్న చిరుతపులి ఒక్కసారిగా చిన్నారిపై దాడి చేసి పొలాల్లోకి ఈడ్చుకుపోయింది. అక్కడే పనిచేస్తున్న వ్యక్తుల అది గమనించి కర్రలతో చిరుతను తరమడంతో కొద్ది దూరంలో చిన్నారిని వదిలి వెళ్లిపోయింది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి మెడకు తీవ్ర గాయాలవడంతో ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సమాచారం అందుకున్న పోలీసులు, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. చిరుతపులిని గుర్తించేందుకు కెమెరా ట్రాప్‌లను, థర్మల్ డ్రోన్‌లను ఉపయోగించామని, 10 బోన్లు ఏర్పాటు చేశామని ఫారెస్ట్ డివిజన్ అధికారి పేర్కొన్నారు. సోమవారం చిరుత బోనుకు చిక్కిందని అటవీశాఖ అధికారులుపేర్కొన్నారు.

## పాకిస్థాన్‌లో ఆందోళనల అగ్గి

**ఇస్లామాబాద్, అక్టోబరు 13:** గాజాలో మరణాలు, ట్రంప్ శాంతి ప్రణాళికను నిరసిస్తూ ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తెహ్రీక్-ఇ-లబైక్ పాకిస్థాన్ (టిఎల్‌పి) కార్యకర్తలు చేస్తోన్న ఆందోళనలతో పాకిస్థాన్ భగ్గుమంటోంది. గత వారం మొదలైన ఉద్రిక్తతలు రోజురోజుకూ తీవ్రమవుతున్నాయి. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. దాంతో ఒక అధికారి సహా పలువురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలతో లాహోర్‌లో రోజువారీ కార్యకలాపాలు నిలిచిపోయాయి. గాజా యుద్ధం ముగింపుపై పాలస్తీనా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే.. పాక్ హింసాత్మకంగా మారడం గమనార్హం. ట్రంప్ శాంతి ప్రణాళిక ప్రకటించిన తర్వాత ఇస్లామాబాద్‌లోని అమెరికా ఎంబసీ ముట్టడికి ప్లాన్ చేసింది. వారిని అడ్డుకునేందుకు పోలీసులు చేస్తోన్న ప్రయత్నాలు హింసాత్మకంగా మారుతున్నాయి.

# ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు గని ఎక్కడో తెలుసా?

**వాషింగ్టన్, అక్టోబరు 13:** బంగారం.. ఈపేరు వింటేనే చాలా మందిలో వైబ్రేషన్లు వస్తాయి. కారణమేమంటే దానిపై వారికి ఉంటే మక్కువ. ముఖ్యంగా మహిళలు బంగారం పేరు వినగానే అటెన్షన్ అవుతుంటారు. పసిడి కొనేందుకు ఎంతో ఆసక్తి చూపిస్తుంటారు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం బంగారం ధర సామాన్యులకు అందనంత దూరంలో ఉంది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 1.25 లక్షలు దాటింది. కేవలం ఈ ఒక్క సంవత్సరంలోనే దాదాపు 50 శాతం ధర పెరిగింది. ఇదే సమయంలో కొందరికి విచిత్రమైన ప్రశ్నలు వస్తున్నాయి. అలాంటి వాటిల్లో ప్రపంచంలో అత్యధిక బంగారం ఎక్కడ ఉంది? ఏ దేశంలో ఎక్కువ ఉత్పత్తి అవుతుంది? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఆ దేశం ఏమిటి? అక్కడ యేడానికి ఎంత బంగారాన్ని వెలికితీస్తారో తెలిస్తే నిజంగా ఆశ్చర్యపోతారు. మరి ఆ వివరాలిలా ఉన్నాయి.

ప్రపంచంలో అతిపెద్ద బంగారు గని పేరు నెవాడా గోల్డ్‌మైన్. ఇది అమెరికాలోని నెవాడా రాష్ట్రంలో ఉంది. ఈ గనిలో యేటా టన్నుల కొద్దీ గోల్డ్‌ను వెలికితీస్తుంటారు. భూమిపైనే అతిపెద్ద బంగారు గనిగా ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఈ బంగారు గనిని బారిక్ గోల్డ్, న్యూమెంట్ కార్పొరేషన్ అనే సంస్థలు కలిపి నడుపుతున్నాయి. ఈ గనిలో యేటా సుమారు వంద టన్నులు అంటే లక్షకిలోల గోల్డ్‌ను బయటకు తీస్తున్నారు. ప్రస్తుతం భూమిపై వినియోగంలో ఉన్న అతిపెద్ద బంగారు గని ఇదేనని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అగ్రరాజ్యమైన అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఈ బంగారు గని ఒక అక్షయపాత్రలా ఉపయోగపడుతుంది. ప్రస్తుతానికి ప్రపంచంలో ఎక్కువ బంగారం నిల్వలు ఉన్న దేశం కూడా యుఎస్ కావడం గమనార్హం. అంతలా అమెరికా బంగారాన్ని రిజర్వ్ చేయడానికి ఈ గని కూడా ఒక కారణమని అక్కడి మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇకపోతే మన దేశంలో కూడా బంగారు గనులు ఉన్నాయి. అయితే వాటి నుంచి లభించే బంగారం చాలా తక్కువ. ఇక్కడ బంగారు ఉత్పత్తికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి బంగారం ఇతర దేశాల నుంచే ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్నాం.



# ఆట గెలిపించి.. అసువులు బాసి!

### క్రికెట్ మైదానంలో ఆడుతూనే ప్రాణాలు వదిలిన బౌలర్

**లక్నో, అక్టోబరు 13:** ఉత్తరప్రదేశ్‌లోని మొరాదాబాద్ జిల్లాలో ఓ క్రికెట్ ఆటగాడు మైదానంలోనే మృతి చెందాడు. స్థానికంగా జరిగిన ఓ టోర్నమెంట్‌లో అద్భుతంగా బౌలింగ్‌చేసి తన జట్టును గెలిపించాడు కానీ.. జీవిత పోరాటంలో మాత్రం ఓడిపోయాడు. చివరి బంతి వేసిన తర్వాత ఆ బౌలర్ అకస్మాత్తుగా మరణించాడు. ఈ ఘటనతో అందరూ షాక్‌అయ్యారు. ఇందుకు సంబంధించిన విడియోఒకటి వైరల్‌అయింది. మొరాదాబాద్‌లోని బిలారి బ్లాక్‌లో ఉత్తరప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఓ టోర్నమెంట్‌ను నిర్వహించింది. బిలారిలోని చక్కె మిల్లు మైదానంలో ఆదివారం మొరాదాబాద్, సంభాల్ జట్లు తలపడ్డాయి. మొరాబాద్ మొదటబ్యాటింగ్ చేసింది. ఛేదనలో సంభాల్ విజయానికి చివరి నాలుగు బంతుల్లో 14 పరుగులు అవసరం అయ్యాయి. మొరాదాబాద్ ఫాస్ట్ బౌలర్ అహ్మద్ ఖాన్ అద్భుతంగా బౌలింగ్ చేయడంతో.. సంభాల్ జట్టు 11 పరుగుల తేడాతో ఓడిపోయింది. చివరి బంతి పడగానే మొరాదాబాద్ ప్లేయర్లు సంబరాల్లో మునిగిపోయారు అహ్మద్ మాత్రం తీవ్ర అస్వస్థతతో మైదానంలో కుప్పకూలాడు.

అహ్మద్‌ఖాన్ శ్వాసతీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడ్డాడు. భయాందోళనకు గురైన మొరాదాబాద్ ఆటగాళ్లు వెంటనే చికిత్స అందించారు. అక్కడే ఉన్న వైద్యుడు మైదానంలో అతడికి సిపిఆర్ చేశాడు. దాంతో అహ్మద్ కాస్త కుదుటపడ్డాడు. ఆ తర్వాత అతన్ని అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

ఆస్పత్రిలో వైద్యుడు పరిశీలిం చగా.. అహ్మద్ అప్పటికే మృతి చెందాడు. ఈ ఘటనలో మ్యాచ్ గెలిచిన ఆనందం శోకసం ద్రంగా మారింది. అహ్మద్ స్థానిక మొరాదాబాద్ జట్టుకు సీనియర్ బౌలర్ అని, చాలా యేళ్లుగా క్రికెట్‌లో చురుగ్గా పాల్గొంటున్నాడని టోర్నమెంట్ నిర్వాహకులు తెలిపారు.

# సరిహద్దుల్లో భద్రత మరింత పెంపు

## కీలక మార్గాల మూసివేత



**న్యూఢిల్లీ, అక్టోబరు 13:** ఉగ్ర చొరబాట్ల కట్టడికి భారత సైన్యం కీలక చర్యలు తీసుకొనేందుకు సిద్ధమైంది. శీతాకాలం రాబోతున్న నేపథ్యంలో పాకిస్తాన్ సరిహద్దుల్లోని నియంత్రణ రేఖ వెంబడి భద్రతను మరింత పెంచుతోంది. ఇందులో భాగంగా కీలక మార్గాలు మూసివేసింది. అదనపు బలగాలను మొహరించినట్లు తెలుస్తోంది. పహల్గాం దాడిని దృష్టిలో పెట్టుకుని సరిహద్దుల్లోని భద్రతను పునరుద్ధరిస్తోంది. ఈ మేరకు విశ్వసనీన వర్గాలను ఉటంకిస్తూ మీడియా కథనం వెల్లడించింది. సాధారణంగా కశ్మీర్ లోయలో శీతాకాల సమయంలో మంచు దట్టంగా కురుస్తుంది. ఆ సమయంలో కీలక మార్గాల్లో భద్రత పర్యవేక్షణ కష్టంగా మారుతుంది. ఎత్తైన ప్రాంతాల్లో నిఘాకు సవాళ్లు ఎదురవుతాయి. దీన్ని అవకాశంగా తీసుకుని చలికాలానికి ముందు ఉగ్ర చొరబాట్ల ఘటనలు పెరుగుతాయి. వీటిని నియంత్రించేందుకే సరిహద్దుల్లో ఆర్మీ భద్రతను కట్టుదిట్టం చేస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కంచెను కట్టుదిట్టం చేయడంతో పాటు ఈ ప్రాంతంలో అదనపు దళాలను మోహరిస్తోంది. ఇక సరిహద్దులను ఆనుకుని ఉండే కొన్ని కీలక మార్గాలను మూసివేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక, థర్మల్ ఇమేజర్లు, అధునాతన కెమెరాలు, చిన్న చిన్న డ్రోన్లతో చొరబాటు యత్నాలను తిప్పికొడుతున్నట్లు ఆర్మీ విశ్వసీన వర్గాలు వెల్లడించాయి. గతంలో ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి రద్దీ ప్రాంతాలకు దూరంగా ఒక రహస్యప్రాంతంలో దాక్కొన్న సందర్భాలున్నాయి. కానీ, ఇటీవల ఉగ్రవాదులు తమ పంథా మారుస్తున్నారు. రద్దీ ప్రదేశాలకు దగ్గరగా రెండు,మూడు రహస్య ప్రాంతాల్లో నక్కి తమ కార్యకలాపాలను సాగిస్తున్నారు. ఇక, భద్రతా సిబ్బంది నిఘా నుంచి తప్పించుకునేందుకు సామాన్య పౌరులవలే స్థానిక మొబైల్ నెట్‌వర్క్‌నువాడి కమ్యూనికేషన్ చేసుకుంటున్నట్లు ఆర్మీ వర్గాలు వెల్లడించాయి. దీంతో దేశంలోకి చొరబడిన తర్వాత వారిని పట్టుకోవడం సమస్యగా మారుతోంది. అందుకే వీరు దేశంలోకి రాకుండా చొరబాట్లను అడ్డుకుని సరిహద్దుల వద్దే పట్టుకోవాలని ఆర్మీ భావిస్తోంది.

# కడపలో విషాదం - ఒకే కుటుంబంలో నలుగురు మృతి

## - భార్య భర్తలతో పాటు యేడాది చిన్నారి మృతి - వారి మరణవార్త విని నాయనమ్మ మృతి

**కడప క్రైం, అక్టోబరు 13, ప్రభాతవార్త:** కడప నరంలోని శంకరాపురానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన వారు కొన్ని గంటల కాలవ్యధిలోనే నలుగురు నిండు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు భార్యభర్తలు, వారికి చెందిన పసి కందుతో పాటు మృతుని నాయనమ్మ గుండెపోటుతో మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. కుటఉంబ సభ్యులలో వృద్దురాలి మనవడు, మనవరాలు, మునిమనవడితో సహా కడప రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి గూడ్సు రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ హృదయ విదారక ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. కడప నగరంలోని శంకరాపురంలో శ్రీరాములు(27), అతని భార్య వెంకట సుబ్బమ్మలు వృద్ద దంపతులు. వీరి కుమారుడు రామకృష్ణ, పద్మావతిలకు రవలి, శ్రీరాములు అనే ఇద్దరు సంతానం ఉన్నారు. శ్రీరాములుకు మూడేళ్ల క్రితం నగరానికి చెందిన శిరీషతో వివాహం జరిగింది. వీరికి రుత్విక్(1) కుమారుడు ఉన్నాడు. శ్రీరాములుస్థానిక చెన్నూరు బస్టాండు సమీపంలోని ఓ వైద్యురాలి వద్ద ఫార్మశీ విభాగంలో విధులు చేసఉ్తన్నాడు. ఎప్పటిలాగే ఆదివారం రాత్రి 9.30 గంటల సమయంలో విధులు ముగించుకొచ్చాడు. ఆ సమయంలో మద్యం సేవించి శ్రీరాములు ఇంటికి వచ్చాడు. దీంతో కుటుంబ సభ్యులు శ్రీరాములును మందలించారు. దీంతో ఆయన ఆయన కుటుంబంతో ఆటోలో బయటకు వెళ్లాడు. అదే వీదిలో చివరలోని స్నేహితుడు పలకరించగా రైల్వేస్టేషన్‌కు వెళ్తున్నామన్నాడు. సదరు వ్యక్తి ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న వెంకట సుబ్బమ్మ ఆకస్మిక మృతి చెందింది. వైద్యులను పిలిపించి పరిశీలించగా మృతి చెందినట్లు తెలుస్తోంది. శ్రీరాములు(23), శిరీష(21), రుత్విక్‌లు రైల్వేస్టేషన్‌కు చేరుకున్నారు. రైల్వే స్టేషన్ నుంచి కమలాపురం వైపు నడుచుకుంటూ రైల్వే ట్రాక్‌పై గూడ్సు రైలు రాగానే పట్టాలపై పడుకొని మూకుమ్మడిగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో ముగ్గురు మృతి చెందడం విషాధం నింపింది. ఒకే కుటుంబంలో 4 మరణాలు గంటల వ్యవధిలో జరగడంతో శంకరాపురంలో విషాధచాయలు అలుము కున్నాయి. సమాచారం తెలుసుకున్న బంధు వులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు.

కడప రైల్వే ఇన్స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తర లించారు. ఆత్మహత్యకు గల కారణాలను లోతు గా దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు. కేవలం మద్యం సేవించి రోజూ ఇంటికి వస్తున్నాడన్న కారణంగా చోటు చేస ుకున్న మనస్పర్థలతో ఆ కుటుంబం మృతి చెంద ్డంతో ఒక్కసారిగా కుటుంబం చిన్నాభిన్నం అయింది.





# అమ్మాయి ఆత్మస్థైర్యంతో ఎదిగేలా చూసే బాధ్యత తల్లిదండ్రులదే

## - రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అమ్మాయిల్లో ఆత్మవిశ్వాసం, స్వేచ్ఛ, ఎదిగే శక్తిని పెంపొందించే బాధ్యత తల్లిదండ్రులదేనని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పిలుపునిచ్చారు. ఈ మేరకు డాక్టర్ రాయపాటి కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో అబ్బాయిలతో సమానంగా అమ్మాయిల చదువు, ఉద్యోగ అవకాశాలను ప్రోత్స హించాలన్నారు. ఆర్థిక అవగాహన ఉండాలని, ఆర్థిక స్వేచ్ఛ కలిగిన అమ్మాయిలు తమ జీవితాన్ని స్వయంగా నిర్ణయించుకునే శక్తిని, ఆత్మవిశ్వాసాన్ని పొందు తారని రాయపాటి శైలజ చెప్పారు.

తల్లిదండ్రుల ఆదర్శాలు, ఆశయాలు నిలబెట్టే ఆడపిల్లనూ వారసురాలిగా సమాజం గుర్తించాలని ఆమె కోరారు. బాలికలకు చదువు అవసరంతో పాటు వారు ఎదిగిన తర్వాత ఆర్థిక స్వేచ్ఛ ఉండా లన్నారు. ఇంటిలో ఆడపిల్లలతో తల్లిదండ్రులు కేటాయించే సమయం పెరగాలని, వారి ఆలోచనలను ఎప్పటికప్పుడు పంచుకున్నప్పుడే మూడో వ్యక్తుల ప్రమేయం తగ్గుతుందనేది అందరూ తెలుసుకోవాలన్నారు. శారీరక, మానసి కంగా ధృఢంగా ఉన్నప్పుడే మహిళ అన్ని రంగాలలో ఎదగగలదని చెప్పారు. అమ్మాయిలు ఇళ్ళల్లో చిన్నచిన్న విషయాలకు కాకుండా తమ రక్షణకు, ఎదుగుదలకు మొండితనం చూప డంలో తప్పేమీలేదన్నారు. నేటి సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సి న అవసరం ఉందన్నారు. ఆన్లైన్ పరిచయాల పట్ల బాలికలు స్వయం నియంత్రణతో మెలగాలన్నారు. సోషల్ మీడియా ఎంత అవసరమో అంతే వాడు కోవాలని, శృతిమించితే సమస్యలు వస్తాయని రాయపాటి శైలజ హెచ్చరించారు. బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడే వారి చర్యలకు భయపడి మానసిక వత్తిడికి గురికాకుండా తల్లిదండ్రుల సహకారం కోరాలని ఆమె పిలుపునిచ్చారు.

# భక్తులకు సంతృప్తికర దర్శనమే లక్ష్యం: ఇఓ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 13, ప్రభాతవార్త** దుర్గమ్మవారిని దర్శించుకోటానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తికరంగా దర్శనం చేసుకునేలా ప్రతి ఉద్యోగి చర్యలు తీసుకోవాలని ఇఓ వికె శీనా నాయక్ అన్నారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దసరా ఉత్స వాల్లో సిబ్బంది శ్రద్ధ, పనితీరు ప్రతిఒక్కరు గమనించారని, ఇదే విధంగారాబోయే కార్తీకమాసం, భవానీ దీక్షల కు సంబంధించిన ఏర్పాట్లపై అందరూ దృష్టిసారించి భక్తులకు సేవలందిం చాలన్నారు. ధర్మకర్తలమండలి దేవస్థానం యంత్రాంగం అంతా కలిసి కట్టుగా భక్తులకు మరింత సేవలందించాలన్నారు. ఈ సందర్భంగా 66 అంశాలపై చర్చించి గడువులోగా పనులు పూర్తి చేయాలని ఇఓ అన్నారు. కార్యక్రమంలో ఇఇ రాంబాబు, అసిస్టెంట్ కమీషనర్ రంగారావు, ఎఇఓలు చంద్రశేఖర్, రమేష్‌బాబు, సుధారాణి, గంగాధర్, తిరుమలేశ్వరరావు, శ్రీనివాస్, వైదిక కమిటీసభ్యులు ఆంజనేయ ఘనాపాఠి, శ్రీధర్ శర్మ తదితరులు పాల్గొ న్నారు. - దుర్గమ్మవారి సేవలో రాష్ట్ర సమా చార పౌరసంబంధాల శాఖ సంచాలకులు : దుర్గమ్మ సోమవారం రాష్ట్ర సమాచార పౌర



సమావేశంలో మాట్లాడుతున్న ఇఓ



సమాచార పౌరసంబంధాల సంచాలకులువిశ్వ నాథన్‌కు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న దృశ్యం

తుమ్మల చంద్రశేఖర్‌రావు కుటుంబం పేరిట రు.1,01,116 ల విరాళాని ్న సోమవారం అందిం చారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందిం చారు. వేదాశీర్వచనాలు పలికారు.

# వర్తమాన సమస్యలకు ప్రతిబింబంగా కవిత్వం

## - కలువల కొలను ఆవిష్కరణ సభలో వక్తలు

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాత వార్తప్రతి నిధి:** ఎంతో విలువైన సమాచారాన్ని మనకు అందించగల కళలు, సాహిత్యం పట్ల నేటియువతరం ఆశక్తి చూపకపోవడం ప్రమాద సంకేతం అని సుప్రసిద్ద కవి, నవలా రచయిత సాగర్ శ్రీరామకవచం అన్నారు. ఎక్స్ రే.. సాహిత్య సాంస్కృతిక సేవా సంస్థ నిర్వహణలో ..విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ హాల్.. లో ప్రముఖ కవి కారంచేటి విజయ కుమార్(తెనాలి) రచించిన ..కలువల కొలను.. కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. పుస్తక ఆవిష్కరణ చేసిన శ్రీరామకవచం ప్రసంగం కొనసాగిస్తూ స్థితప్రజ్ఞతా వాచకం కలువల కొలను కవితా సంపుటి అంటూ మంచి సాహిత్య అధ్యయనం మనిషిని ఉన్నతునిగా తీర్చిదిద్దుతుంది, వీరు ఈ కవితా సంపుటి ద్వారా సమకాలీన సమస్యలను ప్రతిబింబింప చేసారు అని అభినందించారు. సభకు ముఖ్య అతిధిగా జిఆర్కె పోలవరపు సాంస్కృతిక సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణ రావు ప్రసంగిస్తూ ప్రజల్ని చైతన్యపరచి అభ్యుదయ పధంలో నడిపేదే కవిత్వం అన్నారు. నేటి యువత సేల్ ఫోన్లకు అంకితమై విలువైన భవిష్యత్ ను నాశనం చేసుకుంటున్నారు అని నారాయణ రావు అన్నారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ గుమ్మా సాంబశివరావు గ్రంధాన్ని సమీక్షి స్తూ విజయ కుమార్ కవిత్వం సరళమైన భాషలో అందరికి అర్థమయ్యేలా ఉందని ప్రశంసించారు. నేటి పరిస్థితులపై సరైన అవగాహనతో విజయకుమార్ రచన ..కలువల కొలను.. సాగుతుందని సాంబశివరావు అన్నారు. ..ఎక్స్ రే.. ఉపాధ్యక్షులు కందికొండ రవికిరణ్ సభాధ్యక్షుడుగా మాట్లాడతూ తమ సంస్థ లో కవిత్వ రచనలో అక్షరాలు దిద్ది నేడు గ్రంధ రచయిత స్థాయికి ఎదగిన విజయకుమార్ కృషి అభినందనీయం అన్నారు. గ్రంధ రచయిత కారంచేటి విజయకుమార్ కు సత్కారం జరిగింది. విజయకుమార్ గ్రంధ రచన నేపథ్యాన్ని వివరించి, తనను ప్రోత్సహించిన అందరికి ధన్యవాదములు తెలిపారు. తొలుత సంస్థ కోశాధికారి చామర్తి వెంకట సుబ్బయ్య స్వాగతం పలికి, చివరగా వందన సమర్పణ చేసారు. సంస్థ సభ్యులు గోపు రాము, డాక్టరు బి వసంత కుమార్, పొత్తూరి సీతారామారావు, గుర్రం ఏడుకొండలు, సామినేని శైలజ, విమలావతి, హారిక, వేణుగోపాల్ కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. పలువురు కవులు, రచయితలు పాల్గొన్నారు.



కలువల కొలను కవితా సంపుటి ఆవిష్కరణ దృశ్యం

# నాణ్యతతో కూడిన నిరంతర విద్యుత్

## - సోలార్ ఎనర్జీ పై ప్రత్యేక దృష్టి

## - ఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్

**తిరుపతి కలెక్టరేట్, అక్టోబర్ 13 ప్రభాతవార్త :** నాణ్యత కూడిన నిరంతర విద్యుత్తును, సోలార్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు నూతన ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ వెల్లడించారు. సోమవారం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొట్టమొదటగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించడంతో పాటు ఉద్యోగులు, సబ్ స్టేషన్లు, వినియోగ దారుల సమస్యల పరిష్కారానికి నిరంతరం సైనికుల పనిచేయనున్నట్లు తెలియజేశారు. అంతేకాకుండా విద్యుత్ అవసరమైన చోట స్టేజీలు మార్చుకుంటూ ముందుకెళ్లడం జరుగు తుందన్నారు. విద్యుత్తు శాఖలోని అన్ని విభాగాలను ఒక్క త్రాటిపై నడిపి ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భవిష్యత్తు తరాలకు బాసటగా నిలుస్తానని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల, డిస్కం సూచనలను సలహాలను నిరంతరం ఎప్పటికప్పుడు వినియోగదారులకు ఉద్యోగులకు తెలియజేస్తూ వారిలో అవగాహన పెంచడంతోపాటు విద్యుత్ శాఖ పనితీరును మెరుగు పరచడం జరుగుతుందన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిలో నియమించిన సీఎం చంద్రబాబుకి, విద్యుత్ శాఖ మంత్రికి, డిప్యూటీ సీఎం పవన్‌కు,మంత్రి లోకేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్ క్రాస్ జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన వై డి రామారావు



**విజయవాడ, అక్టో బరు 13, ప్ర భా త వార్తప్రతినిధి:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ చైర్మన్ వై.డి. రామారావు ఈరోజు రెడ్ క్రాస్ జాతీయ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో దక్షి ణ భారత దేశానికి ప్రాతినిధ్యం వహిస్తు ఎన్నికయ్యారు. భారత ప్రభుత్వ ఆరోగ్య,. కుటుంబ సంక్షేమ శాఖ కేంద్రమంత్రి జె.పి. నడ్డా అధ్యక్షతన ఈ జాతీయ మేనేజింగ్ కమిటీ పనిచేస్తుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లోని 28 రాష్ట్ర మరియు కేంద్రపాలిత ప్రాంతాల శాఖల నుండి రెండు సంవత్సరాల పదవీకాలానికి పన్నెండు రాష్ట్రాల సభ్యులు ఎన్నికయ్యారు. కాకినాడ జిల్లా శాఖ ఛైర్మన్‌గా, ఆయన అనేక మానవతా మరియు సమాజ సేవా ప్రాజెక్టులకు నాయకత్వం వహించారు, ఈ ప్రాంతంలో రెడ్ క్రాస్ ఉద్యమాన్ని గణనీయంగా బలోపేతం చేశారు. రెడ్ క్రాస్‌కు ఆయన చేసిన అత్యుత్తమ కృషికి గుర్తింపుగా, ఆయనకు 2018-19 సంవత్సరానికి రాష్ట్రపతి బంగారు పతకాన్ని ప్రదానం చేశారు. జాతీయ మేనేజింగ్ బాడీలోకి ఆయన చేరిక దక్షి ణ భారతదేశం అంతటా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో రెడ్ క్రాస్ సేవా ప్రాజెక్టుల పరిధి మరియు ప్రభావాన్ని మరింత పెంచుతుంది.

# నెల్లూరు నగర శివార్లలో రోడ్డు ప్రమాదం

## - ఇద్దరు మృతి, మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** నెల్లూరు నగర శివార్లలోని ప్రశాంతి నగర్ సమీపంలో జాతీయ రహదారిపై సోమవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. కోవూరు పట్టణ పరిధిలోని ఇంద్రలోక్ అవెన్యూలో షేక్ మస్తాన్ వలి డ్రై క్లీనర్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. నగరంలోని ప్రముఖ హాస్పిటళ్లు, హోటళ్లలోని దుప్పట్లు, బెడ్ షీట్లు ఇతర దుస్తులను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకొని శుభ్రపరచి తిరిగి అందజేస్తుంటారు. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం మస్తాన్ వలీ కుమారుడు షేక్ మన్సూర్ (28), తమ వద్ద వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తున్న విడవలూరు మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన సురేష్ రెడ్డి (49), తమ వద్ద పనిచేసే అనిల్, షమీమ్, అన్సార్ అనే వారిని వెంటబెట్టుకుని శుభ్రం చేసిన దుస్తులను తమ వాహనంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లేందుకు బయలుదేరారు.

ఈ క్రమంలో జాతీయ రహదారిపై పెన్నా వంతెన దాటగానే మూడవ మైలుకు వెళ్లే సర్కిల్ సర్కిల్ వద్ద వెనుక నుండి వస్తున్న లారీ వీరు ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. దీంతో వీరి వాహన ముందు ఉన్న మరో లారీని వెనుక నుండి బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవింగ్ చేస్తున్న సురేష్ రెడ్డి, అతని పక్కన సీటులో కూర్చున్న మన్సూర్‌లు తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందారు. వాహనం ట్రక్కులో కూర్చున్న అన్సార్, షమీమ్ లకు తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన సమాచారం అందుకున్న నార్త్ ట్రాఫిక్ ఎస్ఐ బలరామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని శతక్షతులను అంబులెన్స్ ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం వలన జాతీయ రహదారిపై స్తంభించిపోయిన ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

# రైతుకు కనీస మద్దతు ధర అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

## - కేంద్ర ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, ఎంపి లావు శ్రీ కృష్ణ దేవరాయలు

**విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం లో ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో భారత ప్రభుత్వం ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. నగరంలోని పటమట యనమల కుదురు రోడ్డులోని భారత ఆహార సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో సోమవారం భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సమావేశాన్ని చైర్మన్, పార్లమెంట్ సభ్యులు, లావు శ్రీ కృష్ణ దేవరాయలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ లావు శ్రీ కృష్ణ దేవరాయలు పాత్రికేయులతో మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష ్యమన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు అందించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు. గత ఏడాది ఖరీఫ్ లో 15.92 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేసామన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ లో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని తెలిపారు. ఎఫ్ సీఐ నుంచి పంజాబ్ రాష్ట్రం తర్వాత 14 లక్షల టన్నుల బియ్యాన్ని 10 బ్రోకెన్ తో సేకరించడానికి అనుమతి ఉన్న రెండవ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. గత అనుభవాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని ధాన్యం కొనుగోలు పెంచాలని కోరటం జరిగిందని, దానికి అనుగుణంగా కేంద్ర ప్రభ ుత్వం లక్ష్యాన్ని పెంచిందన్నారు. గత రబీ సీజ్ లో 9.93 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది రబీలో కొనుగోలు లక్ష్యాన్ని పెంచే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయని దాంతో పంట గిగుబడి మరింత పెరిగే అవకాశం ఉందని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో శ్రీకాకుళం, విజయనగరం, పల్నాడు జిల్లాల్లో గిడ్డంగుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం స్థలం మంజూరు చేస్తే కొత్త వాటిని భారత ఆహార సంస్థ నిర్మించేందుకు తమ సంసిద్దతను తెలియజేసిందన్నారు. భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో సోలార్ విద్యుత్ కు 45 మెగా వాట్స్ ఉత్పత్తి సామర్థం కలిగిన ప్లానెల్స్ పెట్టుకోగల అవకాశం కలిగి ఉందని వివరించారు. పోషకాలతో కూడిన ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ: భారత ఆహార సంస్థ ద్వారా ప్రతి నెలా 1.54 లక్షల మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ రైస్ పంపిణీ అవుతుందన్నారు.





ఫోర్టిఫైడ్ రైస్ ను రాష్ట్రంలో 24.47 లక్షల మంది పిల్లలకు మధ్యాహ్న భోజన పథకం క్రింద, మహిళాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని 55,746 అంగన్వాడీ కేంద్రాలకు ద్వారా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. తొలుత నిర్వహించిన సమీక్షా సమావేశంలో భారత ఆహార సంస్థ కొనుగోలు, నిల్వ, పంపిణీ కార్యకలాపాలపై కమిటీ సభ్యులు, అధికారులతో చైర్మన్ చర్చించారు. రైతులకు ప్రభుత్వం కల్పించిన కనీస మద్దతు ధర (లీలీశ) ప్రయోజనం కల్పించేలా, ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రయోజనం చేకూర్చే విధంగాను సమీక్షి ంచారు. సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, భారత ఆహార సంస్థ ఏపీ రీజనల్ జనరల్ మేనేజర్ విజయ కుమార్ యాదవ్, సివిల్ సప్లైస్ అధికారులు, భారత ఆహార సంస్థ అధికారులు, భారత ఆహార సంస్థ రాష్ట్ర స్థాయి సంప్రదింపుల కమిటీ సభ్యులు, తదితరలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు మృతి

**బిట్రగుంట (నెల్లూరు), అక్టోబర్ 13, ప్రభాతవార్త :** బోగోలు మండలం ముంగమూరు క్రాస్ రోడ్ సమీపంలో జరిగిన రోడ్డుప్రమాదంలో మాజీ శాసనభ్యులు కాటంరెడ్డి విష్ణువర్ధనరెడ్డి ముఖ్య అనుచరుడు పాలవెల్లి. పద్మనాభరెడ్డి (59) మృతిచెందారు. కావలి నార్త్ జనతాపేటకు చెందిన పద్మనాభరెడ్డి తమ నేత విష్ణువర్ధనరెడ్డి అల్లూరుకు వచ్చి ఉన్నాడని తెలుసుకొని ఆయనను కలిసేందుకు మోటార్సైకిల్ పైన కావలి నుండి బయలుదేరి మార్గమధ్యంలో పెట్రోల్ పట్టించుకునేందుకు రోడ్డు క్రాస్ చేస్తున్నప్పుడు కావలి నుండి నెల్లూరు వైపు వెళ్లే కారు వెనుకనుండి మోటార్సైకిల్ ను డీకొనడంతో తీవ్రగాయలు అయినాయి. ప్రమాదంజరిగినవెంటనే మెరుగైన చికిత్సకోసం నెల్లూరు లోని ఓప్రైవేట్ వైద్యశాలకు తరలిస్తుండటంతో అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ సంఘటనతో విష్ణు అనుచరులు తీవ్ర కలత చెందారు. కేసును బిట్రగుంట ఎస్ఐ ప్రభాకర్ దర్యాప్తు చేస్తున్నారు.


# శ్రీశైలంలో నూతన బోర్డు ప్రమాణస్వీకారం

## పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీశైలం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:** శ్రీశైలం దేవ స్థానంలో నూతనంగా ప్రభుత్వం ప్రకటించిన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం అట్టహాసంగా ప్రారంభమైంది స్థానిక చంద్రవతి కళ్యాణ మండపంలో శ్రీస్వామి అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసి కర్పూరహారతులిచ్చి అనంతరం పాలక మండలి చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు,సభ్యులు మొత్తంగా 17 మందితో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు అట్టహాసంగా ప్రారంభమైన ట్రస్ట్ బోర్డ్ ప్రమాణస్వీకారంలో ఏపీ ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు బోర్డ్ సభ్యులలో ఇద్దరు సభ్యులు గైర్హాజరు అయ్యారు అయితే నేడు ప్రమాణస్వీకారం చేసిన చైర్మన్, సభ్యులు రెండు సంవత్సరాల పాటు దేవస్థానం ధర్మకర్తల మండలిగా కొనసాగనుంది.

# 2030 నాటికి అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక స్థానంగా ఏపి

## - పర్యాటక మంత్రి కందుల దుర్గేష్



విజయవాడ,అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో పర్యాటక రంగం అభివృద్ధికి సంబంధించిన కేంద్ర బడ్జెట్ 202526 ప్రకటనల అమలుపై రాష్ట్ర విజన్‌ను సమర్పించేందుకు అక్టోబర్ 14, 15 తేదీల్లో రాజస్థాన్ లోని ఉదయ్‌పూర్‌లో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరుగనున్న జాతీయ మిషన్ లో మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, ఎండీ ఆమ్రపాలి కాట పాల్గొననున్నారు. దేశంలో ప్రపంచవ్యాప్తంగా పోటీపడగల 50 పర్యాటక గమ్యస్థానాల అభివృద్ధి, పనితీరు ఆధారిత ప్రోత్సాహకాల కల్పన కోసం ఉద్దేశించిన జాతీయ మిషన్ పై చర్చించేందుకు ఏపీ ప్రభుత్వం తరపున ప్రతినిధిగా మంత్రి కందుల దుర్గేష్ బృందం హాజరుకానుంది. ఈ సందర్భంగా జాతీయ మిషన్ క్రింద ఆంధ్రప్రదేశ్ తరపున పర్యాటక ప్రతిపాదనలను మంత్రి దుర్గేష్ వివరించనున్నారు. ఈ చారిత్రాత్మక సమావేశంలో జాతీయ మిషన్ లక్ష్యాల సాధనకు చేయనున్న కృషి, ప్రైవేట్ పెట్టుబడులు, స్థానిక ఆర్థిక వృద్ధికి అందించే ప్రోత్సాహం, యువతకు ఉపాధి కల్పన, రాష్ట్ర పర్యాటక శాఖలో అవలంభిస్తున్న విధానాలు, పెట్టుబడులు పెట్టేందుకు ఇన్వెస్టర్లకు అందిస్తున్న ప్రోత్సాహకాలు తదితర అంశాలపై కూటమి ప్రభుత్వం తీసుకోనున్న చర్యలను వెల్లడించనున్నారు. అంతేకాదు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం, పర్యాటకులకు అద్భుత అనుభవాలను కల్పించే లక్ష ్యంతో ఏపీ ప్రభుత్వం పని చేస్తున్న తీరుపై ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. 2030 నాటికి ఆసియాలోనే అత్యంత ఆకర్షణీయమైన పర్యాటక గమ్యస్థానాలలో ఏపీని ఒకటిగా నిలిపేందుకు తీసుకోనున్న చర్యలను సమావేశంలో వివరించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో ఎంపిక చేసిన ప్రధాన పర్యాటక గమ్యస్థానాలను రాష్ట్రాల భాగస్వామ్యంతో ఛాలెంజ్ మోడ్‌ఖి లో కేంద్రం అభివృద్ధి చేయనుంది. పర్యాటక సౌకర్యాలు, పరిశుభ్రత, మార్కెటింగ్ ప్రయత్నాలతో సహా సమర్థవంతమైన గమ్యస్థాన నిర్వహణ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పనితీరు ఆధారిత ప్రోత్సాహకాలు అందించనుంది. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల మౌలిక సదుపాయాల నిర్మాణానికి అవసరమైన భూమిని రాష్ట్రాలు అందించాల్సి ఉంటుంది.

# విశాఖ సదస్సు లక్ష్యం పెట్టుబడుదారుల ఆకర్షించడమే!

## - సిఐఐ భాగస్వామ్య సదస్సు సన్నాహకాలపై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబర్ 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు ఆకట్టుకోవడం, ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెంచుకోవడంతో పాటు సరికొత్త ఆలోచనలకు సీఐఐ భాగస్వామ్య సదస్సు వేదిక కావాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌ను భారత ఆర్థిక, సాంకేతిక ప్రగతిలో అగ్రగామిగా ప్రతిష్ఠించడమే లక్ష ్యమని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో నవంబర్ 14, 15 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సీఐఐ పార్టనర్షిప్ సమ్మిట్ సన్నాహకాలపై సచివాలయంలో సోమవారం అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సీఐఐ సదస్సుకు ముఖ్య అతిధిగా ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని నిర్ణయించినట్టు సీఎం తెలిపారు. అలాగే వివిధ దేశాల వాణిజ్య మంత్రులను, లీడింగ్‌గ్లోబల్ సీఈవోలను ఆహ్వానించాలని నిర్దేశించారు. దేశ, విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, పాలసీ థింకర్లు, అకడమిక్స్‌కు సదస్సులో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గ్లోబల్ టెక్ ట్రాన్స ఫర్మేషన్, గ్లోబల్ ట్రస్ట్ పెంచుకోవడం, గ్లోబల్ ట్రేడ్‌లో దేశం వాటా పెరగడం సదస్సు లక్ష ్యంగా ఉండాలని సూచించారు. అతిథులకు అన్ని సౌకర్యాలతో ఆతిథ్యం ఇచ్చేలా ఏర్పాట్లు చేయాలని, విశాఖ నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దాలని చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోంది. అలాగే గూగుల్ వంటి అంతర్జాతీయ సాంకేతిక దిగ్గజ సంస్థలు రాష్ట్రానికి వస్తున్నాయి.

రాష్ట్రం త్వరలోనే కృత్రిమ మేధస్సు, ఇన్నోవేషన్ హబ్‌గా మారనుంది. సదస్సులో ఈ అంశాలు, రాష్ట్ర ఆకాంక్షలు ప్రతిబింబించాలి. సదస్సు ఏర్పాట్లకు సమయం తక్కువ ఉన్నందున... వేగంగా పనులు పూర్తి చేయాలి. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు నవ్యాంధ్రప్రదేశ్‌లో నిర్వహించడం ఇది 4వ సారి. గతంలో 2016, 2017, 2018లో మూడు సార్లు విశాఖలోనే నిర్వహించారు. ఇప్పుడు విశాఖనే సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈసారి సీఐఐ సదస్సు టెక్నాలజీ, ట్రస్ట్, ట్రేడ్‌నావిగేటింగ్ ది జియోఎకనామిక్ ఆర్డర్ థీమ్‌తో మొత్తం 13 సెషన్లుగా జరగనుంది. 29 మంది వాణిజ్య మంత్రులు, 80 మంది దేశ, విదేశీ సీఈవోలు, 40 దేశాల నుంచి ప్రతినిధులు, అలాగే 13మంది కేంద్ర మంత్రులు ఈ సదస్సుకు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. జీ20 దేశాలు, మిడిల్ ఈస్ట్, యూరప్, ఆసియా, పశ్చిమాసియా తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు పాల్గొనే అవకాశం ఉంది.

ట్రేడ్, జియోఎకనామిక్ ఫ్రేమ్ వర్క్, టెక్నాజజీఇన్నోవేషన్, డిఫెన్స్, ఏరోస్పేస్, హెల్త్ కేర్, బయోటెక్నాలజీ, స్మార్ట్ మాన్యుఫాక్చరింగ్, లాజిస్టిక్స్ సప్లయ్ చైన్, సస్టెయినబిలిటీక్లీన్ ఎనర్జీ, లెవరేజింగ్ టెక్నాలజీ అంశాలపై సెషన్లు జరుగుతాయి.

# టపాసులు ఐదు కిలోలకు మించితే పోలీసు అనుమతి తప్పనిసరి

## దుకాణాలు, గోదాములు వద్ద తగిన భద్రత

**హైదరాబాద్, అక్టోబరు 13, ప్రభాత వార్త:** టపాసుల దుకాణాలకు, గోదాములకు పోలీ సు, ఫైర్ సర్వీస్ శాఖలు అనుమతులు ఇస్తుండడం తెలిసిందే. అయితే ఈసారి కొత్తగా టపాసులు కొనేవారు భారీగా అంటే ఐదు కిలోలు అంతకు మించి ఎవరైనా ఖరీదు చేసి, తమ ఇళ్లలో నిలువచేస్తే పోలీసు, ఫైర్ సర్వీస్ శాఖల నుంచి అనుమతులు తీసుకో వాల్సి వుంటుంది. దీనిపై పోలీసులు టపాసుల దుకాణాల నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఎమోషనల్ లేయర్స్ ఉన్న చిత్రం

**హీరో సిద్ధు జొన్నలగడ్డ**



టెక్నికల్ డిపార్ట్‌మెంట్ అద్భుతంగా మెరిసింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ టాప్ క్యాలిటీలో వున్నాయి.తెలుసు కదా కేవలం యువతకే కాదు, కుటుంబ ప్రేక్షకుల మనసునూ తాకే ఎమోషనల్ లేయర్స్ ఉన్న చిత్రం. ప్రేమ, ఈగో, ఆత్మపరిశీలన, మోడరన్ రిలేషన్షిప్స్ మేళవించిన ఈ సినిమా సోల్, స్టైల్, సబ్‌స్టెన్స్ కలిగిన మోడర్న్ లవ్ స్టోరీగా గుర్తుండిపోతుంది. ఈ దీపావళికి సిద్ధు జొన్నలగడ్డ నుంచి ఒక ఎమోషనల్, మ్యూజికల్, రొమాంటిక్ రైడ్‌కి గెట్ రెడీ. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, అందరికీ నమస్కారం. ఆడియన్స్ ఎక్సైట్మెంట్, రెస్పాన్స్‌కి థాంక్యూ. మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్‌తో ఒక్కసారిగా ఆడియన్స్‌కి బ్యాంగ్ లాంటిది ఇవ్వాలని ముందే డిసైడ్ అయ్యాం. ట్రైలర్లో ఏం చూసారో సినిమాలో కూడా అదే క్యారెక్టర్, టోన్ కనిపిస్తుంది. టిల్లు లాంటి క్యారెక్టర్ నుంచి బయటికి రావాలంటే ఇలాంటి సినిమాలు చేయాలి. టిల్లు ఇన్నోసెంట్. బట్ తెలుసు కదా అలా కాదు. ఇంటెలిజెంట్ క్యారెక్టర్. వరుణ్ క్యారెక్టర్ చాలా ఎంటర్టైనింగ్ గా ఉంటుంది. ఇది యూత్‌కి ఫ్యామిలీస్ కి నచ్చే సినిమా హీరోయిన్ రాశిఖన్నా మాట్లాడుతూ, మీ అందరి రెస్పాన్స్ చాలా హ్యాపీనెస్ ఇచ్చింది. ఇది ఒక రాడికల్ సినిమా అవుతుంది. ట్రైలర్ చూసి చాలా సర్ప్రైజింగ్‌గా అనిపించింది. ఈ సినిమా చూసిన తర్వాత టిల్లుని మరిచిపోతారు. అంత నమ్మకం ఉంది. డైరెక్టర్ నీరజకి, హీరో సిద్దుకి మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమా చూసి సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను. హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ,. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చూసిన తర్వాత చాలా రాడికల్‌గా అనిపించింది. సినిమా కోసం నేను చాలా ఎక్సయిటెడ్‌గా ఎదురు చూస్తున్నాను. మా టీమ్ అందరికీ థాంక్యూ.డైరెక్టర్ నీరజ కోన మాట్లాడుతూ . మీ అందరికీ ట్రైలర్ నచ్చిందని భావిస్తున్నాను. ఇది నా ఫస్ట్ ఫిలిం. చాలా స్పెషల్. మీ అందరితో షేర్ చేసుకోవడం ఇంకా స్పెషల్. ట్రైలర్లో మీరు చూసిన దానికి పది రెట్లు సినిమాలో ఉంది. గెట్ రెడీ ఫర్ ఫన్ రైడ్. మీ అందరి ప్రేమకు ధన్యవాదాలు. వైవా హర్ష మాట్లాడుతూ, అందరికి నమస్కారం. ట్రైలర్లో కొంచెమే చూపించాము. సినిమాలో చాలా ఉంది. అక్టోబర్ 17 అందరూ ఈ సినిమా చూడాలని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ కృతి ప్రసాద్ మాట్లాడుతూ, తెలుసు కదా చాలా స్పెషల్ ఫిలిమ్. ఈ కథ వినగానే నచ్చింది. యూత్ ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్న టీం విషయంలో ప్రౌడ్‌గా వుంది. బిగ్ స్క్రీన్ మీద మీ అందరికీ సినిమా చూపించడానికి చాలా ఎక్సైటెడ్‌గా ఎదురు చూస్తున్నాము. అక్టోబర్ 17న సినిమా చూడాలని కోరుకుంటున్నాను.మైత్రి డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. మాకు ఈ అవకాశం ఇచ్చిన విశ్వప్రసాద్‌కి కృతి ప్రసాద్‌కి ధన్యవాదాలు. ట్రైలర్ అదిరిపోయింది. ట్రైలర్ చూసిన తర్వాత సినిమా మీద అంచనాలు అద్భుతంగా పెరిగాయి. తప్పకుండా ఈ సినిమా థియేటర్స్‌లో మిమ్మల్ని అందరిని అలరిస్తుందని నమ్ముతున్నాను.



# దీపావళి పార్టీలో బాలీ వుడ్ ప్రముఖులు

## ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన అంబానీ ఫ్యామిలీ

సాంప్రదాయ దుస్తుల్లో తారల సందడి, హంగామా

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పార్టీ ఫొటోలు, వీడియోలు

దేశవ్యాప్తంగా దీపావళి సంబరాలకు సమయం ఆసన్నమవుతున్న వేళ, బాలీవుడ్‌లో పండగ సందడి వారం ముందే మొదలైంది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన నివాసంలో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్‌గా దీపావళి పార్టీని నిర్వహించారు. ఈ వేడుకకు బాలీవుడ్ తారాలోకమంతా కదిలి రావడంతో ఆయన ఇల్లు తారలతో కళకళలాడింది.

ఈ పార్టీకి కరీనా కపూర్, కాజోల్, కృతి సనన్, సీనియర్ నటీమణులు రేఖ, హేమమాలిని వంటి స్టార్లతో పాటు నేటితరం తారలు అనన్య పాండే, సారాఅలీఖాన్, జాన్వీకపూర్ సోదరి ఖుషీకపూర్, షారుఖ్‌ఖాన్ కుమార్తె సుహానాఖాన్ వంటి వారు హాజరై సందడి చేశారు. వీరితో పాటు కరణ్ జోహార్, ప్రీతి జింటా, జెనీలియా, మలైకా అరోరా, సోనాక్షి సిన్హా, అదితి రావు హైదరి వంటి ఎందరో ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. తారలంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయి, పార్టీకి కొత్త శోభను తీసుకొచ్చారు.

పార్టీలో అంబానీ కుటుంబం.. ప్రత్యేక ఆకర్షణగా నీతా అంబానీ!

అయితే, ఈ పార్టీలో రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ కుటుంబం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముకేశ్ అంబానీ అర్ధాంగి నీతా అంబానీ, కోడలు రాధిక మర్చంట్ ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రత్యేక వస్త్రధారణలో వారు అందరి దృష్టిని ఆకర్షించారు. ప్రస్తుతం ఈ దీపావళి పార్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పండుగకు ముందే బీటౌన్‌లో మొదలైన ఈ వేడుకలు అభిమానులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

# ఎంటర్‌టైన్‌మెంట్‌కు లోటుండదు



డైరెక్టర్ జైన్స్‌నాని

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె- ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె- ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ సినిమాలోని హైలైట్స్ తెలిపారు దర్శకుడు జైన్స్ నాని. 'కె- ర్యాంప్' అనే టైటిల్ ఈ కథకు సరిపోతుందనే పెట్టాం. బూతు పదం అని ఆలోచించలేదు. ఈ చిత్రంలో హీరో క్యారెక్టర్ పేరు కుమార్. కథానుసారం అతని క్యారెక్టర్ ఇబ్బందుల్లో పడుతుంది. ర్యాంప్ అనే మాట మనందరికీ తెలుసు. అలా కథకు, హీరో క్యారెక్టరైజేషన్‌కు సరిపోయేలా 'కె- ర్యాంప్' అని పెట్టాం. ముందు వేరే టైటిల్స్ అనుకున్నా, ఇదే క్యాచీగా ఉంది, త్వరగా ప్రేక్షకుల్లోకి వెళ్తుందని అనిపించింది.'కె- ర్యాంప్' సినిమా ట్రైలర్ చూసి ఒకట్రెండు మాటలు ఇబ్బందిగా ఉన్నాయని అనుకోవద్దు. ఇది పక్కాగా ఫ్యామిలీస్ చూడాల్సిన సినిమా. ఏ సినిమాకైనా ముందు యూత్ ఆడియెన్స్ ను అట్రాక్ట్ చేయాలని ప్రయత్నిస్తాం. ఆ ప్రయత్నంలో భాగంగానే ట్రైలర్ కట్ చేశాం. యూత్ ఆడియెన్స్‌కు నచ్చితే వాళ్లే ఫ్యామిలీ ఆడియెన్స్‌ను తీసుకొస్తారు. 'కె- ర్యాంప్'లో మంచి కథ ఉంది. దాంతో పాటే మూవ్ మెంట్స్ డిజైన్ చేశాం. ఇంటర్వెల్ బ్లాక్ సర్ ప్రైజ్ చేస్తుంది.కేరళలోని ఓ మంచి కాలేజ్ లొకేషన్‌లో ఎక్కువ భాగం షూటింగ్ చేశాం. లక్కీగా మంచి కాలేజ్ దొరికింది. అలాగే కేరళలోని బ్యూటిఫుల్ లొకేషన్స్‌లో చిత్రీకరణ జరిపాం.మా చిత్రంలో మూడు సాంగ్స్ ఉంటాయి. కథ ఫ్లోను డిస్ట్రబ్ చేయొద్దనే ఎక్కువ పాటలు పెట్టలేదు. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలైట్ అవుతుంది. థియేటర్‌లో బీజీఎంను ఎంజాయ్ చేస్తారు. దీపావళికి మన బాక్సాఫీస్ వద్ద కాంపిటేషన్ ఉంది. అయితే మా టీజర్, ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. అన్ని సినిమాలు హిట్ కావాలి. మాది ఇంకొంచెం పెద్ద హిట్ కావాలి. మేము ఫన్ కోసం మా సినిమాకు రమ్మని చెబుతున్నాం. ఆ ఫన్ మాత్రం ఎక్కడా మిస్ కాదు. ఎందుకంటే పోస్ట్ ప్రొడక్షన్ టైమ్ లో ఎన్నోసార్లు మూవీ చూసుకున్నాం కాబట్టి మంచి ఫన్, ఎంటర్ టైన్ మెంట్ గ్యారెంటీ అనే నమ్మకంతో ఉన్నాం. ఫుల్‌గా ఎంజాయ్ చేస్తారు. కామ్నా జెఠ్మలానీ చిన్నగెస్ట్ రోల్ చేశారు. నరేష్‌తో ఆమెకు కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. ఈసీన్స్ హిలేరియస్‌గా వచ్చాయి. నాకు ఎనర్జీతో ఉండే ఫన్ మూవీస్ అంటే ఇష్టం. కొన్ని ప్రాజెక్ట్స్‌కు డిస్కషన్స్ జరుగుతున్నాయి. 'కె- ర్యాంప్' రిలీజ్ తర్వాత వాటి వివరాలు వెల్లడిస్తా.

## వేటగాడి చరిత్రలో
# జింకపిల్లలే నేరస్థులు



ఆనంద్ దేవరకొండ హీరోగా నటించిన తాజా చిత్రం 'తక్షకుడు'. ఇందులో లాపతా లేడీస్ ఫేమ్ నితాన్షి గోయెల్ హీరోయిన్ గా నటించింది. ..మిడిల్ క్లాస్ మెలోడీస్‌డైరెక్టర్ వినోద్‌అనంతోజు దర్శకత్వంలో ఈసినిమారూపొందుతోంది. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫర్ సినిమాస్ బ్యానర్స్ పై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. అయితే ఇప్పుడీసినిమానిడైరెక్టర్ ఓటీటీలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ప్రముఖ డిజిటల్ ఫ్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్ వేదికగా త్వరలోనే స్ట్రీమింగ్ కానుందని తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో రిలీజ్ చేసిన అనౌన్స్ మెంట్ పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది. త్వరలో నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కు రాబోతున్న ఆనంద్ దేవరకొండ ఇంటెన్స్ యాక్షన్ మూవీ 'తక్షకుడు'.యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ఆనంద్ దేవరకొండ ప్రముఖ ఓటీటీ నెట్ ఫ్లిక్స్ కోసం చేసిన సినిమా "తక్షకుడు". ఇంటెన్స్ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు వినోద్ అనంతోజు ఈ చిత్రాన్ని రూపొందించారు. ఆనంద్ దేవరకొండ, వినోద్ అనంతోజు కాంబోలో వచ్చిన "మిడిల్ క్లాస్ మెలోడీస్ సినిమా ఘనవిజయం సాధించింది. ఈ నేపథ్యంలో "తక్షకుడు" సినిమా మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ చిత్రాన్ని నాగవంశీ.ఎస్, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. "తక్షకుడు' సినిమాలోని తాన్షీగోయెల్ నాయికగానటిస్తోంది. త్వరలోనే ఈ చిత్రాన్ని స్ట్రీమింగ్ చేస్తున్నట్లు ఈరోజు నెట్ ఫ్లిక్స్ అనౌన్స్ చేసింది. ఈసందర్భంగారిలీజ్ చేసిన పోస్టర్‌లో వేటగాడి చరిత్రలో జింక పిల్లలే నేరస్థులు.అనే ట్యాగ్ లైన్ ఆకట్టుకుంటోంది. హీరో ఆనంద్ దేవరకొండ చేతిలో తుపాకీ పట్టుకుని ఉండటం, ఒక ఊరు అగ్నికి ఆహుతి అవుతున్నట్లు డిజైన్ చేసిన పోస్టర్ ఆసక్తి కలిగిస్తోంది. ఆనంద్ దేవరకొండ కెరీర్ లో ఇదొక డిఫరెంట్ అటెంప్ట్ కానుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి .

# 6 ఫిలిమ్స్‌కు అత్యధిక వ్యూస్



2024లో విజయ్ సేతుపతి మహారాజా నెట్‌ఫ్లిక్స్‌లో ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వ్యూస్ సాధించిన భారతీయ చిత్రంగా నిలిచింది. దుల్కర్ సల్మాన్ లక్కీ బాస్కర్ 14 వారాల పాటు ఇండియన్ టాప్ 10లో కొనసాగింది. పుష్ప 2, అమరన్, లియో, దేవర వంటి దక్షిణాది సినిమాలు గ్లోబల్ టాప్ 10 నాన్‌ఇంగ్లీష్ లిస్ట్‌లో చోటు దక్కించుకోవడంతో, ఈ ప్రాంతం నుండి వచ్చే ఒరిజినల్ కథలకు ఉన్న డిమాండ్ మరింత పెరిగింది .విజయాల తర్వాత, నెట్‌ఫ్లిక్స్ ఇప్పుడు ఆరు కొత్త తమిళ, తెలుగు ఒరిజినల్ సినిమాలు, సిరీస్‌లతో కొత్త మైలు రాయిని చేరుతోంది. నెట్‌ఫ్లిక్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మోనికా శేర్గిల్ మాట్లాడుతూ.,దక్షిణ భారత భాషలలోని కథలను ప్రోత్సహించడానికి మేము చాలా ఉత్సాహంగా ఉన్నాము. మా మొదటి ఒరిజినల్స్ నుండి ఈరోజు వరకూ, ఈ ప్రాంత కథల సమృద్ధి మా ఎదుగుదలకు బలమైంది. ఇప్పుడు, తమిళ, తెలుగు చిత్రసీమల నుండి వస్తున్న కొత్త క్రియేటర్స్ తో కలిసి థ్రిల్లర్లు, కామెడీలు, ఎమోషనల్ డ్రామాలు, క్రాస్‌కల్చరల్ రొమాన్స్‌లతో కొత్త ఫేజ్ ను ప్రారంభిస్తున్నాము. స్టీఫెన్(తమిళం)దర్శకుడు మిథున్ తెరకెక్కించిన ఈ సైకలాజికల్ థ్రిల్లర్‌లో గోమతి శంకర్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఒక సైకియాట్రిస్ట్, తన ముందుకు వచ్చిన ఒక నేరస్థుడిని పరీక్షిస్తుంటుంది. అయితే ఆ కేసు వెనుక ఉన్న రహస్యం ఆమెనే మాయజాలంలోకి లాక్కుంటుంది.సూపర్ సుబ్బు (తెలుగు) దర్శకుడు మల్లిక్ రామ్ దర్శకత్వంలో సందీప్ కిషన్ నటించిన ఈ కామెడీ సిరీస్ లాఫ్ రైడ్ గా వుతుంది. సెక్స్ ఎడ్యుకేషన్ నేర్పమని ఒక గ్రామానికి పంపిన వ్యక్తి, ఆ విషయంలో పూర్తిగా అనర్హుడే అయినా ఎలా హిలేరియస్ పరిస్థితుల్లో పడతాడో చూపిస్తుంది.

# బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌కి శ్రవణమిశ్రా, అతులు మిశ్రా



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను అఖండ 2: తాండవం బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా బ్రదర్స్ ని పరిచయం చేస్తున్న సెన్సేషనల్ కంపోజర్ తమన్'గాడ్ ఆఫ్ ది మాసెస్' నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను డైనమిక్ అండ్ పవర్ ఫుల్ ఫోర్త్ కొలాబరేషన్ లో మోస్ట్ అవైటెడ్ హైఆక్టేన్ సీక్వెల్ అఖండ 2: తాండవం పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంటప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను ఎం తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన అఖండ 2 టీజర్ భారీ బజ్ క్రియేట్ చేసి అభిమానులను ఉగ్రూతలూగించింది.

సెన్సేషనల్ కంపోజర్ తమన్ తాజాగా అఖండ 2 బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రారంభించారు. పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులు సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యంతో ప్రసిద్ధి చెందారు. ఇప్పుడు ఈ ప్రతిభావంతులైన సోదరులు అఖండ 2తో సినీ రంగంలోకి అడుగుపెడుతున్నారు.

# క్యారెక్టర్ ఛాలెంజింగ్‌గా ఉంది



హీరోయిన్ మమిత బైజు

డ్యూడ్ లో చేసిన కురల్ క్యారెక్టర్ చాలెజింగ్ గా అనిపించింది. డ్యూడ్ ఎంటర్‌టైన్‌మెంట్ చాలా కొత్తగా ఉంటుంది. అందరికీ నచ్చే సినిమా ఇది: లవ్ టుడే, డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్ గా పరిచయం అవుతున్నారు. ప్రేమలుఖి అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మమిత బైజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు. ప్రేమలు రిలీజ్ తర్వాత మేకర్స్ నన్ను సంప్రదించారు. ఆ తర్వాత డైరెక్టర్ తో మీటింగ్ జరిగింది. కీర్తి తొలిసారిగా నన్ను సంప్రదించినప్పుడు, కథను చెప్పిన తీరు నాకు బాగా నచ్చింది. కాన్సెప్ట్ కూడా చాలా ఆసక్తికరంగా అనిపించింది.

ఆ కథలో నా పాత్రకు చాలా ప్రాధాన్యం వుంది. కురల్ పాత్రలో చాలా డిఫరెంట్ గా వుంటుంది. ఇప్పటివరకూ అలాంటి పాత్ర చేయలేదు.

కురల్" చాలా హానెస్ట్ క్యారెక్టర్. ఆమె తన భావోద్వేగాల పట్ల నిబద్ధతగా ఉంటుంది, చుట్టూ ఉన్న వారందరితో స్నేహంగా వుంటుంది. ఆమె చాలా సూటిగా మాట్లాడుతుంది. ఆ పాత్ర చేయడం చాలా మంచి ఎక్స్ పీరియన్స్.

ఈ సినిమాలో కొన్ని ఎమోషనల్ సీన్స్ నాకు సవాలు గా అనిపించాయి. ఆ సీన్స్ కోసం నేను రాత్రంతా డైలాగ్స్ ప్రాక్టీస్ చేశాను. షూట్ సమయంలో వాటి గురించి ఆందోళన లేకుండా సీన్ మీద ఫోకస్ చేశా. నేను ఎప్పుడూ షూట్‌కు ముందు బాగా ప్రిపేర్ అయి ఉండాలని చూసుకుంటాను. అందుకే ఇది నాకు ఒకేసారి సవాలుగా, ఉత్సాహంగా అనిపించింది.

ప్రదీప్ రంగనాథ్ తో నటించడం మంచి ఎక్స్ పీరియన్స్. ఆయన మల్టీ ట్యాలెంటెడ్. సెట్స్ లో చాలా హెల్ప్ ఫుల్ గా వుంటారు.శరత్‌కుమార్ లాంటి సినియర్ యాక్టర్స్ తో కలిసి పని చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. డైరెక్టర్ కీర్తి ఈ సినిమాని చాలా అద్భుతంగా తీశారు. ఇందులో వుండే ఎమోషన్స్ ఫన్ చాలా యూనిక్ గా వుంటాయి. సాయి అభ్యంకర్ మ్యూజిక్ ఈ సినిమాకి బిగ్ ఎసెట్. పాటలు మనసుని ఆకట్టుకుంటాయి. నేపథ్య సంగీతం కూడా అద్భుతంగా వుంటుంది.కర్స్ తో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్. చాలా పాషనేట్ ప్రొడ్యూసర్స్. సినిమాని చాలా గ్రాండ్ గా తీశారు. తప్పకుండా ఈ సినిమా అందరినీ అలరిస్తుంది .

# వచ్చే యేడాదికి 'సూపర్ సుబ్బు'



సందీప్ కిషన్ హీరోగా రూపొందిన కొత్త ప్రాజెక్ట్ సూపర్ సుబ్బు. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్ నెట్‌ఫ్లిక్స్ 2026లో స్ట్రీమింగ్ కానుందిదర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ.. ..సూపర్ సుబ్బు" ఆలోచన ఒక అబ్జర్వేషన్ నుంచి పుట్టింది. ఈ రోజుకీ సెక్స్ ఎడ్యుకేషన్ గురించి మనం ఇంకా గుసగుసలలోనే మాట్లాడుతున్నాం. తల్లిదండ్రులు దాన్ని దాటవేస్తారు, పాఠశాలలు విస్మరిస్తాయి, పిల్లలు అపోహాలతో పెరుగుతారు. ఆ మోనాన్ని ఒక కథగా మార్చాలని అనిపించింది. సుబ్రహ్మణ్యం అనే పాత్ర ద్వారా అవగాహనను ఎలా కలుస్తుందో చూపించాలనుకున్నాం. మాఖీపూర్ ప్రజల, అపోహాలు, ఆప్యాయత.. ఇవన్నీ మనందరికీ తెలిసిన గ్రామజీవనాన్ని గుర్తు చేస్తాయి.

నటి మిథిలా పాల్కర్ మాట్లాడుతూ,సూపర్ సుబ్బు కామెడీ, భావోద్వేగాలు, కుటుంబ బంధాలు అన్నీ కలగలసిన కథ. సుబ్బు అనే దురదృష్టపు యువకుడు చిన్న పట్టణ వాస్తవాలతో, కఠినమైన తండ్రితో ఎలా పోరాడతాడో ఈ సిరీస్ చెబుతుంది. అతని ప్రయాణం ఒక గ్రామీణ నేపథ్యానికి చేరుతుంది, అక్కడ అతను అరుదుగా మాట్లాడే ఒక విషయాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. ప్రేమ, ఆకాంక్షతో కూడిన ఈ కథ కొత్తదనం, హాస్యంతో నిండినదిగా ఉంటుంది. పాత్రలు చాలా దగ్గరగా అనిపిస్తాయి, కథ కూడా ఎంతో వైవిధ్యంగా ఉంటుంది. ఇది నేను ఇప్పటివరకు చేసిన ప్రాజెక్టుల కంటే పూర్తిగా భిన్నమైనది.హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ,ఇప్పుడు మనం ఒక అందమైన కథా కాలంలో ఉన్నాం. కథలు మరింత ధైర్యంగా, భావోద్వేగంగా, మన జీవితాల్లో భాగంగా అనిపించేలా మారాయి.సూపర్ సుబ్బు కథ విన్న వెంటనే ఇది చెప్పదగ్గ నిజమైన కథ అని నమ్మాను. ప్రేక్షకులు ఈ కథను ప్రేమిస్తారని అనిపించింది. పాత్రల ఉత్సాహం, రచనలోని హాస్యం..ఇవన్నీ సిరీస్ మొత్తాన్ని చిరునవ్వుతో నింపుతాయి.

తారాగణం: సందీప్ కిషన్, మిథిలా పాల్కర్,మురళి శర్మ.దర్శకత్వం: మల్లిక్ రామ్

నిర్మాత: రాజీవ్ చిలకా

నిర్మాణం: చిలకా ప్రొడక్షన్స్.

### టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్:

# క్వార్టర్స్‌లోనే భారత్ నిష్క్రమణ

### 0-3 తేడాతో హాంకాంగ్ విజయం




**న్యూఢిల్లీ:** ఆసియా టీమ్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్-2025లో భారత పురుషుల విభాగం క్వార్టర్స్‌లోనే నిష్క్రమించింది. భువనేశ్వర్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషుల టేబుల్ టెన్నిస్ జట్టు క్వార్టర్ ఫైనల్స్‌లో హాంకాంగ్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయింది. క్వార్టర్స్‌లోకి బై లభించిన తర్వాత, ఇద్దరు అరంగేట్ర ఆటగాళ్లతో కూడిన భారత జట్టు బలమైన ప్రత్యర్థులతో పోటీ పడలేకపోయింది. టైలోని మొదటి మ్యాచ్ ఆడుతున్న మనుష్ షా, వాంగ్ చున్ టింగ్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోయాడు. ప్రస్తుత భారత జాతీయ ఛాంపియన్, అనుభవజ్ఞుడైన ప్యాడ్లర్ చేతిలో వరుస గేమ్‌లలో 5-11, 9-11, 11-13 తేడాతో ఓడిపోయాడు. భారత పురుషుల సింగిల్స్ ప్యాడ్లర్‌లో అత్యున్నత ర్యాంక్ పొందిన మానవ్ ఠక్కర్ తర్వాతి స్థానంలో నిలిచాడు. అతను చాన్ బాల్డ్విన్ చేతిలో 2-3 తేడాతో ఓడిపోయాడు. ఠక్కర్ మొదటి రెండు గేమ్‌లను 8-11 తేడాతో ఓడిపోయినా, తరువాతి రెండు గేమ్‌లను 12-10, 11-9 తేడాతో గెలిచి నిర్ణయాత్మక జట్టుకు చెక్ పెట్టాడు. అయితే భారత్ కెప్టెన్ బాల్డ్విన్ టాప్ స్పిన్‌ను ఎదుర్కోవడంలో విఫలమై 0-2 తేడాతో వెనుకబడి ఉండటంతో చివరి ఆటను 8-11తో వదులుకున్నాడు. భట్టాచార్జీ తీవ్రంగా పోరాడిన మూడో గేమ్‌ను 14-12 తేడాతో గెలుచుకున్నా తరువాతి రెండు గేమ్‌లను వరుసగా 6-11, 7-11 తేడాతో ఓడిపోయాడు. దీంతో భారత్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఓడిపోయింది.

### తొలి ఆర్చరీ ప్రీమియర్ లీగ్

# ఛాంపియన్‌గా రాజ్‌పుతానా




**న్యూఢిల్లీ:** తొలి ఆర్చరీ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్‌గా రాజ్‌పుతానా రాయల్స్ నిలిచింది. న్యూఢిల్లీలో జరిగిన ఈ ఆర్చరీ లీగ్‌లో రాజ్‌పుతానా ఉత్కంఠభరితమైన షూటాఫ్‌లో యోధాస్‌ను ఓడించింది. చివరికి రాయల్స్ టైటిల్ పోరులోకి తిరిగి దూసుకుపోవడమే కాకుండా షూటాఫ్‌లో గెలిచి ఛాంపియన్‌గా నిలిచింది. టై బ్రేకింగ్ షూటాఫ్‌లో ఇది హిట్ అండ్ మిస్ మ్యాచ్‌గా మారింది. యోధాస్ జట్టు రాయల్స్ కు గట్టి పోటీ ఇచ్చినందుకు మాత్రమే కాకుండా మొత్తం 10 బాణాలతో 80 పాయింట్లు సాధించిన మొదటి జట్టుగా అవతరించింది. తొలి సెట్‌లో ఖడకే వేసిన బాణంతో యోధాస్‌కు తొలి సెట్‌లో 78-77 తేడాతో విజయం లభించింది. అయితే, రాయల్స్ తదుపరి సెట్‌లో 78-75 తేడాతో తిరిగి విజయం సాధించి ఫైనల్‌ను 2-2తో సమం చేసింది. మూడో సెట్‌లో యోధాస్ ఆర్చర్లు చరిత్ర సృష్టించి 80-77తో అపూర్వమైన స్కోరుతో విజయం సాధించారు. నాల్గవ సెట్ ముగిసే సమయానికి మ్యాచ్ కత్తిమీద సాములా సాగింది, యోధాస్‌కు ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడానికి గ్రాండేకు 9 పాయింట్లు అవసరం అయినా అతను 8 చేయడంతో రాయల్స్ 78-77తో సెట్‌ను గెలుచుకుని 4-4తో నిలిచింది. దీంతో షూటాఫ్ నిర్వహించగా, గిబ్సన్, డియోటేల్ ఆ లక్ష్యాన్ని రెండుసార్లు ఛేధించడంతో రాజ్‌పుతానా రాయల్స్ విజేతగా నిలిచింది.

# విజయానికి చేరువలో టీమిండియా

### 58 రన్స్ దూరంలో వెస్టిండీస్ ఓటమి!

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న రెండో టెస్టు మ్యాచ్‌లో భారత్ విజయం దిశగా దూసుకువెళుతోంది. 121 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ నాలుగో రోజు సోమవారం ఆట ముగిసే సమయానికి ఒక వికెట్ నష్టపోయి 63 పరుగులు చేసింది. క్రీజులో కేఎల్ రాహుల్ (25), సాయి సుదర్శన్ (30)లు ఉన్నారు. భారత్ విజయానికి ఇంకా 58 పరుగులు అవసరం కాగా చేతిలో 9 వికెట్లు ఉన్నాయి. 121 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. విండీస్ ఎడమ చేతి వాటం స్పిన్నర్ జోమెల్ వారికన్ బౌలింగ్‌లో భారీ షాట్ ఆడేందుకు యత్నించి ఆండర్సన్ ఫిలిప్ క్యాచ్ అందుకోవడంతో యశస్వి జైస్వాల్ (8) పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీంతో 9 పరుగుల వద్ద భారత్ తొలి వికెట్‌ను కోల్పోయింది. ఆ తరువాత వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి కేఎల్






రాహుల్ విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. వీలు చిక్కినప్పుడల్లా ఈ జోడి బంతిని బౌండరీకి తరలించింది. నాలుగో రోజు మరో వికెట్ పడకుండా రోజును ముగించింది. కాగా ఓవర్‌నైట్ 173/2 స్కోరుతో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్‌ను కొనసాగించిన విండీస్ అద్భుతంగా పోరాడింది. మరో 217 పరుగులు జోడించి మిగిలిన 8 వికెట్లను కోల్పోయింది. కాంప్‌బెల్ (115), షై హోప్ (103) శతకాలు చేశారు. జస్టిన్ గ్రీవ్స్ (50), రోస్టన్ ఛేజ్ (40), జైడెన్ సీల్స్ (32) లు రాణించారు.

గ్రీవ్స్, సీల్స్ పదో వికెట్‌కు 79 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్, బుమ్రాలు చెరో 3 వికెట్లు, సిరాజ్ 2 వికెట్లు, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ చెరో 1 వికెట్ సాధించారు. అంతకముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 518/5 స్కోరు వద్ద డిక్లేర్ చేసింది. ఆ తరువాత విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 248 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్‌కు 270 పరుగుల కీలక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. ఫాలో ఆన్ ఆడిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో 390 పరుగులు చేయగా, భారత్ ముందు 121 పరుగుల లక్ష్యం నిలిచింది.





# హరిహరన్‌కు డబుల్ స్వర్ణం

**న్యూఢిల్లీ:** టర్కియే ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో హరిహరన్ అంశకరుణన్ ఆధిపత్యం చెలాయించి డబుల్ స్వర్ణం సాధించాడు. ట్రీసా జాలీ, ఎమ్మార్ అర్జున్‌లతో కలిసి మిశ్రమ, పురుషుల డబుల్స్ టైటిళ్లను గెలుచుకున్నాడు. భారత బ్యాడ్మింటన్ ఏస్ హరిహరన్ ఈ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ఒకే రోజులో ట్రీసా జాలీతో మిక్స్‌డ్ డబుల్స్, అర్జున్‌తో పురుషుల డబుల్స్ టైటిళ్లను సాధించాడు. ఉత్కంఠభరితంగా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో హరిహరన్-ట్రీసా జాలీ 52 నిమిషాల పోరాటం తర్వాత ఇండోనేషియాకు చెందిన ఎం నవాఫ్ ఖోయిరియాన్సా-నహ్యా ముహిఫానుు 21-14, 18-21, 21-11 తేడాతో ఓడించి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. ఆ తర్వాత వెంటనే, హరిహరన్ అర్జున్‌తో కలిసి కోర్టుకు తిరిగి వచ్చి పురుషుల డబుల్స్ ఫైనల్‌లో జపాన్‌కు చెందిన యుటో నోడా-షున్యా ఓటాను 21-13, 21-6 తేడాతో ఓడించి అద్భుతమైన ప్రదర్శన ఇచ్చాడు. ఈ నెల ప్రారంభంలో అల్ ఇన్ మాస్టర్స్ 2025లో విజయం సాధించిన తర్వాత, ఈ విజయం హరిహరన్, అర్జున్ లకు వరుసగా రెండవ టైటిల్‌ను అందించింది. భారత జంటకు మొదటి రౌండ్‌లో బై లభించినప్పటికీ, రెండో రౌండ్‌లో జపాన్‌కు చెందిన యోషిఫుమి ఫుజిసావా-షుంటారో మెజాకిల నుంచి గట్టి పోటీ ఎదురైంది. అక్కడి నుంచి, వారు ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా టోర్నమెంట్‌లో ముందుకు సాగారు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో హరిహరన్-ట్రీసా పోటీ మొత్తంలో ఒకే ఒక గేమ్‌ను కోల్పోయారు. ఇతర భారత్ ప్లేయర్లలో లక్ష్య శర్మ పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, ఆకర్షి కశ్యప్, అదితి భట్ మహిళల సింగిల్స్ రెండవ రౌండ్‌లోనే నిష్క్రమించారు. మహిళల డబుల్స్‌లో వృాషా దుబే-రిధి కౌర్ టూర్, అశ్విని భట్-శిఖా గౌతమ్ కూడా రెండో రౌండ్‌లోనే నిష్క్రమించారు.

### మహిళల వరల్డ్ కప్..

# సెమీఫైనల్స్ సంక్లిష్టం

### 2 విజయాలు, 2 ఓటములతో భారత్

**న్యూఢిల్లీ:** ఐసీసీ మహిళల ప్రపంచ కప్-2025లో టీమిండియా సంక్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆస్ట్రేలియాపై 330 పరుగులు చేసినప్పటికీ, భారత మహిళా క్రికెట్ జట్టు మూడు వికెట్ల తేడాతో ఓడిపోయింది. దీంతో నాలుగు మ్యాచ్‌ల్లో నాలుగు పాయింట్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో ఓడిన తర్వాత టీం ఇండియా సెమీఫైనల్‌కు ఎలా చేరుకుంటుందనేది ఇప్పుడు ప్రశ్న. భారత్ ఆడిన 4 మ్యాచ్‌ల్లో రెండింటిలో విజయం సాధించగా, మరో రెండింటిలో ఓటమి పాలైంది. దక్షిణాఫ్రికా కూడా 4 పాయింట్లతో ఉన్నా కానీ నెట్ రన్ రేట్ పరంగా వెనుకబడి ఉంది. దానికి ఇంకో మ్యాచ్ మిగిలి ఉంది. ఇంగ్లాండ్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లతో మిగిలిన




మ్యాచ్‌లు ఉన్నందున టీమిండియా ముందుకు సాగే మార్గం దాని చేతుల్లోనే ఉంది. ఈ రెండు మ్యాచ్‌లలో భారత్ గెలిస్తే, దాని నెట్ రన్ రేట్ ఈ జట్ల కంటే మెరుగ్గా ఉంటే, అది నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకోవడానికి ఎనిమిది పాయింట్లను కలిగి ఉంటుంది. భారత్ మిగిలిన మూడు మ్యాచ్‌లలో గెలిస్తే, అది నెట్ రన్ రేట్‌తో సంబంధం లేకుండా మొదటి నాలుగు స్థానాల్లో స్థానం సంపాదించుకుంటుంది. ఈ విధంగా టీం ఇండియాకు ఇంకా అవకాశం ఉంది. ఆస్ట్రేలియా చేతిలో ఓడిపోయినప్పటికీ, సెమీఫైనల్‌కు చేరుకోవాలనే భారత ఆశలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అయితే టీమిండియా ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడి నుండి గెలవాలి. టీమిండియా తన 3మ్యాచ్‌లలో రెండింటిలో ఓడిపోతే, సెమీఫైనల్‌కు వెళ్లే మార్గం చాలా కష్టమవుతుంది. న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి బలమైన జట్లతో ఇంకా ఆడాల్సి ఉండటం టీం ఇండియాకు ఆందోళన కలిగించే అంశం. ఇక అగ్రస్థానంలో ఆస్ట్రేలియా కొనసాగుతోంది. ఈ టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోని జట్లు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మాత్రమే. ఆస్ట్రేలియా ఆడిన నాలుగు మ్యాచ్‌లలో మూడింటిలో గెలిచింది, ఒక మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఆస్ట్రేలియా 7 పాయింట్లతో మొదటి స్థానంలో ఉంది. ఇంగ్లాండ్ తన మూడు మ్యాచ్‌లలో మూడింటిలో గెలిచి 6 పాయింట్లతో రెండవ స్థానంలో ఉంది.

# ఆల్‌టైమ్ రికార్డు దిశగా పసిడి పరుగు



**ప్రొద్దుటూరులో రూ.1,30,200**

**హైదరాబాద్‌లో రూ.1,27,920**

**అదేబాటలో వెండి ధరలు కూడా**

**ఒక్కరోజే రూ.7వేలు పెరుగుదల**

**వెండి కిలో రూ.1,97,000కు చేరిక**


**ముంబయి, అక్టోబరు 13:** పసిడి ధరలు రోజురోజుకు ఆకాశాన్నంటుతున్నాయి. కొనుగోలుదారులకు చుక్కలు చూపిస్తూ సరికొత్త గరిష్టాలకు చేరుకున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 10 గ్రాముల ధర ఏకంగా లక్షా 25 వేల రూపాయల మైలురాయిని దాటి ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. ధన త్రయోదశి డిమాండ్‌తో ఈ వారాంతంలో పుత్తడి ధర దేశవ్యాప్తంగా రూ.1.30 లక్షలు దాటే అవకాశముందని బులియన్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ప్రొద్దుటూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.1,30,200 పలుకుతోంది. ఇక హైదరాబాద్‌లో సోమవారంనాడు పుత్తడి ధర రూ.320లు పెరిగి, రూ.1,27,920కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.300 పెరిగి రూ.1,14,950 పలికింది. అటు కిలో వెండి ధర సోమవారంనాడు ఒక్కరోజే రూ.7 వేలు పెరిగి, రూ.1,97,000లకు చేరింది. ఈ నెల 9వ తేదీన, 10వ తేదీన వరుసగా రెండు రోజులూ రూ.7 వేలు చొప్పున పెరగ్గా, 11వ తేదీన రూ.6 వేలు పెరిగి రూ.లక్షా 90 వేలకు చేరగా, తాజాగా ఆ ధర రూ.1,97,000కు చేరింది.

ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక అనిశ్చితి, ట్రంప్ టారిఫ్‌లు వెరసి అంతర్జాతీయ విపణిలో బంగారంపై మదుపర్లు ఆసక్తి కనబరచడం, డాలర్‌తో రూపాయి మారకం విలువ కూడా తోడవడంతో పసిడి ధరలకు రెక్కలొచ్చాయని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇది మరికొంతకాలం కొనసాగే అవకాశముందని చెబుతున్నారు. వీటికి తోడు ధనత్రయోదశి డిమాండ్‌తో బంగారం ధరలు పెరుగుతున్నాయి. గత పది రోజులుగా పెరుగుతూ వస్తున్న పసిడి ధర, సోమవారం కూడా అదే జోరును కొనసాగించింది. బంగారంతో పాటు వెండి ధరలు కూడా పరుగులు పెట్టడం మార్కెట్‌లో కలకలం రేపుతోంది.

మరోవైపు వెండి ధర కూడా భారీగా పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో దాని ధర రూ. 1,97,000కు చేరింది. పండుగలు, శుభకార్యాలతో సంబంధం లేకుండా ధరలు వరుసగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత మార్కెట్ సరళిని బట్టి చూస్తే, సమీప భవిష్యత్తులో బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

ఇక 2026 ఆరంభం నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.50లక్షలకు చేరొచ్చని ఎస్ఎంసీ గ్లోబల్ సెక్యూరిటీస్ కమోడిటీ రీసెర్చ్ పేర్కొంది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్సు బంగారం ధర 4,071.50 డాలర్లుగా ఉంది. ఈ వారాంతానికి ఔన్సు ధర 4,150 నుంచి 4,250 డాలర్లు చేరుకునే అవకాశముందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.

## వాణిజ్యం



# రెండు రోజుల లాభాలకు బ్రేక్

### నష్టాలతో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 13:** దేశీయ స్టాక్ మార్కెట్లలో రెండు రోజులుగా కొనసాగుతున్న లాభాల జోరుకు సోమవారం అడ్డుకట్ట పడింది. బలహీన అంతర్జాతీయ సంకేతాలు, ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీయడంతో సూచీలు నష్టాలతో ముగిశాయి. సెన్సెక్స్ 174 పాయింట్లు, నిఫ్టీ, 58 పాయింట్లు నష్టపోయింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 173.77 పాయింట్లు (0.21 ) క్షీ ణించి 82,327.05 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 58 పాయింట్లు (0.23 ) నష్ట పోయి 25,227.35 వద్ద ముగిసింది. చైనాపై కఠినమైన సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు మార్కెట్లను కలవరపెట్టాయి. మళ్లీ అమెరికా-చైనా మధ్య వాణిజ్య యుద్ధం మొదలవుతుందనే భయాలు మదుపర్లలో అమ్మకాలకు దారితీశాయి. ఆదివారం నాటికి ట్రంప్ తన వైఖరిని కొంత సడలించినప్పటికీ, మదు పరులు అప్రమత్తంగా వ్యవహరించారు. దీనికి తోడు అమె రికా ప్రభుత్వ షట్‌డౌన్, ఇటీవలి ర్యాలీల తర్వాత లాభాల స్వీకరణ వంటి అంశాలు కూడా మార్కెట్లపై ప్రతికూల ప్రభావాన్ని చూపాయి. సెన్సెక్స్‌లో ప్రధానంగా టాటా మోటార్స్,ఇన్ఫోసిస్, హిందుస్థాన్ యూనిలీవర్ (హెచ్‌యూఎల్), పవర్ గ్రిడ్ షేర్లు నష్టపోయి సూచీని కిందకు లాగాయి. మరోవైపు అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు లాభపడి నష్టాలను కొంతవరకు పరిమితంచేశాయి. రంగాలవారీగా చూస్తే, ఐటీ, ఎఫ్ఎంసీజీ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి స్పష్టంగా కనిపించింది. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 0.78 , నిఫ్టీ ఎఫ్ఎంసీజీ ఇండెక్స్ 0.9 మేర నష్టపోయాయి. అయితే, వీటికి భిన్నంగా నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్ ఇండెక్స్ 0.35 లాభపడింది. బ్రాడర్ మార్కెట్‌లో మిశ్రమ స్పందన కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 స్వల్పంగా 0.11 లాభపడగా, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.17 నష్టపోయింది.

"నిఫ్టీ 25,000 కీలక మద్దతు స్థాయి పైన ఉన్నంతవరకు మార్కెట్ ట్రెండ్ సానుకూలంగానే ఉంటుంది. సూచీ 25,500 నిరోధక స్థాయికి చేరే అవకాశం ఉంది" అని మార్కెట్ నిపుణులు అంచనా వేశారు. అంతర్జాతీయ వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా సమీప భవిష్యత్తులో మార్కెట్లు ఒడుదొడుకులకు లోనయ్యే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.




### హెచ్1బి వీసా ఫీజుల పెంపు ఎఫెక్ట్

# టిసిఎస్‌లో ఆ నియామకాల్లేవు

### -తేల్చిచెప్పిన సిఇఒ కృతివాసన్

**ముంబై, అక్టోబరు 13:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్-1బి వీసాల ఫీజు భారీగా పెంచిన నేపథ్యంలో టిసిఎస్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ముఖ్యంగా ఈ ఏడాది హెచ్-1బి వీసా కింద కొత్త నియామకాలు చేపట్టబోమని టిసిఎస్ సిఇవో కృతివాసన్ స్పష్టం చేశారు. అమెరికాలో తమకు సరిపడా హెచ్-1బి ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. యూఎస్‌లో టిసిఎస్‌లో 32 వేల మందికి పైగా ఉండగా, అందులో దాదాపు 11 వేల మంది హెచ్-1బి వీసాపై వచ్చిన వారేనని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 500 మందిని ఈ వీసాలతో భారత్ నుంచి అమెరికాకు పంపించామని తెలిపారు. అయితే, ప్రస్తుతం ఏడాదిలో హెచ్-1బి కింద కొత్తగా ఉద్యోగ నియామకాల ప్రణాళిక లేదని టిసిఎస్ సిఇవో కృతివాసన్ తేల్చిచెప్పారు. స్థానిక ఉద్యోగుల నియామకాలే యథాతథంగా కొనసాగిస్తామన్నారు. అటు అమెరికాలో కూడా స్థానికులనే తీసుకోవాలని నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్-1బి వీసా ఉద్యోగులపై ఆధారపడటాన్ని క్రమంగా తగ్గించుకోవాలని నిర్ణయించామని, ఎల్-1 వీసాల సదుపాయం కూడా ఉంది, అయితే, అవి పూర్తిగా హెచ్-1బిని భర్తీ చేయలేవు. ఈ నేపథ్యంలోనే టిసిఎస్‌లో కొత్త నియామకాలపై కొంత ప్రణాళిక ప్రకారం చేయనున్నట్లు కృతివాసన్ వివరించారు.

# రిటైల్ ద్రవ్యోల్బణం 1.54 శాతమే

### ఎనిమిదేళ్లలో ఇదే అత్యల్పం

**ముంబయి, అక్టోబర్ 13:** దేశ రిటైల్ ద్రవ్యోల్బణం సెప్టెంబర్ మాసంలో 1.54శాతానికి తగ్గింది. ఇది జూన్ 2017 తర్వాత కనిష్ట స్థాయికి చేరుకుంది. ఆగస్టులో 2.07శాతం నుండి ఈ తగ్గుదలకు కూరగాయలు, నూనెలు, పండ్లు, పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, గుడ్లు వంటి ఆహార ధరలు తగ్గడమే కారణమని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. వినియోగదారుల ఆహార ధరల సూచిక వార్షికంగా 2.28శాతం తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం వరుసగా నాలుగో నెల కూడా ప్రతికూలంగానే ఉంది. ద్రవ్యోల్బణం తగ్గుదల గ్రామీణ రంగంలో కూడా ప్రతిబింబిస్తుంది. ఆగస్టులో ప్రధాన ద్రవ్యోల్బణం 1.69శాతం నుండి 1.07శాతానికి తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం -0.70శాతం నుండి -2.17శాతానికి తగ్గింది. పట్టణ ప్రాంతాల్లో ప్రధాన ద్రవ్యోల్బణం 2.47శాతం నుండి 2.04శాతానికి తగ్గింది. ఆహార ద్రవ్యోల్బణం -0.53శాతం నుండి -2.47శాతానికి తగ్గింది. మొత్తం మీద తగ్గుదల ఉన్నప్పటికీ, కొన్ని రంగాలు ధరలలో పెరుగుదలను చూశాయి. గృహ ద్రవ్యోల్బణం ఆగస్టులో 3.09శాతం నుండి 3.98శాతానికి పెరిగింది. విద్య ద్రవ్యోల్బణం 3.60శాతం నుండి 3.44శాతానికి స్వలనపంగా తగ్గింది. ద్రవ్యోల్బణం తగ్గడానికి కాలానుగుణంగా ఆహార పదార్థాల ధరలు తగ్గడం, పప్పు ధాన్యాల ధరలు తగ్గడం, ప్రపంచ మార్కెట్‌లో ఇంధన ధరలు తగ్గడం కారణమని ఆర్థిక వేత్తలు వివరిస్తున్నారు. ప్రధాన ద్రవ్యోల్బణం ఇప్పుడు ఆర్‌బిఐ నిర్దేశించిన 2-6శాతం లక్ష్య బ్యాండ్ కంటే తక్కువగా ఉండటంతో కేంద్ర బ్యాంకు భవిష్యత్ రేటు చర్యలను నిర్ణయించేటప్పుడు సడలింపు ధోరణిని అంచనా వేయవచ్చు.



# ఇపిఎఫ్‌లో వందశాతం ఉపసంహరించుకోవచ్చు

### సిబిటి సమావేశంలో కీలక నిర్ణయం

### ఉద్యోగులకు భారీ ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబర్ 13:** ఇపిఎఫ్ పథకంలో పలు సంస్కరణలు తీసుకొచ్చారు. కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవీయ నేతృత్వంలో సోమవారంనాడు సమావేశమైన ఇపిఎఫ్‌వో అత్యున్నత నిర్ణయాధికార సంస్థ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇపిఎఫ్ చందాదారులను దృష్టిలో పెట్టుకొని సరళీకృత పాక్షి క ఉపసంహరణ పథకానికి ఆమోదముద్ర వేసింది. దీంతో ఈపీఎఫ్‌వో ఖాతా బ్యాలెన్స్‌లో వందశాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంది. అలాగే 13 సంక్లిష్ట నిబంధనలను ఒకే క్రమబద్ధీకరించిన రూల్‌లో విలీనం చేయాలని తీర్మానించారు. ఇపిఎఫ్ పథకంలో పాక్షిక ఉపసంహరణ నిబంధనలను సవరించారు. వాటిని అవసరమైన (అనారోగ్యం, విద్య, వివాహం), గృహ అవసరాలు, ప్రత్యేక పరిస్థితులుగా వర్గీకరించారు. దీంతో సభ్యులు ఇప్పుడు ఉద్యోగి, యజమాని సహకారంతో సహా వారి అర్హత కలిగిన ప్రావిడెంట్ ఫండ్




బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఏర్పడింది. ఇందుకు సంబంధించి విత్‌డ్రా పరిమితులను సవరించారు. విద్య కోసం పది పాక్షి క ఉపసంహరణలు, వివాహం కోసం ఐదుసార్లు పాక్షి క ఉపసంహరణకు అనుమతి ఉంటుంది. అన్ని పాక్షి క విత్‌డ్రాలకు కనీస అవసరం కూడా కేవలం 12 నెలలకు తగ్గించారు. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ (సిబిటి) సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నట్లు కార్మిక మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో తెలిపింది. ఈ నిర్ణయాలతో దాదాపు 70 మిలియన్లకు పైగా ఉన్న చందాదారులకు లబ్ధి చేకూరనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.



# ప్రజాదర్బార్‌కి వచ్చే వినతుల పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలి

## వీఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కి వచ్చిన వినతులను నిశితంగా పరిశీలించి, వాటిని పరిష్కరించటానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు ఆదేశించారు. సోమవారం ఉదయం ఆయన ఛాంబర్ లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని, ప్రజా దర్బార్ కి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా వినతులకు సంబంధిత అధికారులకు అందజేసి, నిర్దేశించిన గడువు లోగా పరిష్కరించాలని ఆదేశించారు. అనధికార 10వ పేజీలో



బియ్యం సరఫరా చేసే వాహనాల తనిఖీకి..

# విశాఖలో మూడు అంతర్గత చెక్ పోస్టులు

అక్రమ బియ్యం రవాణాకి మొబైల్ రాపిడ్ కిట్లతో చెక్ -ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తాం : మంత్రి నాదెండ్ల మనోహర్



10లో

# విశాఖలో గూగుల్ ఎఐ హబ్

చారిత్రాత్మక హబ్‌కు ఢిల్లీలో నేడు అవగాహన ఒప్పందం
-చంద్రబాబు బ్రాండింగ్, లోకేష్ నిరంతర కృషితో అతిపెద్ద పెట్టుబడి -గూగుల్ రాకతో ఎఐ సిటీగా రూపాంతరం చెందనున్న 'మహా' నగరం
-మంత్రి లోకేష్ అమెరికా పర్యటనలోనే సంస్థ ప్రతినిధులతో తొలిచర్చలు
-రాష్ట్రానికి భారీ ఆదాయంతోపాటు యువతకు 1.88లక్షల ఉద్యోగావకాశాలు





విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

సీఎం చంద్రబాబునాయుడు బ్రాండ్ ఇమేజ్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిరంతర కృషితో ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మారబోతున్నాయి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తును మలుపుతిప్పే అతిపెద్ద ప్రాజెక్టుకు మంగళవారం న్యూఢిల్లీలో అవగాహన ఒప్పందం కుదరనుంది. ఇది ఎపి చరిత్రలో మైలురాయిగా నిలవబోతోంది. భారత ఎఐ శక్తిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో దేశంలోనే తొలి కృత్రిమ మేధస్సు (ఎఐ) కేంద్రాన్ని "గూగుల్ ఏఐ హబ్" పేరుతో శ్రీకారం చుట్టనుంది. విశాఖలో పది బిలియన్ అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 87,250)తో గూగుల్ 1 గిగావాట్ హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు సంబంధించిన ఎంఓయుపై న్యూ ఢిల్లీలో సంతకాలు చేయనున్నారు. ఇది భారతదేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్ డిఐ)గా రికార్డు సృష్టించబోతోంది. న్యూఢిల్లీలోని మాన్ సింగ్ హోటల్ లో మంగళవారం ఉదయం 10గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్వనీ వైష్ణవ్, కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎపి ప్రభుత్వ ప్రతినిధులు, గూగుల్ ఉన్నతస్థాయి బృందం ఎంఓయుపై సంతకాలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఎఐ ఆధారిత ఆవిష్కరణలు, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ లో దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ఒప్పందం ప్రధాన లక్ష్యం. రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన 10వ పేజీలో

# తన తల్లిపై అసభ్యకరంగా పోస్ట్ పెట్టిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలి

## మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చిన గోపాల్ రెడ్డి



విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

ఈ ఏడాది ఆగస్టు 4వ తేదీన సీఎం చంద్ర బాబు నాయుడుకి అనుకూలంగా ఫేస్ బుక్ పోస్టు పెట్టడంతో.. ఆ పోస్ట్‌కి స్పందనంగా వైసీపీకి చెందిన ఓ వ్యక్తి ఫేక్ అకౌంట్ ద్వారా నా తల్లిని కించపరుస్తూ అసభ్యకరమైన కామెంట్ పెట్టాడని.. ఆ కామెంట్‌తో తాను చాలా మానసికంగా బాధపడుతున్నానంటూ మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ విశాఖ జిల్లా మీడియా కోఆర్డినేటర్ కె.గోపాల్ రెడ్డి తన ఆవేదనను వివరించారు. ఈ అంశంపై 9వ తేదీన విశాఖ నగర పోలీస్ కమిషనర్‌కి ఫిర్యాదు చేస్తే... అక్కడే 10వ పేజీలో

వైఎస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో..

# కల్తీ మద్యంపై వైఎస్సార్సీపీ పోరు బాట






విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం గాజువాక నియోజకవర్గం పరిధి శ్రీనగర్ సుందరయ్య కాలనీ మున్నా ట్యాంక్ సమీపంలో వున్న ఆంజనేయ స్వామి ఆలయం నుండి ర్యాలీగా కొత్త దిబ్బపాలెం ఎక్సైజ్ కార్యాలయానికి వెళ్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ వైఎస్సార్సీపీ పరిశీలకులు కదిరి బాబు రావు, గాజువాక నియోజకవర్గం వైఎస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు తైనాల విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం నకిలీ మద్యాన్ని 10వ పేజీలో

# కొల్లగొట్టిన డబ్బులను క్రిప్టో కరెన్సీగా మార్చి సైబర్ నేరస్తులకు అందించిన ముగ్గురు అరెస్ట్

## -ప్రతిభ చూపిన విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

సైబర్ నేరగాళ్ళు ఎన్ని ఎత్తు లు వేస్తున్నప్పటికీ వారిని అరికట్టే విషయంలో సైబర్ క్రైమ్ పోలీసులు మరొక ఎత్తు పైనే ఉంటారని విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు నిరూపించారు. నేరస్తులను కనిపెట్టి కటకటాల వెనుకకి పంపిస్తున్నప్పటికి ఇంకా వారి కార్యకలాపాలు కొనసాగిస్తూ అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. ఈ తరహా మోసాలకు పాల్పడే ముఠాలకు క్రిప్టో కరెన్సీ , మ్యుల్ అక్కౌంట్స్ సప్లయ్ చేస్తున్న నంద్యాల జిల్లా కి చెందిన ముగ్గురు నేరగాళ్ళని విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు లోతయిన దర్యాప్తు చేసి మోసం ద్వారా కొల్లగొట్టిన డబ్బులను మ్యుల్ అకౌంట్ల ద్వారా విత్డ్రా చేసి, వాటిని సైబర్ నేరగాళ్లకు క్రిప్టో కరెన్సీగా మార్చి అందించిన ముగ్గురి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

**మోసం జరిగిన తీరు ..**

విశాఖపట్నం నగరంలోని గాజువాక పరిధి, కుర్మన్నపాలెం, నివాసి అయిన పదవీ విరమణ చేసిన స్టీల్ ప్లాంట్ ఉద్యోగి (76) జులై 29వ తేదీ మధ్యాహ్నం 14.30 గంటల సమయంలో టెలిగ్రామ్ యాప్ లో "గోద్రెజ్ ప్రాపెర్టీస్ " అనే పేరు మీద గ్రూప్ లో సదరు వ్యక్తి ని యాడ్ చేసి, ఇంటివద్ద 10వ పేజీలో

# అనకాపల్లిలో దిక్కులు చూస్తున్న వైసీపీ

## కొత్త నాయకత్వం కోరుతున్న కేడర్

అనకాపల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

అనకాపల్లిలో ప్రతిపక్ష పార్టీగా వైసీపీ ఉందా ? జిల్లా కేంద్రమైన అనకాపల్లిలో నామమాత్రంగా ఎందుకు తయారైంది? వాస్తవానికి వైసీపీకి బలమైన కేడర్ ఉంది. కేడర్ స్తబ్దుగా ఎందుకు ఉంది ? సీపీఎం, సీపీఐ పార్టీలు మాత్రమే ప్రజల పక్షాన సమస్యలపై పోరాడుతూ ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నాయి తప్ప వైసీపీ దాదాపుగా ఉనికిని కోల్పోయిందనే చెప్పాలి. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రెస్ మీట్ పెట్టి చేతులు దులుపుకుంటున్నారు తప్ప పోరాటాలు వైపు ఆశక్తి చూపడం లేదు. పక్కనే ఉన్న విశాఖ, అల్లూరి జిల్లాలలో యాక్టివ్‌గా ఉన్న కేడర్ ఇక్కడెందుకు ఉనికిని కోల్పోతుంది. జిల్లా 10వ పేజీలో



# గూగుల్ గేమ్ ఛేంజర్ అవుతుంది..

## లోకేష్ ఆధ్వర్యంలో విశాఖలో బృహత్తర ప్రణాళికలు -"సిటీ ఆఫ్ టెక్నాలజీ"గా మారనున్న విశాఖ : రాష్ట్ర ప్రభుత్వ విప్ గణబాబు

గోపాలపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రసిద్ధి చెందిన గూగుల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ తో పాటు విశాఖ అభివృద్ధికి గేమ్ చేంజర్ అవుతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు పి.గణబాబు అన్నారు. 16 నెలల్లో 11 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి లోకేష్ లకు దక్కుతుందని వ్యాఖ్యానించారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవము, దూరదృష్టితో ఆంధ్రప్రదేశ్ను అన్ని రంగాల లోనూ పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. సిటీ ఆఫ్ డెస్టినీ గా పేరుగాంచిన విశాఖ రానున్న రోజుల్లో సిటీ ఆఫ్ టెక్నాలజీగా పేరుగాంచనుందన్నారు. ఐటీ దిగ్గజ సంస్థలకు పెట్టుబడులు పెట్టేందుకు గాను 26 ప్రోత్సాహక అంశాలతో కూడిన పాలసీలను అమలుపరుస్తున్నామన్నారు. సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు, అలాగే భూ కేటాయింపులు చేపడుతుండడం వల్ల యాక్సెంచర్, టి సి ఎస్, గూగుల్ వంటి అనేక దిగ్గజ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని చెప్పారు. భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని మంత్రి లోకేష్ విశాఖలో చేపట్టాల్సిన ప్రాజెక్టులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. ప్రణాళికబద్ధంగా రహదారుల అభివృద్ధి చేపట్టి తద్వారా ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా అనంతపురం, ఉత్తరాంధ్ర, అమరావతి తదితర ప్రాంతాలలో సమకాలీన కార్యాచరణను చేపడుతున్నట్లు గణబాబు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ కోర్సును పాఠ్యాంశంగా చేర్చి తద్వారా నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి విద్యార్థులలో సమర్థతతో పాటు 10వ పేజీలో




# పాలవలసలో ప్రభుత్వ భూమి కబ్జాకు పన్నాగం..!

## అక్రమంగా ఒకరు షెడ్డు నిర్మాణం -ఆ భూమి తనదేనంటూ పోలీసులకు మరొకరు ఫిర్యాదు





10లో

# పెద్దవాల్తేరు శ్రీ మృత్యుంజయ శివాలయం..

## రోడ్డుపై పేరుకుపోయిన చెత్త



10లో

## పాలవలసలో ప్రభుత్వ భూమి కబ్జాకు పన్నాగం..!

ఆనందపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

ఆనందపురం మండలంలోని పాలవలసలో కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని అప్పనంగా కొట్టేయడానికి పలువురు పావులు కదుపుతున్నారు. ఎటువంటి హక్కులు లేకపోయినా ఆ భూమిలో ఒకరు దర్జాగా షెడ్డు నిర్మిస్తుండగా మరొకరు ఆ భూమి తనదేనని అందులో అక్రమంగా నిర్మాణాలు జరుపుతున్నారని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కడంతో చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంలో నిజా నిజాలు నిగ్గు తేల్చవలసిన అధికారులు స్పందన నామమాత్రంగా ఉందని స్థానికులు అంటున్నారు. వివరాలిలా ఉన్నాయి. పాలవలస సర్వే నెంబరు 82 లో సుమారు 20 ఎకరాల కొండ పోరంబోకు భూమి ఉంది. అక్కడ గతంలో క్వారీ నిర్వహించారు. ఆ క్వారీకి ఆనుకొని ఉత్తర దిశగా ఉన్న సుమారు 40 ఎకరాల డీ పట్టా భూమిని ప్రభుత్వ సేకరించి లేఅవుట్ ని ఏర్పాటు చేసింది. ఇది ఇలా ఉండగా కొండకు, ప్రభుత్వం వేసిన లేఔట్ కు మధ్యలో క్వారీ నిర్వహణ అనంతరం ఏర్పడిన సమతలమైన స్థలం ఉంది. ఆస్థలంలోనే పలువురు పాగా వేయడానికి చూస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ స్థలానికి పట్టా ఉందని ఓ వ్యక్తి గత నాలుగు రోజుల నుంచి అక్కడ షెడ్డును నిర్మిస్తున్నాడు. ఇది ఇలా ఉండగా అదే స్థలం తన ఆధీనంలో ఉందని అక్కడ కొంతమంది నిర్మాణాలు జరుపుతున్నారని ఓ మాజీ సైనికుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పరిశీలన చేసిన పోలీసులు నిర్మాణాలను నిలిపివేశారు. ఈలోగా పాలవలస గ్రామస్తులు అక్కడకు చేరుకొని అది మొత్తం ప్రభుత్వ భూమి అని ఎవరికి హక్కులు లేవని ఆందోళన చేపట్టి గ్రామ అవసరాలకు కేటాయించాలని డిమాండ్ చేశారు దీంతో అక్కడ ఎవరికీ ఎటువంటి హక్కులు లేనట్టు తెలుస్తోంది. కాగా ఆక్రమణలో నలుగురు స్థానికేతర వ్యక్తులు రికార్డుల్లో ఉన్నట్టు చెబుతున్నారు. అయితే స్థానికేతరులు ఇక్కడికి వచ్చి ఎలా సాగు చేస్తున్నారన్న విషయం చర్చనీయాంశ మైంది. కాగా ఈ భూమి విషయంలో రెవెన్యూ అధికారులు నిజా నిజాలను తేల్చి భూమిని పరిరక్షించాలని స్థానికులు కోరుతున్నారు

## అనకాపల్లిలో దిక్కులు చూస్తున్న వైసీపీ

9వ పేజీతరువాయి ..

అధ్యక్షుడు గుడివాడ అమర్ నెలకొక సారి అనకాపల్లి చుట్టపు చూపుగా వచ్చి ప్రెస్ మీట్ పెట్టి కూటమి ప్రభుత్వ చర్యలను ఖండించి చేతులు దులుపుకుని వెళ్లిపోతున్నారు తప్ప స్థానిక నాయకులు ఏం చేస్తున్నట్లు ? ఇక నియోజకవర్గ ఇన్చార్జి ల విషయానికి వస్తే.... అనకాపల్లి నియోజకవర్గంలో పార్టీ కేడర్ స్తబ్దుగా ఉంది. నియోజకవర్గ ఇన్చార్జి మలసాల భరత్ పూర్తిగా తన వ్యాపార కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నారు. అకస్మాత్తుగా తాను అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి అనే విషయం గుర్తుకు వచ్చి పార్టీ కార్యాలయంలో మొక్కుబడిగా ఒక ప్రెస్ మీట్ పెట్టి తన పదవికి న్యాయం చేసానని మురిసిపోతూ ఉంటారు. పార్టీలో మాజీ ఎంపీ బీవీ సత్యవతి, పార్టీ నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానకి రామరాజు, కార్పొరేటర్లు , పార్టీ నాయకులు కూడా ఎందుకో మౌనం పాటిస్తున్నారు. అనకాపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అవకతవకలపై వామపక్ష పార్టీలు పోరాడుతుంటే ఈ పార్టీ నాయకులు మాత్రం ఎందుకు చోద్యం చూస్తున్నారు ? నియోజకవర్గ ఇన్చార్జి చూసుకుంటాడులే అని వీరు స్తబ్దుగా ఉన్నారా ? పోరాడితే కూటమి నాయకులు కేసులు పెడతారని భయపడుతున్నారా? లేక వాళ్లతో లోపాయికారీ సన్నిహిత సంబంధాలు ఉన్నాయోమో తెలియడంలేదని పార్టీలోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. మరోవైపు పార్టీ లో ఉన్న ఈ పరిస్థితులు చూసి కేడర్ మెల్లగా ఇతర పార్టీల వైపు జారుకుంటున్నారు. అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జిని మార్చాలని, లేదా భరత్ అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాలు చురుకుగా చేపట్టేలా అధిష్టానం చర్యలు చేపట్టాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు. వాస్తవానికి గత ఎన్నికల్లో అనకాపల్లి నియోజకవర్గం అభ్యర్థి గా భరత్ ను ఎంపిక చేసి బరిలోకి దింపినపుడు కేడర్ ఏ మేరకు సహకరించిందన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇపుడు కూడా నియోజకవర్గ ఇన్చార్జి భరత్ కి కేడర్ సహకరించడం లేనట్లుగానే కనిపిస్తుంది. ఇలానే ఉంటే పార్టీ రోజు రోజుకు బలహీన పడుతుంది తప్ప బలోపేతం కాదు. పార్టీ నాయకులు గుడివాడ అమర్, బొడ్డేడ ప్రసాద్ పార్టీ కార్యాలయంకు వచ్చినపుడు మాత్రమే పూర్తి స్థాయి లో కేడర్ కనిపిస్తుంది. రెండు రోజుల క్రితం జగన్ వచ్చినపుడు తెలిసింది. పార్టీ కేడర్ స్తబ్దుగా లేదని, నాయకులలోనే స్తబ్దత ఉందని తేలిపోయింది. ఇపుడు పార్టీని నడిపించే నాయకుడు కావలెను. ఇపుడు తక్షణం అనకాపల్లిలో పార్టీకి అత్యవసర మరమ్మతులు చేపట్టాలి. త్వరలో స్థానిక ఎన్నికలు ఉన్న నేపథ్యంలో ఇలానే ఉంటే కూటమి పార్టీలు క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని పార్టీ వర్గాలు వాఖ్యానిస్తుండడం విశేషం.

## గూగుల్ గేమ్ ఛేంజర్ అవుతుంది..

9వ పేజీతరువాయి ..

విశ్వాసాన్ని పెంపొందించేలా చూస్తున్నామన్నారు. అయితే వైకాపా నాయకులు అభివృద్ధిని అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, రైతుల రూపంలో దొంగ కేసులు పెడుతూ అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రాకూడదు అన్నదే ప్రధాన ఉద్దేశం అని, వారి ఎత్తుగడలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని భవిష్యత్తులో వైకాపా పార్టీ అడ్రస్ లేకుండా గల్లంతైపోతుందని ఎద్దేవా చేశారు.

### ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో...

## ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన'వంశీ కృష్ణ'

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త





విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలనే లక్ష్యంతో జైల్ రోడ్డు వద్ద వున్న ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ ను సోమవారం ప్రారంభించామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు . ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన వేదాంత కంపెనీకి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం నిరంతరం విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన తో పాటు ,పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులను కలిసి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కళాశాల అభివృద్ధికి కృషి చేస్తాననీ ,ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం, వేదాంత ప్రతినిధి శ్రీలక్ష్మి, కళాశాల ప్రిన్సిపాల్ విజయ, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ రూప, టిడిపి సీనియర్ నాయకురాలు గాయత్రి, జనసేన సీనియర్ నాయకులు రాజేష్, స్థానిక వార్డు కూటమి ఇన్చార్జ్ డాక్టర్ మర్రిమేముల శ్రీనివాస్, స్థానిక కూటమినేతలు, అధ్యాపకులు విద్యార్థులు, పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. మొబైల్: 98312 00669, 96409 33383

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :

మెస్సర్స్ శ్యామ్ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.77 & 78, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, కె కె ఇంజినీరింగ్ వర్క్స్, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా. శ్రీ కండ్రేగుల కోటేశ్వరరావు, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011. శ్రీ కండ్రేగుల శ్యామ్ గణేష్, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011. శ్రీమతి కండ్రేగుల హేమ శాంతి లక్ష్మి, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు/సర్కిల్ ఆఫీస్-వైజాగ్ వారు జారీ చేసిన 20.05.2023 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.18.08.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.18.08.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

సెక్యూరిటీల వివరములు

మెస్సర్స్ కె.కె. ఇంజినీరింగ్ వర్క్స్ - ప్రొప్రయిటర్ శ్రీ కండ్రేగుల కోటేశ్వరరావు వారి పేరున గల ఆస్తి : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం.21 పార్ట్ లోని 3167.46 చ.గ.ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.77 & 78 లోని బొబ్బిలి ఎపిఐఐసి గ్రోత్ సెంటర్ వద్ద గల ఫ్యాక్టరీ భూమి & భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.99 & 100, పడమర : 24 మీ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.76, ఉత్తరం : ప్లాట్ నెం.79.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన రూ.82,69,155.86 పై (అక్షరాల ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల నూట యాభై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 09-10-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్


## విశాఖలో గూగుల్ ఎఐ హబ్ విశాఖలో గూగుల్ ఎఐ హబ్

9వ పేజీతరువాయి ..

సందర్భంగా శాన్ ఫ్రాన్సిస్కో లో గూగుల్ క్లౌడ్ సిఇఓ థామస్ కురియన్ తో జరిపిన చర్చల్లో ఈ ప్రాజెక్టును ప్రతిపాదించారు. ఆ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో ఎఐ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయడంపై చర్చించారు. ఆ తరువాత గూగుల్ ప్రతినిధులతో పలుదఫాలుగా జరిగిన చర్చలు కార్యరూపం దాల్చాయి. గూగుల్ ఏఐ హబ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గూగుల్ సంస్థ పూర్తి ఎఐ సాంకేతిక వేదికను ఆతిథ్యం ఇవ్వగల అవకాశం లభిస్తుంది. దీని ద్వారా భారతదేశంలో కృత్రిమ మేధస్సు ఆధారిత అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలక నాయకత్వం వహించబోతోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా గూగుల్ సంస్థ రాబోయే అయిదేళ్లలో (2026%-%2030 మధ్య) సుమారు 10 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. ఇది ఆసియాలోనే గూగుల్ చేపట్టే అతి పెద్ద ప్రాజెక్టులలో ఒకటిగా నిలుస్తుంది. ఈ పెట్టుబడి ద్వారా వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలోని యువత కోసం విస్తృత స్థాయి ఏఐ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తారు. అలాగే, ఈ ఏఐ హబ్ ద్వారా విశాఖపట్నానికి మరిన్ని గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించే అవకాశముంది. తద్వారా టెక్నాలజీ, ఇన్నొవేషన్ రంగాల్లో విశాఖ ప్రధాన కేంద్రంగా మారుతుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనతోపాటు వ్యాపార అనుకూల విధానాలను అమలు చేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను జాతీయ స్థాయి ఎఐ ఎక్సలెన్స్ సెంటర్ గా అభివృద్ధి చేయడమే ప్రజాప్రభుత్వ లక్ష్యం. గూగుల్ చేపట్టే ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా విశాఖపట్నాన్ని ఏఐ సిటీగా మార్చబోతోంది. విశాఖలో ఏర్పాటుచేసే డేటా సెంటర్ ద్వారా గూగుల్ తన పూర్తి కృత్రిమ మేధ (ఎఐ) వ్యవస్థను అమలు చేసి, భారతదేశంలో ఎఐ ఆధారిత ట్రాన్స్‌ఫర్మేషన్ ను వేగవంతం చేయనుంది. ఈ కొత్త ఎఐ హబ్ లో అత్యాధునిక ఎఐ మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్ సామర్థ్యం, భారీ స్థాయి ఇంధన వనరులు, ఫైబర్ ఆప్టిక్ నెట్‌వర్క్‌లను ఒకేచోట సమన్వయపరచి, విశాఖపట్నాన్ని భారతదేశ %ూ×% ట్రాన్స్‌ఫర్మేషన్ కేంద్రంగా నిలబెడుతుంది. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్‌తో సముద్ర గర్భ, భూభాగపు కేబుల్ కనెక్టివిటీ ద్వారా అనుసంధానించి, క్లీన్ ఎనర్జీతో పనిచేసే విధంగా ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అంచనా ప్రకారం, ఈ ప్రాజెక్ట్ 2028%-%2032 కాలంలో సగటున సంవత్సరానికి రూ.10,518 కోట్ల జీఎస్‌డీపీ వాటాతోపాటు సుమారు 1,88,220 ఉద్యోగాలను సృష్టిస్తుంది. గూగుల్ క్లౌడ్ ఆధారిత ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.9,553 కోట్ల అదనపు ఆదాయం సమకూరుతుంది. మొత్తం ఐదేళ్ళలో సుమారు రూ.47,720 కోట్ల ఆర్థిక లక్ష్యాన్ని చేరుకోనుందని అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు ఆమోదం పొందింది. ప్రాజెక్టును వేగవంతంగా ప్రారంభించడానికి వీలుగా సింగిల్ విండో క్లియరెన్స్, అత్యాధునిక మౌలిక సదుపాయాలు, రెన్యువబుల్ ఎనర్జీ, ప్లగ్-అండ్-ప్లే మౌలిక వసతులను ఏపి ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు, ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ శాఖలు సమన్వయంతో అందించేవిధంగా ఏర్పాట్లు చేశారు.

## కొల్లగొట్టిన డబ్బులను క్రిప్టో కరెన్సీగా..

9వ పేజీతరువాయి ..

నుంచే పార్ట్ టైమ్ జాబ్ చేసుకోవచ్చు అని ఒక సందేశం వచ్చింది . అది నిజం అనుకోని వారు పంపిన లింకు నందు అతని వివరాలు నమోదు చేసుకున్నారు. ఆ తర్వాత ఆయనకు "5 స్టార్ రేటింగ్స్" ఇచ్చే పనిని అప్పగించారు. మొదట్లో కొన్ని టాస్కులు పూర్తి చేసిన తరువాత లాభాలు కూడా అందడంతో నమ్మకం ఏర్పడింది. తర్వాత "ఫైజా" అనే వ్యక్తి, తాను ఈబివోయా అనే కంపెనీకి సలహాదారునిగా పనిచేస్తున్నానని చెబుతూ, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మబలికి నెఫ్ట్, ఐఎంపీఎస్,యుపిఐ మార్గాల ద్వారా డబ్బులు పంపించమని చెప్పింది. ఆ సూచనల ప్రకారం ఆయన మొత్తం రూ.15,51,000లు వివిధ బ్యాంకు లావాదేవీల ద్వారా జమ చేసారు. మొదట కొంత లాభం తిరిగి ఇచ్చి విశ్వాసం కలిగించిన తర్వాత, తన సొంత డబ్బు పెట్టుబడిగా పెడితే రెట్టింపు చేస్తామని నమ్మబలికారు. వాగ్దానం చేసిన లాభాలు ఎప్పుడూ రాలేదు. దానికి బదులుగా, డబ్బు విడుదల చేయాలంటే మరింత మొత్తం చెల్లించాలంటూ మోసగాళ్లు పదేపదే అడిగారు. తాను మోసపోయినట్టు గుర్తించిన వెంటనే, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేసారు.

### దర్యాప్తు -సాంకేతిక ఆధారాల సేకరణ

ఫిర్యాదు నమోదు చేసిన వెంటనేసీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసుకున్న వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు సాంకేతిక దిశగా దర్యాప్తు ప్రారంభించారు. మొదటిగా బ్యాంక్ ట్రాన్సాక్షన్లు, యుపిఐ పేమెంట్ లింకులు, టెలిగ్రామ్ గ్రూప్ ఐపి లాగ్స్, ఫేక్ వెబ్‌సైట్లను విశ్లేషించారు. ఈ ప్రక్రియలో అనేక లేయర్లు గుండా డబ్బు తిరిగి, తిరిగి చివరికి నంద్యాల జిల్లా కి చెందిన షేక్ సఫీర్ రెహ్మాన్,షేక్ అబ్దుల్ రెహ్మాన్, షేక్ హుస్సేన్ వాలి ఖాతాల్లోకి చేరినట్లు తేలింది. నంద్యాల నివాసి అయిన షేక్ సఫియూర్ రెహ్మాన్, బినాన్స్ యాప్ ద్వారా యుఎస్డిటి (తెతెర్ ) ట్రేడింగ్ చేస్తున్న సమయం లో అతనికి టెలిగ్రామ్ ద్వారా ఆయుష్ సింగ్ అనే వ్యక్తితో పరిచయమై, అతని సూచనల మేరకు అధిక కమిషన్ ఆశతో యుఎస్డిటి లను పంపడం ప్రారంభించాడు. తరువాత మరొక వ్యక్తి కూడా పరిచయమై, ఎక్కువ మొత్తం లో కమిషన్ ఇస్తానని చెప్పగా సదరు నేరస్తుడు కి అనేక బ్యాంక్ ఖాతాలను వినియోగించాడు.మొదట అమెజాన్ పే అకౌంట్, తరువాత యూనియన్ బ్యాంక్, తరువాత తన స్నేహితుడు అబ్దుల్ రెహ్మాన్ ద్వారా ఐడిఎఫ్సి , ఇండస్ ఇండ్, షేక్ హుస్సేన్ వాలి పేర్లతో కూడిన అకౌంట్లు తెరిపించి వాడాడు. మొత్తం సుమారు 15 బ్యాంక్ అకౌంట్లు ద్వారా క్యాష్ డిపాజిట్లు, సిడిఎం ట్రాన్సాక్షన్లు, యుఎస్డిటి కొనుగోళ్లు, అమ్మకాలు జరిపారు. టెలిగ్రాంలో పరిచయం అయిన జేఎండి అకౌంట్‌లో సుమారు రూ.2.5 కోట్లు క్రిప్టో కరెన్సీ లావాదేవీలు జరిగినట్లు తేలింది. ఈ నేరంలో సఫియూర్ రెహ్మాన్ కి సహకరించిన అబ్దుల్ రెహ్మాన్, షేక్ హుస్సైన్ వాలిలను విశాఖపట్నం సైబర్ క్రైమ్ పోలీసులు నేరస్తులను అరెస్టు చేసి సైబర్ నేరాలకి వినియోగిస్తున్న బ్యాంక్ అక్కౌంట్స్, మొబైలు ఫోన్లని స్వాదీనపరిచి కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ జుడీష్యల్ రిమాండ్ కి ఆదేశించారు. ముద్దాయిలు వినియోగిస్తున్న సదరు అక్కౌంట్స్ ను పరిశీలించగ నేరస్తులు ఎక్కువుగా డిజిటల్ అరెస్ట్, ట్రేడింగ్, టాస్క్ బేస్డ్ పార్ట్ టైమ్ జాబ్స్ , ఇన్వెస్టయిమెంట్ ఫ్రాడ్ వంటి సైబర్ నేరాలకి వినియోగిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ప్రధాన ముద్దాయి కోసం లోతయిన దర్యాప్తు చేస్తునట్లు సైబర్ క్రైమ్ పోలీసులు తెలిపారు.

## బియ్యం సరఫరా చేసే వాహనాల తనిఖీకి..

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

బియ్యం తీసుకొచ్చే వాహనాలను నిరంతరం తనిఖీ చేయడానికి విశాఖపట్నం పోర్టు ప్రాంతంలో మూడు అంతర్గత చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

సోమవారం ఉదయం స్థానిక సర్క్యూట్ హౌస్ లో మంత్రి మనోహర్ విలేకరులతో మాట్లాడారు. గాజువాక గేట్ వే సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, శ్రవణ్ సి.ఎఫ్.ఎస్. షీలా నగర్ వద్ద, బిపిఎల్ ఇంటిగ్రల్ సి.ఎఫ్.ఎస్. పెదగంట్యాడ లలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే అవి పని చేయడం ప్రారంభించాయని చెప్పారు. ఈ చెక్ పోస్ట్ లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో పని చేస్తాయని , 33 మంది సిబ్బందిని నియమించామని మంత్రి తెలిపారు. పౌరసరఫరాల శాఖలో గత సంవత్సర కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు, ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ రైస్ ప్రజలకు అందిస్తున్నదని, ప్రభుత్వం అందించే బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు, పిడిఎస్ బియ్యం అవునో కాదో గుర్తించడానికి 700 మొబైల్ రాపిడ్ కిడ్స్ అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ రాపిడ్ కిట్లలో పొటాషియం థయో సైనైడ్, హైడ్రోక్లోరిక్ యాసిడ్ బాటిల్స్ ఉంటాయని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే పోర్టిఫైడ్ రైస్ అయినట్లయితే ఈ ద్రావణాలు చల్లితే అవి ఎరుపు రంగుకు మారుతాయని బయట దుకాణాల్లో అమ్మే బియ్యం అయితే రంగు మారవు అని తెలిపారు. గతంలో అయితే అక్రమ బియ్యం పట్టుకున్న తర్వాత ల్యాబ్ కి పంపించడం వలన సమయం ఎక్కువగా తీసుకోవడం కోర్టులో నిరూపణ కష్టమయ్యేదని, ఈ రాపిట్ కిడ్స్ వల్ల వెంటనే గుర్తించడానికి, సీజ్ చేయడానికి వీలు కలుగుతుందన్నారు. ఎన్ఫోర్స్మెంట్లో రాజీ పడేది లేదని, అక్రమాలకు పాల్పడితే సహించేది లేదని, అవకతవకలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే పౌర సరఫరాల విభాగంలో విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నారన్నారు. కాకినాడ పోర్ట్‌లో గతంలో జరిగిన అక్రమ రవాణా జరిపిన వారిపై చట్ట పరమైన చర్యలు,వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు.,మన దేశానికి సంబంధించిన పీడీఎస్ రైస్ మన పోర్టు ల నుండి అక్రమ రవాణా జరగ కూడదని ,చెక్ పోస్టు లు ఏర్పాటు చేశామని, ఈ విధానం కాకినాడలో విజయవంతంగా అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 4 కోట్ల 42 లక్షల మందికి క్యూఆర్ కోడ్ కలిగిన స్మార్ట్ రైస్ కార్డులు అందించడం జరిగిందని, 89% మంది వీటి ద్వారా రైస్ తీసుకుంటున్నారని తెలుస్తుందన్నారు. వినియోగదారులకు బియ్యం సంబం ధించిన సమస్యలు ఉంటే 1967 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాష్ట్రంలోని 29,752 చౌక ధర దుకాణాలలో ఎక్కడైనా రేషన్ బియ్యం తీసుకునే అవకాశం ఉందన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో 5 లక్షల 35 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకుంటే, ఈ ప్రభుత్వం గత 14 నెలలో 245 కోట్ల విలువైన 5 లక్షల 65 వేల క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 230 క్రిమినల్ కేసులు పెట్టామని, కోర్టులలో విచారణ జరుగుతుందన్నారు. విశాఖపట్నంలో కూడా అలాంటి బియ్యం అక్రమ రవాణా జరగకుండా కంటైనర్ పోర్టు సందర్శించి సమావేశాలు నిర్వహించి హెచ్చరించడం జరిగిందన్నారు. న్యాయంగా, సక్రమంగా జరిపే వ్యాపారానికి ఆటంకాలు కలుగకుండా సహకరిస్తామని అప్పుడే తెలిపామన్నారు. ఎన్ఫోర్స్మెంట్ పటిష్టంగా అమలు చేస్తామని కఠినంగా కూడా వ్యవహరిస్తామని మంత్రి పేర్కొన్నారు.

### పోర్టిఫైడ్ బియ్యంలో పోషక విలువలు ఉంటాయి: సౌరబ్ గౌర్

రాపిడ్ కిట్ తో పిడిఎఫ్ బియ్యం గుర్తించే విధానాన్ని కమిషనర్ సౌరబ్ గౌర్ విలేకరులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోర్టిఫైడ్ రైస్ అంటే 100 కేజీల బియ్యం లో ఒక కేజీ మల్టీ విటమిన్ మిక్స్, ఐరన్ తో కూడిన రైస్ కలుపుతారని, వీటి పై ప్రజల్లో ప్లాస్టిక్ బియ్యం అనే అపోహ ఉన్నదని, నిజానికి బియ్యాన్ని పిండి చేసి దానిలో దాన్లో మల్టీ విటమిన్ మిక్స్ కలుపుతార న్నారు. ఇది సాధారణ బియ్యం కంటే పోషక విలువలు కలిగిన ఆహారం అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల సంస్థ ఎండి మన్జీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలత, జిల్లా పౌర సరఫరాల అధికారి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బార్‌కి వచ్చే వినతుల పరిష్కరించేందుకు..

9వ పేజీతరువాయి ..

లేఅవుట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన మధ్యతరగతి ప్రజలకు వాటిని క్రమబద్ధీకరించుకొనే అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని, - 2020 పథకానికి కొనసాగింపు కల్పించిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ కి మొత్తం 6 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ -3, ఎస్టేట్-2 , ఇంజనీరింగ్- 1 చొప్పున వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె రమేశ్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ గారు, ఇతర విభాగ అధికారులు పాల్గొన్నారు.

## పెద్దవాల్తేరు శ్రీ మృత్యుంజయ శివాలయం..

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త:

పెద్ద వాల్తేరు శ్రీ అసంగానంద ఆశ్రమం శ్రీ మృత్యుంజయ శివాలయం ప్రాంగణమంతా దుర్గంధంతో నిండిపోయింది. శివాలయం పక్కనున్న రోడ్డు చెత్తతో నిండిపోయింది. మరోపక్క పేరుకుపోయిన చెత్త కారణంగా దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్డుపై నిల్వ వుంటున్న చెత్తతో... ఆలయానికి వచ్చిన భక్తులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది, కాలువలపై దిమ్మలు లేకపోవడంతో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. కార్తీక మాసం సందర్భంగా భక్తులు తాకిడి విపరీతంగా ఉండటంతో ఆ ప్రాంతంలో జీవీఎంసీ అధికారులు పరిశీలించి, భక్తులకు, ప్రజలకు ఏ విధమైన ఆటంకం కలగకుండా తగు చర్యలు తీసుకొని ఆ ప్రాంతంలో చెత్తలు వేయకుండా తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా స్థానికులు కోరుచున్నారు.

## తన తల్లిపై అసభ్యకరంగా పోస్ట్ పెట్టిన వ్యక్తిపై చర్యలు చేపట్టాలి

9వ పేజీతరువాయి ..

ఉన్న సైబర్ క్రైమ్ సీఐ భవాని ప్రసాద్ కి అప్పగించారని తెలిపారు. ఆ సిఐ ని కలిస్తే మేము ఏమి చేయలేమని... అమెరికా నుంచి ఆపరేట్ చేస్తున్నారని సమాధానం ఇచ్చారని లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఫేక్ అకౌంటు ద్వారా కామెంట్ చేసిన వైసీపీకి చెందిన వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ను కోరారు.

## వైఎస్సార్సీపీ గాజువాక సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్..

9వ పేజీతరువాయి ..

ఒక కుటీర పరిశ్రమగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో తయారుచేసి ప్రజల ప్రాణాల్ని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఎక్సైజ్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగిందని తెలియజేశారు. 71 వార్డు అధ్యక్షులు భూపతి రాజు శ్రీనివాస్, కార్పొరేటర్లు మహమ్మద్ ఇమ్రాన్, భూపతి రాజు సుజాత, గుడివాడ లతీష్, ఊరుకోటి చందు, ధర్మాల శ్రీనివాసరావు, పళ్ళ చిన్న తల్లి, బోగాది సన్నీ, షౌకత్ ఆలీ, గొండేసి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి శంకర్ నారాయణ, పూర్ణ శర్మ, బొడ్డి గోవింద్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఉరుకుటి అప్పారావు, రాజాన వెంకటరావు, మహమ్మద్ గౌస్, జీ.వి.రమణ, చిత్రాడ వెంకటరమణ, కొయ్య భారతి, ఎన్నిటి రమణ, ప్రగడ శ్రీను, ప్రగడ సన్యాసిరావు, దుగ్గపు దానప్పులు, దామోదర్, తిప్పల గోపి, కటికల కల్పన, రామలక్ష్మి, కనకమహాలక్ష్మి, హరీష్ వర్మ, వెంకటేష్, సలీం తదితరులు పాల్గొన్నారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్ ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. మొబైల్: 98312 00669, 96409 33383

**ఉద్దేశించిన అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :

1. మెస్సర్స్ భాగ్యలక్ష్మి అపరెల్స్ & వేర్‌హౌసింగ్ సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్నర్: కుమారి భాగ్యలక్ష్మి, ప్లాట్ నెం.సి-1 సిఎఫ్‌సి ఏరియా, ఎస్.నెం.201, అగనంపూడి, ఎపిఐఐసి, ఐఎల్ఎ, గాజువాక, విశాఖపట్నం - 530046. 2. కుమారి పప్పాల భాగ్యలక్ష్మి, తండ్రి : పి. నరసయ్య, పార్ట్నర్ : మెస్సర్స్ భాగ్యలక్ష్మి అపరెల్స్ & వేర్ హౌసింగ్ సర్వీసెస్, డి.నెం. 56-1-3, ప్లాట్ నెం.75, లేమర్తి అగ్రహారం, ఫార్మాసిటీ కాలనీ, అగనంపూడి, గాజువాక మండలం, విశాఖపట్నం. 3. మెస్సర్స్ భాగ్యలక్ష్మి అపరెల్స్ & వేర్ హౌసింగ్ సర్వీసెస్, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్నర్ : శ్రీమతి పప్పాల అప్పల నరసమ్మ (మరణించినారు) ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె లీగల్ వారసులు : ఎ. కుమారి. పప్పాల భాగ్యలక్ష్మి, బి. కుమారి పప్పాల మహాలక్ష్మి, సి. కుమారి పప్పాల కృష్ణవేణి, డి. శ్రీ పప్పాల వెంకట కృష్ణ వరాహ నరసింహ మూర్తి. వీరందరి నివాసం : డోర్ నెం.56-1-1, ప్లాట్ నెం.76, లేమర్తి అగ్రహారం, ఫార్మాసిటీ కాలనీ, అగనంపూడి, గాజువాక మండలం, విశాఖపట్నం.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు/సర్కిల్ ఆఫీస్-విశాఖపట్నం వారు జారీ చేసిన 14.10.2022 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.20.12.2022న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.20.12.2022 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

సెక్యూరిటీల వివరములు

విశాఖపట్నం జిల్లా, లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, గాజువాక మండలం, అగనంపూడి గ్రామం, లేమర్తి అగ్రహారం, సర్వే నెం.219/1, డోర్ నెం.1-1-56 తో ప్లాటు నెం.76, విస్తీర్ణం 144.44 చ.గ.లు లేదా 120.77 చ.మీ.ల స్థలంలో క్రింది అంతస్తు నందు 1300 చ.అ.లు మరియు మొదటి అంతస్తు నందు 1300 చ.అ.లు మరియు రెండవ అంతస్తు నందు 1300 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు: ప్లాట్ నెం.75, పడమర : రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం.39, దక్షిణం : రోడ్డు.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన రూ.92,20,063.45 పై (అక్షరాల తొంభై రెండు లక్షల ఇరవై వేల అరవై మూడు రూపాయల నలభై ఐదు పైసలు మాత్రమే) (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 08-10-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి

ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్



**ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్**

డి.నెం.50-40-1/1, పి & టి కాలనీ, సీతమ్మధార, విశాఖపట్నం - 530013. ఫోన్ నెం. 0891-2573432, E-mail: acub.sdbr@gmail.com

**సంక్షిప్త డిమాండ్ నోటీసు**

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు)

I) ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి తాసుబిల్లి పద్మావతి, భర్త : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. 2. శ్రీ తాసుబిల్లి రవి కుమార్, తండ్రి : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. 3. శ్రీ తాసుబిల్లి సాగర్ కుమార్, తండ్రి : తాసుబిల్లి కనకరాజు(లేటు), డి.నెం.57-25-8/1, తుమ్మాడపాలెం, కంచరపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008. 4. తమదపు శ్రీనివాసరావు, తండ్రి : టి. ముత్యాలు, డి.నెం.40-1-24/186, కైలాసపురం, మధుసూదన్ నగర్, బస్టాప్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530008.

II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: MORTLN ఖాతా నెం.58

III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.06-10-2025 నాటికి రూ.10,18,000/-(అక్షరాల పది లక్షల పద్దెనిమిది వేల రూపాయలు మాత్రమే) + తేది.07.10.2025 నుండి భవిష్య వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.

IV) డిమాండ్ నోటీసు తేది : 09-10-2025. ఎన్‌పిఏ తేది: 04-08-2019

V) ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా, విశాఖపట్నం ఎస్ఆర్ఓ, జివిఎమ్‌సి పరిధిలో, కాపరాడ గ్రామం, పట్టా నెం.3, ఎస్.నెం.60/15, తుమ్మాడపాలెం లోని 122 చ.గ.ల మొత్తం విస్తీర్ణంలో తూర్పు వైపునన 40.44 చ.గ.లు లేదా 33.813 చ.మీ.ల భూమి అందు డోర్ నెం.57-25-8/1, అసెస్మెంట్ నెం.1086251 మరియు ఎలక్ట్రిసిటీ సర్వీస్ నెం.53864 మరియు 364 చ.అ.లతో గల ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : 3 అ.ల ఉమ్మడి దారి, ఆ తరువాత స్వర్ణలత గారి ఇల్లు, దక్షిణం : 9 అ.ల ఉమ్మడి దారి, ఆ తరువాత గోవిందమ్మ గారి ఇల్లు, పడమర : ఈ ఆస్తికి మరియు హక్కుదారుల ఆస్తికి మధ్య గల ఉమ్మడి గోడ, ఉత్తరం : జామి జగ్గారావు గారి ఇల్లు.కొలతలు : తూర్పు నుండి పడమర : 14" లేదా 4.26 మీ.లు, ఉత్తరం నుండి దక్షిణం : 26" లేదా 7.92 మీ.లు.,

పైన చెప్పబడిన ఋణగ్రహీతలు / హామీదార్లు ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్, సీతమ్మధార బ్రాంచ్, విశాఖపట్నం వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణములకు పైన పేర్కొన్న ఆస్తులను హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసులు తిరిగి వచ్చినందున / తిరుగు రశీదులపై ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడమగుచున్నది. కావున సదరు ఋణగ్రహీతలు/హామీదారులు/లీగల్ వారసులు పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిలకు రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 09-10-2025 సం/- అధీకృత అధికారి,

ప్రదేశం : విశాఖపట్నం ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,



**ఇండియన్ బ్యాంక్** (इंडियन बैंक)

విశాఖపట్నం బ్రాంచ్, డి.నెం.30-9-3, శారదా స్ట్రీట్, దాబా గార్డెన్స్, విశాఖపట్నం, విశాఖపట్నం జిల్లా-530004. ఫోన్: 0891-2568910

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX - IV-A" (రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డు క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ వారికి 1. శ్రీ ముదునూరు వర్మరాజు, తండ్రి: ఎం. అప్పల నరసింహరాజు (ఋణగ్రహీత & తనఖాదారు), ఎఫ్ఎఫ్ 3, నాల్గవ అంతస్తు, నోబుల్ ప్యాలెస్, చిన్నముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-530051. 2. శ్రీమతి ముదునూరు సీతారాజ్యలక్ష్మి, భర్త: శ్రీ ముదునూరు వర్మరాజు (హామీదారు), ఎఫ్ఎఫ్ 3, నాల్గవ అంతస్తు, నోబుల్ ప్యాలెస్, చిన్నముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-530051. 3. శ్రీ ముదునూరు సందీప్, తండ్రి: శ్రీ ముదునూరు వర్మరాజు (హామీదారు), ఎఫ్ఎఫ్ 3, నాల్గవ అంతస్తు, నోబుల్ ప్యాలెస్, చిన్నముషిడివాడ, పెందుర్తి, విశాఖపట్నం-530051 వారు తేది.18.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.5,83,257/- (అక్షరాల ఐదు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం బ్రాంచ్ అధీకృత అధికారిచే లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది. 19.11.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలాగే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి :

| ఆస్తి యొక్క పూర్తి వివరణ | రిజర్వు ధర | ఇఎమ్‌డి (ధరావత్తు) | ఇ-వేలం తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| చిన్నముషిడివాడ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వార్డు నెం. 02, చినముషిడివాడ గ్రామం, సుజాతనగర్ ఏరియా, సర్వే నెం. 153/2, 152/1P, 2P నందు 894.5 చ.గ.ల స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా 43.53 చ.గ.లు లేదా 36.396 చ.మీ.ల విస్తీర్ణంతో నోబల్ ప్యాలెస్ నాల్గవ అంతస్తులోని విస్తీర్ణం 1220 చ.అ.లతో రెసిడెన్షియల్ యూనిట్ ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-3 మరియు స్టిల్ట్ ఫ్లోర్‌లో 80 చ.అ.ల కారుపార్కింగ్ కలదు. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: శ్రీ కెడివి గంగాధరరావుకు చెందిన స్థలం మరియు 33 అ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: కుమారి ఎం. దీప్తి యొక్క స్థలం, పడమర: శ్రీ సింగ్ యొక్క స్థలం, ఉత్తరం: విఐపిఎస్ స్కూల్. నాల్గవ అంతస్తులోని ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ 3 హద్దులు: తూర్పు: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్, దక్షిణం: ఉమ్మడి వరండా & లిఫ్ట్, పడమర: ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్-2, ఉత్తరం: ఓపెన్ సెట్‌బ్యాక్ స్పేస్. | రూ. 40.97 లక్షలు | రూ. 4.10 లక్షలు | తేది: 19.11.2025 సమయం: ఉ॥ 10 నుండి సా॥ 5 గం॥ల వరకు బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/- (అక్షరాల పది వేల రూపాయలు) | బ్యాంక్‌కు తెలిసిన మేరకు లేదు |

ఆస్తి ఐడి నెం.: IDIBVIZAG3304

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం: 18.11.2025 & సాయంత్రం 5:00 గం॥ల వరకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance వారి వెబ్‌సైట్ https://baanknet.com నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్లకు సూచించడమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు M/s PSB Alliance హెల్ప్ డెస్క్ నెం. 8291220220 మరియు ఇ-మెయిల్ ఐడి : support.baanknet@psballiance.com మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించండి. M/s PSB Alliance రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి M/s PSB Alliance మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి support.baanknet@psballiance.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://baanknet.com ను సందర్శించండి మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌డెస్క్ నెం.8291220220 నందు సంప్రదించండి. https://baanknet.com లో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి చూడగలరని బిడ్డర్లకు సూచించడమైనది.

గమనిక: ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంప్ డ్యూటీ, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరాలు మరియు చట్టపరమైన / నాన్ స్టాట్యుటరి బకాయిలు, పన్నులు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరాలు విజయవంతమైన బిడ్డరు/కొనుగోలుదారే భరించవలెను.

తేది: 13.10.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

## వికసిత భారత్ బిల్డ్ థాన్ కార్యక్రమంలో గుడిలోవ విద్యార్థుల భాగస్వామ్యం



విశాఖపట్నం, అక్టోబర్13, ప్రభాతవార్త

కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షులుగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నవతరం విద్యార్థుల వికసిత భారత్ కార్యక్రమంలో గుడిలోవ విజ్ఞాన విహార్ విద్యార్థులు భాగస్వాములయ్యారు. గుడిలోవ విజ్ఞాన విహార్‌లోని అటల్ టింకరింగ్ ల్యాబ్‌లో నిర్వహించిన అంతర్జాల కార్యశాలలో వివిధ తరగతుల నుంచి వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు నిర్దేశించి ఇచ్చిన థీములను తయారు చేసి ప్రదర్శించారు. ఇందులో ఆత్మనిర్భర భారత్, స్వదేశీ లోకల్ ఫర్ లోకల్ సమృద్ధి భారత్ ఆధారంగా చేసుకుని 15 ప్రదర్శనలు ఉంచారు. భారత్ తన సొంత పరిజ్ఞానంతో సాంకేతికతను అభివృద్ధి చేసుకుని స్వదేశీ పరిజ్ఞానంలో ప్రథమ స్థానానికి ఎదగాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షిస్తూ విద్యార్థులను ఉత్తేజ పరిచింది. శ్రీ సరస్వతి విద్యాపీఠం, విజ్ఞాన విహార్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఈ బిల్డథాన్ ప్రదర్శన విద్యార్థులలో స్వదేశీ పరిజ్ఞానం పట్ల ఆసక్తిని పెంచి భవిష్యత్ తరాలకు ఆత్మనిర్భర భారత్ పట్ల అవగాహన పెంచుకోవాలని విజ్ఞాన విహార్ ప్రిన్సిపాల్ కోరారు.

## కేజీబీవిలో సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమం



ఆనందపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఆనందపురంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో సోమవారం సేవ్ ది గర్ల్ చైల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిహెచ్ఓ శ్రీనివాస్ పాఠశాలను సందర్శించి పిల్లల సంరక్షణ, వారి భద్రత కోసం తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్ ఛార్జ్ ప్రిన్సిపాల్ షీలా, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొట్టదశలో వరిపంటకి తెగులు .. రైతులకు దిగులు

పద్మనాభం,అక్టోబరు 13, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో ప్రస్తుతం ఉన్న వరిపంటకి పలు రకాల తెగుళ్లు సోకాయి. దీంతో రైతులు దిగులు చెందుతున్నారు. ఇంతవరకు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడ్డారు. ఇపుడు తెగుళ్లతో సతమతమవుతున్నారు. పొట్టదశ కి చేరుకున్న వరిపంటకు ఎర్రచిత్త, ఆకుముడత తదితర తెగుళ్లు సోకాయి.అలాగే చేనురేకులు పసుపు పచ్చగా మారి ఎండిపోతున్నాయని రైతులు చెప్పారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ సచివాలయ వ్యవసాయ శాఖ సిబ్బందికి చెప్పినా కార్యాలయాలు వదిలి పంట పొలాలకి రాలేదని రైతులు మండి పడుతున్నారు. అలాగే శాస్త్రవేత్తలు కూడా కానరాలేదని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తెగుళ్లపై అవగాహన లేని ఎరువుల దుకాణాదారులు తమ ఎరువులు సేల్స్ అవడానికి ఎక్కువ మోతాదులలో ఎరువులు రైతులకు విక్రయిస్తున్నారు. అయినప్పటికీ తెగుళ్లు నివారణకాలేదు కాని డబ్బులు మాత్రం ఖర్చుఅవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నతి అధికారులు కూడా పద్మనాభం మండలాన్ని సందర్శించలేదని రైతులు రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా అధికారులు స్పందించి వరిపంట తెగుళ్ల నివారణకి చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

## అంగరంగ వైభవంగా దామోదర దీపోత్సవ వేడుకలు

ఆనందపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



మండలంలోని గంభీరంలో ఉన్న శ్రీ రాధా మధన మోహన్ మందిరం, హరే కృష్ణ వైకుంఠం మందిరంలో హరే కృష్ణ మూవ్ మెంట్ ఆధ్వర్యంలో ఏడవ రోజు అంగరంగ వైభవంగా దామోదర దీపోత్సవాన్ని నిర్వహించారు. రాధా దామోదరుల విగ్రహాల ముందు మహిళలు చేసిన దీపాలంకణ కనువిందు చేసింది. శ్రీ రాధా మాధానమోహన్ విగ్రహాలకు మరియు శ్రీ దామోదర యశోద కృష్ణ విగ్రహాలకు దీపారాధన చేశారు. భక్తులు వివిధ సంగీత వాయిద్యాలతో సంకీర్తన నిర్వహించారు. హరే కృష్ణ మూవ్‌మెంట్ ప్రతినిధులు మాట్లాడుతూ దీపం అంటే చీకటిని తొలగించడం మాత్రమే కాదని హృదయంలోని అజ్ఞానాన్ని తొలగించే ఆధ్యాత్మిక చిహ్నమని తెలిపారు. భక్తులు దామోదర అష్టకంతో ఆలయ ప్రాంగణం దివ్యప్రకాశంతో కళకళలాడింది. మహిళా భక్తులు, కుటుంబ సభ్యులు కలిసి హరినామ సంకీర్తనలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. హరే కృష్ణ మూవ్ మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ నిష్క్రించిన భక్త దాస వ్రతం నియమాలను భక్తులకు వివరించారు.

## కొవ్వాడగ్రామ ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలుపై దర్యాప్తు చేసి రీసర్వే చేయాలి..

పద్మనాభం, అక్టోబరు13, ప్రభాతవార్త

మండలంలో కొవ్వాడ గ్రామంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు విఎంఆర్‌డి సంస్థ కొరకు ఇటీవల మండల రెవిన్యూ అధికారులు చేపట్టిన ల్యాండ్ పూలింగ్‌లో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి రీసర్వే చేసి తమకు న్యాయం చేయాలని సోమవారం బాదితులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ గ్రామంలో సర్వేనెంబరు 237లో 350 ఎకరాలకు గాను 230 ఎకారాలలో సర్వే చేసారు. అయితే ఇందులో 253మందిని సాగురైతులుగాను, 31 మందిని ఎస్సైన్మెంటు రైతులుగాను 222 మందిని ఆక్రమణ దారులుగా అధికారులు గుర్తించారు. అయితే గత ప్రభుత్వాలు ఉన్న నిజమైన లబ్ధిదారులైన దళితులు, బలహీన వర్గాల జాబితాలను పరిశీలించకుండా బినామీ పేర్లు నమోదు చేసి తమను మోసం చేసారని వారు మండిపడ్డారు. తహాశీల్దారు, విఆర్‌ఓ, విఆర్ఎలు దళారీలకు కొమ్ముకాస్తున్నారని వారు ఆరోపించారు. అక్రమాల సర్వేను రద్దుచేసి రీసర్వే చేయాలని వారు కోరారు.




## సీ.ఆర్.సి జాతీయ ప్రతినిధిగా అవినాష్..



విశాఖపట్నం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)

కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ప్రతినిధి గా అవినాష్ బెంజమిన్ నియమితుల య్యారు. ఈ నియామక పత్రాన్ని కౌన్సిల్ జాతీయ కార్యాలయంలో కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా.వికాస్ పాండే అంద జేశారు. ఈ సందర్భంగా డా.వికాస్ పాండే మాట్లాడుతూ అవినాష్ బెంజమిన్ నాయకత్వం మరియు సమాచార నైపుణ్యంతో కౌన్సిల్ దేశవ్యాప్తంగా వినియోగదారుల న్యాయం మరియు అవగాహన కోసం తన మిషన్‌ను మరింత బలపరుస్తుందని విశ్వసిస్తున్నామన్నారు. అవినాష్ బెంజమిన్ మాట్లాడుతూ కృతజ్ఞతలు తెలుపుతూ పాండే, కౌన్సిల్‌కు ధన్యవాదాలు తెలిపారు. సంపూర్ణ నిబద్ధత, అంకితభావంతో కౌన్సిల్ సేవలో కొనసాగి, దేశవ్యాప్తంగా వినియోగదారుల హక్కుల పరిరక్షణ, ప్రజా అవగాహన పెంపుదల లో భాగస్వామి అవుతానని అన్నారు.

## కోర్ కంపెటెన్సీస్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్-కమ్-వర్క్‌షాప్ ప్రారంభం




మాధవధార , అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఇంటిగ్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ మేనేజ్‌మెంట్ బిజినెస్ స్కూల్, నావల్ డాక్‌యార్డ్ సహకారంతో, నావల్ డాక్‌యార్డ్ ఫోర్‌మన్ చార్జ్‌మన్‌ల కోసం "కోర్ కంపెటెన్సీస్ డెవలప్మెంట్" అనే 10–రోజుల ట్రైనింగ్–కమ్–వర్క్‌షాప్‌ను ఐఐఏఎం ఆడిటోరియంలో ప్రారంభించారు. ఉద్ఘాటన కార్యక్రమం నిపిఎమ్ (విశాఖ చాప్టర్) కార్యదర్శి డా.బి.కృష్ణకుమారి స్వాగత ప్రసంగంతో ప్రారంభమైంది. ఆపై రీడ్ (గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ డీన్ సెక్రటరీ డా.ఎస్.పి.రవీంద్ర సంస్థ పరిచయం చేసి, ఈ వర్క్‌షాప్ యొక్క లక్ష్యాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ, "సంస్థలు నిరంతరం మారుతున్న డైనమిక్ వాతావరణంలో నాయకత్వ నైపుణ్యాలను పునరుద్ధరించుకోవడం అత్యవసరం" అని పేర్కొన్నారు. నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. డిఫెన్స్ ప్రోగ్రామ్స్ అకడెమిక్ అడ్వైజర్ డా.ఉజ్జ్వల్ కుమార్ ఘట్టక్ రక్షణ సిబ్బందిలో నిరంతర ప్రొఫెషనల్ లెర్నింగ్, నాయకత్వ సామర్థ్యాల ప్రాధాన్యతను వివరిస్తూ సభను ఉద్దేశించారు. ఇమ్తియాజ్ అర్షద్, సిఇఓ సెక్రటరీ, హెచ్‌పిసిఎల్–ఎస్డిఐ నావల్ డాక్‌యార్డ్ టెక్నికల్ లీడర్లకు నైపుణ్యాభివృద్ధి అవకాశాలను కల్పించే ఈ సంయుక్త ప్రయత్నాన్ని అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఉద్యోగి ఒక చిన్నారి వలె ఆసక్తిగా నేర్చుకోవాలిబీ అలా నేర్చుకోవడం ద్వారానే మనం అభివృద్ధి చెందుతున్న పనివాతావరణానికి తగిన మార్పును తెచ్చుకోగలము" అని అన్నారు. నాయకత్వం నిర్వహణ మధ్య తేడాను వివరించుతూ, "ప్రతి నాయకుడు మేనేజర్ కావచ్చు కానీ ప్రతి మేనేజర్ నాయకుడు కాలేడు" అని పేర్కొన్నారు. ఆయన చేర్చినదేమిటంటే, "ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా మాత్రమే మేనేజీరియల్ నైపుణ్యాలను పద్ధతిగా పెంపొందించుకోవచ్చు" అని అన్నారు.

## 29వ వార్డులో తొలగించిన చెట్టు కొమ్మలు



విశాఖపట్నం, అక్టోబర్ 13, (ప్రభాతవార్త)

శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆదేశాల మేరకు 29వ వార్డు వీధి దీపాలకు అంతరాయంగా ఉన్న చెట్టుకొమ్మలు తొలగించాలని 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్, 29వ వార్డు సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడుకి ఇచ్చిన వినతుల మేరకు అధికారులు కదిలారు. దండుబజార్ నుండి జిల్లా పరిషత్ రోడ్డు వరకు భారతి హాస్పిటల్ జంక్షన్ నుండి గ్రీష్మ టీ స్టాల్ వరకు రామజోగిపేట ఏరియా నుండి ఆంథోనీ నగర్ వరకు గల చెట్టు కొమ్మలను తొలగిస్తున్న హార్టీ కల్చర్ సిబ్బంది. గత పది రోజుల క్రితం కొన్ని చెట్లు తొలగించడం జరిగింది. వర్షం అంతరాయం కారణంగా పని మధ్యలో ఆగడంతో మిగిలిన చెట్టు కొమ్మలను హార్టీ కల్చర్ డిపార్ట్మెంట్ వారు సిబ్బందిని పండించి మిగిలిన చెట్టుకొమ్మలను తొలగించి చీకటికి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. చీకటి మయంతో ప్రజలు ఇబ్బందులు పడేవారని,చిరువ్యాపరాలు చేసుకునే వారి వ్యాపారాలకు కూడా ఇబ్బందులు ఉన్నాయని అక్కడ చిరు వ్యాపారులు ఏ నాయకుడికి చెప్పిన మా గోడు వినేవారు కాదని, కనీసం ప్రజల అవసరాలు తీర్చేందుకు ముందుకురాలేదని ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్‌కి తెలియజేయగానే సమస్యను పరిష్కరిస్తున్నారని ప్రజలు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. 29వ వార్డు జనసేన నాయకులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ముఖ్యమని ఏ సమస్య వచ్చిన మా వద్దకు తీసుకురావాలని 29వ వార్డు జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్, 29వ వార్డు జనసేన అధ్యక్షులు అంగటి శ్రావణ్ కుమార్ తెలియజేశారు.

## నేడు ఆరిలోవ రైతుబజార్‌కు సెలవు

ఆరిలోవ, అక్టోబర్ 13, ప్రభాతవార్త



ఆరిలోవ రైతు బజారుకు ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు ప్రతి మంగళవారం సెలవు ప్రకటించినట్లు ఎస్టేట్ ఆఫీసర్ టి.వై.నాయుడు తెలిపారు. నగరంలో ఉన్న ఎంపీపీ కాలనీ రైతు బజార్‌కు బుధవారం, సీతమ్మధార, పెదవాల్తేరు రైతు బజార్లకు గురువారం సెలవు అని, ఆరిలోవలో ప్రతి మంగళవారం సంత ఉండడం కారణంగా ప్రతి మంగళ వారం రైతు బజార్ కు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఆరిలోవ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలందరికీ రైతు బజార్ ధరలకే కూరగాయలు అందించడంతో విశేష ఆదరణ లభిస్తుందని ఆయన తెలిపారు.

## శభాష్ దివాకర్ యాదవ్..!

### కుటుంబ కలహాలతో ఆత్మ హత్య చేసుకోబోతున్న యువతి ప్రాణాలను కాపాడిన మహారాణిపేట పోలీసులు

( విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



కుటుంబ కలహాలతో ఆత్మ హత్య చేసుకోబోతున్న యువతిని ఎం ఆర్ పేట పోలీసులు కాపాడారు.. కంచరపాలెం ఏరియా కు చెందిన ఒక యువతి తమ ఇంట్లో కుటుంబ కలహాల కారణంగా ఇంట్లో వారికి ఎవరికీ చెప్పకుండా ఆత్మ హత్య చేసుకోవడానికి వెళ్లిపోయింధీ,దీంతో ఆమె కుటుంబ సభ్యులు 112 కాల్ చేశారు.దీంతో సీఐ దివాకర్ యాదవ్ తమ సిబ్బంది తో బీచ్ రోడ్ పరిసర ప్రాంతాలలో గాలించి ఆ యువతి ఆచూకీ కనిపెట్టారు.బీచ్ రోడ్ ఏరియా లో ఉన్న సుప్రీమ్ హెూటల్ కి ఎదురుగా ఉన్న ప్రాంతం లో బీచ్ లోపలికి ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న ఆమెను గుర్తించి రక్షించారు.ఆన్అనంతరం ఆమెకు కౌన్సిలింగ్ చేసి తమ కుటుంబ సభ్యులకు అప్పగించారు. వేగవంతమైన ఎమ్మార్ పేట పోలీసుల చర్య వలన ఓ యువతి ప్రాణాలు రక్షించబడడంతో స్థానికులు ఎమ్మార్పేట దివాకర్ యాదవ్ ను ఆయన బృందాన్ని ప్రశంసించారు.

## శ్రావ్యంగా గుణశ్రీ గోల్డెన్ మెలోడీస్



విశాఖపట్నం, ప్రభాతవార్త

పెంటకోట అప్పారావు, నాగయమ్మ మెమోరియల్ ఆర్ట్స్ ఆధ్వర్యాన గుణశ్రీ గోల్డెన్ మెలోడీస్ పేరిట సోమవారం సాయంత్రం ద్వారకానగర్ విశాఖ పౌర గ్రంధాలయంలో నిర్వహించిన సినీ సంగీత విభావరి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. గుణశ్రీ, రైల్వే రమణ పాడిన నాసరి నీవని, కోమలి విశ్వ ప్రసాద్ పాడిన నీ ఇల్లు బంగారం గాను, రాధా చిత్ర, స్వామి పాడిన వాహువానీ యవ్వనం కెఎస్ఎన్ శాస్త్రి పాడిన నా హృదయపు కోవెలలో, లక్ష్మి ప్రసన్న, అప్పలరాజు పాడిన అభినందన మందార మాల వంటి మరెన్నో గీతాలు ఎమ్మెస్ మాధవ్, ఎస్ఎన్ రావు, జ్యోతి, వైజాగ్ ప్రసాద్, బి.శివరావు, వి.వెంకటేశ్వరరావు ఆలపించి ఆకట్టుకున్నారు. లక్ష్మి స్వరరూప వ్యాఖ్యానం చేశారు. ముందుగా విజయనిర్మాణ సంస్థ అధినేత డా.ఎస్ విజయ్ కుమార్, కళా సంస్థల ప్రతినిధులు కొణతాల రాజు, చెన్నా తిరుమలరావు, భయ్యా శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో రాగమాలిక సత్యనారాయణ, నేరెళ్ల రమేష్, మంజుల పాల్గొన్నారు.

### అడవివరం- దారపాలెం బి.ఆర్.టి.ఎస్ రోడ్డు అభివృద్ధి పనులు

## త్వరితగతిన పూర్తి చేయండి :జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



ఆరిలోవ, అక్టోబర్ 13, ప్రభాతవార్త

అడవివరం నుండి దారపాలెం బి ఆర్ టి ఎస్ రోడ్డులో పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 8వ జోన్ పరిధిలో అడివి వరం నుండి దారపాలెం వెళ్లే బి.ఆర్.టి.ఎస్ రోడ్డులో (ఎస్.టి.సి – సింహాచలం ట్రాన్సిట్ కారిడార్)పెండింగ్లో ఉన్న రోడ్డు విస్తరణ పనులను జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పి వి వి సత్యనారాయణ రాజుతో కలిసి పరిశీలించారు. జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నవంబర్ నెలలో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు విశాఖ వేదికగా జరుగుతున్నందున నగర సుందరీ కరణ, రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఆదివారం నుండి దారపాలెం వెళ్లే బిఆర్‌టిఎస్ రోడ్డులో ఎడమవైపున 350 మీటర్ల పెండింగ్ లో ఉన్న రోడ్డు (ఎస్.టి.సి– సింహాచలం ట్రాన్సిట్ కారిడార్) విస్తరణ పనులను వేగవంతం చేయాలని జీవీఎంసీ ప్రధాన ఇంజనీరును ఆదేశించారు. రోడ్డు విస్తరణలో సింహాచలం ట్రాన్సిట్ క్యారిడార్ (ఎస్‌టిసి)లోని ఆస్తులు కోల్పోయిన 27 ఆస్తులకు సంబంధించి స్థలాలను రోడ్డు మ్యాప్ ద్వారా పరిశీలించి సంబంధిత ఆస్తులకు టిడిఆర్‌లు జారీ ప్రక్రియకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జీవీఎంసీ అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగేశ్వర్ రెడ్డిని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులలో ఎటువంటి అలసత్వం లేకుండా పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ప్రధాన ఇంజనీరుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో పర్యవేక్షక ఇంజనీరు కె.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ హెచ్.శంకర్రావు, కార్యనిర్వాహక ఇంజనీరు దిలీప్, ఉప కార్యనిర్వహక ఇంజనీరు ప్రవీణ్, సచివాలయం వార్డు ఎమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి యువకుడి ముందడుగు

### ఆదర్శంగా లంకవాని పాలెం గ్రామ యువకుడు వర్రీ షణ్ముఖ్ కుమార్



విశాఖపట్నం, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజవర్గం, కె.కోటపాడు మండలం లంకవాని పాలెం గ్రామంలోని స్మశానం వెళ్లే రోడ్డు చాలా కాలంగా కలుపు మొక్కలతో కప్పబడి ఉండేది. ఈ సమస్యను గ్రామస్తులు పలుమార్లు పరిష్కరించేందుకు ప్రయత్నించినప్పటికీ, తిరిగి కలుపు మొక్కలు పెరిగిపోతుండేవి. గ్రామాభివృద్ధి కోసం తాను ఏదైనా చేయాలని సంకల్పించిన యువకుడు వర్రీ షణ్ముఖ్ కుమార్, స్వయంగా ముందుకొచ్చి తన సొంత ఖర్చుతో జెసిబి మిషన్‌ను ఏర్పాటు చేసి రోడ్డు మొత్తాన్ని శుభ్రపరిచే పనిని ప్రారంభించాడు. గ్రామాన్ని క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ప్రతి వారం ఒక అభివృద్ధి కార్యక్రమం చేపట్టాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమాలకు గ్రామంలోని ఇతర యువకులు కూడా తోడవుతుండడం విశేషం. ఈ యువకుడి కృషిని చూసి గ్రామ సర్పంచ్ దొరబాబు కూడా అభినందించారు. గ్రామ ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు కూడా వర్రీ షణ్ముఖ్ కుమార్‌ను మెచ్చుకుంటున్నారు. గ్రామ అభివృద్ధికి యువత ముందుకొస్తే ఎలా మార్పు తీసుకురాగలమో చూపించిన ఈ యువకుడు, ఇప్పుడు మండలంలోని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

## విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పిజిఆర్‌ఎస్‌కు 120 వినతులు

(విశాఖ క్రైమ్ – ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీస్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 120 ఫిర్యాదులు అందినట్లు సిపి శంఖబ్రత బాగ్చి తెలిపారు. సోమ వారం ఆయన పోలీస్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## శ్రీజ దమ్ముకు ఘనంగా స్వాగతం

### బిగ్ బాస్ లో శివంగిగా ప్రత్యేక గుర్తింపు

విశాఖపట్నం, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నగరానికి చెందిన దమ్ము శ్రీజకు సోమవారం విశాఖ విమానాశ్రయంలో సాదర స్వాగతం లభించింది.. ఈ మేరకు శ్రీజ తల్లిదండ్రులు దమ్ము శ్రీనివాసరావు లావణ్య దంపతులతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు సన్నిహితులు.. పెద్ద ఎత్తున హాజరై విమానాశ్రయంలో ఘనంగా శ్రీజ ను స్వాగతించారు. అలాగే వీరంతా శ్రీజను ఘనంగా సత్కరించారు. కేకు కత్తిరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అగ్నిపరీక్షతోపాటు కామనర్ గా బిగ్ బాస్ లోకి ప్రవేశించిన శ్రీజ ఐదు వారాలపాటు అవలీలగా అనేక టాస్కుల్లో ముందు వరుసలో నిలిచారు.. అలాగే బిగ్ బాస్ శివంగిగా కూడా శ్రీజ పేరు సంపాదించారు.. ఇక ఓట్లు విషయంలో కూడా శ్రీజకు పెద్ద ఎత్తున ప్రజల మద్దతు లభించింది. తనకు అభిమానంతో ఓటు వేసి ఆదరించిన వారందరికీ శ్రీజ ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీజను స్వాగతించిన వారిలో సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి డాక్ యార్డ్ కేటీబి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు తోపాటు పెద్ద ఎత్తున పలువురు పాల్గొనీ శ్రీజకు అభినందనలు తెలియజేశారు

Main tab page 12_Main tab page 12.qxd 10/13/2025 10:10 PM Page 1






# బెర్రీబోరర్ నియంత్రణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి

- ఆదేశాలు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- కలెక్టర్ దినేష్ కుమార్

**పాడేరు,అక్టోబర్13, ప్రభాతవార్త**

కాఫీ తోటలకు పెనుముప్పుగా మారిన ఖిబెర్రీ బోరర్ఖి పురుగు వ్యాప్తిని అరికట్టడానికి యుద్ధ ప్రాతిపదికన పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రెడ్ జోన్, కంటామినెంట్ జోన్, బఫర్ జోన్లలో ఈ పురుగును నియంత్రించకపోతే మొత్తం కాఫీ ప్రాంతం నాశనమవుతుందని ఆయన హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటీడీఏ, కాఫీ బోర్డు అధికారులు, ఎఫ్పీఓలు, ఎన్జీఓలు మరియు కాఫీ క్షేత్ర స్థాయి సిబ్బందితో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడేళ్ల కంటామినెంట్ జోన్ పరిరక్షణ తప్పనిసరి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బెర్రీ బోరర్ నివారణకు వెంటనే చర్యలు తీసుకున్నామని, అయితే సోకిన ప్రాంతమంతా మూడు సంవత్సరాల పాటు జాగ్రత్తగా పరిరక్షణ చేయాలని సూచించారు. సోకిన ప్రాంతాలలో ప్రామాణిక కార్యా చరణ విధానంను తప్పనిసరిగా పాటించాలన్నారు. కిందపడిన కాఫీ కాయలకు గ్లీనింగ్ ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రవాణాపై కఠిన నిషేధం పురుగు సోకిన ప్రాంతాల నుండి కాఫీ పిక్కలు లేదా టార్పాలిన్,గోనె సంచులను ఇతర ప్రాంతాలకు తరలించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అదేవిధంగా, సోకని ప్రాంతాల






నుంచి కూడా సోకిన ప్రాంతంలోకి వీటిని తీసుకురావడానికి వీల్లేదని ఆదేశించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించి ఎటువంటి అవకతవకలు జరిగినా, దానికి కారణమైన ఎఫ్పీఓలు, ఎన్జీఓలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కంటామినేట్ జోన్లో ఉన్న రైతుల జాబితాను తక్షణమే తయారు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్, పురుగు సోకిన ప్రాంతంలోనే కాఫీ పల్పింగ్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు అవగాహన, నాణ్యత పెంపు లక్ష్యం బెర్రీ బోరర్ వ్యాప్తిని నివారించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. మాన్యువల్ పల్పర్స్‌ను మోటార్ పల్పర్స్‌గా మార్చడానికి చర్యలు చేపడతామన్నారు. ప్రతి పంచాయతీలో గ్రామసభలు నిర్వహించి, కాఫీ బోర్డు సిబ్బంది, ఎన్జీఓలు, ఎఫ్పీఓల సమన్వయంతో రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ఏడాది కాఫీ నాణ్యత (క్వాలిటీ) పెంపునకు ఐటీడీఏ ద్వారా గ్రేడింగ్‌ను బట్టి వేరియబుల్ ధరను నిర్ధారించి చెల్లిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఏపీఓ పీటీజీఎం వెంకటేశ్వర్లు, కాఫీ బోర్డు ఉపసంచాలకులు హెచ్ ఆర్ మురళీధరా, సీనియర్ లైసెన్ ఆఫీసర్ ఎస్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు సమ్మెకు మద్దత్తుగా నల్లబ్యాడ్జిలతో వైద్యసిబ్బంది విధులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



గిరిజన ప్రాంత ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న వైద్యాధికారుల సమస్యలు పరిష్కారంకై పది రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రధానంగా ఐదు డిమాండ్‌లను పరిష్కరించాలని అంటున్నారు. ఏజెన్సీ పి. హెచ్. సి లో వైద్యాధికారిగా విధులకు సర్వీసు కోటా 30 శాతం నుండి 15 శాతంకు తగ్గింపు, ట్రైబుల్ ఏరియా అలవెన్స్, పి. హెచ్. సి వైద్యాధికారులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు బకాయిలు చెల్లింపులు, 104 లో పని చేస్తున్నందుకు అలవెన్సుల బకాయిలు ఇవ్వాలంటూ వైద్యులు సమ్మెను కొనసాగిస్తున్నారు. వారికి మద్దతుగా సోమవారం మండలంలో మూడు పి.హెచ్.సిల్లో వైద్య సిబ్బంది నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరయ్యారు.

## అన్ని శాఖల సమగ్ర సమాచారం సిద్ధంగా ఉండాలి: ఎంపిడిఓ

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రగతితో బాటు వివిధ శాఖల వివరాలు, గ్రామాలకు సంభందించి సమగ్ర సమాచారం సిద్ధంగా ఉండాలని ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు పంచాయితీ కార్యదర్శులకు సూచించారు. సోమవారం రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులుతో సమావేశం జరిగింది. గృహ నిర్మాణ ప్రగతి, ఉపాధిహామీ చేస్తున్న పనులు, జాబ్ కార్డులు, అంగన్వాడీ సేవలు, పంచాయితీ ఉన్న మొత్తం గృహాలు, ఇంటి పన్నులు వసూలు లక్ష్యం, పాఠశాలలు, పింఛన్లు, రేషన్ కార్డులు, మహిళా సంఘాలు వాటి ప్రగతి, ప్రభుత్వ వైద్యసేవలు, పశు వైద్యసేవలు, రైతులకు అందుతున్న సేవలు ఇలా సమగ్ర సమాచారాన్ని సేకరించి అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, పంచాయితీ కార్యదర్శులు సంధ్యారాణి, శిరీష, బాలురెడ్డి, నాగేశ్వరరావు, వరప్రసాద్, సన్నీ వరహాలు, శివ, మురళీ, కిషోర్, విజయలక్ష్మి, శ్యామ్, శ్రీనివాస్, హేమశ్రీ, మహాలక్ష్మీ, గంగాధర్ పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ సంబరాల పోస్టల్స్ ఆవిష్కరణ

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



చెకుముకి సైన్స్ సంబరాల పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం రాజవొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్. యం. ఆదిలక్ష్మీ చేతులు మీదుగా సోమవారం జరిగింది. జన విజ్ఞానవేదిక ఆంధ్ర ప్రదేశ్ వారి ఆధ్వర్యంలో అక్టోబర్ 18న పాఠశాల స్థాయి, నవంబర్ 1న మండలస్థాయి, నవంబర్ 23న జిల్లాస్థాయిలో, డిసెంబర్ 12, 13, 14 న రాష్ట్ర స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ సంబరాలు(చెకుముకి సైన్సు టాలెంట్ టెస్ట్) విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక అల్లూరి జిల్లా అధ్యక్షులు టి. బొజ్జియ్య, ఉపాధ్యాయులు ఎం.శాంతిప్రియ, హరిచంద్రప్రసాద్ సత్యబాబు, విద్యార్థి,విద్యార్థినులు పాల్గొన్నారు

## గుండెనొప్పి వచ్చిన వ్యక్తికి సీపీఆర్ వల్ల ప్రాణాలు సురక్షితం...!

**కూనవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**




గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి సిపిఆర్ వెంటనే సరైన సమయంలో చేయడం వల్ల మనిషి ప్రాణాన్ని సురక్షితంగా కాపాడ వచ్చని కూనవరం మండలం కోతులగుట్ట సీ హెచ్ సీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు తెలిపారు. సోమవారం ఆసుపత్రి లో గుండె నొప్పితో పడిపోయిన వ్యక్తి కి సీపీఆర్ ఎలా చెయ్యాలి అనే విషయం పై సిబ్బంది కి ప్రజలకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆకస్మికంగా గుండె నొప్పి వచ్చిన వ్యక్తి స్పృహ కోల్పోతాడన్నారు. ఆ సందర్భంలో అతనికి సీపీఆర్ చేయడం వల్ల గుండె కొట్టుకునే స్థితికి వచ్చి, ప్రాణాలు నిలబెట్టవచ్చని తెలిపారు. ఈ విధానం ప్రతీ ఒక్కరూ చేయవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరు వైద్య అత్యవసర పరిస్థితుల్లో ధైర్యంగా అందించాలని, నవ సమాజాన్ని నిర్మించడానికి నేను కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. సురక్షితమైన, ఆరోగ్యవంతమైన సమాజాల నిర్మాణానికి తోడ్పడే అవగాహన శిక్షణ విద్యుత్ కార్యక్రమాలకు నేను చురుగ్గా మద్దతిస్తానన్నారు. నా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులు, సమాజ సభ్యులందరూ సిపిఆర్ గురించి అవగాహన పొందాలన్నారు. దాని ప్రాణ రక్షణ ప్రాముఖ్యతను తెలుసుకోనేలా నేను ప్రోత్సహిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సీ హెచ్ తేజ, హెడ్ నర్స్ బి. బొజ్జి, యూ డీ సీ శ్రీనివాస్ రెడ్డి, స్టాఫ్ నర్సులు పలీనా, అనసూర్య, తులసి, దేవి ప్రసన్న, నగేష్, జోగారావు, సతీష్, తేజ, బాపిరాజు, అఖిల్, వెంకన్న, దిలీప్ కుమార్, శ్రావని, మరియమ్మ, భువన, రమాదేవి, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్సీ నూతన ఉపాధ్యాయులు వచ్చారోచ్..!

- పాఠశాల విధుల్లో జాయినైన కొత్త గురువులు

**కొయ్యూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



డీఎస్సీ పుణ్యమా అని మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరారు. ఈ మేరకు మండలంలో ఏడుగురు ఎంపీపీ ఎస్ పాఠశాలలో ఎంపీపీ ఎస్ పాఠశాలలకు, అలాగే వెలగల పాలెం, కొత్తపల్లి, దొడ్డవరం, చీడిపాలెం, సింగవరం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లోనూ నూతల గురువులు జాయిన్ అయ్యారు. అలాగే మండలంలో మందపల్లి, రాజులపాడు, పి ఎల్ కొత్తూరు, నల్లబిల్లి, ఎర్రగొండ, గరిమండ, పలకజీడి తదితర 12 ప్రభుత్వ ప్రాథమిక( గిరిజన సంక్షేమ) పాఠశాలల్లోనూ నూతన ఉపాధ్యాయులు నియమింపబడ్డారు. వీరంతా ఎంఈఓ రాంబాబుకు జాయినింగ్ రిపోర్టులు అందజేశారు. అలాగే కొయ్యూరు గురుకుల పాఠశాలతో పాటు పలు ఆశ్రమ పాఠశాలల్లోనూ కొత్త గురువులు విధుల్లో చేరారు. ఇదిలా ఉండగా మారుమూల గ్రామాల్లోని పాఠశాలలకు నూతన ఉపాధ్యాయులు జాయిన్ అవ్వడంతో ప్రాథమిక విద్యాభ్యాసం ఒక గాడిలో పడుతుందని తల్లిదండ్రులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జోరువానలో కొనసాగుతున్న కాఫీ రైతుల నిరాహార దీక్ష

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మండలం లో కురుస్తున్న వర్షాల సైతం కాఫీ తోటలు రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షను ఆప లేకపోతున్నాయి. రైతులు చేపట్టిన శాంతియుత రిలే నిరాహార దీక్ష 8వ రోజుకి చేరుకుంది. రైతులు మనోవేదనను, ఆవేదనని ఆలకించి త్వరగా చర్యలు చేపట్టి న్యాయం చేసారని ఆశగా ఎదురుచూస్తున్న కాఫీ రైతులు. హైవే రోడ్లు కారణంగా కాఫీ తోటలు కోల్పోతున్న ఆదివాసి గిరిజన రైతులను ఇప్పటికైనా ఆదుకోవాలని, మరియు నష్టపరిహారాన్ని చెల్లించాలంటూ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదానం

**హుకుంపేట, అక్టోబరు 13, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో హుకుంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మెగా రక్తదాన కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ కలెక్టర్ నాగ వెంకట్ సాహిత్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసి నాయుడు జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాల్గొన్న అధికారులకు గిరిజన విలేకరులు ఆధ్వర్యంలో దుస్సాల్వతో సన్మానించి మెమొంట్లతో సత్కరించారు.అసిస్టెంట్ కలెక్టర్ చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా క్షయ వ్యాధిగ్రస్తులకు ఆహార బుట్టలు పంపి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ మాట్లాడుతూ అపోహాలను వీడండి రక్తదానం చేయండి రక్తం దానం చేయడం వల్ల మరొక ప్రాణాన్ని కాపాడిన వారు అవుతారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో రక్తం కొరత ఎక్కువ ఉండటంతో దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్త దానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీలకు, సికిల్ సెల్ ఎనీమియా క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రమాదాలు గురైన రోగులకు సకాలంలో రక్తం లేక ఉమ్మడి జిల్లా నుంచి తెప్పించేయాల్సిన పరిస్థితి ఉందని దీని దృష్టిలో పెట్టుకొని అందరూ సహకరించాలని ఆయన కోరారు. హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విశేష స్పందన రావడం జరిగిందని మరిన్ని ఇలాంటి సేవ కార్యక్రమాలు ఎన్నో భవిష్యత్తులో చేయాలని ఆయన ఆకాంక్షించారు. సేవ కార్యక్రమం నిర్వహించిన మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులను పౌష్టికాహారాలను పంపించడం వారిని ప్రోత్సహించడం అని ఆయన అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు భరోసా కల్పించి మేమున్నామని హుకుంపేట గిరిజన విలేకరుల ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం అందులో నన్ను కూడా భాగస్వామ్యం చేయడం ఎంతో సంతోషంగా ఉన్నారు. సీఐ సన్యాసినాయుడు మాట్లాడుతూ 11 మంది దాతలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తం దానం చేయడం శుభ పరిమాణం అన్నారు. రక్తం దానం చేసి ప్రాణదాతలు కండని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీధర్, డిప్యూటీవో మండల విద్యాశాఖ అధికారి. ఎస్ చెల్లయ్య, విద్యాశాఖ అధికారి,కె.ఈశ్వరరావు, ఇన్చార్జి ఎంపీడీవో సన్యాసిరావు,పి.ఆర్. జె. ఇ. సంజీవ రావు, మండల టిడిపి నాయకులు, గిరిజన సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉత్తమ టూరిజం అవార్డు గ్రహీత గెమ్మెలి కృష్ణబాబు

- ఏ.పి.ఎఫ్.డి.సి డివిజనల్ మేనేజర్‌కు గణ సన్మానం
- కుస్తీపోటీలో రాష్ట్ర గోల్డ్ మెడల్ అవార్డు గ్రహీత కీర్తిప్రియకు సన్మానం


**పాడేరు,అక్టోబర్13, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా లో చెందిన వారు గెమ్మెలి కృష్ణబాబు సతీమణి శిరీష దంపతులు మరియు వారి బృందం రాష్ట్ర ఉత్తమ టూరిజం అవార్డు స్టేట్ బెస్ట్ టూరిజం ఎక్స్ లెన్స్ అవార్డు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా తీసుకున్నారు, అంతటి గొప్ప స్థాయి అవార్డు మన గిరిజన ప్రాంతంలో మన అల్లూరి సీతారామరాజు జిల్లా లో ప్రప్రథమంగా కృషీ చేసి అరకు వెలీ ప్రాంతాల్లో సహజ సిద్ధమైన ప్రకృతి అందాలలో అందమైన లోయలో కాపీ తోటల మధ్య సుంకరమెట్టలో వుడెన్ బ్రిడ్జి చెక్కతో 500 మీటర్లు వంతెన నిర్మించారు, ఇతర దేశస్థులు, ఇతర రాష్ట్రాల యాత్రికులు, అధికారులు, సినిమా షూటింగ్ లతో నిత్యం రద్దీగా ఎప్పుడూ యాత్రికులతో నిత్యం కిటకిటలాడుతుంది, దీనితో ప్రభుత్వానికి కొట్లలో ఆదాయం చేకూరుతుంది, తెలుగు సినిమా పరిశ్రమలో మంచి లోకేషన్స్ ప్రకృతి అందాలలో ఉట్టి పడేలా ఉండేలా తీర్చిదిద్దారు, త్రిబులర్ సినిమా షూటింగ్ తో వుడెన్ బ్రిడ్జి కి ఇంకా మంచి పేరు వచ్చింది, ఇదే కాకుండా మన ఆదివాసులకు ఎంతో మందికి జీవనోపాది కల్పించి నిరుద్యోగ సమస్యను తీర్చారు ఇలా చెయ్యడం చాలా సంతోషం అని ఆ ప్రాంతం వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, ఇది చరిత్ర లో నిలిచిపోయే ఘటన, ఆరకు, మినుములురు, సంగుడి, కాపీ తోటల పెంపకం లో కృషీ చేసి మంచి గుర్తింపు తెచ్చరూ రాత్రి పగలు కష్టపడి పనిచేశారు, ఈ రెండు అవార్డులు మన అల్లూరి సీతారామరాజు జిల్లాకు రావడం స్థానిక ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారు, మన కుటుంబం నుండి ఇంతాటి మంచి పేరు తెచ్చిన కృష్ణబాబు కు ఈ అవార్డు సాధించిన శుభ సందర్భంగా గెమ్మెలి కృష్ణ బాబుకు మరియు పాడేరు ఏకలవ్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 8వ తరగతి చదువు చున్న గెమ్మెలి కీర్తి ప్రియ విద్యార్దినీ పాడేరు మండలం లోలంగి పాడు గ్రామం 2025, ఈ సంవత్సరం రాష్ట్ర కుస్తీ పోటీలో గోల్డ్ మెడల్ అవార్డు సాధించినందుకు మరియు అల్లూరి జిల్లాలో అరకువెలి మండలం రాష్ట్ర ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు గ్రహీత సుంకరమెట్ట గ్రామ సర్పంచ్ గెమ్మెలి చిన్నాబాబు కు ఒకే వేదిక పై ముగ్గురు రాష్ట్ర అవార్డు గ్రహీతలకు ఆదివాసీ నూకదొర తెగ ఉద్యోగులు సంక్షేమ సంఘం తరుపున పుష్ప గుచ్ఛం అందించి శాలువ తో ఘనంగా సత్కరించారు. అధ్యక్షులు కొర్ర సీతరామ్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు, ఉపఅధ్యక్షులు తామర నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు, గుమ్మడి అప్పలనాయుడు, ఉపాద్యాయులు వేమల చిట్టిబాబు, ఉపాద్యాయులు స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు గెమ్మెలి కామేశ్వరరావు, మరి కొందరు ఉద్యోగులు మరియు యువత నుండి జనరల్ సెక్రటరీ గెమ్మెలి బాలకృష్ణ మూర్తి, కొర్ర రాంబాబు, గెమ్మెలి రాజబాబు, గెమ్మెలి బొంజుబాబు, కాకర వెంకటరావు మరియు కుటుంబ పెద్దలు విద్యార్థులు యువతి యువకులు పాల్గొన్నారు,

## గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలకు ఉత్సవరాట

**పాడేరు,అక్టోబర్13, ప్రభాతవార్త**



ప్రతి సంవత్సరం పాడేరులో కార్తీక మాసంలో గౌరీ సేవాసంఘం ఆధ్వర్యంలో నెలరోజులపాటు జూని యర్ కాలేజీ మైదానం వద్ద నిర్వహి స్తున్న శ్రీశ్రీశ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలకు సోమవారం గౌరీ సంఘం సభ్యులు ఉత్సవరాట వేయడం జరిగింది. ఈనెల 18 శనివారంగౌరీ పరమేశ్వరుల విగ్రహ ప్రతిష్ట జరుగుతుందని నవంబర్ 15 వరకు జరిగే గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలకు ప్రతిరోజు వివిధ రకాలైనటువంటి సేవలతో గౌరీ పరమేశ్వరులకు పూజలు నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలియజేశారు. కార్యక్రమంలో కొణతాల సతీష్, ఎల్లపు మోహన్, బొడ్డేటి ఆనందరావు, కొణతాల ప్రశాంత్, పీలా కొండలరావు, తనకాల సూరిబాబు, సరిస మధు, మద్దాల కొండబాబు, బీ సెట్టి సాయి, ఉప సర్పంచ్ బూరెడ్డి రామనాయుడు, గౌరీ సంఘం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు మండలాల్లో నిలిచిన 108 సేవలు

**రంపచోడవరం, అక్టోబరు 13, ప్రభాతవార్త**




రంపచోడవరం నియోజకవర్గ కేంద్రంలో 108 వాహన సేవలు నిలిపోవడంతో మెరుగైన వై ద్యానికి తరలించాలంటే రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జిల్లా విభజనతో అన్ని మండలాల కేసులు ఇక్కడకే రిఫర్లు వస్తున్నాయి. రంపచోడవరం, గంగవరం మండల కేంద్రాల్లో గల 108 సేవలు మర మ్మత్తులకు గురైనాయి. వాహనాలు మరమ్మతులు అయి రానున్నాయని డివిజన్ సూపర్ వైజర్ శ్యామ్ అన్నారు.

## బాధ్యతలు చేపట్టిన డిఎస్‌సిలో ఎంపికైన ఉపాధ్యాయులు

**మోతుగూడెం, ప్రభాతవార్త**



జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మోతుగూడెం నందు నూతనంగా 2025 డి. యస్.సి లో ఎంపిక కాబడిన ముగ్గురు టీచర్స్ దారకిరణ్ కుమార్ ఎస్ ఏ( ఇంగ్లీషు) తెనాలి హిమబిందు ఎస్ఎ (ఎన్.ఎస్) దానేప్రసాద్ ఎస్ ఏ (పీఈ) లు సోమవారం ఉదయం జిల్లాపరిషత్ ప్రధాన ఉపాధ్యాయుడు.స్యామ్సన్ ను కలిసారు. వారి జాయినింగ్ ఆర్డార్ కాపిని తిసుకున్నా హెచ్ఎమ్ వారికి ఈరోజు నుండి విద్యార్థులకు విద్యభోదనలు అందించేలా భాద్యతలు అప్పగిస్తు తనతోటి ఉపాద్యాయుల బృందంతో పరిచయం చేసారు.అనంతరం వారికి స్కూల్ స్టాఫ్ అంతా స్వాగతాభినందనలు తెలియచేసారు.ఈ సందర్భంగా హెచ్ ఎం.శ్యామ్ సన్ మాట్లాడుతూ పాఠశాల లో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన టీచర్స్ ఫుల్ ఫ్లెడ్జ్ గా నేటితో ఫుల్ అయ్యిందనీ ఇకపై పూర్తిస్థాయి లొ సబ్జెక్ట్ ల తరగతి బోదనలతో విద్యాబోధన నూటికి నూరుశాతం అందేలా కృషిచేస్తామన్నారు. చాలా సంతోషంగా ఉందన్నారు. పాఠశాల స్టాఫ్ పి.సన్యాసిరావు ఎస్ ఏ(తెలుగు ) కె.జయమ్మ ఎస్ ఏ(సోషల్) యం.సుజాతా ఎస్ఏ(లెక్కలు) పి.అనురాధ ఎస్ఏ (పి.ఎస్) అందరు నూతనంగా భాద్యతలు చేపట్టిన ఉపాద్యాయులకు శుభకాంక్షలు తెయచేసారు

## జీవితాన్ని నాశనంచేసే డ్రగ్స్ వద్దు బ్రో..

- కొయ్యూరు బాయ్స్2 ఆశ్రమ పాఠశాలలో పోలీసు అవగాహన

**కొయ్యూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త**




చక్కని జీవితాలను చిన్నాభిన్నం చేసే డ్రగ్స్ జోలికి ఎవరూ వెళ్ళవద్దు అంటూ కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి హిత బోధ చేశారు. ఐ.జి.పి. ఆర్కే రవికృష్ణ, ఈగల్ టీం ఎస్పీ మురళీ వారి ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రం లోని కొయ్యూరు జిపి డబ్ల్యూ ఏ బాలుర పాఠశాల 2లో ఖిడ్రగ్స్ వద్దు బ్రోఖి పేరిట కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, చింతపల్లి ఈగల్ టీం, పాఠశాల హెచ్ఎం బాలమురళీకృష్ణ నేతృత్వంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యూరు సిఐ శ్రీనివాస్ రావు, ఇన్స్పెక్టర్ ఈగల్ ఎస్. నారాయణ రావు, పాఠశాల హెచ్ఎమ్ బాలమురళీకృష్ణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి ఈ దశలో చెడు మార్గాలకు వెళ్లకుండా, ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసిస్తే, తనను తాను తీర్చిదిద్దుకోవడంతోపా టు, దేశాభివృద్ధిలో కూడా ప్రముఖ పాత్ర పోషిస్తారన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని, కానీ నేడు విద్యార్థులు డ్రగ్స్, గంజాయిఅనే మహమ్మారిని తీసుకుంటూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వివరించారు. ఎన్‌డిపిఎస్ చట్టాలను గూర్చి వివరిస్తూ, గంజాయి పండించినా, రవాణా చేసినా, కలిగి ఉన్నా, వాటికి సహకరించినా, ఈ చట్టం ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయని,వాటిలో చిక్కుకున్నట్లయితే వారి జీవితం ఎలా నాశనమవుతుందో తెలుపుతూ వాటికి దూరంగా ఉండమని హెచ్చరించారు. విద్యార్థులుతో పాటు, వారి తల్లితండ్రులుకి, బంధువులుకి ఈ విషయాలు తెలియపరిచాలని కోరారు.గంజాయి సంబంధిత కదలికలపై ఎటువంటి సమాచారమున్నా వారిని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు అలాగే వాట్సాప్ నెంబర్ 8977781972కు సమాచారమివ్వాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ఈగల్ చేపట్టిన కార్యక్రమాలైన ఆపరేషన్ సేఫ్ క్యాంపస్, ఆపరేషన్ గరుడ, ఆపరేషన్ ఈగల్ కోసం వివరించారు. ఈ ఉద్యమంలో పోలీసులుతో పాటుగా ప్రజలు అందరూ పాటుపడాలని కోరారు. విద్యార్థులకు సైబర్ క్రైమ్ ను గురించి కూడా అవగాహన కల్పించారు. విద్యార్థులచే డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి ఈగల్ టీం , కొయ్యూరు పోలీసులు, పాఠశాల బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

**హుకుంపేట అక్టోబరు 13, ప్రభాతవార్త**




ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పాడేరు బ్రాంచ్ వారి ఆధ్వర్యంలో సోమవారం హుకుంపేట కేజీబీవీ కళాశాలలో " సిపిఆర్ పై అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ ప్రధాన కార్యదర్శి జి. గౌరీ శంకర్రావు మాట్లాడుతూప్రాణాన్ని రక్షించే ఈ నైపుణ్యం పై అందరిలో ను అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమము ముఖ్య ఉద్దేశం అన్నారు. గుండె ఆగిపోయినప్పుడు మెదడు ముఖ్యమైన అవయవాలకు రక్త ప్రసరన ను నిర్వహించేందుకు సహాయపడే ప్రక్రియ సిపిఆర్ అన్నారు. జిజిహెచ్ మెడికల్ ఆఫీసర్ భార్గవ్ మాట్లాడుతూసిపిఆర్ అనేది ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా హృదయ స్పందన ఆగిపోయినప్పుడు చేసే అత్యవసర చికిత్స అని అన్నారు, సిపిఆర్ ఒక ప్రాణాన్ని కాపాడడంలో సహాయ పడుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం విద్యార్థులచే సిపిఆర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ గంగరాజు మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు ప్రసాద్ నాయుడు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన 17 మంది నూతన ఉపాధ్యాయులు

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



మెగా డిఎస్సీలో ఎంపికయ్యి శిక్షణ పొందిన 17 మంది ఉపాధ్యాయులు సోమవారం విధుల్లోకి చేరినట్లు యం.ఇ.ఓ కె. వి. వి. సత్యనారాయణదొర తెలిపారు. రాజవొమ్మంగి, జడ్డంగి, లాగరాయి జడ్పీ ఉన్నత పాఠశాలలు కలిపి ఐదుగురు, అనంతగిరి, తాళ్ల పాలెం, కరుదేవపాలెం, ఏ. బి. కాలనీ, లోదొడ్డి, పాకవెల్తీ, శరభవరం, రాజవొమ్మంగి ఏ. పి. ఆర్ పాఠశాలల్లో కలిపి 12 మంది ఉపాధ్యాయులు విధుల్లోకి చేరారని యం. ఇ. ఓ అన్నారు. ఈకార్యక్రమంలో యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, యు. టి. ఎఫ్ నేతలు పొట్టబోయిన రమణ, తీగల బొజ్జయ్య, దాసరి పైడిమల్లి, మిరియాల రమేష్ బాబు, సి.ఆర్పీలు శ్రీనివాస్, విష్ణువర్ధన్, మంగరాజు, సతీష్, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, ఏసుబాబు పాల్గొన్నారు.

## మండల వాల్మీకి సంఘం నూతన కార్యవర్గం ఎంపిక

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**





రాజవొమ్మంగి మండల వాల్మీకి సంఘ నూతన కార్యవర్గం ఎంపిక జరిగిందని మండల నూతన అధ్యక్షులు కూం ట్రూ అర్జున్ సోమవారం తెలిపారు. గౌరవఅధ్యక్షులుగా వజ్రపు అప్పారావు, మండల ఉపాధ్యక్షులుగా చింతల శ్యాంబాబు, సెక్రటరీ గా దూరిపల్లి దొరబాబు, జాయింట్ సెక్రటరీగా దూలి పురుషోత్తం, ట్రెజరర్ గా వాసా మంగరాజు ఎంపిక జరిగిందన్నారు.




## పాఠశాల ఆవరణలో మొక్కలు నాటిన ఉపాధ్యాయులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో హెచ్.ఎమ్.జయశ్రీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం పాఠశాల ఆవరణలో పర్యావరణ హితమైన మొక్కలను నాటారు. డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందిన పాయకరావుపేట నియోజకవర్గం చెందిన ఉపాధ్యాయులకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేరిన పాఠశాలలో మొక్కలు నాటమని ఒక మొక్కని అందజేసిన విషయం తెలిసినదే.! ఈ మేరకు నూతనంగా పాఠశాలలో చేరిన ఉపాధ్యాయులను పురస్కరించుకుని ఈ మొక్కలు నాటారని వారు తెలియజేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి తమ ఇంట్లో జరిగే శుభకార్యక్రమాల సందర్భంగాగానీ, పుట్టినరోజు లలో గానీ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతసతీసుకోవాలని ఉపాధ్యాయుడు ఆచార్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, ఫాల్గుణరావు, వి.పద్మావతి, రమేష్ బాబు, శ్రీదేవి,నాగేశ్వరరావులతో పాటు పీ.డీ. అమ్మాజీ లు పాల్గొన్నారు.

## 30వ రోజుకు చేరిన మహా శాంతియుత దీక్ష.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాజయ్య పేట వద్ద ఏర్పాటు చేయబోతున్న బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చెయ్యాలి కోరుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత దీక్షలు సోమవారం నాటికి30 వ రోజుకి చేరుకున్నాయి. మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ,సిపిఐ, సిపిఎం, ఏపీ మత్స్యకార సంఘాల పాల్గొని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద,పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దీనివల్ల మత్స్యకారులు రైతులు తీవ్రంగా నష్టపోయి జీవన మరణ సమస్యతో బాధపడతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని దీక్షలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల పరిస్థితులు విన్నారని, బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిద్దామని సా మీకు అండగా ఉంటామని అన్నారు. అనకాపల్లి జిల్లా జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేపడతామని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి ,సిపిఎం ఎం రాజేష్,ఏపీ మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కర్రి.చంద్ర శేఖర్, నాయకులు సత్తిబాబు, ఎరుపల్లి నగేష్ ,మత్స్యకార నాయకులు నానాజీ, సోమేష్, షోమీ, మహేష్, పీక్కి స్వామి, అప్పలరాజు, సూరి,తాతీలు,కాశి పాల్గొన్నారు.

## మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సత్కరించిన" బోడపాటి, తోట"

**నక్కపల్లి /పాయకరావుపేట ప్రభాతవార్త**





రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను పౌరసరఫరాల శాఖ రాష్ట్ర డైరెక్టర్ బోడపాటి శివ దత్, ఉమ్మడి విశాఖ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ తోట నగేష్‌లు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం జిల్లాలో ఖరీఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టబోతుంది అనే విషయంపై అధికారులతో మాట్లాడి రోడ్డు మార్గంలో వస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్‌ను పాయకరావుపేట జాతీయ రహదారిపై కలిశారు. ఈ సందర్భంగా బోడపాటి శివ దత్, తోట నగేష్ ఆయనతో పలు విషయాలు మాట్లాడిన అనంతరం మంత్రి నాదెండ్ల మనోహర్ బోడపాటి శివ దత్ ని అభినందిస్తూ పార్టీ కోసం కష్టపడుతున్నాడని, భుజం తట్టి ముందుకు కొనసాగాలని ఆశీర్వదించారు. ఈ మేరకు శివ దత్ మంత్రి మనోహర్ కు సుధా డెవలపర్స్ నిర్మాహకులు ఇందుకూరి రవిరాజు, సుధారాజు లను పరిచయం చేశారు. మంత్రిని కలిసిన వారిలో దేవవరంకి చెందిన లోవరాజు ఉన్నారు.

## బాధితుల కుటుంబానికి ఆర్థిక సహాయం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన మండపల్లి నాగేశ్వరరావు కుటుంబానికి జనసేన నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. కొద్దిరోజుల క్రితం నాగేశ్వరరావు గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే.! సోమవారం ఆ కుటుంబాన్ని అంతర్వేది వెంకట సూర్యనారాయణ, నాగరాజు(శేషు) లు పరామర్శించి ముందుకు వచ్చి దాతల నుండి సేకరించిన 60,300 రూపాయలు గుర్రం ధన,పల్లేల వాసులు ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేశారు.

## పారిశుధ్య పనులు పరిశీలన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్.రాయవరం మండలం సైతారుపేట గ్రామ పంచాయతీలో ఎంపిడిఒ పి.మీనాకు మారి పారిశుధ్య పనులు అమలు జరుగుతున్న తీరును సోమవారం పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం రికార్డు లను పరిశీలించారు. ఎస్. రాయవరం మండలంలో గల పలు గ్రామ పంచాయతీ లలో డిప్యూటీ ఎంపిడిఒ బంగారు సత్యనారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య పనులు పై ప్రజలకు అవగాహన కల్పించారు. పెద ఉప్పలం గ్రామ పంచాయతీ లో పంచాయతీ సర్పంచ్ కె. వెంకట రమణ, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, గ్రామ పెద్దలు ఇంటింటికీ తిరిగి తడి పొడి చెత్తలను వేరు చేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని ర్యాలీ నిర్వహించారు. తడి పొడి చెత్తలను సంపద తయారీ కేంద్రం వద్ద కు తరలించి వర్మీ కంపోస్ట్ ను ఎక్కువ గా ఉత్పత్తి చేసి రైతులకు ఉన్నావ పంటల సాగు చేసే వారికి అందించాలని డిప్యూటీ ఎంపిడిఒ పేర్కొన్నారు.

## మాకవరపాలెంలో 11మంది నూతన ఉపాధ్యాయులు నియామకం

**మాకవరపాలెం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మాకవరపాలెం మండలానికి నూతనంగా 11 మంది ఉపాధ్యాయులు విధులకు హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారి 2 మూర్తి తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ మండలంలో మండలంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లకు మాకవరపాలెం హైస్కూల్ ముగ్గురు, బూరుగుపాలెం హైస్కూల్ ఒకరు, కోడూరు హైస్కూల్ కు ఇద్దరు ఉపాధ్యాయులు నియామకమైనట్లు తెలిపారు. అదేవిధంగా జంగాలపల్లి జి వెంకటాపురం పాఠశాలలో ఒక్కొక్కరు చొప్పున విధులకు హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు.

### అక్రమ రవాణా జరుగుతున్న 13,75,000 విలువ గల

# 275 కిలోల గంజాయి స్వాధీనం

**- ముగ్గురు నిందితులకు రిమాండ్**
**- ఎస్పీ తుహిన్ సిన్హా**

**చోడవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**

అక్రమ రవాణా జరుగుతున్న 13.75 లక్షలు విలువైన 275 కిలోల గంజాయినీ చోడవరం పోలీసులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించి ముగ్గురు నిందితులను తరలించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం అనకాపల్లి సబ్‌డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో చోడవరంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా వివరాలు వెల్లడించారు. నిందితుడు ఏ ఎస్ ఆర్ జిల్లా ముంచంగిపుట్టు మండలం వనజంగి పంచాయతీ తర్లగూడ గ్రామానికి చెందిన వంతల దేవదాస్ ఒడిశా రాష్ట్రంలోని చిత్రకొండ ప్రాంతం నుండి గంజాయి సమకూర్చగా, రాజస్థాన్ జోధ్పూర్ కు చెందిన చంద్రభాన్ బిష్ణోయ్ కు ఈ గంజాయి పంపించేందుకు ప్రణాళిక సిద్ధం చేశాడు.ఈ క్రమంలో అతడు బిసోయి మోహన్ బాబు (28), బిస్సాయి విజయ్ కుమార్ (23), వంతల వెంకటరావు (21) లను పైలట్లుగా ఉపయోగించుకున్నాడు. ఈ నేపథ్యంలో వంతల దేవదాస్ 275 కిలోల గంజాయిని 8 బాగ్‌లలో ప్యాక్ చేసి టాటా కార్ వాహనంలో ముంచంగిపుట్టు నుండి పాడేరు మీదుగా 12వ మైలు రాయి - కోణం మార్గం ద్వారా చోడవరం వైపు తరలిస్తుండగా 12వ తేదీసాయంత్రం చోడవరం పోలీసులు పట్టుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో చోడవరం పోలీస్ స్టేషన్ లో ఎన్డిపిసి చట్టం కింద కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను సోమవారం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్పీ తెలిపారు.ఈ ఆపరేషన్‌ను అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మార్గదర్శకత్వంలో, సబ్ డివిజన్ డీఎస్పీ శ్రావణి ఆధ్వర్యంలో, చోడవరం సీఐ పి.అప్పలరాజు, ఎస్ఐలు బి.నాగ కార్తీక్, బి.జోగారావు వారి సిబ్బంది ఆధునిక సాంకేతిక సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ



సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ "గంజాయి ఇతర డ్రగ్స్ కు సంబంధించిన నేరాలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ, డ్రగ్స్ సరఫరా లేదా వాడకానికి సంబంధించిన ఏ సమాచారం తెలిసినా ప్రజలు పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ దాడుల్లో ఒక వాహనం రెండు బైకులు ఐదు మొబైలు స్వాధీనుపరుచుకున్నారు. ఈ సందర్భంగా చోడవరం సిఐఎస్ఐ లను సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## డయాలసిస్ పేషెంట్లకు ఉచిత మందుల పంపిణీ

**అనకాపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి ఫలితంగా ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పేషెంట్లకు ప్రతి నెల 3500 విలువగల మందులు ఇచ్చే విధంగా ప్రభుత్వం నుండి మంజూరు చేయించారని హాస్పటల్ డైరెక్టర్ ఆళ్ల రామచందరరావు తెలిపారు. ఎన్టీఆర్ ఏరియా ఆసుపత్రిలో ప్రస్తుతం ఐదు యూనిట్లు ఉన్నాయని మరో రెండు యూనిట్లును శాసనసభ్యులు రామకృష్ణ మంజూరు చేయించారని అనకాపల్లి జిల్లాలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారు గతంలో విశాఖపట్నం వెళ్లేవారని, వారి ఆర్థిక భారం ఇబ్బందులు గ్రహించి అనకాపల్లి లోనే డయాలసిస్ సెంటర్ ను అందుబాటులో తీసుకురావడంతో ఈ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, వారి వ్యాధికి కావలసిన మందులను ఉచితంగా ఇవ్వడంతో ఆర్థిక భారం నుండి ఉపశమనం కలుగుతుందని రామచంద్రరావు అన్నారు. ప్రతిరోజు కిడ్నీ డయాలసిస్ ను మూడు షిఫ్టులుగా జరుగుతుందని ఒక్కొక్క షిఫ్ట్ లో 5 గురు పేషెంట్లకు చొప్పున 15 మందికి ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు రోజుకు 12 గంటలు డయాలసిస్ ప్రక్రియ జరుగుతుందని రామచంద్రరావు అన్నారు. రవి కేర్ ప్రైవేట్ లిమిటెడ్ పీపీపీ పద్ధతుల్లో ఉన్నితగా నిర్వహిస్తున్నారు.కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారావు డయాలసిస్ సెంటర్ ఇంచార్జ్ వీర హాస్పటల్ డైరెక్టర్స్ తాడి శాంతికుమారి రామకృష్ణ,డాక్టర్ డిడి నాయుడు,ఉల్లింగల రమేష్,గొర్ల శేఖర్ సిబ్బందిపాల్గొన్నారు.

## పి.జి.ఆర్.ఎస్. పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ విజయ కిష్ణన్**

**అనకాపల్లి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



పి.జి.ఆర్.ఎస్. అర్జీలపై నిర్ణీత గడువులోగా చర్యలు తీసుకోవాలని, పెండింగు అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయ కిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో జిల్లా విజయ కిష్ణన్, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ఎస్డీసీ రమామణిప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అధికారులు అర్జీకి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలని, అర్జీదారునితో స్వయంగా మాట్లాడాలన్నారు. అర్జీలు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలని, అర్జీలకు పరిష్కారం చూపడమేకాకుండా, పరిష్కారం కాని ధరఖాస్తులకు వివరంగా సమాధానం తెలియజేయుట ద్వారా ఐ.వి.ఆర్.ఎస్. లో ప్రజాభిప్రాయం సంతృప్తికరంగా వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు.

## డాక్టర్ల సమ్మెకు మద్దతుగా.. పీహెచ్‌సి సిబ్బంది నిరసన

**గొలుగొండ అక్టోబర్ 13, ప్రభాతవార్త**



తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ డాక్టర్లు నిరవధిక సమ్మె 9వ రోజుకు చేరుకుంది. వీరికి మద్దతుగా మండల కేంద్రం పీహెచ్‌సితో పాటు కృష్ణాదేవి పేట, చిడిగుమ్మల సిబ్బంది సోమవారం నిరసన తెలియజేశారు. గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న సమ్మెతో ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె కొనసాగుతుందని డాక్టర్లు తెలిపారు. వీరికి మద్దతుగా సోమవారం సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్లు పరిష్కరించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ పకీర్ నాయుడు సిబ్బంది పాల్గొన్నారు.

## జీఎస్టీపై అవగాహన సదస్సు

**అనకాపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారాం పేద మధ్య తరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్‌గా జీఎస్టీ ని తగ్గించి ప్రతి కుటుంబానికి 15 వేలు నుండి 25 వేలు వరకు ఆదా వచ్చే విధంగా మినహాయింపులు ఇచ్చినట్లు మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వర రావు తెలిపారు. జీఎస్టీ పై అవగాహన కలిగించడానికి 81 వ వార్డు నీలకంఠరావు వీధిలో పార్లమెంట్ కార్యదర్శి మల్ల గణేష్ ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలకు జీఎస్టీ ప్రయోజనాలను వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ వివరాలను ప్రజలకు వివరించే బాధ్యతను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలకు వివరించాలని ఆదేశించారని అన్నారు. కార్యక్రమంలో శ్రీ భోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ, మల్ల గణేష్, మహిళా నాయకురాలు బీసెట్టి సన్నమ్మడు, పీలా రమణారావు, మల్ల రామకృష్ణ, వీ. రాజు, మల్ల మోహన్, మల్ల జగదీష్, కాండ్రేగుల కుమారి, ఎల్లపు హేమ, ఆళ్ల శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.

## అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు: యంఇఓ

**నక్కపల్లి,ప్రభాతవార్త**



పలు పాఠశాలల్లో నూతన ఉపాధ్యాయుల చేరికతో పాఠశాలలు కళకళలాడాయి. ఈ సందర్భంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే మంచి గుర్తింపు ఉంటుందని స్థానిక మండల విద్యాశాఖ అధికారి కే. నరేష్ అన్నారు. సోమవారం నూతనంగా డిఎస్సిలో ఎంపికైన నూతన ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల్లో చేరారు. దీనిలో భాగంగా నక్కపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో ఏడుగురు బాలికోన్నత పాఠశాలలో ముగ్గురు పెద్దబోదుగల్లం హైస్కూల్లో ఒకరు,జానకయ్యపేటలో ముగ్గురు, వేంపాడు హైస్కూల్లో ఏడుగురు, చిన్నదొడ్డిగల్లు హైస్కూల్లో ఆరుగురు, రాజయ్యపేటలో ఇద్దరు, గొడిచర్ల హైస్కూల్లో ఏడుగురు, ఉద్దండ పురంలో ఇద్దరు, డి.ఎల్పురంలో ఆరుగురు, రమణయ్యపేటలో ఇద్దరు, చొప్పున నూతన ఉపాధ్యాయులు పాఠశాలల్లో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి కే నరేష్ తెలిపారు .వీరిని ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలాజీ ,శ్రీలక్ష్మి, ఎస్.జయశ్రీ ,వరలక్ష్మి, నాగన్న దొర సంధ్యారాణి, లక్ష్మీ, బషీర్ ఖాన్,చినతల్లి తదితరులు వీరిని జాయిన్ చేసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కె నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ సమయపాలన పాటిస్తూ విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రతీపాఠశాలలో మొక్కలు నాటారు.

## కల్తీ మద్యంపై సిబిఐ దర్యాప్తు చేయాలి ధర్మశ్రీ..

**- పూర్తిస్థాయిలో మద్యం దుకాణాలను తనిఖీ చేయాలి: బొడ్డేడ ప్రసాద్**

**ఎలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యంతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని దీనిపై సిబిఐ దర్యాప్తుచేసి ప్రజలకు న్యాయం చేయాలని ఎలమంచిలి నియోజకవర్గ వైయస్సార్సీపి ఇన్చార్జి కరణం ధర్మశ్రీ అన్నారు. సోమవారం నాడు పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ చేపట్టిన కల్తీ మద్యం పై వ్యతిరేక కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి పార్లమెంటు సమన్వయకర్త బొడ్డేటి ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జి కరణం ధర్మశ్రీ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎక్సైంజ్ కార్యాలయంలో సిఐ ఎం జ్ఞానేశ్వర్ కి కల్తీ మద్యాన్ని అరికట్టాలని, ఎలమంచిలి ఎక్సైజ్ పరిధిలో గల మద్యం దుకాణాలు బెల్ట్ దుకాణాలపై పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మద్యం షాపులు నిబద్ధతతో నడిపి ప్రజలు ప్రాణాలకు హానికాకుండా సాయంత్రం 8 గంటల లోపు లోనే షాపులు మూసివేయడం జరిగేదని, నేటి కూటమి ప్రభుత్వ పాలనలో కల్తీ మద్యం తో పాటు గ్రామాల్లో బెల్ట్ షాపులు, సమయపాలన లేని వ్యాపారాలు చేస్తూ ప్రజల ఆరోగ్యలతో ఆడుకుంటున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో సి.బి.ఐ దర్యాప్తు చేసి ప్రజలు ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా పార్లమెంటు సమన్వయకర్త బి ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దోషులను పూర్తిస్థాయిలో శిక్షించకుండానే విడిచిపెట్టి యధావిధిగా కల్తీ మద్యం అమ్మకాలు జరపడం అన్యాయమని దీనిపై ఎక్సైజ్ శాఖ పూర్తిస్థాయిలో సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదెపు గోవిందు, జడ్పిటిసి సేనాపతి సంధ్య రాము, రాష్ట్ర మహిళాకార్యదర్శిఅమృతవల్లి,మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా, కౌన్సిలర్లు సంతోష్, పిట్ట సత్తిబాబు, దూది నరసింహమూర్తి,గొర్లె వెంకట్, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, సర్పంచ్, మరి రాజు, వైసిపి నేతలు దాసరి కుమార్, మడుగుల సత్యనారాయణ, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గేమ్స్‌హాకీలో రాష్ట్రస్థాయికి ఎంపికైన కొత్తపేట విద్యార్థులు

**ఎలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విశాఖపట్నం పోర్టు హాకీ మైదానంలో శుక్రవారం నిర్వహించిన అండర్ 14 బాల బాలికల హాకీ పోటీల్లో యలమంచిలి కొత్తపేట విద్యార్థులు(క్రీడాకారులు) మంచి ప్రతిభ కనబరిచారు. బాలురు విభాగంలో కొటారు లక్ష్మీ మహేష్, తెరపల్లి సంపత్ కుమార్,నితీష్ వర్ధన్, విజయ్ కుమార్‌లు, బాలికల విభాగం లో బి. సురేఖ, కె.ప్రణిత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కుందూరు రాజు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు వై.వి. రమణ ఎంపిక న క్రమం అభినందించారు. అండర్ 17 అండర్ 14 రెండు విభాగాల్లో కూడా విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు, రాష్ట్రస్థాయిలో సైతం మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు కుందూరు రాజు, కిరణ్ కుమార్‌ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

## బదిలీ అయినా హిందీ ఉపాధ్యాయురాలికి ఘన సత్కారం

**ఎలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ గా విధులు నిర్వహిస్తున్న కే పద్మావతి బదిలీ అయిన సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ పద్మావతి సేవలను కొనియాడారు. ఈ బదిలీపై వెళ్తున్న పద్మావతి మాట్లాడుతూ ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిపాటి సత్యనారాయణ, డివి భారతి, ఈ ఇందిరా రాణి, కే రాజేష్, ఎన్ వి ఆర్ ఎం కిషోర్, బి శ్రీనివాసరావు, జిఎస్ కామేశ్వరి, ఎస్వీఎన్ఎస్ వరలక్ష్మీ పాల్గొన్నారు.

## గూగుల్ అడుగుతో విశాఖపట్నంలో టెక్ విప్లవం రానుంది

**- ఎలమంచలి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు**

**ఎలమంచిలి, ప్రభాతవార్త**



టిడిపి కార్యాలయంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి నియోజక తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరావు పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ గూగుల్ అడుగుతో విశాఖపట్నంలో టెక్నాలజీ విప్లవం రానుందని, ఎప్పటి వరకు సిటీ ఆఫ్ దిస్టినీగా ఉన్న విశాఖపట్నం నగరం నేడు ఏఐ, డిజిటల్ సిటీకి రాజధానిగా మారనుందని, విశాఖపట్నం ఏఐ సిటిగా మారితే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే డిజిటల్ ఇండియాలో మార్గదర్శకంగా నిలుస్తుందని, సాంకేతిక రంగం ఒక రాష్ట్ర భవిష్యత్తును ఎలా మార్చగలదో హైదరాబాద్ నగరం ఒక ఉదాహరణ అని, చంద్రబాబు దూర దృష్టితో, మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్ నగరానికి తీసుకురావడంతో హైదరాబాద్ అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్‌గా మారిందని, రాష్ట్ర ఆర్థిక రూపురేఖలు మారిపోయాయని, మైక్రోసాఫ్ట్ వచ్చిన తర్వాత అక్కడి యువతకు ఉద్యోగాలు వచ్చాయని, ఐటీ కంపెనీలో రావడంతో టక్ రంగానికి మార్గదర్శక హైదరాబాద్ నిలిచిందని, దీంతో హైదరాబాద్ నగరం సైబరాబాద్‌గా మారిందని, గూగుల్ సంస్థ విశాఖపట్నంలో 87,500 కోట్ల పెట్టుబడి పెట్టి సౌత్ ఏషియాలోనే అతిపెద్ద డేటా సెంటర్ క్లస్టర్ నిర్మించబోతుందని, ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో ఒక మైలరాయిగా మారన ఉందని, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఆర్థిక దూర దృష్టితో, పారదర్శక విధానాలతో వివిధ రాష్ట్రాలు, సింగపూర్, అమెరికా వంటి దేశాలలో పర్యటించి పెట్టుబడుదారులకు నమ్మకం కల్పిస్తున్నారని, స్థిరమైన విధానాలు, వేగవంతమైన అనుమతులు, మానవ వనరులు అందుబాటులో ఉండడంతో రాష్ట్రానికి టెక్ దిగ్గజాలు వస్తున్నాయని, భూములు కేటాయింపు నుంచి పవర్ సప్లై వరకు ఒక్క అడ్డంకి లేకుండా సింగిల్ విండో క్లియరెన్స్ అందిస్తున్నారని, గూగుల్ రాకతో మరెన్నో ఐట, టెక్, ఏఐ కంపెనీలు కూడా మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి క్యూ కట్టుతున్నారని, విశాఖలో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, స్టార్ట్ అప్ వస్తున్నాయని, ఉద్యోగాలు పెరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో వేగంగా నిర్ణయాలు తీసుకునే సీఎం చంద్రబాబు పాలల్లో ఉండడంతోనే, జాతీయ స్థాయిలో కొత్తగా ఏ కార్యక్రమం ప్రారంభించిన మొదటిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికే వెళ్లాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ దూళి రంగనాయకులు, మండల అధ్యక్షులు పీలా తులసీరామ్, జిల్లా ఉపాధ్యక్షులు, లక్కవరం పిఎసిఎస్ చైర్మన్ కొలుకులూరి విజయరామరాజు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

Main tab page 8_Main tab page 8.qxd 10/13/2025 10:10 PM Page 1



## ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు

- దీక్షలో రామచంద్ర యాదవ్ ప్లేకార్డులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**





29 రోజులుగా బల్క్ డ్రగ్స్ పార్క్ వద్దంటూ శాంతియుతంగా ఆందోళన చేసిన మత్స్యకారులు ఒక్కసారిగా దీక్షా శిబిరానికి మద్దతు తెలిపేందుకు వస్తున్న బి వై సి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను విశాఖలో పోలీసులు అడ్డుకోవడంతో పూర్తి స్థాయిలో మండిపడ్డారు ఆయన ప్లే కార్డులు పట్టుకొని రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ జాతీయ రహదారికి చేరుకోవడానికి వస్తుండగా ఉపమాక సబ్ స్టేషన్ వద్ద పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు ఎడిషన్ ఎస్పి దేవ ప్రసాద్ డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ చెప్పినప్పటికీ వెనుకకు తగ్గకుండా జాతీయ రహదారికి చేరుకొని రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, వైయస్సార్ సిపి రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి జీ.కోటేశ్వరరావు, జెడ్ పిటిసి,జీ.కాసులమ్మ,మత్స్య కారుల నాయకులు ఎం.మహేష్ బాబు,పి.తాతీలు,వై.నాగేష్,జీ.కాశీరావు,జీ.రాజశేఖర్, ఎం.భయ్యన్న,కోడా కాశీ రావు,టి.మాధవ,కాశి, నారాయణరావు, నరేష్, ఎం.కాశీ తదితరులు పాల్గొన్నారు.

## కాలువలను పరిశీలించిన ఎమ్మెల్యే రాజు

**చోడవరం, అక్టోబరు 13, ప్రభాతవార్త**



చోడవరం కొత్తూరు పెట్రోల్ బంక్ నుండి జంక్షన్ వరకు సైడ్ కాలవలను ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు సోమవారం పరిశీలించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో పంచాయతీ కాలువలు తవ్విస్తున్నారు. వాటిని పరిశీలిస్తూ కాలువలు పై మెస్ కలిగిన సిమెంట్ పలకలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా జంక్షన్లో గల దుకాణదారులకు తెలియజేశారు. చోడవరం మేజర్ పంచాయతీలో సైడ్ కాలువలు ఏర్పాటు చేసిన తర్వాత వాటిపై ఎటువంటి దుకాణాలు ఆక్రమణలు చేయకూడదని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకి ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, పార్థు, అడిగర్ల అప్పారావు, పంచాయతీ సిబ్బంది తదితరులున్నారు.

## దోమల నివారణకు గంబుషియా చేపలు పెంపకం

**చోడవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



దోమల ద్వారా వచ్చే డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వ్యాధులు, జ్వరాలు ప్రబలకుండా దోమల గుడ్లను దింభకాలను దోమ పిల్లలను తినడానికి ప్రభుత్వం గంబుషియా చేప పిల్లలను పెంచే కార్యక్రమాన్ని ప్రారంభించింది. దానిలో భాగంగా చోడవరం మండలంలో గల వివిధ గ్రామాల్లో మీరు నిలవ ఉండే చెరువు లు, బావులు వంటి వాటిల్లో ఈ గంబుషియా పిల్లలను వదులుతున్నారు. చోడవరం కోపరేటివ్ కాలనీలో గల నిల్వమున్న నీటిలో చెరువులను ఈ చేప పేర్లను వదిలిపెట్టారు.ఇవి దోమల గుడ్లను దోమ వాటి పిల్లల్ని ఆహారంగా తీసుకుంటాయి. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులని అరికట్ట వచ్చని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అనకాపల్లి జిల్లా మలేరియా అధికారి సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు పీహెచ్సీ సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ త్రిమూర్తులు ఏఎన్ఎం దేవి ఆశా కార్యకర్తలు ద్వారపు రెడ్డి అరుణ, సాయి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యానికి వ్యతిరేకంగా చోడవరంలో వైఎస్ఆర్సిపి పోరు

**చోడవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కల్తీ మద్యపానంపై పోరుకు ఇచ్చిన పిలుపుతో రాష్ట్రంలో అన్ని చోట్ల ఎక్సైజ్ ఆఫీసుల వద్ద వైఎస్సార్సీపీ శ్రేణులు శాంతియుతంగా ధర్నాలు నిర్వహించారు. దానిలో భాగంగా సోమవారం చోడవరం నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ సారథ్యంలో కల్తీ మద్యానికి వ్యతిరేకంగా చోడవరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చోడవరం ఎక్సైజ్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి కూటమి ప్రభుత్వం చేసిన అక్రమ మద్య నిలువలు బెల్ట్ షాపులపై, కల్తీ మద్యంపై చర్యలు చేపట్టాలని ఎక్సైజ ఇన్స్పెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ గ్రామాన కల్తీమద్యం ఏరులైపారుతుందని, మద్యం బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ విధానాలను అనంతరం పార్టీ నూతన కార్యాలయం స్థల పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో చోడవరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ సత్య, ఏరువాక సత్య రావు, దొండ రాంబాబు, బొడ్డు శ్రీరామ్ మూర్తి, వెంపలి ఆనంద్, అనకాపల్లి జిల్లా వైయస్సార్ యూత్ ప్రెసిడెంట్ పుల్లేటి వెంకటేష్, మాజీ జడ్పిటిసి సూర్యనారాయణ, వార్డు మెంబర్లు ఒరుగంటి నాగమణి నెహ్రూ బాబు, చిటికెల నగేష్, మాజీ ఎంపీటీసీ బలిరెడ్డి నాగమణి, బొగ్గు శ్యామల, తదితర మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి సంతకాల సేకరణ గోడపత్రికను ఆవిష్కరించారు.

## ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న నాయకులను గృహ నిర్బంధం దుర్మార్గమైన చర్యలు

**నర్సీపట్నం,అక్టోబర్ 13,ప్రభాతవార్త**




ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న సిపిఎం నాయకులను గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమైన చర్య అని సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి అన్నారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కు వద్దంటూ నిరాహారదీక్షలు చేస్తున్న మత్స్యకారులకు మద్దతుగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.అప్పలరాజును గృహనిర్బంధం చేయడంపై సోమవారం నర్సీపట్నంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ జరిగినప్పుడు అధికారులు ముందు ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు, మత్స్యకారులు మాకు ఆ పార్కు వద్దని చెప్పిన ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. దీంతో మత్స్యకారులు నిరసనలు చేస్తున్నారని, వీరికి మద్దతుగా నిలిచిన వారిని గృహనిర్బంధం చేయడం సరైంది కాదన్నారు. తక్షణమే అప్పలరాజును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శివ పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**ఎలమంచిలి,అక్టోబర్ 13, ప్రభాతవార్త**

ఎలమంచిలి 33/11, పెద్దపల్లి సబ్స్టేషన్ పరిధిలో 11 కేవీ కొక్కిరాపల్లి రూరల్ 11 కెవి పెద్దపల్లి 24 గంటల పట్టణ పరిధిలో కొక్కిరాపల్లి, వెంకటాపురం, అత్తిలి వారి చెరువు, మర్రిబంద అగ్రికల్చర్, పెద్దపల్లి అగ్రికల్చర్, పెద్దపల్లి, గొల్లల పాలెం, మంత్రిపాలెం, చిన్న సైకిల్ పాలెం, పెద్ద సైకిల్ పాలెం, చిన్న కొక్కిరాపల్లి, వెంకటాపురం, కొక్కరాపల్లి ప్రాంతాలలో బుధవారం అనగా ఈనెల 15న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆర్డిఎస్ఎస్ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని విద్యుత్ శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించవలసిందిగా కోరారు.

## ఏజెన్సీలో 100 ఉద్యోగ రిజర్వేషన్ కోసం చింతూరులో కదం తొక్కిన ఆదివాసిలు

**చింతూరు అక్టోబర్ 13, ప్రభాతవార్త**



ఆదివాసి నిరుద్యోగ సంఘం, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆదివాసి , గిరిజన సంఘాలు మరియు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల ఐక్యతతో తలపెట్టిన హలో ఆదివాసి చలో చింతూరు ఐ టీ డి ఏ మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆదివాసి నిరుద్యోగ సంఘం సభ్యులు పాయం వెంకటేష్ ,గొర్రె మీనా ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పాచిపెంట అప్పల నర్సు హాజరు కావడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని పెడచెవిన పెట్టి ఆదివాసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం 5వ షెడ్యూల్ ప్రాంతం ఆదివాసీల కోసం ఏర్పాటు చేయబడిందని ఇటువంటి ప్రాంతంలో కూడా ఆదివాసి అభివృద్ధికి తోడ్పడే జీవో నెంబర్ 3 రద్దుచేసి ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశాయని మండిపడ్డారు. ఐదవ షెడ్యూల్ ఏరియాలో గవర్నర్ కి మరియు రాష్ట్రపతికి విచక్షణమైనటువంటి అధికారాలు ఉన్నాయని టి ఏ సి తీర్మానం చేస్తే గవర్నర్ మరియు రాష్ట్రపతి రెగ్యులేటర్ ఆర్డర్స్ ద్వారా ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ సాధ్యమే అని కానీ ప్రభుత్వాలు ఆరకమైనటువంటి ప్రయత్నం చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మడివి నెహ్రూ, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు కుంజ శ్రీనులు మాట్లాడుతూ ఆదివాసి ఓట్లతో గెలిచినటువంటి ఎమ్మెల్యేలు ఏజెన్సీ ప్రాంతం లో ఆదివాసీలకు 100 రిజర్వేషన్ కోసం మాట్లాడక పోవడం సిగ్గుచేటని ఎద్దేవా చేశారు. ఆదివాసి ప్రజానీకాన్ని ఏకం చేసి భవిష్యత్తు ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్, సీసం సురేష్ పూనం ప్రదీప్ కారం నాగేష్ డివిజన్ జేఏసీ చైర్మన్ జల్లి నరేష్, కుంజా అనిల్, ఆదివాసి లాయర్ మడివి రవితేజ, కొండరెడ్ల సంఘం నాయకులు, ముళ్ళ కనకా రెడ్డి, నాయకపోడు సంఘం నాయకులు, చిక్కాల బాలకృష్ణ, విఆర్ పురం ఎంపీపీ, కారం లక్ష్మి, కూనవరం జడ్పిటిసి గుజ్జ విజయ తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్ కుమార్ ఏజ్ కోడేరు సర్పంచ్ అగరం సుబ్బలక్ష్మి నిరుద్యోగ సంఘం నాయకులు ఇ చిచ్చుడి రాము, పాయం రతన్, మోసం రాంబాబు, కూర చిట్టి బాబు, సలం వెంకటేష్, పోడియం శ్యామల, పూనం ప్రవీణ, బీరబోయిన గౌతమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీలో కూనవరం మండలానికి ఎంపికైన ఉపాధ్యాయులు విధుల్లోకి

**కూనవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



రాష్ట్రంలో మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ పోస్టులలో కూనవరం మండలానికి ఎంపికైన ఉపాధ్యాయులు విధుల్లో చేరుతున్నారు. కూనవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1, మర్రిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు2 నియమాకం జరిగింది. అలాగే మండలంలోని ప్రాథమిక పాఠశాలలకు 11 మంది ఉపాధ్యాయులను నియమించడం జరిగింది. ఎంపీపీఎస్ పాఠశాలలకు కూటూరు 1, రేపాక 1, భగవాన్పురం 1, గండి కొత్తగూడెం 1, పెదార్కూర్ 1, కూనవరం 1, పెద్దపోలిపాక 1, ఎంపియుపిఎస్ టేకుబాక 1, కాచవరం1, పోచవరం1, రేగులపాడు 1, ఉపాధ్యాయుల నియమాకం జరిగింది. అలాగే ఏపీఆర్జేసీ కోతుల గుట్టకు 15 మంది ఉపాధ్యాయుల నియమాకం జరిగింది. వీరిలో 10మంది సోమవారం జాయినింగ్ రిపోర్టు అందజేసినట్లు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. అలాగే ఆశ్రమ పాఠశాలలైన నర్సంగపేట1, కార్మానుకొండ 1, ఉపాధ్యాయుల నియమాకం జరిగింది. వీరిలో చాలామంది ఇప్పటికే జాయినింగ్ రిపోర్టులు అందజేసినట్లు సమాచారం. ప్రాథమిక పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు స్థానిక విద్యాశాకాధికారి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులు అందజేసినట్లు మండల విద్యాశాఖాధికారి లక్ష్మయ్య తెలిపారు.

## నకిలీ మద్యం అరికట్టాలంటూ వైసీపీ నిరసన

**నర్సీపట్నం,అక్టోబర్ 13,ప్రభాతవార్త**



నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ ఆధ్వర్యంలో నకిలీ మద్యం అరికట్టాలంటూ నర్సీపట్నం ఎక్సైజ్ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సీఐకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గణేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నకిలీ మద్యం కుటీర పరిశ్రమలా మారిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో నకిలీ మద్యాన్ని తయారు చేసి ప్రజల ప్రాణాలను తీస్తున్న పరిస్థితి ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. కల్తీ మద్యం తయారు చేసి కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారన్నారు. చిత్తూరు జిల్లా ములకలచెరువు, ఎన్టీఆర్ ఇబ్రహీంపట్నంలో భారీ స్థాయిలో నకిలీ మద్యం, స్పిరిట్, వేల సంఖ్యలో మద్యం బాటిళ్ళు, మూతలు, కుటీర పరిశ్రమలను తలపించే స్థాయిలో మద్యం తయారీ వెలుగులోకి వచ్చిందన్నారు. రాష్ట్రంలోని కల్తీ మద్యం విషయమై చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే సిబిఐ దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నర్సీపట్నం ఎంపిపి సుర్ల రాజేశ్వరి, కౌన్సిలర్లు, నాయకులు, సర్పంచ్లు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మురుగునీరు పోయేందుకు మోక్షం

**చోడవరం, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



చోడవరం గ్రామపంచాయతీ కోపరేటివ్ కాలనీలో గల శ్రీనివాస నగర్ లో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించి మురుగునీరు పోయేందుకు మోక్షం కలిగించారు గత కొన్ని నెలలుగా మురుగునీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ఈ విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావు, వార్డు మెంబర్ టి శ్రీనివాస్ దృష్టికి తీసుకు రాగా పుటాహుటిన జెసిబితో రోడ్డుకు ఇరువైపులా ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసి కాలువలు త్రవ్వి మురికి నీరు పోయే విధంగా చర్యలు తీసుకున్నారు పంచాయతీలో నిధులు కొరత ఉండటం వల్ల స్థానికులు 15 వేల రూపాయలు వెచ్చించి గొట్టాలు వేయించారు స్థానికుల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఇంటి స్థలాల యజమానులకు నోటీసులు ఇచ్చి శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కృష్ణవేణి, రిటైర్డ్ డిప్యూటీ ఎమ్మార్వో సత్య నారాయణ, రజిని, తటవర్తి సూర్యనారాయణ, పార్థు, పనసారెడ్డి, ఇటువంటి రాజా, కామిరెడ్డి సూరి బాబు, పాతాళం ప్రసాద్ పాల్గొని సహాయ కార్యక్రమాలు నిర్వహించారు.

## పట్టణములో డ్రైనేజీ వ్యవస్థ బాగుపడదా..

- మున్సిపాలిటీ అయిన కొన్ని వార్డుల్లో ఇప్పటికీ డ్రైనేజీ సౌకర్యం లేదు..

**ఎలమంచిలి, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ అయితే ఎలమంచిలి అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని గతంలో పాలకులు ఎలమంచిలి మున్సిపాలిటీ చేశారు. అయితే మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత ఎలమంచిలిలోని వరిసెల గ్రామాలను మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకువచ్చారు. విలీనమైన గ్రామాల పరిస్థితి ఎలా ఉందో కానీ పట్టణంలో మాత్రం ఇప్పటికీ పలు వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ప్రధానంగా ఎలమంచిలి ఉలకపేట, జలాల్ వీధి, ఇలా కొన్ని ప్రాంతాలలో ఎప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ పూర్తిస్థాయిలో లేదు. జలాల్ వీధికి సంబంధించిన డ్రైనేజీ ప్రధాన కాలువైన యానాద్రి కాలువ దిగువున ఉండడంతో వర్షం పడినప్పుడల్లా యానాద్రి కాలువ నుంచి వెళ్లే నీరంతా జలాల్ వీధిలో వస్తుంది, దీంతోపాటు కాలువలో ఉన్న చెత్త కూడా ఈ వీధుల్లోకే వస్తున్నాయి, ఇప్పటికే పలుమార్లు మున్సిపల్ అధికారులు దృష్టి తీసుకెళ్లిన ఇప్పటికీ స్పందించడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి తక్షణం చర్యలు చేపట్టవలసిందిగా ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## పాడేరు పట్టణంలో సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ ర్యాలీ

- గిరిజన ఉత్పత్తులపై ప్రచారం, మానవహారం

**పాడేరు అక్టోబర్ 13 ప్రభాతవార్త**



సోమవారం పాడేరు పట్టణంలో అల్లూరి జిల్లా కార్మిక శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్, జిల్లా ఇన్స్పెక్టర్ ఎస్. గోవింద్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ పి. సూర్యనారాయణ ఆధ్వర్యంలో, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్( జీఎస్టీ) ఏ రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరవగా పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించి, పాడేరు పాత బస్టాండ్ నుండి పట్టణములోని ప్రధాన రహదారుల మీదుగా సుమారు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అలాగే పట్టణంలో మానవహారం నిర్వహించారు. జిఎస్టి ఒక ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసే ప్రచారం చేశారు. అలాగే గిరిజన ఉత్పత్తుల ప్రచార కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు ఎస్,వి ప్రసాద్, ఎస్ మన్మధరావు, ఎల్ సన్యాసిరావు, జీఎస్టీ ఇన్స్పెక్టర్ సి అజయ్ కుమార్, ఎం ప్రసాద్, ఐసిడిఎస్ సిబ్బంది, పంచాయతీరాజ్ ఉద్యోగులు తదితర శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## విఒఎలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- విఓఎల జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్టి పోతురాజు

**అరకులోయ, అక్టోబర్ 13, ప్రభాతవార్త**



అరకులోయ ఆదివాసి గిరిజన సంఘం భవనంలో సోమవారం టి బాలకృష్ణ అధ్యక్షతన వెలుగు విఓఎల అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభలో ముఖ్యఅతిథిగా విఓఏ ల జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎస్ పోతురాజు హాజరై సభనుద్దేించి మాట్లాడారు. సిఐటియు ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు పోరాట ఫలితంగా మూడు సంవత్సరాల పరిమితి సర్క్యులర్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. విఓఏలకు ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలన్నారు. హెచ్ఆర్ఏ పాలసీ అమలు, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వం 5 జి సెల్ ఫోన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్బీ రాజ్ కుమార్ మాట్లాడుతూ విఓఏల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం స్పందించి గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలన్నారు. విఓఏ లకు బకాయిపడ్డా జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పోతురాజు, ఉపాధ్యక్షులు పి భాస్కర్,ఆరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, రంజిత, దుర్గ, రాజు, పార్వతి, చిన్ని, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాతా శిశు సంక్షేమ పర్యవేక్షణకు సూపర్ వైజర్లు ఏరీ

- యు.డి.సి..ఎల్.డి.సి అన్నీ ఖాళీ

**రాజవొమ్మంగి, అక్టోబరు 13, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి ఐ. సి. డి. ఎస్. కార్యాలయ భవనం ఎప్పుడు పడిపోతుందో అనే స్థితిలో భయంగా విధులను నిర్వహిస్తున్నారు. అధికారులు జీవో లను ప్రక్కన బెట్టి చేసిన బదిలీలల్లో కనీసం అంగన్వాడీ కేంద్రాలు ద్వారా అందుతున్న సేవలను పర్యవేక్షణకు సూపర్ వైజర్స్ లేరు. 103 అంగన్వాడీ కేంద్రాలకు ఇద్దరు సూపర్ వైజర్లు ఉన్నారు. వారిద్దరూ కూడా గ్రేడ్ 2 కావడం, వారిలో ఒకరు కాంట్రాక్టు సూపర్ వైజర్ ఉన్నారు. జీతాలు, బిల్లులు చేయడానికి కూడా యు. డి. సి కూడా ఆరోగ్య కారణాలతో బదిలీపై వెళ్లిపోవడం, ఎల్.డిసి కూడా లేరని సి. డి.పి. ఓ సుజాత వివరణ కోరగా తెలిపారు. జిల్లా పి.డి కి ఈ వివరాలను ఇప్పటికే తెలియజేసామని సి.డి.పి.ఓ అన్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్టుపై ఆందోళన వద్దు..!

- ప్రజల అనుమతి లేనిదే నిర్మాణం చేపట్టబోము
- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ వెల్లడి

**పాడేరు, అక్టోబర్13, ప్రభాతవార్త**




హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజల ఆమోదం లేకుండా ఎటువంటి చర్యలు చేపట్టబోమని జిల్లా కలెక్టర్ ఎ ఎస్. దినేష్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రస్తుతానికి ఈ ప్రాజెక్టుకు సంబంధించి కేవలం సర్వే పనులు మాత్రమే పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో అపోహలు, భయాలు ఉన్న నేపథ్యంలో, తదుపరి చర్యలను నిలిపివేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రజలకు తెలియకుండా, వారి ఆమోదం లేకుండా ఎటువంటి పనులు ఉండవు. చేసిన సర్వే వివరాలను పబ్లిక్ డొమైన్లో ఉంచి, ప్రజలందరి అనుమతితోనే తదుపరి చర్యలు చేపడతాం. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా చర్యలు ఉండవు," అని కలెక్టర్ హామీ ఇచ్చారు. దీనికి సంబంధించి వస్తున్న దుష్ప్రచారాలు నమ్మవద్దని, ప్రస్తుతం పనులను నిలిపివేస్తున్నందున ఎవరూ భయభ్రాంతులకు గురి కావాల్సిన అవసరం లేదని కలెక్టర్ కోరారు. ప్రజల ఆమోదం లేకుండా ఎటువంటి పనులు కూడా చేయడం జరగదని ఆయన పునరుద్ఘాటించారు.

## పునరుద్ధరింపబడిన ఎపిజిబి సేవలు

- ఊపిరి పీల్చుకున్న బ్యాంకు ఖాతాదారులు

**కొయ్యూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త**




ఈనెల 9వ తేదీ సాయంత్రం నుండి నిలిచిపోయిన ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవలు సోమవారం సాయంత్రం నుండి పునరుద్ధరింపబడినట్లు ఖాతాదారుల ఫోన్లకు బ్యాంకు నుండి మెసేజ్ లు వస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంకు గా ఉన్న ఈ బ్యాంకు యూనియన్ బ్యాంకు లో విలీనమై, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా రూపాంతరం చెందిన తర్వాత, బ్యాంకు ఖాతా నెంబర్లు, ఐఎఫ్ఎస్సి కోడ్ తదితర వివరాలను టెక్నికల్గా మార్పు చేసేందుకు గాను ఈ బ్యాంకు సేవలు నిలిపివేయడంతో సొమ్ము జమ, విత్ డ్రా, అలాగే ఫోన్ పే, ఇంటర్నెట్ బ్యాంకింగ్ తదితర సేవలు నిలిచిపోవడంతో వినియోగదారులు అసౌకర్యం ఎదుర్కొన్నారు. అయితే ఏటీఎం కార్డు సేవలు తప్పా, మిగతా సేవలన్నీ పునరుద్ధరింపబడినట్లు బ్యాంకు నుండి మెసేజ్ లు వస్తుండడంతో ఖాతాదారులు ఊపిరి పీల్చుకున్నారు.

## విఆర్‌కు నక్కపల్లి సిఐ కుమారస్వామి

**నక్కపల్లి, ప్రభాతవార్త**



నక్కపల్లి సర్కిల్ సిఐ గా బాధ్యత నిర్వహిస్తున్న కే. కుమార్ స్వామి ని విఆర్ కు సోమవారం పంపించారు. ఆదివారం బల్క్ డ్రగ్స్ కు వ్యతిరేకంగా జరిగిన జాతీయ రహదారి దిగ్బంధన ఎన్నడు జరగని విధంగా మత్యకారులు ఉద్యమించిన విషయం తెలిసినదే.! ఈ మేరకు పరిస్థితులను గమనించిన జిల్లా అధికారులు సీఐ కుమార్ స్వామిని విఆర్ఓ పంపిస్తూ ఆదేశాల అందినట్లు తెలిసింది.! ఆయన స్థానంలో గతంలో ఇక్కడ ఎస్సైగా పనిచేసిన అనుభవం ఉన్న వ్యక్తి గఫూర్ ను సిఐ గా నియమించినట్లు తెలిసింది ఇంకా ఉత్తర్వులు రావాల్సి ఉంది.

## కూటమి సర్కార్ నేతల కల్తీ మద్యం దేకో మై దందా ..!

### వైసీపీ శ్రేణుల ఎక్సైజ్ ఆఫీస్ వద్ద నిరసన సీఐ దాస్‌కు వినతి పత్రం



సాలూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త :

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైసీపీ రాష్ట్ర కార్యదర్శి మావుడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణ ఎక్సైజ్ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు కూటమి సర్కార్ నేతల కల్తీ మద్యం దందాపై నిరసన చేపట్టారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీ మద్యం ఏరులై పారుతుందని దీనిపై సీబీఐ ఎంక్వై రీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కల్తీ మద్యం తయారు వెనక టీడీపీ అండ్ కో బ్యాచ్ ఉందని ఆరోపించారు.అంతేకాకుండా కూటమి సర్కార్ క్వాలిటీ మద్యం అందిస్తానని చెప్పి ఎన్నికలలో గెలిచిన తర్వాత మోసం చేసిందని స్పష్టం చేశారు. అనంతరం రెడ్డి పద్మావతి మాట్లాడుతూ గత వైసీపీ జగన్ గవర్నమెంట్ లో నాణ్యతను పాటించి వైన్ షాపులు నడిపిందని క్యూర్ కోడ్ ద్వారా మంచి బ్రాండ్ మద్యం అందించిందని క్లారిటీగా ఇచ్చారు.వైసీపీ టౌన్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు,గిరి రఘు,రెడ్డి సురేష్,దండి శ్రీను,పిరిడి. రామకృష్ణ ఇంకా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనుమానంతో హత్య చేశారు.. మృతుడి తల్లిదండ్రుల ఆవేదన..

చీపురుపల్లి సెప్టెంబర్ 13 ప్రభాతవార్త

తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అన్న అనుమానంతో తన వద్ద పనిచేసిన ఎలకల రాము (26) వయసుగల తన కుమారుడిని పని ఇచ్చిన యజమాని వండాన సన్యాసిరావు పథకం ప్రకారం హత్య చేసి నేలబావిలో పడేసారని మృతుడి తల్లిదండ్రులు ఎలకల రమేష్ తులసి తోపాటు మామయ్య ఎం పైడితల్లి, పలువురు గ్రామస్తులు కుటుంబ సభ్యులు సోమవారం నాడు చీపురుపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి ఈ నెల 9న పర్యవలస సమీపంలోని నేలబావులో శవమై తేలిన ఎలకల రాము వెనుక జరిగిన హత్య కథనాన్ని కుటుంబస్తులు వివరించారు. గత నాలుగు సంవత్సరాలుగా సన్యాసిరావు వద్ద ప్రక్లైన ఆపరేటర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న పత్తికాయవలస గ్రామానికి చెందిన రాము యజమాని సన్యాసిరావు కుటుంబంతో సాన్నిహిత్యంగా ఉండేవాడని వివరించారు. గత నాలుగు సంవత్సరాలుగా సన్యాసిరావు వద్ద పనిచేస్తున్న తమ కుమారుడు ఈనెల 8న యధావిధిగా పనికి వెళ్ళాడని, రోజు సాయంత్రం ఇంటికి చేరుకునే తమ కుమారుడు రాకపోవడంతో యజమానిని అడిగామన్నారు. తాను కలక్షన్ నిమిత్తం బాతువ వెళ్లానని తాను పని ముగించుకొని ఇంటికి వచ్చేసాడు అంటూ రకరకాల కథనాలు రెండు రోజులు పాటు తమతోపాటే వెతుకులాట ప్రారంభించి నాటకం ఆడారని వారు ఆరోపించారు. వాస్తవముగా బుధవారం నాడు సన్యాసిరావు ఊర్లోనే ఉండి పథకం ప్రకారం హత్యకు రూపకల్పన చేశారని వారు అన్నారు. మరుసటి రోజున చీపురుపల్లి వెంకటాపురం లావేరు రణస్థలం తదితర ప్రాంతాల్లో వెతుకులాట ప్రారంభించామన్నారు. తాను పనిచేస్తున్న ఇటుక బట్టీల సమీపంలో గల నేలబావివైపు తమను వెళ్లనివ్వకుండా సన్యాసిరావు కట్టుకథలు అల్లి తమను పక్కతో పట్టించడని ఈ సందర్భంగా బాధితులు వివరించారు. తన వద్ద నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ జీతాలు సరిగా ఇచ్చేవాడు కాదని, జీతాల కోసం నిలదీస్తే ఇటీవల నాలుగైదు సార్లు చేయి చేసుకున్నాడని వారన్నారు. అంతేకాకుండా ఇతర ప్రాంతాల్లో గల తమ బంధువులు వద్ద కూడా రాముని ఎప్పటికైనా తాను చంపి తీరుతానంటూ హెచ్చరికలు చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అన్న అనుమానంతోనే పథకం ప్రకారం రాముని చంపి నేలబావిలో పడేసారని మృతిని తల్లిదండ్రులు బోరున విలపిస్తూ ఆరోపించారు. మృతుడు రాము మంచి ఈతగాడని అటువంటి వ్యక్తి ఎలా మరణిస్తాడు అంటూ వారు అనుమానం వ్యక్తం చేశారు. పథకం ప్రకారం జరిపిన హత్య పైన పోలీస్ ఉన్నతాధికారులు నిగూఢమైన దర్యాప్తు జరిపి హత్యకు పాల్పడిన వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ అధికారులను కోరారు. కొడుకు కుటుంబ పోషణపై ఆధారపడి బ్రతుకుతున్న తమకు పెద్దదిక్కు కోల్పోయమంటూ బాధితులు బోరును విలపించారు. పోలీస్ అధికారులు బాధితుల ఫిర్యాదు మేరకు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ మేరకు చీపురుపల్లి పోలీస్ స్టేషన్కు ఫిర్యాదును అందజేశారు.

## గ్రామస్తులకు ఉచితంగా మినరల్ వాటర్

### మాజీ సర్పంచ్‌ను అభినందించిన ఎమ్మెల్యే, చైర్మన్



వేపాడ, అక్టోబర్ 13,ప్రభాతవార్త

చినగుడిపాల గ్రామస్తులకు ఉచితంగా మినరల్ వాటర్ ను అందించడం ఎంతైనా హర్షనీయమని, మాజీ సర్పంచ్ ఎస్ బి జనాదేవ్ ను శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, డి సి ఎం ఎస్ చైర్మన్ గొంప కృష్ణ అభినందించారు. వేపాడ మండలం చినగుడిపాల గ్రామంలో మాజీ సర్పంచ్ ఎస్.బి జనాదేవ్ సొంత నిధులతో ఏర్పాటుచేసిన సురేఖశ్రీ వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే, చైర్మన్, లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు తప్పనిసరిగా ఉండాలని ,ఈ ప్లాంట్ ద్వారా ఆ లక్ష్యం నెరవేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీఅధ్యక్షులు గొంప వెంకటరావు, పంచాయతీ విస్తరణ అధికారి రవికుమార్, మాజీ ఎంపీటీసీ వి.జగ్గులు, మండల పరిధిలోని టిడిపి నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీ తూర్పు కాపు సంక్షేమ

### సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గిరడ అప్పలస్వామి



బొబ్బిలి అక్టోబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు సంక్షేమ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ గిరడ అప్పలస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలు సమావేశం విజయవాడ వేదికగా జరిగిందని అన్నారు దేశవ్యాప్తంగా 450 మంది ఈ సమావేశానికి హాజరయ్యారని దీంట్లో ఆలిండియా తూర్పు కాపు అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాల నుంచి వచ్చిన నాయకులతోపాటు ఓబీసీ అంశం సలహాలు చూసిన సేకరించిన జరిగిందన్నారు ఈ విధంగా తూర్పు కాపు ఉత్తరాంధ్రలో మినహా మిగతా రాష్ట్రాలకు ఓబీసీ వర్తించలేదు అందువల్ల వేళ్లని అణగదొక్కే కార్యక్రమం గత 20 ఏళ్లుగా ప్రభుత్వం ఎంత మంది ప్రాధాన్యత ఇవ్వలేదని 42 లక్షల తూర్పు కాపు సోదరులకు వాళ్ల పిల్లలకు విద్య ఆరోగ్య అన్ని విధాలుగా సంక్షేమ పథకాలు తేరలేదు అన్నారు సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ నెలాఖరులో మా విన్నపం చెప్పుకోవడానికి హాజరు కమ్మన్నారు ఇంకా మోడీ పట్టడంతో ఉంటే 42 లక్షల తూర్పు కాపు సోదరులు ఆర్థికంగా ప్రభుత్వాలు ఉదికావాల్సి వస్తుందని అన్నారు. ఈ పదవి ఆల్ ఇండియా తూర్పు కాపు సంక్షేమ సంఘం ఇచ్చినందుకు నేను కృతజ్ఞతలు ఇకనుంచి మనసా వాచా కర్మణా పనిచేస్తానని నేను మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నాను అని బొబ్బిలి జనసేన నియోజకవర్గ ఇన్చార్జి అప్పలస్వామి తెలిపారు.

## కల్తీ మద్యంపై ప్రభుత్వం నిగ్గు తేల్చాలి : వైసిపి నేతల డిమాండ్



నెల్లిమర్ల, అక్టోబర్ 13, ప్రభాతవార్త

రాష్ట్రంలోని కల్తీ మద్యం పై ప్రభుత్వం విచారణ చేసి నిగ్గు తేల్చాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు నెల్లిమర్లలో ఆ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు సోమవారం నెల్లిమర్లలో నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక పై ఓవర్ వంతెన నుంచి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వరకు నిరసన ర్యాలీ చేపట్టి అనంతరం సిఐ వెంకటరావుకు వినతిపత్రం అందజేశారు. నెక్కల నాయుడు బాబు, చిక్కాల సాంబశివరావు, గదల సన్యాసినాయుడులతో పాటు పార్టీ నాయకులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారికి వైకుంఠం నాయుడు, పిన్నింటి తమ్మి నాయుడు, నగర పంచాయతీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, పూసపాటిరేగ ఎంపిపి మాజీ చైర్మన్ చిక్కాల అరుణకుమారి, టూరిజం కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, కార్మిక విభాగం రాష్ట్ర అధికారి ప్రతినిధి ధవళ లక్ష్మణరావు, కొండవెలగాడ పిఏసిఎస్ మాజీ చైర్మన్ లు దంతులూరి జోగి జగన్నాథరాజు (గిరిబాబు), కోట్ల పైడినాయుడు మహిళా నాయకురాలు బూర సుజాత, కనకల హైమావతి, మాత సంధ్య, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## 58 పశువులకు చికిత్సలు : పశు వైద్యాధికారిణి గాయత్రి

వేపాడ ,అక్టోబరు 13,ప్రభాతవార్త:



మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత పశు ఆరోగ్య, గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరంలో 58 పశువులకు తనిఖీలు జరిపి మందులను ఉచితంగా పంపిణీ చేసినట్టు మండల పశువైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు.

## సిపిఆర్‌తో ప్రాణాలు నెల బెట్టండి : డా. భూరి అనిల్



బొబ్బిలి, అక్టోబర్ 12, ప్రభాతవార్త

బీ- అభయ హాస్పిటల్స్ బొబ్బిలి సాలూరు సిబ్బంది మరియు రెండు వందల మంది నర్సింగ్ విద్యార్థులతో సిపిఆర్ పై అవగాహన తరగతులు నిర్వహించి ప్రాణాలు నిలబెట్టే దాతలు కావాలని వైద్య బృందం వారికి శ క్షణా తరగతులు నిర్వహించారు. ఇంటెన్సివ్ట్ సిపి ఆర్ చేయి సరైన పద్ధతిని వారు వివరించారు. మెడికల్ కాలేజీ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా. సిబా ఫ్రాన్సిస్ మరియు డా శివ మీసాల వారికి తగు సూచనలు తెలిపారు. ఈ సదస్సులో డాక్టర్ భూరి అనిల్ కుమార్, డా.రాజేష్ , డా. ధినేష్ కుమార్ వారికి తగు సలహాలు అందించారు.

## రోడ్డు ప్రమాదంలో చింతపల్లి పేట యువకుడు దుర్మరణం

గరివిడి అక్టోబర్,13 ప్రభాత వార్తల్ల

గరివిడి పట్టణంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్ల మండలం చింత పల్లి పేటకు చెందిన చింతపల్లి పవన్ అనే యువకుడు దుర్మరణం చెందారు. చీపురుపల్లి రైల్వే స్టేషన్ నుండి బైకు పై అదే గ్రామానికి చెందిన కనిమెరక శ్రీను, మృతుడు పవన్ ఒకే బైకు పై వస్తుండగా గరివిడి వాటర్ ట్యాంక్ ప్రాంతంలో బైకు అదుపు తప్పి బోల్తా పడింది. అదే సమయంలో వెనుక ఉన్న పవన్ రోడ్డు పై పడటం తో తలకు బలమైన గాయమైంది. గాయపడ్డ పవన్ ను చీపురుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పవన్ మృతి చెందారు. గరివిడి ఎస్ ఐ బి.లోకేశ్వర రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## రైతు శ్రేయస్సు కోసం ఎంతో కష్టపడ్డారు : మంత్రి కొండపల్లి..

శృంగవరపుకోట,అక్టోబర్13,ప్రభాతవార్త



రైతు శ్రేయస్సు కోసం రైతు బాంధవుడు,తాటిపూడి జలాశయం నిర్మాణ సాధకుడు గొర్రిపాటి బుచ్చప్పారావు ఎంతో కృషి చేశారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం మండల పరిధిలోని తాటిపూడిలో నిర్వహించిన గొర్రిపాటి విగ్రహ ఆవిష్కరిణ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం బుచ్చప్పారావు నిరంతరం శ్రమించేవారని ఆవిధంగా తాటిపూడి జలాశయం నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు.ఆయనను రైతులు జీవితాంతం స్మరించుకోవాలని మంత్రి తెలిపారు.ఈకార్యక్రమంలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి,బొబ్బిలి ఎమ్మెల్యే బేబినాయన, మాడుగుల ఎమ్మెల్యే బండారు,రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు,ఎమ్మెల్సీ గాదె శ్రీనువాసులనాయుడు,డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ,కొపరేటివ్ చైర్మన్ లు పలువురు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం మాకొద్దు : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



పార్వతిపురం, అక్టోబర్13, ప్రభాతవార్త:

నకిలీమద్యంపై నియోజకవర్గం కేంద్రంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో మహిళలు, నాయకులు కలిసి ఈ నారావారి కల్తీ మద్యం మాకొద్దు అంటూ నినాదాలు చేస్తూ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యంపై తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సిబిఐ ఎంక్వైరీ చేసి దోషులను కఠినంగా శిక్షించాలి, ప్రజల ప్రాణాలను రక్షించాలి అని అన్నారు. జిల్లా పరిధిలో 400 పైచిలుకు బెల్ట్ షాపులు అనధికారకంగా నిర్వహిస్తున్నారు తక్షణం వాటిపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. జిల్లాలో కూడా పెద్ద ఎత్తున కల్తీ మద్యం సరఫరా అవుతున్న విషయం వార్తాపత్రికల ద్వారా ప్రచురితం అయినప్పటికీ ఎందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు దానిపై స్పందించడం లేదు, ఖండించడం లేదు అంటే కల్తీ మద్యం మాఫియా ఉన్నట్లే అని ప్రభుత్వం ఒప్పుకున్నట్లేనా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


## విద్యార్థుల కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి

### ఆదివాసీ విద్యార్థి సంఘాలు ర్యాలీ



కురుపాం,అక్టోబర్13 ప్రభాతవార్త

గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతూ అనారోగ్యం బారినపడి మృతి చెందిన విద్యార్థులు అంజలి, కల్పన కుటుంబాలకు ప్రభుత్వం రూ.50 లక్షలు నష్టపరిహారం ఇచ్చి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ. అశోక్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి అఖిల్, సిపిఎం జిల్లా కార్యదర్శి కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ ఎఫ్ ఐ, ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో కురుపాం గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లి దండ్రులు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రావాడ జంక్షన్ నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందనడానికి ప్రత్యక్ష సాక్ష్యమే కురుపాం గురుకుల పాఠశాలలో ఈ దుస్థితని విమర్శించారు.. గిరిజన విద్యాలయాలలో మౌలిక వసతులు, మంచినీరు, దోమతేరలు ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేయలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉన్నదనిన్నారు. గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యార్థులు మరణానికి, 170 మంది విద్యార్థుల అస్వస్థతకు కేవలం పారిశుధ్య లోపము, త్రాగునీరు కలుషితమే కారణమని ప్రజాసంఘాల పరిశీలనలో నిర్ధారణ అయిందనిన్నారు. ఇంతటి నిర్లక్ష్యానికి కారణమైన గిరిజన సంక్షేమ శాఖ అధికారులపై నేటికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, చిరు ఉద్యోగులపై వేటు వేసి ప్రభుత్వం తన తప్పిదాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నదని విమర్శించారు. హెచ్ డి టి సురేష్ కుమార్ కు వినతి పత్రం అందించారు.ఆదివాసి గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె. సీతారాం, సిఐటియు జిల్లా కార్యదర్శి లు ఎన్ వై నాయుడు, బి. వి. రమణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. అనిల్, కె. అఖిల్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి బి. గంగా రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అర్జీదారులు సంతోషంగా ఇంటికి వెళ్లాలి

### దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా అందిన సమస్యలను సత్వరమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి వచ్చిన అర్జీదారులు తమ సమస్యల పరిష్కారంతో సంతోషంగా ఇంటికి వెళ్లాలని అన్నారు. రెవిన్యూ సమస్యల సత్వర పరిష్కారం కొరకు ప్రత్యేకంగా క్లినిక్ ప్రారంభించిన సంగతిని కలెక్టర్ గుర్తుచేశారు. అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యధోరణి పనికిరాదని అధికారులకు స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగింది. సీతానగరం మండలం చిన భోగిలికి చెందిన చుక్కా గణేష్ దివ్యాంగుడైన తనకు టచ్ ఫోన్ మంజూరు చేయాలని కోరగా. తక్షణమే కలెక్టర్ స్పందిస్తూ జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ ప్రతినిధిని ఆదేశిస్తూ టచ్ ఫోన్ అర్జీదారునికి కలెక్టర్ పంపిణీ చేశారు. అర్జీ ఇచ్చిన వెంటనే తన సమస్య తీరడం పట్ల అర్జీదారుడు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, పవార్ స్వప్నల్ జగన్నాథ, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## జిఎస్టి తగ్గించడంతో పేదలకు డబ్బు ఆదా

కొమరాడ,అక్టోబర్ 13 (ప్రభాతవార్త)



సూపర్ జీఎస్టీతో ప్రజలకు డబ్బు ఆదా అవుతుందని కొమరాడ తెదేపా క్లస్టర్ కో ఇంచార్జ్ అన్నారు.సోమవారం చినకెర్జలలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సర్పంచ్ గంగారావు అధ్యక్షత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడంతో ప్రజలకు ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. జి ఎస్ టి తగ్గింపుతో బడుగు, బలహీన పేద ప్రజలకు తక్కువ ధరకు నిత్యవసర సరుకులు,మందులు లభిస్తాయన్నారు.ప్రతి కుటుంబానికి ఏడాదికి పదివేల నుంచి 15 వేల రూపాయల వరకు ఆదా అవుతుందని ఆయిన తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎస్ రవీంద్ర విఆర్ఓ జోజి తోపాటు సచివాలయ సిబ్బంది పలువురు తెదేపా కార్యకర్త పాల్గొన్నారు.

## చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు.....

గజపతినగరం ,అక్టోబర్ 13 (ప్రభాతవార్త

చెక్ బౌన్స్ కేసులో ఒకరికి ఏడాది జైలు, 7.50 లక్షలు జరిమానా విధిస్తూ స్థానిక ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.విజయ రాజ్ కుమార్ సోమవారం తీర్పు చెప్పారు.కోర్టు కార్యాలయ సిబ్బంది అందించిన వివరాలు ప్రకారం, గజపతినగరానికి చెందిన ఇప్పిన గిరి శ్రీను అనే వ్యక్తికి పురిటి పెంట గ్రామానికి చెందిన కంది వెంకటరమణ అప్పు నిమిత్తం ఐదు లక్షల రూపాయలు చెక్కు ఇచ్చారు. ఆ చెక్కు బౌన్స్ కావడంతో ఇప్పిన గిరి శ్రీను కోర్టులో ఫిర్యాదు చేశారు. అనేక వాదనలు అనంతరం మెజిస్ట్రేట్ ఏ. విజయ రాజ్ కుమార్ ముద్దాయి కంది వెంకటరమణ కు ఏడాది జైలు విధిస్తూ, ఏడు లక్షల 45 వేల రూపాయలు ఫిర్యాదుదారునికి చెల్లించాలని, అలాగే గవర్నమెంట్ ఫీజు కింద 5000 రూపాయలు చెల్లించాలని తుది తీర్పు చెప్పారు



## సీతారామ ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే బేబీ నాయన

రామభద్రపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త :

పంచాయతీలో శ్రీరాంనగర్ కాలనీలో సీతారామ ఆలయ నిర్మాణానికి విగ్రహాల ఏర్పాటుకు బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయనా లక్ష రూపాయలు సొంత నిధులను అందించారు. లక్ష రూపాయలను రామభద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర తెదేపా కార్యనిర్వాక కార్యదర్శి చింతల రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేబీ నాయన బొబ్బిలి నియోజకవర్గంలో అనేక దేవాలయాలకు వితరణ అందించి ఆదుకున్నారని అన్నారు సొంత నిధులతో అనేక గ్రామాల్లో రహదారులు బోర్లు దేవాలయాల అభివృద్ధికి సొంత నిధులు అందించారని రామకృష్ణ అన్నారు.



## చీపురుపల్లి నియోజకవర్గ వైకాపా సమావేశం నేడు

గరివిడి అక్టోబర్,13 ప్రభాత వార్త

చీపురుపల్లి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి విస్తృత స్థాయి సమావేశం మంగళవారం గరివిడి లో గల మాజీమంత్రి బొత్స సత్యనారాయణ క్యాంప్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు మీసాల విశ్వేశ్వర రావు తెలిపారు. సమావేశంలో శాసనమండలి విపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. నియోజకవర్గ వైకాపా నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్, ప్రాదేశిక సభ్యులు హాజరై సమావేశం విజయవంతం చేయాలని విశ్వేశ్వరరావు కోరారు.



## పంట ఉత్పత్తి పంట నష్టంఅంచనాపై శిక్షణ

గుర్ల అక్టోబర్13 ప్రభాతవార్త

పంట ఉత్పత్తి పంట నష్టం అంచనా పై 80 పంట కోత ప్రయోగాలు చేయనున్నట్లు ఇన్చార్జి వ్యవసాయ అధికారి నాగరాజు తెలిపారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలోవి ఎఏ,వీఆర్వోలకు పంట కోత ప్రయోగంపై తహసిల్దార్ ఆదిలక్ష్మి అధ్యక్షతన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఏవో మాట్లాడుతూ గుర్ల మండల పరిధిలో ఈ సంవత్సరం 80వరిపంటకోత ప్రయోగాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా రైతు పండించే పంట ఉత్పత్తి మరియు పంట నష్టం అంచనా తెలుస్తుందని తెలిపారు. పంట కోత ప్రయోగం సమయంలో విఏఏలు, వీఆర్వోలు తప్పనిసరిగా పాల్గొని వరి పంట అంచనాలను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ సత్యనారాయణ వి ఏఏ,వీఆర్వోలు పాల్గొన్నారు

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## గూగుల్ టెక్ సంస్థ విశాఖకు రావడం శుభపరిణామం



### ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

భోగాపురం, అక్టోబర్ 13, ప్రభాతవార్త

ఉమ్మడి రాష్ట్రంలో మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు తీసుకువచ్చి హైదరాబాద్ ను ఏ విధంగా అభివృద్ధి చేశారో నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకువచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రాని మార్చనున్నారన్నారని ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. మండలంలోని పోలిపల్లిలో తన స్వగృహం వద్ద సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బంగారు రాజు మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించి గూగుల్ సంస్థను విశాఖకు తీసుకువస్తున్నారన్నారు. ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ మొన్న అమరావతికి క్వాంటం వ్యాలీని తీసుకువచ్చి, నేడు విశాఖకు గూగుల్‌ను తీసుకురావడం జరిగిందన్నారు.. ఇవి రాష్ట్రాభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదపడతాయని బంగార్రాజు తెలిపారు .ఈ 16 నెలల్లో రాష్ట్రానికి రూ.11.20 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు 9.5 లక్షల ఉద్యోగావకాశాలు లభించాయన్నారు .గూగుల్ కంపెనీ రాకతో యువతకు ప్రపంచస్థాయి అవకాశాలు అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పిడుగు తోటరావు ,పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామి రెడ్డి , ఎంపీటీసీ పిడుగు వెంకటసత్యం , ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ ,మండల పార్టీ ఉపాధ్యక్షులు కోలా రామసూరి ,మండల తెలుగుయువత అధ్యక్షులు మౌళి వర్మ ,మండల రైతు అధ్యక్షులు రీసు రమణ తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్వో సర్వేయర్‌లపై శాఖపరమైన యాక్షన్ తీసుకోండి

సాలూరు ఆక్టోబర్ 13 ప్రభాతవార్త :



సాలూరు మండలం కరాసవలస దళితులు సాగు చేస్తున్న భూములపై తప్పుడు నివేదికలు ఇచ్చిన విఆర్వో సర్వేయర్ పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మర్రి. శ్రీను ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా గిరిజనులు నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుత కరాసవలస దళితులు సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని అనేకసార్లు అధికారులను కోరారన్నారు.అలాగే గతంలో కలెక్టర్ ఫిర్యాదుల విభాగంలో ఈ విషయంపై ఫిర్యాదు చేశామ న్నారు.దీనిపై వీఆర్వో సర్వేయర్ సమగ్ర విచారణ చేయలేదని పైగా కలెక్టర్ కు తప్పుడు నివేదిక ఇచ్చారని స్పష్టం చేశారు. అంతేకాకుండా పూర్తి విచారణ చేపట్టి సాగుదారులకు న్యాయం చేయాలని వీఆర్వో సర్వేయర్ పై అధికారులు యాక్షన్ తీసుకోవాలని కోరారు.తాడంగి గాసి, సింహాచలం,అప్పారావు, బంగారయ్య కృష్ణ గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తోటపల్లి పార్కు సుందరీకరణ పనులను పర్యవేక్షించిన జేసీ



గరుగుబిల్లి,అక్టోబర్ 13, ప్రభాతవార్త:

తోటపల్లి పార్కు సుందరీకరణ పనులను సంయుక్త కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి పర్యవేక్షించారు. గరుగుబిల్లి మండలం తోటపల్లి బ్యారేజ్ వద్ద గల ఐటీడీఏ పార్కు పనులను ఇంజినీరింగ్ అధి కారులతో కలిసి జేసీ సోమవారం పరిశీ లించారు. పార్కు పనులు మరింత వేగవంతం కావాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పిల్లలు ఆడుకునే ఆటపరికరాల సామా గ్రిని స్వయంగా పరిశీలించారు. పార్కు ఆహ్లాదకరంగా, సుందరంగా కని చేలా అభివృద్ధి పనులను చేపట్టా ఆ జంగిల్ క్లియరెన్స్ చేయాలని అది రులను ఆదేశించారు. కార్తీక మా నాటికి పార్కు పనులుపూర్తి చేసి సి చేయాలని అధికారులకు పలు సం నలు చేస్తూ, మార్గదర్శకాలను జ చేశారు. ఈ పర్యటనలో తోటపల్లి కా నిర్వాహక ఇంజనీరు తిరు పతిరా ఇతర అధికారులు, సిబ్బంది తదితరు పాల్గొన్నారు.

## నకిలీ మద్య ఆంధ్ర ప్రదేశ్ గా ఏపీ మారింది

బొబ్బిలి అక్టోబర్ 13 ప్రభాతవార్త



మద్యం షాపులు బెల్ట్ షాపుల్లో నకిలీ మద్యాన్ని టిడిపి వాళ్ళు అమ్ముతున్నారని వైసిపి నాయకులు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ వెంకట చిన్న అప్పల నాయుడు తన బృందం వైసీపీ కార్యాలయం నుండి ఎక్సైజ్ ఆఫీసుకు ర్యాలీ చేసి మెమోరాండం అందజేశారు. నకిలీ మద్యం ప్రజల ప్రాణాలతో చంద్రబాబు ఆట్లాడుకుంటున్నారని బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ వెంకట చిన్న అప్పలనాయుడు తన కల్తీ మద్యం అరికట్టాలి కల్తీ మద్యం సీఎం డౌన్ డౌన్ అంటూ నారావారి సారా అరికట్టాలని నినాదాలు చేశారు ఓటమి ప్రభుత్వ నేతలు వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రములో కూటం ప్రభుత్వం ఏర్పడినప్పుడు నుంచి చంద్రబాబు నాయుడు మద్యానికి బ్రాండ్ అంబాసిడర్ గా మారారని ఇప్పుడు నకిలీ లిక్కర్ వ్యవహారంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ తీర్చిదిద్దాలని కంకణం కట్టుకున్నారు అన్నారు ములక చెరువులో చెరువులో మీ పార్టీ నాయకులు ఏకంగా కల్తీ మద్యం తయారీ ఫ్యాక్టరీ పెట్టి సప్లై చేసిన ఘనత రాష్ట్రంలో మద్యం అక్రమాలకు నిదర్శనమని అన్నారు మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ నియోజకవర్గస్థాయి భారీ ర్యాలీతో ఎక్సైజ్ ఆఫీసును ముట్టడించారు దేనితో ఎక్సైజ్ నాయుడు మీ విషయాన్ని మా పై అధికారులకు ప్రభుత్వానికి వెన్నవస్తానని సమాధానం ఇచ్చారు



## వాయుపుత్ర త్వర దేస్ట్ బిన్లు ఏర్పాటు

కురుపాం, అక్టోబర్13ప్రభాతవార్త

కురుపాం మండల ఆర్టీసీ బస్సు షెడ్ వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు వాయుపుత్ర సేవా సంఘం మొదటి వార్షికోత్సవం సందర్భంగా 60 వేల రూపాయలతో 2 డస్ట్ బిన్ బాక్సులు తయారు చేయించి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కురుపాం ఎస్ ఐ పి. నారాయణ రావు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్న వాయుపుత్ర సేవా సంఘానికి అభినందనలు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ ఈవో సురేష్ మాట్లాడుతూ వాయుపుత్ర సేవా సంఘం సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ చెత్తను రోడ్లపై వేయకూడదని పరిసరాలు శుభ్రత పాటించాలని డస్ట్ బిన్ వినియోగించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎల్విన్ పేట ఎస్ఐ శివ ప్రసాద్, కళింగ వైశ్య సంఘం అధ్యక్షులు అందవరపు కోటేశ్వరరావు, వాయుపుత్ర సేవా సంఘ సభ్యులు గెంబలి ప్రదీప్, బరాటం కిరణ్, బోటు స్వాతి, బోటు అనిల్ కుమార్, జగదీష్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ మోనిటరింగ్ బ్రాంచ్ : వైజాగ్, డి.నెం. 9-13-45/2/9/1, 5వ అంతస్తు, ఎమ్‌విఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం - 530003. మొబైల్: 98312 00669, 96409 33383

ఉద్దేశించిన అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం

వీరికి :
మెస్సర్స్ శ్యామ్ ఇండస్ట్రీస్, ప్లాట్ నెం.77 & 78, ఎపిఐఐసి గ్రోత్ సెంటర్, కె కె ఇంజినీరింగ్ వర్క్స్, గొల్లపల్లి గ్రామం, బొబ్బిలి మండలం, విజయనగరం జిల్లా. శ్రీ కంద్రేగుల కోటేశ్వరరావు, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011. శ్రీ కంద్రేగుల శ్యామ్ గణేష్, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011. శ్రీమతి కంద్రేగుల హేమ శాంతి లక్ష్మి, డోర్ నెం. 63-6-60ఎ/1, ఇందిరా కాలనీ, శ్రీహరిపురం, వార్డు నెం.48, విశాఖపట్నం - 530011.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)తో చదువబడే SARFAESI చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4) & 13(8) ప్రకారం సెక్యూర్డు ఆస్తుల అమ్మకం

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం దిగువ సంతకందారు/సర్కిల్ ఆఫీస్-వైజాగ్ వారు జారీ చేసిన 20.05.2023 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.18.08.2023న దిగువ తెలిపిన ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు దిగువ సంతకందారు జారీ చేసిన తేది.18.08.2023 నాటి స్వాధీనత నోటీసును కూడా చూడుము.

సెక్యూరిటీల వివరములు

మెస్సర్స్ కె.కె. ఇంజినీరింగ్ వర్క్స్ - ప్రొప్రయిటర్ శ్రీ కంద్రేగుల కోటేశ్వరరావు వారి పేరున గల ఆస్తి : విజయనగరం జిల్లా, బొబ్బిలి మండలం, గొల్లపల్లి గ్రామం, సర్వే నెం.21 పార్ట్ లోని 3167.46 చ॥గ॥ల విస్తీర్ణంతో గల ప్లాట్ నెం.77 & 78 లోని బొబ్బిలి ఎపిఐఐసి గ్రోత్ సెంటర్ వద్ద గల ఫ్యాక్టరీ భూమి & భవనం యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.99 & 100, పడమర : 24 మీ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : ప్లాట్ నెం.76, ఉత్తరం : ప్లాట్ నెం.79.

దీనికి సంబంధించి, పైన పేర్కొన్న నోటీసులలో తెలిపిన విధంగా చెల్లించవలసిన రూ.82,69,155.86 పై (అక్షరాల ఎనభై రెండు లక్షల అరవై తొమ్మిది వేల నూట యాభై ఐదు రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) బకాయిలను తాజా వడ్డీ మరియు ఆస్తులను స్వాధీనం చేసుకునేటప్పుడు మరియు ఆ తర్వాత వాటిని సంరక్షించడానికి దిగువ సంతకందారు చేసిన ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజులలోపు చెల్లించి, దిగువ సంతకందారు నుండి పైన పేర్కొన్న ఆస్తులను విడిపించుకోమని ఇందుమూలముగా మిమ్మల్ని కోరుతున్నాము. ఒక వేళ మీరు పైన పేర్కొన్న మొత్తాలను నిర్ణీత సమయంలోపు చెల్లించకపోతే, బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న ఆస్తులను విక్రయించడానికి మరియు పైన పేర్కొన్న చట్టం మరియు నియమ నిబంధనల ప్రకారం తగినట్లుగా భావించే ఇతర చర్యలు తీసుకోవడానికి దిగువ సంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

తేది : 09-10-2025 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి -శ్రీకాకుళం టౌన్ డీఎస్పీ వివేకానంద



శ్రీకాకుళం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వ్యసనాల బారిన పడకుండా భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పాటు చేసుకోవాలని శ్రీకాకుళం డి.ఎస్.పి వివేకానంద విద్యార్థులకు సూచించారు. అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏఐవైఎఫ్ శ్రీకాకుళం జిల్లా సమితి ఆధ్వర్యంలో శ్రీకాకుళం పట్టణంలోని సన్ డిగ్రీ పీజీ కళాశాల ఆడిటోరియంలో హలో యువత మేలుకో మత్తు పదార్థాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో స్టాప్ డ్రగ్స్ స్టార్ట్ స్పోర్ట్స్ నినాదంతో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వివేకానంద మాట్లాడుతూ చెడు అలవాట్లు మొదట సరదాగా ప్రారంభమై తర్వాత వ్యసనంగా మారి జీవితాలను బలిగొంటాయని తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు కోసం పడుతున్న కష్టాన్ని గుర్తించాలని మత్తు పదార్థాలకు, సోషల్ మీడియాకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. సమాజంలో జరుగుతున్న అనేక పరిస్థితులను విద్యార్థులు యువకులు సమాజ హితం కోసం ఏ విధంగా ముందుకెళ్లాలి అనే పలు విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. అత్యంత క్రమశిక్షణగా నేటి యువతకు అర్థమయ్యే రీతిలో డీఎస్పీ ఉపన్యాసం కొనసాగగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మొజ్జాడ యుగంధర్, పరుచూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కేవలం నిరుద్యోగ సమస్య యువకులు ఎదుర్కొన్న సమస్యలు, విద్యార్థుల సమస్యలపై పోరాటమే కాకుండా హలో యువత మేలుకో యువత అంటూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పలు చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సదస్సులు ప్రదర్శనలు చర్చగోష్టిలు నిర్వహించడం జరుగుతుందని, యువత మత్తు పదార్థాల బారిన పడకుండా ఉండాలని చుట్టుపక్కల జరుగుతున్న అసాంఘిక కార్యక్రమాలను మత్తు పదార్థాల వినియోగాన్ని, విక్రయాలను ప్రభుత్వ అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకువచ్చి సమాజ హితానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొత్స సంతోష్ కుమార్, కొన్న శ్రీనివాసరావు, నగర కన్వీనర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ కోసం కలెక్టర్‌కు వినతి



కంచిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
కంచిలి మండలంలో చాలా మంది రైతులకు బిడిఆర్ పట్టా ఉన్నా వారికి అన్నదాత సుఖీభవ రావడం లేదని సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో మాదిన రామారావు, హరిబాబు, భాస్కరరావులు వినతిపత్రం అందజేశారు.

## ఆకట్టుకున్న ఏకపాత్రాభినయం



కంచిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
కంచిలి మండలం బూరగాం గ్రామంలో రైతుల ముఖ్యమైన పండగలలో ఒకటైన గౌరమ్మ మరియు నందమ్మ సంబరాలు సందర్భంగా నిర్వహించిన ఆలోచించండి అనే అంశంపై నిర్వహించిన ఏకపాత్రాభినయం అందరిని ఆకట్టుకుంది. గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ సౌజన్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంనకు ప్రముఖ కళాకారుడు కవిటి మండలం బి గొనపపుట్టుక చెందిన బాలక లోకనాథం హాజరై ప్రస్తుత కాలంలో సమాజంకు అవసరమైన వివిధ అంశాలపైన ప్రతి ఒక్కరికీ అర్థమయ్యే రీతిలో, ఎంతో హాస్యభరితంగా నిర్వహిస్తూ అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు మాట్లాడుతూ ఎక్కువగా చదువు యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులపైన చరవాణి యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందో చక్కగా వివరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బద్రి నాగేష్, కప్ప మీనారావు, కే.ప్రకాష్, బి.చిన్నారావు, బి.గంగారావు, యం.శ్రీనివాస రావు, కళాకారులు బాలక లోకనాథంను సత్కారించారు. ఆయనతో పాటు విచ్చేసిన బెందాళం రాజేశ్ (క్యాసియో) బెందాళం పురుషత్తం (డోలక్)లను వక్తలు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్.కరాపాడు రోడ్డుకు రైల్వే ఫెన్సింగ్‌తో ఇబ్బంది



కవిటి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)
మండలం ఆర్.కరాపాడు గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుపై రైల్వే శాఖ ఇనుము కంచెలు వేయడం వలన గ్రామ రాకపోకలకు పూర్తిగా అంతరాయం ఏర్పడింది. ఇది గ్రామానికి ఉన్న ఏకైక రహదారి కావడంతో ఆటోలు, ట్రాక్టర్లు, లారీలు సహా అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యపై గ్రామస్తులు రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎస్.ఎన్.పండాకు వినతి పత్రం అందజేయగా, ఆయన తాత్కాలికంగా పనులు నిలిపివేసే పై అధికారులకు నివేదిస్తానని హామీ ఇచ్చారు. జెడ్ఆర్‌యుసిసి సభ్యులు శ్రీనివాస్ రౌతో ఈ విషయాన్ని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్‌కి తెలియజేసి, వారు రైల్వే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బుగత వాసు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీ అవగాహనపై బైక్ ర్యాలీ



కవిటి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)
సూపర్ జీఎస్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా కవిటి ఎంపీడీవో కార్యాలయం నుండి రాజాపురం, జల్లుపుట్టుగ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో త్రినాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి వినియోగదారులకు ఉపశమనం కల్పించింది. వ్యాపారులు ధరల జాబితా ప్రదర్శించి పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ ర్యాలీలో ఏవో శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ అధికారి, వెలుగు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వ్యాపారవర్గాలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిలిచిపోయిన వికలాంగుల పెన్షన్ పునరుద్దరించాలి



సీతంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త :
గడిగుడ్డి గ్రామానికి చెందిన నిమ్మక అమావాస్య వేలిముద్రలు పడని కారణంగా నిలిపివేసిన వికలాంగ పెన్షన్ ఇప్పించాలని సోమవారం ఐటీడీఏ ఎస్సార్ శంకరన్ సమావేశ మందిరంలో అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి జి.చిన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన ప్రజా గ్రీవెన్స్‌లో వినతి పత్రం సమర్పించారు. పాతపట్నం మండలం రంకిని గ్రామానికి చెందిన సుశీల నాటు కోళ్ల షెడ్ మంజూరు చేయాలని, వీరఘట్టం మండలం మామిడిమానుగూడ గ్రామానికి చెందిన ఆరిక ప్రశాంతి శ్రీకాకుళం పోస్ట్ మెట్రిక్ హాస్టల్లో సీటు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. సవర అడ్డాయి సతివాడ గ్రామం నుండి జక్కగూడ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని, నల్లరాయిగూడ గ్రామానికి చెందిన కేదారి ఆర్ ఓ ఎఫ్ ఆర్ పొజిషన్ సర్టిఫికెట్ ఇప్పించాలని, సవర గొయిది గ్రామానికి చెందిన సవర గంగారావు ఆటెండర్ పోస్టు ఇప్పించాలని వినతిపత్రం సమర్పించారు. ఐటిడిఏ గ్రీవెన్స్ కు 24 వినతులు వచ్చినట్లు ఏపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, పీహెచ్ఓ వెంకట గణేష్, ఉపాధి హామీ ఏపిడి శ్రీరామరావు పాల్గొన్నారు.

## జీఎస్టీ ధరల తగ్గింపుపై అవగాహన ఉండాలి

కోటబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం సంస్కరణలలో భాగంగా తీసుకు వచ్చిన జీఎస్టి 2.0 ధరల భారం తగ్గింపుపై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన ఉండాల్సిన ఆవశ్యకత ఉందని ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఆయన మండల పరిషత్ కార్యాలయం నుంచి సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్‌పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ చైతన్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ 2.0 పన్ను సంస్కరణల ద్వారా ఇటీవల అమలులోకి వచ్చిన పన్ను రేట్ల తగ్గింపుల ఫలితంగా అనేక వస్తువుల ధరలు తగ్గాయని తద్వారా సామాన్య, మధ్య తరగతి వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని అన్నారు. జిఎస్టి నాలుగు స్లాబ్ నుంచి రెండు స్లాబ్‌లకు పరిమితం చేయడం జరిగిందన్నారు. సామాన్యులకు ప్రయోజనం చేకూరేలా 99 శాతం వస్తువులను ఐదు శాతం స్లాబు పరిధిలోకి చేర్చారని, ఆరోగ్య భీమా పన్నును పూర్తిగా తొలగించారని తెలిపారు. దీనివల్ల సామాన్య ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని వివరించారు. జిఎస్టి ధరల తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాణిజ్య శాఖ, పరిశ్రమల శాఖ సహకారంతో ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ అధికారి ఆర్.రాధాకుమారి, వెలుగు ఏపీఎం సూర్యానారాయణ, ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, క్షేత్రసహాయకులు, సచివాలయ కార్యదర్శులు డి.బాలక్రిష్ణ, నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## శర వేగంగా మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు



వీరఘట్టం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
మండలంలోని ఆరు గిరిజన గ్రామాలల్లో నూతనంగా మంచినీటి ట్యాంకులు నిర్మాణాలు ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ డి.కావ్యశ్రీ పర్యవేక్షణలో శరవేగంగా జరుగుతున్నాయి. ఇప్పటికే అచ్చెపువలస, మూలలంక గ్రామాల్లో ట్యాంకుల స్లాబులు కూడా పూర్తయ్యాయి. అలాగే సింధు నగరం, గాదెలంక, చిన్న గోర కాలనీ, బట్టి మానుగూడ గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయి. ఒక్కొక్క ట్యాంకు 10000 లీటర్ల కెపాసిటీ ఉండగా, ఒక్కొక్క ట్యాంక్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు వెచ్చిస్తున్నట్లు ఏఈ కావ్యశ్రీ తెలిపారు. ఈ మంచినీటి ట్యాంకుల నిర్మాణాలు పూర్తయితే గిరిజనులకు తాగునీటి కష్టాలు తప్పినట్లే మరి.

## నౌపడ ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ

వార్త ప్రభావం



సంతబొమ్మాళి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
మండలంలో నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మేరీ కేథరిన్ సోమవారం తనిఖీ చేశారు. తొలుత రికార్డులను మందులను పరిశీలించారు. సోమవారం వార్త దినపత్రికలో ఫీల్డ్‌కి వెళ్ళరు ప్రజారోగ్యం పట్టించుకోరు అనే శీర్షికతో వెలువడిన కథనంపై ఆమె స్పందించి విచారణ జరిపారు. నలుగురు చిన్నారులకు టీకా వేయడంలో నిర్లక్ష్యం వహించిన ఆశా ధనలక్ష్మి, వైద్య సిబ్బందిపై వివరాలు సేకరించారు. చిన్నారులకు వ్యాక్సిన్ మిస్ అయి ఉంటే స్పెషల్ డ్రైవ్ పెట్టి వ్యాక్సినేషన్ చేయాలని ఆదేశించారు. చిన్నారులకు వ్యాక్సినేషన్‌పై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫీల్డ్ స్టాఫ్ ప్రతిరోజు ఫీల్డ్‌లో ఉండాలని సూచించారు. అయితే విచారణకు డిప్యూటీ డిఎం హెచ్ఓ వస్తున్నారని ముందే తెలిసినప్పటికీ ఫీల్డ్ స్టాఫ్ ఫీల్డ్‌కి వెళ్లకుండా ఆస్పత్రిలో ఉండడం గమనర్హం. ఆసుపత్రి సిబ్బంది అప్రమత్తంగా అందుబాటులో ఉండి ప్రజలకు సరైన వైద్యం చేయాలని అదేవిధంగా మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల వాక్సినేషన్‌పై నిర్లక్ష్యం వహించిన ఆశపై చర్యలు చేపట్టే విధంగా విచారణ చేయకుండా తూతూ మంత్రంగా విచారణ జరిపినట్లు తెలుస్తోంది. దీనిపై డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మేరీ కేథరిన్‌కు విలేకరులు వివరణ అడుగగా మరోసారి చిన్నారుల వ్యాక్సినేషన్ నిర్లక్ష్యంపై పూర్తి వివరాలు సేకరించి చర్యలు చేపడతామని ఆమె తెలిపారు.

## సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికి లాభం : ఎమ్మెల్యే కూన



ఆమదాలవలస, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)
సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఇంటికి లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం ఒక ప్రైవేటు కల్యాణ మండపంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు గొప్ప ఉపశమనం కలిగిస్తుందని అన్నారు. సూపర్ జీఎస్టీతో ప్రజలకు పెద్ద ఎత్తున మేలు జరుగుతుందన్నారు. జీఎస్టీ సంస్కరణలతో సామాన్యులు కూడా అనేక రకాల వస్తువులు కొనుగోలు చేయడానికి వీలుంటుందని అభిప్రాయపడ్డారు. దేశీయ ఉత్పత్తులు కొనుగోలు చేస్తే దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అవుతారని ఈ సంస్కరణలు ప్రతి ఇంటికి లాభం కలిగిస్తాయని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల వల్ల ప్రజలకు మేలు ఏ విధంగా జరిగిందో, ఇప్పుడు సూపర్ జీఎస్టీ ద్వారా ప్రజలకు అధిక మేలు జరుగుతుందని వివరించారు. కొన్ని రకాల వస్తువులపై జిఎస్టి గతంలో కంటే తగ్గించిందని, కొన్నింటి వస్తువులపై జీఎస్టీ ఎత్తివేసిందని, ఈ విషయాలను గ్రామాల్లో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఈ రాష్ట్రం ప్రగతి పథములో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యనారాయణ, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, బిజెపి నాయకులు పేడాడ సూరపనాయుడు, మొదలవలస రమేష్, జీఎస్టీ అధికారులు, కూన ఆంజనేయులు, నాగళ్ళ మురళీధర్, వ్యాపారస్తులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల ఖాతాల్లో ఐదారు గంటల్లోనే ధాన్యం సొమ్ము జమ : మంత్రి నాదెండ్ల మనోహర్

### పారదర్శక ధాన్యం కొనుగోళ్లతో కూటమి ప్రభుత్వ ప్రతిష్ట పెంపు



శ్రీకాకుళం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
రైతాంగానికి సహాయం, భరోసా, నమ్మకం కలిగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో కాకుండా, కేవలం ఐదు నుంచి ఆరు గంటల్లోనే వారి ఖాతాల్లో సొమ్ము జమ చేస్తున్నట్లు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్, వివిధ రైతు సంఘాలు, అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, శాఖలో సాంకేతికతతో కూడిన సంస్కరణలను పెద్ద ఎత్తున చేపడుతున్నామన్నారు. సమావేశంలో భాగంగా ఆయన రైస్ మిల్లర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ప్రతిదీ పారదర్శకంగా జరగాలని, గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు పునరావృతం అయితే ఉపేక్షించేది లేదని మంత్రి రైస్ మిల్లర్లను, అధికారులను గట్టిగా హెచ్చరించారు. రైతుల వద్ద 80 కేజీల తూకం ఉన్నచోట 75 కేజీలుగా నమోదు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, రైతులకు అన్యాయం చేయొద్దని స్పష్టం చేశారు. తేమ శాతం పరీక్షల్లో ఏకరూపత కోసం రైతు సేవా కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఒకే కంపెనీకి చెందిన యంత్రాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌లో 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి చరిత్ర సృష్టించబోతున్నామని మంత్రి ప్రకటించారు. అలాగే, నూరు శాతం సబ్సిడీతో రైతులకు టార్పాలిన్లను అందిస్తామని, శ్రీకాకుళంలో 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య సేకరణకు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అకాల వర్షాలతో రైతు తక్కువ ధరకే అమ్మాల్సిన పరిస్థితి లేకుండా కనీస మద్దతు ధర ఇస్తామని చెప్పారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్, చైర్మన్, ఎండీ మనజీర్ జీలానీ సమూన్, డైరెక్టర్ గోవిందరావు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, అసిస్టెంట్ కలెక్టర్ దొనక పృథ్వీరాజ్ కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోయిన రమేష్, కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, చైతన్య ప్రభు, తంగుడు నాగేశ్వరరావు, లాడే రమేష్, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల రమణ సహా పలువురు అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్లు, రైతు సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 85 మంది కొత్త ఉపాధ్యాయులు నియామకం



కవిటి, అక్టోబర్ 13 (ప్రభాతవార్త)
ఇటీవల జరిగిన డీఎస్సీ పరీక్ష ద్వారా ఎంపికైన 85 మంది కొత్త ఉపాధ్యాయులు కవిటి మండలంలోని వివిధ పాఠశాలల్లో విధుల్లో చేరారు. మొత్తం 126 ఖాళీలలో 85 పోస్టులు భర్తీ చేయబడినట్లు మండల విద్యాశాధికారి ధనుంజయ మజ్జి మరియు ఎస్.రామకృష్ణ తెలిపారు. కొత్తగా చేరిన ఉపాధ్యాయులు విద్యారంగాన్ని మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు.

## ఈ నెల 25వ తేదీలోపు పంట నమోదు చేసుకోవాలి



మెళియాపుట్టి, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
ఖరీఫ్ 2025 సంవత్సర కాలంలో రైతులు పండించే ప్రతి పంటను గ్రామ వ్యవసాయ సహాయకులు వద్ద పంట నమోదు విధిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎస్.దానకర్ణుడు కోరారు. ఈ నెల 25వ తేదీలోపు ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందుతాయని తెలియజేశారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు, అన్నదాత సుఖీభవ, పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాల వలన కలిగే పంట నష్ట పరిహారం మొదలగు పథకాలు అందాలంటే ప్రతి రైతు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు.

## టపాసులు అక్రమ అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు : సీఐ



నరసన్నపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
దీపావళి సందర్భంగా నరసన్నపేట పరిధిలోని అన్ని మండలాలలో అక్రమంగా దీపావళి టపాసులు అమ్మకాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని సీఐ సిహెచ్.శ్రీనివాసరావు హెచ్చరించారు. టపాసులు అమ్మకాలపై ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని తెలిపారు. పర్యావరణానికి అనుగుణంగా ప్రజలంతా ఆరోగ్యకరమైన దీపావళి జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత గాలి, శబ్ద, నేల, నీరు కాలుష్యానికి గురికాకుండా, పునర్వినియోగ అలంకరణలతో ఆహ్లాదకరంగా పండగ జరుపుకోవాలని సూచించారు.

శ్రీకాకుళం వార్త



## కొత్తూరు తహశీల్దార్‌పై దాడి అమానుషం

వీరఘట్టం, అక్టోబర్ 13 ప్రభాతవార్త
శ్రీకాకుళం జిల్లా కొత్తూరు తహశీల్దార్ బాలకృష్ణపై ఒక మహిళ దౌర్జన్యం చేయడం అమానుషమని ఎన్జీవో డివిజన్ గౌరవ అధ్యక్షులు లిల్లీ పుష్పనాదం, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శి రంగాచారి, పైల ఈశ్వరరావులు అన్నారు. బాధ్యతగా పనిచేస్తున్న ఉద్యోగిపై ప్రభుత్వ కార్యాలయంలోనే దౌర్జన్యానికి దిగడం అన్యాయమని వారన్నారు. దాడి చేసిన మహిళతో పాటు దాడిని చేయించడానికి సహకరించిన వారిపై కూడా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళ దాడి చేయడమే కాకుండా తహశీల్దార్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. ఉద్యోగులపై ఇలాంటి దాడులు చేస్తే ఊరుకునేది లేదని, ఆందోళనకు కూడా సిద్ధపడతామని వారు హెచ్చరించారు.

## ఈ నెల 15న ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు

సీతంపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త
సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో ఈ నెల 15న ఏరియా ఆసుపత్రిలో ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకాకుళం జెమ్స్ ఆసుపత్రిలోని ప్రముఖ వైద్యులచే ఈ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం ద్వారా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణకు అవసరమయ్యే మోమోగ్రఫి, అల్ట్రా సౌండ్, పాప్ స్మియర్ టెస్ట్, చెస్ట్ ఎక్సరే వంటి పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. రాగోలు జెమ్స్ ఆసుపత్రి నుంచి ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్యులు ఈ వైద్య శిబిరంలో పాల్గొంటారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జీఎస్‌టి అవగాహనపై బైక్ ర్యాలీ



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త
సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్‌పై అవగాహన నిమిత్తం మున్సిపల్ కమిషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటరావు, ఎంపీడీఓ ప్రభాకరరావు, కాశీబుగ్గ జిఎస్‌టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ కాళీ ప్రసాద్ పండా, కౌన్సిలర్ ఆశి లీలారాణి పాల్గొన్నారు.

## నకిలీ మద్యం నియంత్రణకు శాఖలతో సమన్వయం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త
నకిలీ మద్యం నియంత్రణకు పోలీస్, రెవెన్యూ శాఖలతో సమన్వయం చేసుకుని దాడులు నిర్వహిస్తామని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ దుర్గాప్రసాద్ అన్నారు. మద్యం దుకాణాల్లో కల్తీ మద్యం విక్రయిస్తే యజమానులు, సిబ్బందిపై కఠిన శిక్షలు విధిస్తామని అన్నారు. సమాచారం సేకరణ కోసం సర్పంచ్‌లు, ఎంపీటీసీల సహకారం తీసుకుంటామని అన్నారు. నాటుసారా రవాణా అరికట్టేందుకు దృష్టి సారిస్తామని అన్నారు. 14405 నెంబర్‌కు ఫిర్యాదు చేయాలని కోరారు.

## డాక్టర్లకు మద్దతుగా పారా మెడికల్ సిబ్బంది



వీరఘట్టం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:
ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్లుకు మద్దతు తెలిపారు. వీరఘట్టం పీహెచ్‌సీ పారామెడికల్ సిబ్బంది తమ హక్కుల కోసం వైద్యులు విజయవాడలో ధర్నా, చౌక్‌లో చేస్తున్న న్యాయ పోరాటానికి మద్దతుగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పారామెడికల్ స్టాఫ్ అందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ యొక్క మద్దతును తెలిపారు.

## జిఎస్‌టితో పారిశ్రామిక రంగానికి ఊతం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త
జిఎస్‌టితో వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు గొప్ప ఊతమని జిఎస్‌టి నోడల్ ఆఫీసర్ కాళీప్రసాద్ పండా అన్నారు. ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నవ్యశ్రీ మహంతి అధ్యక్షతన అవగాహన సమావేశం నిర్వహించారు. సూక్ష్మ మధ్య తరహా, చిన్న తరహా పరిశ్రమలు, ఔషద రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ప్రభాకరరావు, అధ్యాపకులు కరుణాకరరావు, పిరియా సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవు

### మండల సర్వసభ్య సమావేశంలో కూన రవికుమార్



సరుబుజ్జిలి, అక్టోబర్ 13 ప్రభాతవార్త
ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పియుసి చైర్మన్, ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ హాజరై అన్ని వర్గాల అధికారులతో ఎంపీడీవో ఏం.పావని ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు. ముందుగా వ్యవసాయాధికారి సమీక్షలో మాట్లాడుతూ ఈ క్రాఫింగ్ ఈ నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. పంట నష్టాలు తెగుళ్ళ గూర్చి చర్చలు జరిపారు. ఆ చర్చల్లో వ్యవసాయాధికారి సరైన అవగాహన లేకపోవడంతో ఆయనపై విరుచుకుపడ్డారు. తదుపరి వంశధార నీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి కాలువల యొక్క పనులు గూర్చి మాట్లాడారు. పశుసంవర్ధక శాఖ అధికారులతో సకాలంలో వ్యాధి నివారణకు పనులు చేపడుతున్నారా లేదా అన్నది చర్చించారు. గృహ నిర్మాణశాఖాధికారితో జరిగిన చర్చలో భాగంగా 2004 నుండి 2014 వరకు అమల్లో ఇందిరమ్మ ఇల్లుకు మోసం జరిగినా వ్యక్తులు మరల కాలనీ కొరకు నమోదు చేసుకోవచ్చన్నారు. వెలుగు ఎపిఎం గోవిందరాజులు మాట్లాడుతూ శ్రీనిధి యాప్ గూర్చి మరియు ఉద్యానవన శాఖ అధికారి సమక్షంతో షేర్ నెట్ పరిజ్ఞాన వ్యవసాయంతో ఎలాంటి లాభదాయకమైనది తెలియజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖాధికారిణితో అంగన్వాడి కొత్త ఉద్యోగాలు గూర్చి మరియు నిర్మితమైన బిల్డింగులు గూర్చి చర్చలు జరిపారు. అలాగే అన్ని శాఖల అధికారులతో చర్చలు జరిపి అవగాహనలు తెలియజేశారు. సక్రమంగా విధులు నిర్వహించని వాళ్లపై కూన రవికుమార్ విరుచుకుపడ్డారు. ఎంపిపి ప్రతినిధి కిల్లి వెంకట సత్య నారాయణ జడ్పిటిసి సురవరపు నాగేశ్వరరావు, శివానంద బాబు తెలుగుదేశం జిల్లా ఉపాధ్యక్షుడు నందివాడ గోవిందరావు, పల్లి సురేష్ గ్రామ పంచాయితీ సర్పంచులు, అధికారులు హాజరయ్యారు.

## నకిలీ మద్యం దోషులను శిక్షించాలి

### -వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్

ఆముదాలవలస, అక్టోబర్ 13, ప్రభాతవార్త



నకిలీ మద్యం విక్రయాలతో మనుషుల ప్రాణాలకు హాని కలుగుతుందని అటువంటి నకిలీ మద్యాన్ని నివారించి దోషులను శిక్షించాలని, ఈ గ్రామంలో పదుల సంఖ్యలో ఉన్న బెల్టు షాపులను తొలగిం చాలని వైసిపి సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అధినాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు ఎక్సైజ్ కార్యాలయాల వద్ద నిరసన వ్యక్తం చేసి సీఐ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. బెల్ట్ షాపుల ద్వారా 20 నుంచి 50 రూపాయల వరకు ఒక్కో సీసాకు అదనం వేసి విక్రయాలు చేస్తున్నారని అంతేకాకుండా నకిలీ మద్యాన్ని విక్రయించి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని వివరించారు. ప్రాణాంతక నకిలీ మద్యం ద్వారా కిడ్నీ లివర్ ప్రాణాంతకమైన శ్వాసకోశ వ్యాధుల బారినపడి ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తక్షణమే నకిలీ మద్యంతో పాటు బెల్టు షాపులను నివారించి అధిక మొత్తాలకు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా తమ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ నిర్వహించి ఎక్సైజ్ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ నిరసన వ్యక్తం చేసి సిఐకి వినతి పత్రాన్ని ఇచ్చారు. ముందుగా పోలీసులకు వైసిపి వారికి మధ్య వాగ్వివాదం జరిగింది. తాము ఎక్సైజ్ కార్యాలయం ముందుకు వెళ్లి మీరు ఎంత మందిని పంపితే అంత మంది మాత్రమే వినతిపత్రం అందిస్తామని స్థానిక సీఐ సత్యనారాయణ ఎస్సై బాలరాజుకు వివరించారు. అయినప్పటికీ అందుకు పోలీసులు ఒప్పుకోకపోవడంతో వాగ్వాదంతో ఒక్కసారిగా తోపులాట జరగడంతో ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. చింతాడ రవికుమార్ జోక్యం చేసుకుని కార్యకర్తలను సమన్వయపరిచి పోలీసులతో సంప్రదించి వినతి పత్రాన్ని అందించారు. పొందూరు, ఆముదాలవలస, బూర్జ, సరుబుజ్జిలి మండలాలకు చెందిన నాయకులు వివిధ స్థాయిలో ఉన్న ప్రతినిధులు కొంతమంది స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.